UNIVERSAL
LIBRARY

విద్యానిలయ కుసుమాంజలి—

నాట్య - అశోకము.

పురాణం సూరిశాస్త్రి



విద్యానిలయము, బందరు.



బందరు, సుధర్మ ముద్రాక్షరశాలయందు,
ముద్రింపబడియె

1925—1927

సర్వస్వామ్య సంకలితము [వెల 1-8-0.

తొటూకులలో పచార్లు.

I.

ప్రస్తుతము మనదేశంలో ఆడబడుచున్న స్టేజినాటకాలు సుమారు నలభైయేండ్లనుంచి ఆంగ్లగీర్వాణరూపక పద్ధతుల సంపర్కమున వ్రాయబడినవి. మొదటినాటకాలను వ్రాసినవారు సంస్కృతాంగ్ల భాషా పరిచయముగల పండితులయి ఆంధ్రభాషాసేవ నుద్యమించి తెలుగున సంతరణములు, అనుకరణములు, స్వతంత్రనాటకములు వ్రాయుచుండిరి. తరువాత పార్సీ బెంగాలీ హిందీ మహారాష్ట్ర రూపకముల రీతులుకూడ తెలుగునాటకములకు జేరినవి. ఇట్లు అన్యభాషా సంపర్కమున గూర్పబడిన యాటలజూచి పరభాషా పాండిత్యమొదవని వారనేకులు వందలకొద్ది డ్రామాలనువ్రాసి యచ్చొత్తించుచున్నారు.

తెలుగునాటకాల పూర్వరూపములెట్టివి? వీనిజాతీయస్వభావమెట్టిది? నవీననాటకములకు వీనికి యెవ్విధమైన సంబంధమున్నది? మొదలైన ప్రశ్నలు విచారణీయములై దట్టుచుండ నాట్యాంబుజోత్పలములలో దొల్లిటి తెలుగునాటకములు, సుద్దులు, జంగంకథలు, తోలుబొమ్మలు, యక్షగానములు వీరోత్సవాలు మొదలైన జానపద వినోదముల

నుండి పరిణమించెనని సూచించియున్నాము. ఇచ్చట నా
టకమంటే దృశ్యప్రసంగమని మాఅర్థము. ఇట్లాంటిఆటలు
మెరకజిల్లాలలో గొల్లభాగవతులు మొదలయిన ప్రాకృతజన
వినోదులచే నాడబడుచున్నవి. కొన్నిముద్రితములై దొరు
కుచున్నవి. ఇవేతెలుగుదేశాన స్వతంత్రవికాసమొందిన
నాటకస్వరూపములు. వీని పూర్వరూపములు లభించునను
కోర్కెతో తంజాపురి సరస్వతీమహాలులోని ప్రాకృతనా
టకములను వెదకిచూచినాము. అందు సుమారు ముప్పది
తెలుగునాటకాలు మాచేతికందినవి. వీటిని చదివిచూడ నివి
విద్వత్కవి కృతంబులుకావనియు, శూద్రభాగవతులచే నాడ
బడుచుండిన యాటలనియు, వీనిభాగవతములకు సంబంధిం
చినవనియు, ప్రస్తుతపు స్టేజినాటకములకివి సంబంధించవని
యు తెలియుచున్నది. సంస్కృతాంగ్ల నాటకములమీద
నాధారపడిన యధునాతనాంధ్రరూపకములలో పాత్రసంభా
షణమువలన స్వభావోన్మీలనము కథావిన్యాసము యేర్పడు
చున్నవి. అంతేగాని నాటకపాత్రల స్వభావమును, కథా
విన్యాసమును పాత్రలకు భిన్నులైన సూత్రధారులు వర్ణించి
వివరించరు. అయినను వ్రాతలో దొరికేమొదటి తెలుగు
నాటకాలు యివేగనుక వీని పరిచయము మనకు సంతోష
కరమగుచున్నది. వాటిలోకొన్ని రమ్యసందర్భములు, చక్క
నిపలుకు కూర్పులు, ప్రవేశాదులలో ఆనాటి యాహార్యలక్ష
ణములు, దరువులు, వర్ణనలు దొరుకుచున్నవి. ఈనాటకము
లన్నీ వొకేకాలములో వ్రాయబడినవై చాలవరకు శాహ
రాజకృతంబులుగ నెంచబడుచున్నవి. తంజాపురి భూజా

ములు కొందరు భాగవతులను, ఆటగాండ్రను కవినాయకులను దగ్గర బెట్టుకుని అదివరకు అమలులోనుండిన తెలుగు వీధినాటకాలను కొంతవరకు మెరుగుబెట్టి రచించి రాజసభలలో ప్రదర్శింపజేయుచుండిరి. ఈఆటలలో క్రమవికాసమును జూపు భేదము లేమియు గానరావు.

సంస్కృతనాటకములు, వీరకథలాదిగాగల బీజముల నుండి తొలుదొల్త ములకెత్తి కాలక్రమంబున విస్ఫారి ప్రశాంతసంపన్న పరిస్థితులలో చక్కని పరిణామమొందినవి. ఆకాలమున నాటకరచనాభినయము లొక గొప్పకళాంశముగ భాసింపబడుచు పరిషదామోదితములై రాజమాన్యములై దనరుచుండెను. బౌద్ధజైన శకముల ప్రభావమంతరించెడి వేళ దేశభాషలుదయించి వాడుకలోని కరుగెంచెను. అంతవరకు జనసామాన్యము తమసాంసారిక వ్యవహారములను దేశభాషలలో జరుపుకొనుచుండినను, కృతికర్తలు సంస్కృత ప్రాకృతంబులనే యవలంబించుచుండిరి. అటుతరువాత భరతవర్షమందు గొప్పసాంఘిక రాజకీయ విపర్యాసము లేర్పడెను. బౌద్ధ జైన మతములు వాసిదప్పి ధర్మప్రచారమొనర్పక నిరుపయోగములై జీర్ణదౌర్బల్యమున నల్లాడుచుండెను. కాపాలికాది వీరాచారములు జనుల నార్య సాత్విక దైవోపాసనల నుండి మరలించి వికృతయవస్థల నేర్పరచెను. శంకరాచార్యు డవతరించి క్రమ్మర నార్యసాంప్రదాయముల నిలువబెట్టెను. వీరి యుపదేశములు తత్త్వార్థమున జగన్మాన్యతనొందియు జీవనపు టోలమునంబడి పెనుగులాడు వాస్తవ్యులకు అందరానివై యుపచరింపకుండెను. శంకరమతము ప్రచ్ఛన్నబౌద్ధమనిపిం

చుకొనినది. దేశములోని బుద్ధిమంతులు మతానుబంధము
లచే భారతీయుల నొకకట్టులో నుంచయత్నించుచుండిరి. ప్రజ
లకు ఆర్యసద్ధర్మములను మతాంశములను సుబోధకముగ గర
పవలసియుండెను. ఇందుకొరకు శైవ వైష్ణవ పురాణము
లశేషముగ నేర్పడినవి. ఇవి యార్యసంప్రదాయ ప్రాముఖ్య
మునకు దోడ్పడినను, రాజ్యాధికారములు శిథిలమై మతములు
కూలబడి సాంఘికమర్యాదలు విభిన్నపరిభ్రమణంబున దల్లి
డిల్లి నింతకన్న తీవ్రమగు సామాన్యప్రవృత్తి దేశమందేర్పర
చవలసివచ్చెను. భజనలు, రాసక్రీడలు, యాత్రలు మున్నగు
భక్తిపద్ధతులలో వర్ణాశ్రమ విభేదములను మన్నించక సర్వజ
నుల కందునట్లుగ పద్యగీతికాసహాయమున నార్యధర్మములు
ప్రీతికరముగ నుపదేశింపబడుచుండెను. ఇంతలో మ్లేచ్ఛద
ళము లార్యావర్తసుక్షేత్రముల నాక్రమింపదొడగెను. మహం
దవప్రభుత్వము లంతరింపదొడంగెను. అచ్చటచ్చట కొన్ని
స్వాతంత్ర్య సంరక్షకప్రయత్నములు జరుగుచుండినను పరా
ధికార విజృంభణమంతకంతకు పెల్లుబ్బి భారతీయులను స్వతం
త్రవిహీనుల గావించుచుండెను. భక్తి సంప్రదాయములతో
ప్రజలనొక కూడలిగగూర్చి హిందూమత సంరక్షణమొనర్ప
పెద్దలు పాటుపడుచుండిరి. అచ్చటచ్చట హిందూరాజులు
విజయపతాకముల నెత్తి రాజ్యములనిలిపి కొంతకాలము మ్లే
చ్ఛాక్రమణప్రకోప మాపియుండవచ్చును. కాని ప్రశాంతమైన
సుస్థిరమైన పరిస్థితు లేర్పడలేదు. ప్రజానేతలు మతాచార
సంరక్షణమే ముఖ్యకర్తవ్యముగ నెంచిరి. ఇందుకుదగిన
వాఙ్మయమే విస్తరిల్లుచుండెను.

తెలుగుకవిత్వము పురాణానువాదముతో నారంభించినది. తొలినాటి యాంధ్రకవులు సంస్కృతభాషలోని కావ్య నాటక పురాణేతిహాసముల ననువాదము గావించియుండిరి. అందుచేత వీరిపురాణాంధ్రీకరణములో మహాకావ్యలక్షణములకన్న ప్రాబంధికవైచిత్రి యెక్కువగా గోచరించును. అనువాదముకన్న స్వతంత్రకల్పన యెక్కువగ నభిమానింపబడినది. మహాకావ్యముల విశాలోదాత్తగతులకన్న విచిత్రకావ్యసౌందర్యము నన్నయ, తిక్కన, శ్రీనాథ పోతనాదులందు గన్పడుచుండును. వీరిరచనలందు పాత్రస్వభావోన్మీలనము, సరససంభాషణలు, నాట్యావస్థలు, రసపోషణము సంస్కృత కావ్యకారులందుకన్న యినుమిక్కిలిగ నగుపడును. తరువాత స్వతంత్రకావ్యరచన మారంభించిన తెలుగుకవులు గూడ నాటకములవ్రాయలేదు. వీరు సంస్కృతవాఙ్మయం జెరిగియు, నాటకవాఙ్మయపు సరసపాత్రత్వ మెరింగియు, నాట్యకవితావైఖరు లందనురక్తి గలిగియు, రూపకసంకాశ కావ్యముల రచించియు, నాటకములను వ్రాయకుండుట మిక్కిలి యాశ్చర్యముగనున్నది. ఇందుకు రెండే కారణములగపడుచున్నవి. నటుడు స్వయంవ్యక్తిని చంపుకొని, పాత్రస్వభావము నావేశింపజేసుకొని, జనారాధనమే కర్తవ్యముగ నెంచి, నటవృత్తి సహజమగు నీచాచారములను అలవరచుకొనియుండుటచే నటులకు దేశమందు సభామర్యాద తప్పియుండవచ్చును. నాటకరచనాభినయములకు విద్వద్గౌరవమేర్పడక యుండినందున పెద్దకవులెవరూ నాటకరచన మవలంబింపకుండి యుండవచ్చును. రెండవది దేశములో రూపకకవితావిర్భావమునకు

వలయు పరిశాంతోత్సాహములు లేకపోవచ్చును. ఎట్లైన
ననేమి యాంధ్రవాఙ్మయ ధురంధరులగు మహాకవులెవరును
నాటకములవ్రాయలేదు. నూరనకాలములో వీధినాటకము
లాడబడుచుండెననుటకు నందియము లేదు. ప్రభావతీప్ర
ద్యుమ్నమందలి నటప్రశంసనుజూచినచో నూరనకాలమందు
కొన్నిరకముల నాటకము లాడబడుచుండెననియు, నటులు
ముచ్చుచేతల కీయుకొనుచుండిరనియు, రాజులు కొన్నిసమ
యములందీనటులను రాజ్యతంత్రమం దుపయోగించుకొను
చుండిరనియు తెలియుచున్నది. ప్రాయశః ఆకాలపు నాటక
రచనము అభినయము పెద్దచదువులెరుగని శూద్రజనములపా
లబడి వారిచే జనవినోదముకొరకు ఆచరింపబడుచుండెనని
దోచును. ఇట్టి శూద్రమేళములాడుచుండిన నాటకములు
హిందూదేశములోని నానాప్రాంతముల వ్యాపించి ప్రజాపోషి
తములై ప్రాకృత వాఙ్మయాంశములై బరగుచుండెనను
మాట కావంతయేనిసందియముండదు. కాని వాటివ్రాత
ప్రతులు లభించవు. బహుశః నటులు కులక్రమాగతముగ
కర్ణాకర్ణికగ నీయాటలను నేర్చి యాడుచుండిరి. ఇవి లిఖిత
వాఙ్మయములో జేరలేదు. రాజసభాగారవమందికొనలేదు.
పండితామోద మనుభవించలేదు. చాళుక్యభూపాలురనాటి
యాంధ్రవాఙ్మయము పౌరాణికస్వభావము గల్గియున్నది. ఆ
తరువాతి యాంధ్రసామ్రాజ్యమగు విద్యానగరపు కళాపోష
ణములో ప్రాబంధికకవిత్వ మభిమానింపబడినదేగాని నాట్య
విద్య రాచమర్యాద లందికొనలేదు. ఇది శూద్రాభినేతల
యాధీనముననుండి ప్రాకృతనాట్యసమాజములచే నవలంబింప

బతుచుండెననుట వాస్తవము.

విద్యానగర సామ్రాజ్యమంతరించిన వెనుక దక్షిణఖం డియాను ప్రాభవము వహించిన హిందూరాజ్యాను మహారాష్ట్రరాజులది. అంతకుముందు గోల్కొండనవాబులు వీధి నాటకముల నాదరించుచుండిరని తోచును. కూచిపూడివారికి తానేషా కొన్నిమాన్యములొసంగెనని చెప్పుచున్నారు. మహారాష్ట్రరాజ్యము దక్షిణాదికి వ్యాపించులోపలనే సిద్ధేంద్ర యోగి మున్నగు విష్ణుసంకీర్తనులరుదెంచి తెలుగు బ్రాహ్మణ నటులకు నృత్యగీతాభినయములతోగూడిన భాగవతకాలక్షేప మును గరపియుండిరని దలచవచ్చును. ఘూర్జరసంపర్కమున, పండరపురిసాంప్రదాయమున, గణేశోత్సవముల జరుపు నాచారమున, మహారాష్ట్రులు భజనభాగవతాదికాలక్షేపముల నభిమానించుచుండిరని దలచవచ్చును. వీరువచ్చునరికి తెలుగుదేశములో కొందరు బ్రాహ్మణులు భాగవత ప్రదర్శనమందు శిక్షితులై యుందురు. కాని ఉషాపరిణీయము, శశిరేఖ మొదలగు నాటకములను వీరిటీవల గల్పించుకొని యాడనేర్చి రిమని చెప్పుచున్నారు. అందుచేత మహారాష్ట్రప్రభువుల కాలమునకు గొల్లభాగవతులు మొదలుగాగల శూద్రనటులు వీధినాటకములరచించి యాడుచుండిరని దలచవచ్చును.

హోసలరాజపుంగవులు కర్ణాటకులయ్యును దేశభాషలందు తెలుగుతెన్నయని మన్నించినటులనే మహారాష్ట్రభూపాలురు తంజనగరములో కుదురుదగిలి స్వస్థులై యుండి తెలుగుపాటకులను, కవులను, నటులను, ముచ్చివాండ్రను రావించి గారవించినట్లగుపడును. తంజావూరిరాజులు పెక్కు తెలుగు

నాటకములనాడించి వానిపాఠములను తాటాకు రేకులమీద వ్రాయించియుంచినారు. వీనికట్టడి ముమ్ముందు విచారించి యావల కొన్నిపట్టులను వుదాహరించెదము. నాటకములను రచించిన కవులెవ్వరో నిశ్చయముగ నిర్ణయింపజాలము. వీరి కాలముగూడ తెలియదు. ఎవరురచించినను యివిచాలవరకు రాజులపేరిట బ్రివర్తించుచున్నవి. రాజచరిత్రములు ప్రిభాకరశాస్త్రిగారి పొత్తమువగాననగును,

---

II.

తంజావూరి సరస్వతీమహాల్‌లో సుమారు అరువది తెలుగునాటకములు కలవని కొందరు పత్రికాముఖంబున వెల్లడించిరి. కాని మొదటిజాబితాలనుకూర్చిన గోపాలయ్యరుగారు తెలుగులిపిలో వ్రాయబడినయితరభాషానాటకములను తెలుగువానిగ బొరపడినందున యీసంఖ్య యింతపెద్దదిగ నగుపడినది. పుస్తకములన్నీ వెదకిచూడగా యిరువదియెనిమిది నాటకములే మాకు దొరికినవి. ఒక్కొకదానికి అనేకప్రితులు గలవు. ప్రతులన్నీ సంపూర్ణముగ లేవు. వీనిలైనంతవరకు సంపూర్ణముగనున్న ప్రతినే గ్రహించి చదివినాము. వాప్రిత ప్రతినంబరు 466–630 మధ్య యీ యిరువదియెనిమిది నాటకముల ప్రతులు వున్నవి. ఇవి సత్వరముగ జీర్ణించిపోవుచున్నవి. రూపకనామమును, కవినామమును దిగువ నుదాహరించుచున్నాము.

నాటకనామము.		కవినామము.
వల్లీకల్యాణము.	... ...	శాహరాజు

నాటకనామము.	కవినామము.
గంగాపార్వతీ సంవాదం ...	శాహరాజు
పార్వతీపరిణయం, ...	,,
పార్వతీకల్యాణం.	,,
విఘ్నేశ్వరకల్యాణం	,,
రతికల్యాణం.	,,
రతిపరిణయం.	,,
శివకామసుందరీ పరిణయం ...	,,
రుక్మిణీసత్యభామ సంవాదం ...	,,
సరస్వతీకల్యాణం ...	,,
కిరాతవిలాసనాటకం ...	,,
శాంతాకల్యాణం ...	,,
సతిపతిదాన విలాసనాటకం ...	,,
లీలావతికల్యాణం ...	,,
జలక్రీడానాటకం ...	,,
ప్రాకృతనాటకం ...	,,
రామపట్టాభిషేకం ...	,,
భక్తవత్సల విలాసనాటకం ...	,,
ప్రబోధచంద్రోదయము ...	సూరయ్య
పారిజాతాపహరణము ...	మాతృభూతకవి.
గణేశకల్యాణము ...	రంగనాథుడు
విఘ్నేశ్వరకల్యాణము ...	ఏకోజీరాజు
కొరవంజి ...	గిరిరాజు
రాజకన్యాపరిణయము ...	,,

సర్వాంగసుందరీ కల్యాణము ... గిరిరాజు
శచీపురందరనాటకం ... త్ర్యయంబక
బాలకృష్ణవిలాసనాటకం ... అకన్నలింగోజీ

ఈ నాటకములలో మాతృభూతకవి పేరట బరగు పారిజాతాపహరణము మన కూచిపూడిభాగవతు లాడెడి భామాకలాపమునకు తుల్యముగనున్నది. ప్రాయశః అపార మే కావచ్చును. గాన దానిని మేము సంగ్రహించలేదు. చల్లా సూరయ్య అనునాతడు రచించిన ప్రబోధచంద్రోదయము సంస్కృతమూలమునకుగల గౌరవమునుబట్టి కడుం గడు మాననీయమై సంపూర్ణముగ కాపీచేసి ముద్రించవలసిన యోగ్యతనొప్పుచున్నది, కాని, పుటకూండ్లిండ్లలో మొదలును తుదియైన సాంబారుచే శక్తిచచ్చుచుండ నోపక లేక కాలావకాశముచిక్కక, మచ్చుకొరకు కొంతభాగమునే వ్రాసియున్నాము. మిగిలిన నాటకములను కథాసందర్భము కొన్నరంగావస్థలు తెలియునట్లుగ సంగ్రహించి నోట్సునీ సుకొనియున్నాము. వీటిలోని సామాన్యలక్షణములను వేర్వేరు తలకట్లక్రింద విమర్శించెదము.

—♦ భాష ♦—

తంజావూరి నాటకాలు శూద్రపాత్రములనుండి వ్రాతకు దింపబడినవని మానమ్మకము. గిడుగురామమూర్తి పంతులుగారు వీని వర్ణక్రమములో పండితజనంబులు పనివడి రసవంతమనిమెంచి ప్రయోగించిన గ్రామ్యసూచనలు పొడగట్టుచున్నారు. కాని, పండితులు పదవ్యుత్పత్తి నెరింగిన నారు "సీత" ను "శీత" యనియు "వృత్తాంతము" ను

"వృత్తాంతము" అనియు వ్రాయరు. ఇటులనే యెన్నేని యసంస్కారి వర్ణక్రమంబులు నామవాచకములపట్ల నగు పడుటచే, శ, స, చ, లభేదము గమనింపబడకుండుటచే, యివి పండితప్రయుక్తములు కావనియు, శూద్రవాచికముల నుండి వ్రాయబడినవనియు, నెంచుచున్నాము. తరువాత కన్నులగట్టు ముఖ్యాంశము పూర్ణానుస్వార తరువాత వచ్చెడి హల్లును ద్విత్వమొనర్చుట "చేయించి రావించి" "చేయించ్చి రావించ్చి" అని వ్రాయబడియున్నవి. ఈద్విత్వము క్రియా పదముల పట్లనేగాక నామవాచకముల యెడకూడ నుపయోగింపబడినది. తాటాకు చిరిగిపోవుటను తలపున దీర్ఘ ఆకారము హ్రస్వముగ కించిద్భేదముతో సూచింపబడినది. కాని యీసంజ్ఞ సార్వత్రిక మగుటవల్ల దీర్ఘముగ మార్చి కాపీచేసుకొన్నాము. ద్విత్వము ఆనాటి తంజావూరినాటకాల ప్రత్యేకాంశము కాదనియు, యిప్పటికిని కోమటిలెక్కలందును, వ్రాతలందును, బిందుతరువాతి హల్లును రెట్టింపుచేయు నాచారమున్నదనియు, అబ్బూరి రామకృష్ణారావుగారు చెప్పినారు. దీర్ఘఏత్వము యెచ్చటను వ్రాయబడియుండ లేదు. చంచ్చులరాజును చెరిశేనాని చేరిసేనాని అనుకృతిగ వ్రాయబడినది. ఇటులనే ఈ, ఓ మొదలైన ఊర్ధ్వగాములగు దీర్ఘాచ్చుసంజ్ఞలు హ్రస్వములుగ వ్రాయబడినవి. ఇవి తాటాకుమీద కుదరనందున నిట్లు వ్రాయబడినవనియు ఆనాటి ఆదేశపు వుచ్చారణను దెలుపు నిదర్శనంబులుగ నెంచకూడదనియు, నాకు దోచుచున్నది. ఎటులైనను అర్థ సౌకర్యముకొరకు ముద్రణా సౌకర్యముకొరకును, అచ్చు

లలో మార్పులనుచేసి మేము ముద్రించుచున్నాము. మిగిలి నవట్లు మూలములోనున్న వర్ణక్రమమునే కాపీచేయుచున్నాము. ఇదివరకు సుప్రసిద్ధాంధ్ర కావ్యములను సంస్కరించి ముద్రింపించుటలో సంపాదకపండితోత్తములు సంపూర్ణముగ నాంధ్రవ్యాకరణమును పరిశోధించిచూడక తమ రెరింగిన పదజాలమును ప్రమాణముగ గైకొని, వ్రాతప్రతులను యిచ్ఛవచ్చినట్లు మార్చి సంస్కరించుచుండిరి. తిరువాతి గిడుగు రామమూర్తి పంతులు మున్నగు సంశోధకులు, వీని లోపములను గనిపెట్టి వ్రాతప్రతుల శబ్దసౌష్ఠవమును గుర్తించి సులభభాష్యము మర్చి పండితులు తప్పుగ నెంచిన పదములు సాధుప్రయోగములని సాధించియున్నారు. ఇట్టి ప్రమాదము మా ముద్రణమునట్లు జరుగకుండుటకు వ్రాతప్రతి ననుసరించియే ముద్రింపదలచినాము. అదికాక మనము విచారించు విషయము నూరు నూటయేబది సంవత్సరముల క్రింద తంజాపురి మహారాష్ట్రరాజులను వినోదపరచిన భాగవతుల రూపకపాఠములు. వాటిని ఆనాడు అచ్చట వ్రాయబడినరీతిగ నచ్చొత్తించుటలోనే యందముండును. వాడబడిన పదములుకొన్ని ఉచ్చంపు వైదికపు ఖత్తులో అస్తా యిస్తా, అస్తా మున్నగురీతులనున్నవి. ఇవి యిటీవలి పగటి భాగవతపు బ్రాహ్మణవేషాల హాస్యభాషగ నుపయోగింపబడుచుండినను, ఆనాడు యీప్రయోగములను వైదిక బ్రాహ్మణులే వాడిరని నమ్మజాలము. ఈయుచ్చారణ వైఖరి దక్షిణదేశమందును కరాటకమందును నివసించుచుం

డెడి తెలుగువారల సంభాషణమందు సామాన్యముగ నగు పడును. బ్రాహ్మణులుకూడ నీనిసే వాడుచుందురు. అంధ్రబ్రాహ్మణులు దక్షిణాన్నై బుతులకు వలసపోవు కాలమునకు పూర్వము మన దేశభాషయందీ ప్రయోగము లుండి, యిచ్చట నవిమార్పుజెందినను అచ్చట మార్పొందక నిలచి యుండవచ్చును. లేక అచ్చటి ప్రత్యేకపరిస్థితులవలన నీప్రయోగము లేర్పడియుండవచ్చును. లేక మనదేశపు భాగవతులు, వైదికుల సంపాదనార్థము సమస్తకర్ణాటకాది దేశముల కేగి యచ్చటనుండి యీపదములను దెచ్చియుండవచ్చును. మేము చదివినంతలో మాకగుపడిన విచిత్రప్రయోగముల నొకపట్టీగా నివేదించుచున్నాము.

నాటకములలో అచ్చటచ్చట పద్యవృత్తములు చేర్పబడినవి. వ్రాతప్రతులందు గణదోషములు కొన్నితావుల గన్పడుచున్నవి. ఇవేకాక పద్యాంతమందు భాగవతులు స్వతంత్రించిచేర్చిన వృత్తలక్షణవిరోధమైన తోకలగుపడును. ఇందువల్ల పద్యముల జదివినవారు వ్రాసినవారు వృత్తరీతిపాఠము ననుసరించి నడచినవారనియు కావ్యలక్షణము నంతగ నెరింగినవారు కారనియు, విశదమగును. గద్యవాచకములలో నచ్చటచ్చట ప్రౌఢశైలిలో విజృంభించు ప్రయోగములు కానన గును. దరువులు, పాటలు, ద్విపదములు, మాత్రము, ముద్రలు మూటగట్టు తెలుగుపలుకులతో కర్ణపేయముగ కూర్పబడినవి. శృంగార రసమందివి చెప్పవలసినట్లుగ నందగించియున్నవి. ఈ నాటకముల భాషావిశేషములను మెచ్చుతునకలవల్ల చదువరులు మున్ముందు జూడగలుదురు.

—: నాటకపు కూర్పు :—

ఈనాటకమును కూర్చుటలో కొన్ని దరువులను, పాటలను, వృత్తములను, సంభాషణవాచకములను, చేర్చి పెట్టుకొని వాటినే పెక్కునాటకములందు సందర్భోచితముగ పాడినట్లగుపించును. కథాదియందు సూత్రధారుడు చదివెడి ద్విపదమాత్రము ప్రత్యేకముగ నేనాటకమున కది యేర్పడియున్నది. ఇందు కథాసంగ్రహ మర్పింపబడును. ఆటలన్నిటి కట్టడి తెరవును సామాన్యలక్షణముగ నేర్పరచి దిగువజెప్పుచున్నాను.

1. మునుమొదలు దనరాపాటలరీతిలో

> ‘జయపార్వతీరమణ జయమనోభవహరణ
> జయభుజంగాహరణ జయ జయ’

అను పాటలుపాడబడును. సూత్రధారుడు పాటగాండ్రతోకూడ రంగస్థలంబున కేగుదెంచి వీనిని పాడునో లేక సూత్రధారుడొక్కడే వచ్చినిలచి వీనిని పాడుచుండ వెనుకనుండి మేళగాండ్రిరు చరణముల నందికొని అనుసరింతురో తెలియదు. సూత్రధారుడొక్కడే మున్ముదలు ప్రవేశించును అని మా నమ్మకము.

ఈపాట అయినతరువాత కొన్ని శ్లోకములను శివపార్వతీ బ్రహ్మవిష్ణు పరంబులుగ చదువుదురు. ఈశ్లోకములు నాటకములకొరకు గల్పింపబడినట్లగుపడవు. అంతకుముందు వాడుకలోనున్న ప్రాక్తనపద్యములనుండి యివి సేకరింపబడియుండవచ్చును. తరువాత మంగళము పాడబడును. ఆవల విఘ్నేశ్వరుని దలవగ నాతడు ప్రత్యక్షమగును.

2. విఘ్నేశ్వరుడు ప్రవేశించుపట్టున సూత్రధారుడొకదరువును చదువును. అది

‹ వేడుకతో గణముఖ్యులుగొలువగ
మోదకహస్తుడు ముదమున వెడలెన్ ,

అనుకృతిగ నుండును. గణపతి ప్రవేశించిన తరువాత మిక్కిలి ప్రౌఢమగు పదగుంభనముతో ధమధమలాడు శ్లోకములను చదివి గణపతిని సేవింతురు. గణపతి నిర్గమనము సూచింపబడియుండలేదు. కాని ప్రార్థన అయినవెనుక గణపతి నిష్క్రమించునని తలచెదము. గణపతికి మాటలు లేవు.

3. అంతట సూత్రధారుడు ‹‹ అవురా యీవిధంబున విఘ్నేశ్వరుని పాదపద్మంబులకు వందనమాచరించి యాతదనంతరంబున అభీష్టదేవతా వందనంబు గావించి సభానాయకాదుల వర్ణించి ...... బను నాటకంబు కథాక్రమముగా వినిపించేము. వినవాధరించరయ్యా ’’ అని ద్విపదలో కథావృత్తాంతమును చెప్పును.

4. పిమ్మట వికటాంగుడను ఆస్థానసంతోషి రాక దెలిపెడి దరువు చదువబడును. వికటాంగునకు సూత్రధారునకు కొంత సంభాషణము జరుగును. ఆవల, రాజు ప్రవేశించును. ప్రవేశించి కటికవాండ్రను పిలచి వారివల్ల క్రమముగా పురోహితుని మంత్రిని మిగిలిననాటక పాత్రములను పిలిపించును. ఈపిలుచుటలో పొడుగునా సూత్రధారుడు ప్రవేశింపనున్న పాత్రవేషమును స్వభావమును నడక తెరవులను దెలిపెడి పద్యమొకదానిని దరువొకదానిని చదువును.

ఈప్రవేశపద్యములు దరువులు, ఆనాటిఆహార్యాభినయపద్ధతుల నుదేటపరచుచుమనకు మిక్కిలి యుపయోగకారులుగనుండును.

ఈవేషములు, దుస్తులు, రంగమర్యాదలు ఆనాటి లౌకికపద్ధతుల ననుసరించి యేర్పడినవిగ దోచునే కాని భరతశాస్త్రానుమతముగ ప్రాచీనసంప్రదాయము ననుసరించి కూర్చబడినవిగ కనుపించవు. అనగా పురోహితులు, బోగమువాండ్రు, తలవరులు, కోతికవాండ్రు, వేటకాండ్రు, ఆటవికులు, మొసకలవాండ్రు మున్నగుజనంబు లానాడు గానుపించిన యథారూపవేషములనే సూత్రధారుడు దరువులందు సూచించును. పాత్రాభివర్ణనము స్వాభావికమే కాని సాంకేతికముకాదు. శాస్త్రీయముకాదు. ప్రతిపాత్రము ప్రవేశించునపుడు కటికవాండ్రును ఆపాత్రయును కొంత హాస్యసంభాషణ జరుగును. లోపల ఆస్థానములోచేరిన పాత్రములు కథోద్దేశ్యమును తెలుపుకొనుటతప్ప వేరొండు సంభాషణముసేయరు. ప్రవేశించినపాత్రలు నిర్గమించరు. ఈరీతిగ నొక్కొకరేవచ్చి నాట్యరంగమును జేరినవెనుక సీతాకళ్యాణాది కథాంశము నెరవేర్చబడును. ఆవెనుక మంగళముతో కథపూర్తియగును.

5. అచ్చటచ్చట చాత్యక్రియ, నాయికా నాయక సంభాషణములు దరువులలో జరుపబడును. వీనియందు పచ్చిశృంగారము కనపడుచుండును. వల్లీదేవి కుమారస్వామి కొరకు విరహతాప మొందుచు పలికిన పాటలు యిందునకు తార్కాణము. కొన్నితావుల ప్రబంధికపద్ధతులలో చంద్రదూషణాది విప్రలంభావస్థలు విస్తరింపబడినవి.

మొత్తముమీద యీనాటకములు గేయరూపక
ములు. నాటకపాత్రిలమధ్య నెక్కుడు సంభాషణముకాని,
కథావస్థలలో అచింతిత వ్యవహారము తీర్పుడుటగాని, నాట
కపాత్రిల స్వభావోన్మీలనముకాని, సంధినిబద్ధమైన కథా
విస్తరణముకాని, యగుపడవు. హాస్యప్రసంగము పాట
కత్తెలో నుచ్చారణప్రధానముగ నుండును. పాత్రిలందరు
తమ తమ వేషములదాల్చి రంగమున ప్రివేశించుచు, వొక
విధమైన వికృతవేష ప్రిదర్శనమువలె (Tablaux) నుండును.
అంతేగాని నాటకలక్షణములు వీనియందు కానరావు. ప్రివే
శముల దెలుపు దరువులవల్ల ఆహార్యాభినయ సందర్భములు
దెలియుగావున వాటిమచ్చులను దిగువ నుదాహరించెదము.

—: ప్రి వే శ ము లు :—

వికటాంగుడు :— దరువు.

భట్టానామాముమూబెట్టి బారికాలం కేలబట్టి। చట్టె
పైని దుప్పటిగట్టిగగప్పి। జుట్టూనిండాపూలుజుట్టి మిట్టావం
డ్లుమొగబెట్టి! అట్టాహాసముతో వికటాంగ్గూడువచ్చా॥

కాపువాళ్లు :—దరువు.

ముల్లుకోలలుచేత కొంటూ। నోటజొల్లుగార వదరు
కొంట్ట। మూల్లెబెదరి చూచుకొంట్ట। కాంపులెల్లవచ్చిరి
మొక్కుకుంట్ట॥

వేటకాండ్రు.

వంక్కవిండ్లబ్బులు వలలుకత్తులుబట్టి। బింక్కము
మీరంగ్గబిరములాడుచు। కొంక్కక పొంపులు కొంట్టవెంట
కాండ్లు। పూర్తిగపెడలిరిపుడు వింత్తగనూ॥

చెంచురాజు:—వృత్తము.

అంచితమైన విల్లు తన హస్తమునందు బూనికాం
త్తులన్మించి ఫాలదేశమున మేలగు జేగురుబొట్టు మీరగా
చెంచులవారు కొల్వగను శ్రీకరులై తనకొల్వుజారగా
చెంచులరాజువచ్చె నలచిత్రముగాగ విలాసవైఖరిన్॥

ఈరీతిగ నాయానాటకములలో పాత్రప్రవేశము కన్నులగట్టినట్లు చెప్పబడినది. సందర్భవశమున వాటి నుదాహరించెదము. వీటి ననుసరించి మన ప్రస్తుతనాట్య రంగములు ప్రాకృత పాత్రభూమికలను యేర్పరచుకొన వచ్చును. కొన్ని దరువులనుకూడ సంగ్రహించవచ్చును. ఇదికాక కథాదియందు కథాసంగ్రహమును ద్విపదరూప మునగాని సంభాషణలోగాని, తెలియజెప్పుపద్ధతి యాదరణీ యమనియే తోచును. ధార్వాడవారు వచ్చివెళ్లిన క్రొత్త లో తెలుగు స్టేజినాటకాల సూత్రధారులు, గద్యమందు కథాంశమును, తెలుపుచుండిరి. క్రొత్త ఆటను క్రొత్తగ చూడవచ్చినవారికి కథాంశము దెలియజెప్పవలసిన యగ త్యముండును కాని, మరలజూచువారికిది వృథాకాలయాపన ముగ దోచును. ఇప్పటి ప్రేక్షకులలో పెక్కుమంది చదు వనేర్చినవారు గాన కథాంశములను ముద్రించి పంచిన చాలును.

—: విచిత్రప్రయోగములు :—

సారిరాగా ; సారిరాంగా. (గుఱ్ఱపుషికారువెళ్లగా)
తదనంతర విధానం బెట్టుంటేను.
విఘ్నేశ్వరుడు వచ్చేమార్గంబే విధానమంటేను.

వచ్చినాండు.
తోడ్కొరారా (ఉత్తమపాత్ర కుమారస్వామి భాష)
శరణు శరణయ్యా కొమారస్వామీ
సామీ ! (ప్రభువును సంబోధించుట)
మీరు ఆయుధాలతో ముస్తీదుకారోయీ !
తెలియపల్కరించవోయీ (తెలియజెప్పవోయి)
మేముయెఱగమె (ఎరుగమె)
యెందిరా (ఏందిరా ఏమిటిరా)
అద్ధ్యా (అదిదా ! అదే)
వస్తున్నాడు గంట్టె (కనుక) మరిగంటే అనేమాట
కథారంభానికి వాడుచుందురు.
ముస్తీదుసేసి [తయారుచేసి]
తోడకరావోయి.
వెంటకాండ్లు [వేటకాండ్లు]
రాంగా
అయ్యవారిని (పురోహితుని)
మాబాగు (మహాభాగ్యము)
కటికవాండ్లు (ద్వారపాలకులు)
వినరో (వినండి) కేళో, హేళోవలె
యగడికత్యలు (దాసీలు)
యిత్యరంగున (ఈతెరంగున)
శింగారించ్చి (శృంగారించి)
శ్రిగ్గారవేషభాషా
గొడవ

శేశితి (చేసితి)

మీయాలిముండ్యోయు (నీయాలిముండమోర)

యీపకూతుంను ఇక్కడకూర్చుండు

ఇదిగో సయ్యా సామీ కొలువుకూట (నౌకరు ప్రభువును సంబోధించుట.]

ఉద్యే; అయ్యా; [అచేసూం]

మాప్పిగంట్లు (గంట్లు- కనుక)

పరామసింప్పి [విచారించి- పరామర్శించి]

గోషసను [కోరినప్పుడే పాలుగురియుచుండుట.]

కొంటాటలాడించాను.

సారివెడలివచ్చె.

యక్కడనుంచి పస్తెచెప్పండ [కర్ణాటక తెలుగు రండా చెప్పండా కూర్చోండా]

పుచ్చుకొనేరు (పుచ్చుకొండ్డా ;] పుచ్చుకొనండి]

దొడ్డ [గొప్ప]

ఆడేరు [ఆడుచున్నారు.] పనువడి (పనివడి)

ప్రతిపక్షులుదొరసి వచ్చుటయును.

బంగారుసింఢి

లేకంటే (లేకుంటే)

మొల్లపూవుల పొట్లముల్ విప్పినట్లు

నన్నుయెవరంట్లు అడిగేవు. [నన్ను ఎవరని అడుగుతావు.]

మరిగంట్టె

పరాకు

యక్కడవుష్టివస్తివి. (ఎక్కడనుండివస్తివి.)
కూర్చునవయ్యా
మహాలెస్సాయెను.
తోడ్కొరారా [తోడుగొనిరారా]
మిృగములు (మృగములు.)
మునుకొనివచ్చుట.
పెండ్లికి అడుక్కపోవ్వటంకుకు వచ్చేమూగల
రాండాయెనే

తామెర (తామరక; మాలము.)
పొంకిగా (పొంకముగా) .
వీంపున (వీపున)

—♦ వల్లీ కల్యాణము. ♦—

వ్రాతప్రతులు 467—470 శాహరాజు కృతము.
కథాక్రమము. సూత్రధారుడు చదివినద్విపద :—
మును కొమారస్వామి మదమిూరగను।
తన పితృకొల్వుకు దనరవచ్చుటయు।
వెంటకాండ్లనుగూడి వేటాడబోయి।
మెచ్చున నూవల్లి మెలతనుజూచి
అతిమోహం విభ్రాంతుడై చెలికాని।
అతివ విశ్వాసంబున అనగబంపుటయు।
చెలికానికిని వల్లిచెలికత్తెనపుడు
పలుమాటు ప్రేమ సంభాషణంబులుట।
తరుణిచిత్తాంతంబు తెలియకనే।
ధరునకెరింగించ్చి గొంతని సమ్మతమును।

చెంచ్చులరాజును చేరికేనాని।
కించుబోణిని అప్పుడిమ్మనుటయును।
అరయుచెంచ్చులరాజు అనుమతించ్చుటయు!
పురుహూతని భశాహభూపాలుడేలు।
తంజాపురిని శెక్తి ధనునికి నతికి।
మంజులతరమైన మంగళంబ్బుగుట।
ననుకథలను చాలనమిరిరాజిల్లు॥

వ॥ అవురా యీకృతినుదార శృగారవేషభాషాది భూషితంబ్బుగ శిరిశాహమహారాజ పనీతంబైన కొమార స్వామి కళ్యాణంబ్బనెడు నాటకంబ్బువందు తొలుత కుమార స్వామి కొలువుకువచ్చుట ముందు ఆస్థానసంతోషిమైన వికటాంగుడు హెచ్చరికదెల్పవచ్చే మార్గంబెట్లంటేనూ:—

కుమారస్వామి వేటగాండ్లనుకూడి పూపొదరింట విశ్రిమించివుండే అవసరాన వల్లీదేవి చెలికత్తెలతోగూడి విలాసంగా వచ్చేమార్గము.

ద్వి॥ కనకాంగివయ్యారి నలినిమిత్రారి।
మనశిజుసతిచిల్క। మరువంపుమొల్క।
అంగజుపూతోంట। అద్దంపుకోట
బంగారుబొమ్మ సోంపైనపూరెమ్మ।
వలరాజుశొంకు చెలువగుచిగురాకు।
వలపులటెంకి జవ్వాజిమొల్వంకి॥

వల్లీదేవి విరహతాపము. దరువు.

యింత్తిరో వానిపొందు యెన్నాడుగల్గునమ్మా ముద్దుగుంమ్మా। తాళజాలనె ముద్దుగుంమ్మా। వింతాగవాసి

మోవి విందమూ శేయుచున్నాడే। వలరాజు కేళీని వానిగూడు చెప్పాడే। ......

తాళజాలనే చెలియారో యెంతని దెల్పుదు చెలియారో

—♦ సీతాకళ్యాణము. ♦—

(వ్రా ప్ర) 530—86 శాహ రాజు.

ఈకథ జానకీపరిణయ వృత్తాంతము. ఇందు నాటకశాలస్త్రీలు వచ్చేమార్గము :—

సీ॥ కురులపైనెత్తావి సరులుపిసాళించ
కలికిచూపులు నీటులొలుకుచుండ
మెరుగుగుబ్బలపైట చెరగుదువాళించ
హారువుముత్యపుసరుల్ మురుపులీన।
జాళువా యందెల ఘల్లని మ్రోయ
గిలుకుమెట్టెలసద్దు గుల్కరింప।
బంగారురవికడాల్ శృంగారమలరంగ
పలుకు తేనియలొలుకుచుండ।
చిత్రరుబొమ్మచందంబు చెలువుమీర।
చిత్రజునిమాయవైఖరి శ్రీచెలంగ।
కొలువుభోగంపుచానలై అలర జనరు।
కొలువు సేయంగవచ్చిరి చెలువొసంగ॥

రాజులప్రవేశము. దరువు :—

వెడలిరిపుడు రాజులు। వెడలిరిపుడు। వెడలిరిపుడు పుడమిపతులిరుగడల ముత్యపుగొడుగులుంచ। మేటిగామువ్వాటికి తమసాటిలేదని మాటలాడుచు। హరునిచాపము విరుతుననుచు మురియుచును దొరలు। మిక్కిలి గరిమమీరగ॥

ఈనాటకములో కటికవాడు హెచ్చరిక తెలపవచ్చే మార్గం :—

సూత్రధారుడు :— వోయి నాయడ నివుయెవరు యక్కడ నుండి వచ్చినావు తెలియపల్కరించ్చవోయి ॥

కటికవాడు :— నేనా । నంన్నా నంన్నెఅడుగు తునారు మీరుఅయ్యాకోడక నంనెరగవు॥

సూత్ర — మెముయెరగమె । తెలియజప్పవోయి.

విక — మీరెవరా.

సూ :— మేము భాగవతులం

విక :— మిరేనా ఆబ్బాగవతులు

సూ :— అవునోయి జాణకోతి నివెవరోయి తెలియజప్ప వోయి.

విక .— నన్నెరగవ్రట జనకయ్యవాకిటి గొల్లవాడురా నేను.

సూ :— కాదురా జనకయ్య అనగా యెంద్దిరా జనకభూపా లుడని చెప్పరా.

విక :— అద్దా అద్దా

సూ :— మంచిది గట్టిది యిక్కడివచ్చినపని యెమోయి తెలియజప్పవోయి.

విక :— మారి మాజనకమహారాజు యిక్కడ కొల్వుకువస్తు న్నాడు. గంట్టి అంద్దుకు తోరణాలుచల్లి నీళ్లుకట్టి ముస్తుదుసేసి విడిడిగిడి దివ్వులుపగిలుప బియ్యం గియ్యం పప్పు గిప్పు నెయ్యి గియ్యి అంత్తాడెత్తె రెండువిని యూ గాలవారు ముస్తుదుగావుండరోయి.

సూత్రి :— మంచిది. ముస్తిదుగావుంచున్నాము. మీదొ
రను తోడకరావోయి-

—♦ సర్వాంగసుందరీ కల్యాణము. ♦—557. గిరిరాజు.

ఇందు శాహరాజు వివాహవృత్తాంతము వర్ణింపబడి
యున్నది. కటికవాండ్లప్రవేశము.

దరువు ॥ వెండి బెత్తాములు బట్టి । విభూతి పెండికట్లు బెట్టి ।
ఖండేంద్రు ధరునిసన్నిధికి కోకవాండ్లు వచ్చిరి.

కరణంప్రవేశం

ధోవతిపైన దుప్పటిగట్టి । ఘుట్టిఘుంటమూరుబట్టి కర
ణంవాడు వచ్చెను.

వేశ్యమాతలు పాతచీరలుకట్టుకొని శివదర్శమునకు
వత్తురు.

సాతానిదరువు ॥ తిరుమాలబొట్టుబెట్టి తిరునామమునుబెట్టి
తిరువల్లిచదువుకొంటూ తిరుసాతానివాడు వచ్చె.

(సర్వాంగసుందరి ప్రవేశం)

ద్విపద ॥ మరునిపట్టపుదంతి మరువంపుబంతి । పరగు
చిత్రరుకొమ్మ బంగారుబొమ్మ । వెన్నెలతోట్యాట విరువాది
తోట । ఉన్నవమణిప్యాట అద్దంపుకోట । అలినీలసమవేణి
అంబుజపాణి । చెలులలోనిమితారి చిగిలికతారి । వన్యలను
వన్య రాజుకన్య । చెన్నురావెడలెను చిత్రంబుమీర ॥

శాహరాజు శివరాత్రిపూజచేయుచుండ సర్వాంగ
సుందరి కనుపించును. (కనుగొని మోహించి కడునుతియించి
మన శిజుచేజిక్కి మమతలసోక్కి.' మంత్రిచేత ఆపిల్లతల్లి
దండ్రులకు కబురంపును. ఇంతలో సుందరికూడ శివుని

ధ్యానించి పరిత్యక్తముగాగ శాహేంద్రపొందును అర్థించును ఆవల వివాహమగును.

551 —♦ ద్రౌపదీకళ్యాణము ♦— శాహరాజు.

అవురా యీవిధంబున వేత్రికరునిచే కొలువుకూటంబు శృంగారించ్చిన వార్త విన్నవాండై దృపద ధరణీమండలాఖండు సకలభూషణ భూషితుండై నిండుకళలమీరు తొగలరాయని కైవడి తన నిత్యకొలువుకు వచ్చేమార్గం.

రాజు కటికవాడ్రను బిలచి, 'మన పురోహితుడైన అయ్యవారినిపిలువరా?'

కటిక :— మాబాగు

యీవిధంబున దృపదరాజు ఆజ్ఞావలంబనంబున వేత్రకరుండ వహితుండగుచు హితపురోహితుంబిల్వ నతండమందానందకలశ పారావార వీచీనిచయంబుల నోలలాడుచు రాజసభాంత్తరం చేరవచ్చేమార్గం; దృష్టద్యుమ్న్యుని ప్రవేశము

దరువు :— వింతఠీవిగా వెడలె దృష్టద్యుమ్నుడు వింతఠీవిగా వెడల్యా

కంతుజంత వసంతుల మించిన జక్కదనముతోడ

తొడవులు మెరయు యిరుగడల భటులుగొల్వ

తడయక రత్నాలగొడుగుల నీడలను ॥

తలవరులరాక :—

మెరయు తుపాకుల కరములబూని। తలవరులరుదెంచిరి కడువింతగను

దృపదరాజు దృష్టద్యుమ్ననకును పురోహితునకును తలవరులకును ద్రౌపదీకల్యాణ మొనర్ప నాజాపించి చాటింపిం

చిన సకల భూనాథులరుదెంచిరి. వీరిప్రవేశములు ఆహార్యలక్షణములు పెక్కుదరువులలో వర్ణింపబడినవి. దుర్యోధనాదులు పాండవులువచ్చిరి.

ద్రౌపతి రాక :—

తళుక్కు తళుక్కున మెరయు తొలకరిమెరుపు నిలుకడై నిలచిన పోలుపున। వొయ్యారముననెడలె తియ్యవిల్లు శరమన శౌర్యులందరుగొల్వ నెయ్యమున ద్రౌపతి కన్యా।

రాజులందరు యీమెనుచూచి వర్ణించుకొందురు. ద్రౌపతి గారికి నమస్కరించుచు. అంతట దృష్టద్యుమ్నుడు ద్రుపదుని యాజ్ఞచొప్పున వివాహప్రతిజ్ఞలను జలధరగర్జితాధిక గాంభీర్యభాషణంబులతో ప్రకటించును. విల్లువిరచుటకు రాజులువెడలేమార్గం :—

వెడలిరిపుడు రాజులు వెడలిరిపుడూ। వెడలిరిప్పుడు పుడమిపతులియెగెడల। ముత్యపుగొడుగులలరంగ కడిమి। భుజబలగర్వములతో తడయక నాయంత్రిమత్స్యమేయంగ మేటిగా ముమ్మాటికిని సాటిలేదని మాటలాడుచు.

అపురా యీవిధంబున మేరుమందర చందంబగు కోదండంబు పలక్షించి గగనంబున యంత్రపయశ్చరంబ్బు నేత్రింబుల కగోచరంబైి జలప్రతిఫలిత ఛాయారేఖమై ప్రవర్తించినకని తలలూంచి నిర్వారగంది తమలోతాము చనవున ద్రౌపది గొడవచాలుచాలు అనపలికిరి. మాయా విప్రుడైన అర్జునుడు విల్లువిరచవచ్చే సమయాన బ్రాహ్మణ సమూహాము తమలో వొకనికి శౌర్యంబొదవెనని సంతో

సభరితాంగరంగుతై వంచలెగరవేసి పలికేమార్గం :—

మెచ్చిమెచ్చి వింతగంటిరా పెద్దోట్ల । వించి బోయూరి జూడరాముక । మంచిగానితోడి వాదురా । వీడు యంత్రమంత్ర మేయవస్సునాడురా । పిల్లజుట్టుచుట్టికట్టిరా మెరపింభట్లు।పిల్లకాయ యంత్రదిట్టరా। సాహసము వీనికెట్లు వలెను బుట్టెరా॥

ద్రుపదునివప్పగింతలు :—

పోయిరావమ్మా । మాయమ్మా । పోయిరావమ్మా అత్తమామలపట్ల భక్తితో నడువుము । చిత్తమున చింతనుండకుమీ। పతియె దైవమని భావించుమీ చాలా॥

దుర్యోధనాదులు కోపగించి ద్రుపదుని భయపెట్టు మార్గము.

కొండల కైవడి నుండెడి ధరణి । మండలేంద్రుల యంత్రమంత్రమున । బెండువలెసేసితి కండ గరువమున । ఖండనమున నిను దండింతుము ద్రుపదా ॥

అర్జునుడు కుంతితో చెప్పునది :—

కం॥ నెరతీవులుగలది రాజ శిఖామణులకైన దొరకినదమ్మా।
తరువున వాడవనిదమ్మా । తిరముగ నొక వింత ఫలము
తెచ్చితినమ్మా ॥

కుంతి :— మీరలో వంచసకొరాదన్నా । మీరు పంచి భుజిం
చుడి యన్నా ॥

వేగులవాళ్ల ప్రవేశము :—

గుదియల చేబూని చద్దికూటిమూటలు వ్రేలాడ ।
ముదమున వేగులవారు ముక్కుమ వచ్చిరిపుడు ।

రతీకల్యాణము :— 538. శాహరాజు.

ద్విపద॥ రహినిమన్మథ మహారాజువచ్చుటయు
రాకేంద్రుపవను లూరహివసంతుడునూ
శ్రీకరంబుగ కొలువులు శాయువచ్చుటయు
కొలుపు వేశ్యలు నంతకుండోదరుండు
వెలయువచ్చుట నంత వేగులవారు
చనుదేరనారాజు సారివచ్చుటయు
యనంత తోరివన వృద్ధులెదుట నుండుటయు
సరణికన్యయు బ్రహ్మచారి నచ్చుటయు
తరళాక్షిరతీదేవి దాదియు సఖియు
చనుదేరుటయునంత సఖియు చంద్రుడును
ఘనత బంధులతోడ కల్యాణ మపుడు
నెరవేర్చుటయు శాహ నరనాథుడొనరించు నవ్యనా
ఇంకొక ప్రతిలో టకము.

ద్విపద ॥ శ్రీమణి విభాసిత శుభాకారు
కారుణ్య రసఝరీకనద శూపారు
పారుష్యకలుషాది భవభయదూరు...యీరీతిగపూర్వ
పాదాంతములగు అక్షరములను తరువాతి పాదాదియం దెత్తి
కొనుచు ద్విపదమాలిక లున్నవి, 541. నంబరు గల రతీపరి
ణయముగూడ దీనికి నకలే. సూత్రధారుడు దరువులు పద్య
ములు చదివినతరువాత అన్నాడు కనుక అవి అనుచుందును.
ఈ నాటకాలు ప్రబంధ లక్షణాలతో కూర్పబడినవి.
పవనునిప్రవేశము. దరువు.

తాపులు వెదచల్లూనట్టి। పూపూలాకొంమ్మాలుబట్టి

భావాజుగోల్వాగా వెడలె వవనూడు బడలికావెడలా
వసంతునిరాక. వృత్తము.

పొలుపుగవింత వింతలగు పూవులదండలుదివ్యవాసనల్।
వెలయుముఖాంబుజాళులకు విందులుశాయంగలోపుదుప్పటిన్
కలితవిచిత్రభూషణనికాయము లెల్లెడ నుల్లసిల్లగా
అలగుల వింట్టిజోడు ప్రియుడైన వసంతుడువచ్చె వేడుకనూ।

విదూషకుడు ప్రవేశము.

చొంగ్గాచారు తుడుచుకొంట్టా। సొట్టచూపు చూచు కొంట్టా। కొంగకాళ్లునీడ్చుంట్టా। కుండోదరుడువచ్చెననపుడు।

వేగులవారు, చద్దిమాటలు కంబళిగొంగళ్లు కోలలు, దుద్దుకట్టెలతో వచ్చిరి. తపంబొనరించు సుందరాంగిని వర్ణించుచూ 'తొలకరిమెరుపుల తొలగించు మెరుగు,' అను చక్కనివాక్య ముపయోగించబడినది. వృద్ధాంగనప్రవేశము.

నడ్డిసార సీలుగుకొంటా। నామస్మరణజే నూకొంటా। దుద్దుకోలా పూనుకొంటా। దొడ్డవృద్ధవనితవచ్చె। బొమ్మల పెళ్లిచేస్తూ, అందముమీరిన మందహాసముల పొందుగ నాడేరు పొలంతులెల్ల.

—♦ శచీపురందర నాటకం. ♦— 547 శాహరాజు.

దేవేంద్రుడు తపోవిఘ్నమొనర్చుచున్న వజ్రదంతుడను రక్కసుని జంపవెడలునప్పుడు దారిలో శచికన్యను జూచి మోహించి మంత్రిచేబిలపించి వుంగరమిచ్చి పంపించుటయు, శాహేంద్రుడేలు తంజాపురమునను వివాహంబుగా వింప; వజ్రివచ్చుటయు అనిమొడికథలచేనమరినవేడ్కదనరెడు శచీపురంద్రనాటకంబుపనువడిఘనుడుశాహేంద్రుడురచించెను.

కపిలకణ్వాదుల ప్రవేశము. వొప్పుగా ముక్కుచు నవ్వుచు పనసలు చదువుచూ వచ్చిరి.

పులోమాసురుడు కుంభోద్భవుని తపోభంగమొనరింప బంపుట, మునులు కపిలాపురంబునకు వచ్చుట, అక్కడ కుంభోద్భవుడు మునులచే దండింపబడుట, అంత పులోమాసురుడు వచ్చి తపోభంగమొనర్చుట, మునులు దేవేంద్రుని వద్దకు వెళ్లుట, రంభాప్రవేశము, దేవేంద్రు డభయమిచ్చి చంద్రస్కాందులను వెంటగొని రక్కసునిజంపనేగుట, చంద్రుని దౌత్యము శచీదేవి, విరహతాపమును నిశాకరుడు ఆలకించుట రాక్షసుడు చంద్రుని యాలోచనచొప్పున శచీదేవిని ఇంద్రునకిచ్చి శరణుజొచ్చి కదనమాపికొనుట.

—♦ పార్వతీ కల్యాణము. ♦ — 508 శాహరాజు.

ఇందలి కథాసంవిధానమంతా పార్వతీపరిణయము వంటిదే. హాస్యప్రసంగములు మాత్రము కొంచెము భేదముగానున్నవి.

505—♦ పార్వతీపరిణయము ♦—శాహరాజు

ముందుగా శుకవాణివచ్చును. తరువాత పార్వతివచ్చి శివుని ప్రార్థింపనాతడు నిజరూపమలర ప్రత్యక్షమగుటయు, సప్తఋషులరుదెంచుట హిమవంతుడు అతని భార్యప్రవేశించుట ఆవల బ్రహ్మవిష్ణు దేవేంద్రాదులువచ్చుట పాగిడిరంభాదులు నద్భుతముగా నాడ శ్రీమీరగపెండ్లి రంజిల్లగానగును.

పార్వతిప్రవేశము.

వెలిపట్టుపుట్టంబు వెలదివెన్నెలగాయ। మెరయవిభూతి చందురునిఛాయ। అలంతిముత్యాల రుద్రాక్షపేరు లెన్నంగ।

ముంజేత జపసరంబుపొసగ । మానవరితంబు శివాధ్యానంబు సూచించ । చేతబంగారునిండ్డి చెవులుమించ । చందురుబోలిన చక్కనినొసలను । పొందుగా భూతిధరించి॥ పార్వతీపరమేశ్వరుల పరిణయపరిశంసలు పచ్చిశృంగారముతో యున్నవి. సప్తఋషులుపరివేశము—రుద్రాక్షమాలికలు జటాభారము ‘ఘనజపాసన యుక్తకమండలులతోడ రకమైన యోగపట్టికలతోడ.’

అరుంధతివచ్చి ‘వేగిరంపెండ్లికూతురుగావె। అమ్మాముద్దులగుమ్మా। అపరంజిబొమ్మా’ అని పార్వతినితొందరబెట్టును.

—♦ సరస్వతీకల్యాణం ♦— 516 శాహరాజు.

610 నంబరు సరస్వతీకల్యాణముకూడ దీనివలె.

ద్విపద॥ శ్రీమోహనవిలాస చిరతరోల్లాస।
కోమల దరహాసగుణగణావాస।
చరణానుతవ్యాస సౌవర్ణవాస।
పోషిత నిజదాస పూర్ణవికాస।
శేషాచలనివాస జితమరుత్రాస।
సేవించితావక శ్రీపదాబ్జములు।
భావించిభారతీ పరిణయంబనెడు।
నాటకంబొనరించె శాహేంద్రుడిపుడు॥

నారదశిష్యుడగు విశారదుడు భారతిని వెదుక వచ్చును. వచ్చి చెలికత్తెయగు చంద్రముఖిని దేవీవృత్తాంతమును జెప్పనడుగును. అంత నారదుడువచ్చి శిక్షించుతరి చంద్రముఖియరుదెంచి కలహముమాన్పి సరస్వతిని పిలచుకొని శాహేంద్రుడింటికి తెచ్చును. అంతట నారదుడు

బ్రహ్మవద్దకువెళ్లి వాణీసౌందర్య మెరుకపరచును. వేల్పు పెద్ద మరుకోలల కాగలేక సావిత్రిని బ్రతిమాలుకొనును. వారిరువురికీ కొంతకలహమైనవెనుక అందరు శాహరాజు మందిరమున కేతెంచి వాణీకల్యాణమతి వైభవంబున జరుపును.

ద్విపదమాలికలో యీనాటకమును శాహరాజువేసుగా భా ర ద్వా జ గో త్రు డు, ఆ ప స్తం భ సూ త్రుడు, సిద్ధాంతి గౌర్యనాథ మంత్రిపుత్రుండునగు శేషాచలుండు రచించెననియున్నది. నాటకము సరస్వతీ వృత్తము నరించు ద్విపదమునందు సర్వాంగములు విచిత్రముగ వర్ణింపబడ్డవి.

కలుగుతామరలందు కనకకాహళులు । కనక కాహళులపై కరికరంబులును । కరికరంబులపై ప్రకాశించునభము అరుదైన నభమునందగు హాస్తితలము । అలహాస్తితలమున నందమగు శైవలము । అలరు శైవలముపై హస్తికుంభములు । వాసర శైవలముపై వొప్పుశంఖంబు । వినుముశంఖముపైని వెలయుచందురుండు ।

—: 581 శ్రీరామ పట్టాభిషేకము. :— శాహరాజు.

రాముడు రావణాదులదునిమి విభీషణునకు బట్టముగట్టి జానకీలక్ష్మణసమేతుడై యయోధ్యకుదగిలివచ్చుచు హనుమంతుని భరతునికడకు బంపుట. ఆంజనేయుడు రాముని సేవ మెరుకపరచుట. భరతశత్రుఘ్నులెదురువచ్చుట. ధరణీశ్వరుండు తనతమ్ముల కరుణతోజూచి కౌగలించుట. అంత

వసిష్ఠాదులువచ్చి పట్టాభిషేక మొనర్చుట. మొదలగునకథలు యిందుగలవు.

భరతుని ప్రవేశము దరువు :—

కనకమయములైన ధనువును కరయుగములనుబూని । దనరశతృఘ్నునితో వెడలెను ఘనుడు భరతుడిపుడు । శిరమున జడలు మెరయా మేలగునారచీరలుధరియించి । ధరణీశుడగు రామచంద్రుని దలచుచు వచ్చెరిప్పుడూ॥

వశిష్ఠునిప్రవేశము. దరువు :—

కరమున దండముమెరయా । రుద్రాక్షసరములు మిక్కిలి సరసతదనర । గరిమెను తనశిష్యగణములతోగూడ॥

గుహునిప్రవేశము :—

వన్యమ్రిగములు కొంట్టా గుహుండిపుడు । వచ్చె శ్రీరాముకొలువుకు । కానుకకొంట్టవచ్చె శ్రీరామకొలువుకు॥

దైవజ్ఞుల ప్రవేశము :—

పంచాంగములు చేబట్టి । పట్టువర్ధనముబెట్టి ।యెంచంగదైవజ్ఞులు యేతెంచిరియిపుడు॥

—: 597 బాలకృష్ణవిలాసము. :—

ఇందు సత్యభామ విలాపము, కృష్ణుడు రుక్మిణియింటనుండునట్లు సత్యభామ తెలుసుకొని యచ్చటికి వెళ్లుట మొదలయిన వృత్తాంతములున్నవి. ఇందలి రచనపాటలు మిక్కిలి యందముగనున్నవి.

—: 630 లీలావతీకల్యాణము. :—

దీనిని బాలకవి సుబ్బన్నయనునాతడు రచించెను. దీని సంపూర్ణనామము "లీలావతీ శాహరాజీయము"

—: 579 భక్తవత్సలవిలాసనాటకం. :—

ఇందు బాణాసురుడు శివుని ప్రార్థించి తనవాకిట గొలువుండుమని వరమడిగెడి సందర్భమున్నది.

—: 505 పారిజాతాపహరణము. :—

కథాంశము :—

అమరసింహ మహీపాలుసకు.

సీ॥ సమరారాశనుడు పారిజాతసుమము దెచ్చి
యింపుతో కృష్ణునకిచ్చుటయును।
ఆకుసుమంబు శ్రీహరి రుక్మిణికొసంగ
ముదితవెస చియుంచు ముడుచుటయును।
అది సత్యవిని మదినాకులబడి కుంది
తోడిబడి కృష్ణుని దూరుటయును।
హరినాథునిగొని సురతరు తెప్పించి
యొగి సత్యముంగిట నునుచుటయును।
ధాత్రి సీకథ పారిజాతాపహరణ!
మాటగావున నిది యెల్ల నాటకముగ।
పూని రచియించినాడను బుధులుతప్పు।
లెంచిచూడక నన్ను మన్నించరయ్య॥

—: 544 రాజకన్యాపరిణయము. గిరిరాజు. :—

ఏక రాజసుతుండగు శాహేంద్రుడు సారిరాంగా జూచి రాజకన్యక మోహించి తనతలంపులను దాదికెరిగించుట, యీసంగతివిని తల్లిదండ్రులు సంతసించి రాజకన్యను శాహేంద్రునకిచ్చి పరిణయంబొనర్చుట. ఈకథనిందులో వర్ణింపబడది. శృంగారముచాల పచ్చిగానున్నది.

జలదములెల్లా మిక్కిలి । నలుదెసలందు కమ్ముకొని । తళతళమనె మెఱుపులు । దనరుచున్నవి । కలికి । యీనమ యాన నాంస్త్రమా గాంధారితునె । కదళీమేఘములెల్ల । గర్జ నజేశేదిజూచి । ముదమున మయూరపాళులు । మోదమున నాడగా । తామరమొగ్గలోన । తగిలిన తుమ్మెదరీతి।

—: 492 గంగాపార్వతిసంవాదం. గిరిరాజు. :—

విద్యాచతురుని ప్రవేశము. పార్వతి విరహతాపము, పరమేశ్వరునిరాక, విద్యాచతురుడు పార్వతిని పిలుచుకొని వచ్చుట; పాదపీఠిలో భార్య పరమేశ్వరుని సమాగమము; గంగాపరమేశ్వరులు కలుసుకొనుట. పరమేశ్వరుడు పార్వతిని సమ్మానించి గంగకు శిరస్థానమిచ్చి యర్ధనారీశ్వరుండై వెలయుట మొదలయిన సంగతులిందున్నవి.

గంగా ప్రవేశము :—

ద్వి॥ మగువమిటారి । మన్మథుచేకటారి ।
నగవుకుటెంక్కి । జవ్వాదిపూవంక్కి ।
మలయుచుండెడిచిలుక । మరువంపుమొలక ।
జలదసన్నిభవేణి । సైకతశ్రోణి ।
చెలువంబుగీరంగ । చెన్నైనగంగ ।
వెలయుంగ వెడలెను । వేడ్కతోనిపుడు॥

—: 524 కొరవంజి. గిరిరాజు. :—

రాజకన్యక శాహభూపాలుమీద మోహితచిత్తయై సఖులతో కదలివచ్చుటయు; విరహభరంబుచే వేసలజెందుటయు, కొరవకతవచ్చి యెరుకజెప్పుటయు; శాహేంద్రుడాపిల్లను బరిణయించుటయు నిందు వర్ణింపబడ్డవి. శైలికొంచెము గా

రవముగా కవి సమయ భరితమైయున్నది. కానిమార్దవము తక్కువ.

—: చంద్రదూషణ. :—

చల్లనివాఁడవు | జనులకెల్లనీవు చంద్రమామ | నెజల్ల నాపాలికి చిచ్చువై తివినీవు | విరహిజనులనెల్ల వెతలఁబెట్టుడి సిన్నా | బట్టిమరలవిడచిన పాహువు కరమె యీఁదోసము | పంకజవదనుల పరితాపింపఁగఁజేయకు | కొంకకతినీవు కళంకివై తివిగా | వో చంద్రమామా.

—: మొలకలదివచ్చె మూర్తం. :—

ఆరచుఁబడుగుకి సరిప్రొనట్టిసుదూల | మొరుగ్గాక నక్షత్రి మించంగ శంకుపూసలు| గురిగింజపూసలు పాలపూసలపేరులు పొంకిగాదసర గిండుబిళ్లె| చినుకట్ల సరెండుకొండలగికి గిబ్బి గుబ్బలు చెలంగ | దంతపుకమ్మలు తళతళమెరయుచును| ఏంతగా చెక్కల విల్లుచాల| కులుకుచు పాదటూరుల చీరగట్టి | పొలుపైన మొలకలుబట్టచేబట్టి | నాడనాడల నెల్ల వాడలు జూడ | వేడుకబ్బిన వింపుఁగట్టి | మొలకమొలకోయని మొలకలమ్మెడతె.

మొలకతె తానుతిరిగివచ్చిన దేశములను అచ్చటిజంతు భూరుహాది వివిధ్రములను వర్ణించి యావల నామాజాతి యాచారములను తెలియజెప్పును. అడివిమొలకలు, కొండమొలకలు, దేశీయమొలకలు, రేగమొలకలు అనునాల్గు విధములు.

—: మొలకలవాండ్లహాస్యప్రసంగము :—


దరువు॥ మగువరో మాజాతివారలు పలుకనమ్మా| తగవు గానిదిమాకు తగవానెయమ్మా | పనిగనుపోయినవారిట మగ

హోనె తుమ్మా। సారిదిమర్మమె తాగిసొక్కదుమెయమ్మా।
అర పుప్పులమూన మాసింతుమమ్మా। సింగదూరకెగుడిసె
కొరియుందుమమ్మా। రంగుగావాని మేమురచ్చింతుమమ్మా।
కట్టె డసీడ గుహాగాలివానసక। చెట్టనక చెట్టనక చెలియిం
తునుమ్మా।

497 —: ప్రబోధ చంద్రోదయము సూరన్న :—

ఆపస్తంభసూత్రము, కౌండిన్యసగోత్రము, శంకర
మతము, వేదాన్వయనశాలి, పొందవాకపుర కాపురస్థుడు
చల్లా సూరనార్యభుని లక్ష్మమ్మల కుమారుడగు చల్లకవి
సూరయ్య రాజమన్నారుస్వామి కంకితముగ ప్రబోధచం
ద్రోదయమును గద్యపద్యగీతికా సమేతముగ నానాటి తెలు
గునాటకముల రీతిలో రచించెను. దీనిని ప్రత్యేకముగ సం
పూర్ణముగ ముద్రించు అభిప్రాయము కలదుగాన నిందు
దాని విశేషముల నుదాహరించము.

తంజాపూరి సరస్వతీ మహల్‌లో లభ్యమగు ప్రాకృ
తాంధ్రనాటకములను చదివి యందులో విచిత్రముగదోచెడి
పట్టులను గొన్నిటి నుదాహరించియున్నాము. పలుకు
కూర్పులు మిక్కిలి మెత్తనివై లలితమనోహరంబులై మచ్చ
టలీనుచుండెను. గాని, కొన్నిదరువు తెరవులు అనుకరింప
దగినవేకాని నవీనాంధ్ర నాట్యరంగమునకు వీనివలన గలుగ
నోపెడి ప్రయోజనముగుపడదు.



చెట్లక్రింది ముచ్చటలు.

బందరు రంగము

అది మార్గశిరశుద్ధ చవితి. మైలతుత్తపు నీలిరంగుతో మెరుగారు పట్టుదుప్పటి పరచినట్లుగ జెలువొందు గగనరంగమున- బంగరునది వెల్లువిరిగి విప్పారినట్లు- పంచవన్నియ లొలుకదానితో నొకటి డీకొని నిజప్రతిభా ప్రకర్షణంబున మిడిసిపడినట్లు,- భూగోళపు నగనదీద్వీప సాగరవిన్యాసమంతయు నంతరిక్షమున జిత్రింపబడినట్లు,- చిత్రోజ్వల ప్రభావానుభవమున దివ్యార్థసూచన లందికొని రసికచిత్తములానందవార్ధిలో దేలునట్లు,- ఆనాటి సంధ్యాదృశ్య మనంతశోభాసంపూర్ణమై యందంపుమూటయై దోచుచుండెను. పడమటితెరమీద, లేతయూదారంగు లలికిన యస్తగిరి శిఖరతలమున, ఖండేందుడావిర్భవించి చలువరాతిలో బొదిగిన ముత్తెంపుపేటికవలె జిలువారుచుండెను. వేల్పుటాకలి దీర్పవచ్చిన పరోపకార యశఃపుంజములు- కళాక్షయము నుండి దెప్పరిలి, దరిజేరి, కోలుకొను నవ్యారోగ్యవిలాస శోభలు,- వియోగానంతర సమావేశ సంరంభమున మిక్కిలి మెరుగారు తారపై బ్రసరించు మందహాసము,- ఆ చవితి చందురుని చలువచూపులో దేజరిలుచుండెను.

విద్యానిలయపు పూదోటనడుమ నాటకశాల యొకటి సిద్ధముగానున్నది గౌరసాబగులతో సమరియున్నది. పలు పరికిణల చిక్కని గడ్డి చెక్కలమధ్య పూలజొంపము లలరారుచున్నవి. బొబ్బరిచెట్ల మొవ్వటాకులు సంధ్యకిరణముల సంపర్కమున మెరయుచున్నవి. జపాపుష్పముల రక్తకాంతులు సంధ్యారాగములతో మిళితమై వింతవన్నెల దాల్చుచున్నవి. మల్లెమొగ్గలు వచ్చిపోయెడి సంజపయ్యెరులకు సౌరభసౌభాగ్య మొసగుచున్నవి. పులుగుజంటలు తమ [illegible] విడిచి [illegible] గూయుచున్నవి. శ్వేతశాబకములు చెంగాటలాడుచు, పల్టీలగొట్టుచు, గంతులు దొరలుచు, [illegible] పొదలను దాటుచు, సంతలో కినుక సహించి క్రీంకరించుచు, వేడుక లీనుచున్నవి. వేదికాసోపానములపై గూర్చుండి వ్యాయామపరిశ్రాంతి నపనయించుకొనుచు నొజ్జల గడుసుతనము జర్చించు నుత్సాహములో విద్యార్థులుండిరి. చీకటితెరలు మెల్లగ గ్రమ్ముచుండ పొడుతున్నవి చుక్కతెగ [illegible] గగనసాగర మీదుచున్నవి. కోటగోడమీద గెంటగటలాడుచు దొరలిపడెడి జట్కాబండ్ల చప్పుడు దారినడిగెడి [illegible] గానసవిరితో మేళవించి దూరపునాద లీనుచున్నది. ఉద్యానప్రశాంతత కప్పుడప్పుడు [illegible]తో బాటు నడివీధి కలవరింపలు జేయుచుండెను.

బంతులాట కోర్టుమీద నల్లురిద్దరు కూర్చుండి లోకాభిరామాయణమును సందడించుచుండిరి. ఇందులో నొకరు.

ప్రథమ :— నటనసభ కెవరెవరు వస్తారండీ ? ఇల్లు కదల కుండా రాఘవాచారి ఆటలు చూస్తావనుకుంటాను. (అందొకరివంక తిరిగి) మనకేమైనా కాంప్లిమెంటరీ టిక్కెట్లు దొరుకుతవా ?

ద్వితీయుడు :— డెలిగేటు టిక్కెట్లు కొంటేసరి— ఆటలన్నీ చూడవచ్చు. భోజనానికికూడా యేర్పాటులుచేస్తారు.

ప్ర :— ఇదేమిటండీ ఆతిథ్యానికి పేరుపడ్డ మనదేశంలో కూడా పదిమంది పెద్దలు గ్రామాలలోకి వస్తే పట్టెడన్నము పెట్టలేరా ? ఏమీటింగులయినా పెద్దవూళ్ల లోనే జరుగుతవికద. కాంగ్రెసు వంటిదయితే పిలిచిన దేశమంతా చందా వేసుకొని డెలిగేట్లకు భోజనం పెట్టవచ్చు. చిన్నసభలను యేవూరైనా భరించ గలదు.

ద్వి :— అప్పుడంటే కాకినాడ కాంగ్రెసులో అట్లాంటి సత్ర యాగము చేస్తామని చీరాల రామదాసుగారు తల పెట్టారు. సాగితే బాగానే వుండేది. 'రఘురమణ గోవిందోహరి' అంటూ భోంచేసేవాళ్లము.

ప్ర :— గోపాలకృష్ణయ్యగారి మాటయెత్తితే జ్ఞాపకం వచ్చింది. నటనసభ వారు పిలిచారటగదా యేమ యిందో ?

ద్వి :— మొన్న దిబ్బలమీటింగులో వొకకార్డు తెచ్చి చదివారు. ఆంధ్రరత్నగారికి యీసభలు రుచించ లేదట. దేశమంతా శవప్రాయంగా వున్నదట. అనాథ ప్రాంతమై జీవకళారహితమై శవాకృతిలోనున్న

యాంధ్రప్రజా స్వరూపమును భగతముపట్టించు సమర్థత నాయందు లేదు. శవనాట్యశిక్షాధురంధరులు పేరితకళాకోవిదులు రుద్రాకారులునగు గణాచారులచే త్రొక్కించుచిందులు తక్క యేయితరత్రై తక్కలకు దేశముసిద్ధముగా లేదు. అట్టిచిందుల విషయమైతే నేను ప్రయత్నించుటకు అవసరముండును.' అనికావుకనుక రాసనివ్రాసారు.

ప్ర:— మీరావృత్తాన్ని కంఠోపాఠం చేసినట్లున్నారే రాఘవాచారిగారు యేమన్నారో.

ద్వి:— ఏమంటాడు! యిట్టినటసభల ప్రయోజన మగుపడ లేదని వ్రాశాడు.

ప్ర:— ఆయనే అల్లాంటిమాట చెప్పడము యేమిటండీ? మనదేశంలో నాటకవిషయం ప్రధానంగావుంది. తప్పకుండా సభజరిపి అనేకవిధాల సంస్కరించవలసి వున్నది. పెద్దలంతా పూనుకొనకపోతే కళలెట్లా అభివృద్ధియవుతవి.

ద్వి:— రాఘవాచారి అన్న మాటకూడా కొంచెం సబబుగానే తోస్తుంది. మీటింగులవల్లా విమర్శనాలవల్లా, కళలూ. లోకులరుచులుమారుతవని తోచదు. మన మెన్నిచెప్పినా లోకులు వినరు. నటులూ వినరు. ఎవరయినా యొకమహానటుడు వచ్చి క్రొత్తతరహాగా అభినయించి రక్తికట్టిస్తే ప్రజలదే మంచితెరవనుకుంటారు. నాటకసమాజాలు ఆరీతిలో ఆడవలసివస్తుంది. చూడలేదా. నాగరాజారావొక్క

దు వచ్చి వచనంలో అభినయించేసరికి దేశమంతా సంగీతాన్ని త్యజించుకొన్నారు. కళలకు కళలే విమర్శనలు, లక్షణములు, అవుతవి. నటసభవారి కీగొడవ యెందుకు ?

ప్రి :— మనము మ్యాసెస్సను ఎడ్యుకేటు చెయ్యాలిగదా. నాటక కవులకు, నటులకు, రుచికరమైన శాస్త్రీయమైన పద్ధతులు తెలుపవలెనుగదా. అందుకు యిట్లాంటి మీటింగులు తోడ్పడవా ?

ద్వి :— అందరూ వస్తే పదిమంది ఒకచోట కూర్చుండి సద్విషయమేదైనా చర్చిస్తే కొంతమంచి బయలుదేరక మానదు. కాని యీగొడవ సమాజాధికారులకు నటులకు నాటక కవులకు పట్టినట్లు లేదు, వారురారు. లోకారాధనము, ద్రవ్యసంపాదనము, వారిలక్ష్యాలు, వీరు తమవృత్తిలో కొన్ని లోపాలున్నవని గ్రహించి తమ అనుభవాలను కూడపలుకుకొని, శాస్త్రజ్ఞులు, రసజ్ఞులుఅయిన మహానుభావులతో సంప్రదించి మంచిచెడ్డలు తెలుసుకోవలెనని అనుకుంటే, అప్పుడు నాట్యసభ లుపయోగంగా పనిచేస్తవి. ముఖ్యంగా సమాజాధికారులు యీపని తలపెట్టవలసింది. వారికేమీ యిది రుచించలేదు. ఇక విమర్శకులైనవారు నాట్యరంగాలకు సంబంధించినవారుకారు. ఎవరైనా యొక పెద్దనటుడు అభినయించి చూపి విమర్శనచెప్పితే కొంత విశ్వాసం కలుగుతుంది.

ప్రే :— విమర్శకులు చేయవలసిన పని లేదా? వారు నాట్యకళను సంస్కరించవలదా?

ద్వి :— చేయవచ్చు. కాని ఆపని రెండు విధాలుగా జరగాలి. ఎట్లాగైనా నాట్యకళకు ద్రవ్యసంబంధము తప్పదు. కవు లొంటరిగా కూర్చుండి అష్టకష్టము లాగోసుకుంటూ సరసమైన కావ్యరత్నాలు కల్పించవచ్చు. చిత్రకారుడు దేశమునందు ధిక్కరించి తన మహాసనదోష్పాస తనకు సాక్షాత్కరించిన రూపము చిత్రించవచ్చు. నాటక మట్లాంటిది కాదు. నలుబ రత్రోపం, రంగము, ఆహార్యము, సంగీతము మొదలయిన ప్రత్యేకవిషయాలు చాలాయున్నవి. డబ్బు పెడితేగాని తయారు కలుగదు. డబ్బిచ్చేది ప్రజలవల్ల. పెద్దమనుష్యులొస్తారేమో అనుకుంటే కొంతమంది టిక్కెట్లు పంపించి ముఖ్యాతిథిగా రారు. వీరికి రుచి లేకపోలేదు. కాని దానికి చాలా కారణాలున్నవి. ఇక వచ్చే జనసామాన్యానికి మంచిరుచి పుట్టించాలి. నాటకకళ సంస్కరించడానికి ఇదే మార్గము.

ప్ర — ప్రజలు మన విమర్శనలు చదువుతారా? వారల కగ్గానుప్రసా! రోజల్లం పొట్టకోసము పెనుగులాడుతూ పులుసుపోక పాటలాడుకు వచ్చేవాళ్లకు పత్రికలెక్కడ దొరుకుతాయి. వారి రుచులను మనమెట్లా మారుస్తాము.

ద్వి — ఇదిచాలా శుభ్రమైనపని. నాటకపు కంపెనీవాళ్లు తమరు ఆడే ప్రతినాటకాన్ని గురించీ చిన్నకరపత్రాలు అందంగా పుస్తకంవలె మడిచినవి తయారుచేయించాలి. ఇట్లాంటివి వొక్కొక్కటి పదివేలప్రతులు అచ్చుకొట్టించి వుంచుకొని, దానిఖరీదు టిక్కెట్లతోపాటు చేర్చి, ఆటకువచ్చే ప్రతివాడికి వొక్కొక్కప్రతి యీయవచ్చును. దానిలో ఆనాటకపు కథాసంగ్రహము, అందులో వచ్చే పాత్రల స్వభావాలు, ప్రేక్షకులు శ్రద్ధగా చూడవలసిన సందర్భాలు, తేలికశైలిలో చక్కగా వ్రాయవలెను. ఇవి మంచి కాకితాల మీాద వేస్తే వొకటి రెండు బ్లాకులుకూడాచేర్చి, అందంగా ముద్రిస్తే దాన్నిపారేసుకోకుండా దాచుకొంటారు. యెట్లాగైనా చదువకమానరు. కథాసందర్భం తెలిసినతరువాత అభినయాదులు తదనుకూలంగా వున్నవో లేవో వాళ్లే గ్రహిస్తారు.

ప్ర — ప్రజలు కరపత్రాలు చూడు అక్కరలేదు కొనమంటేనో?

ద్వి: — పావలాటిక్కెట్టు ఆరుఅణాలుచేస్తే వెళ్లడంలేదా! పావలాకానీ చేసి టిక్కెట్టమ్మినా కొంటారు. అప్పుడు కరపత్రి మూరకే యిచ్చినట్లుంటుంది. సంతోషిస్తూ తీసుకుంటారు. చదువుతారు, ఇంతకూ యీ పూనిక సమాజాధికారుల కుండాలి.

ప్ర — ఇక నటులను సంస్కరించే పద్ధతి యెట్లాగంటారూ?

ద్వి — వాళ్లకూ యిట్లాగే ఆటలోని సందర్భాలన్నీ తెలు

పుతూ వారు ప్రదర్శించునప్పుడు వారి లోపాలను చ
క్కగా కనిపెట్టి తెలియపరచాలి.

ప్ర — అవునవును. ఇట్లాంటి విమర్శన శ్రీపాద కామేశ్వ
రరావుగారు చేస్తూవుండేవారు. మన శాస్త్రులుగారు
యిన్ని పేపర్లకు వ్రాస్తారు. ఇట్లా నటులకు అభిన
యంలో దిద్దుబాటు లెందుకు సూచించరో ?

అనునంతలో నేను సాయంస్నానమొనర్చివచ్చి 'ప్రాప
ము చాలాసేపు కూర్చొబెట్టాను. ఏదోగోష్టిప్రసంగ మవు
తున్నట్లున్నదే' అనికూర్చుండ ;

ప్ర :— మీరు వస్తూవుండగా జరుగుతున్న మాటలు విన్నా
రుకదా ? మీవిమర్శనలలో నటులకు సలహా లెం
దుకివ్వరు ?

నేను :— నేనిచ్చేసలహా, విస్తరించేపద్ధతి, సామాన్యంగా
నాటకకథకు ప్రధానపాత్రల స్వభావాలకు సంబం
ధించి వుంటుంది. ప్రసిద్ధంగా అభినయించగలవాళ్లు
పాత్రస్వభావాల కిచ్చిన భావవ్యాఖ్యానముకూడ
తెలియజెప్పుతాను. ఈపద్ధతి రెండుఆలోచనల
మీద యేర్పరచుకొన్నాను. నటులకు మనము
యేపట్టున యెట్లాఅభినయించాలో చెప్పనక్కరలేదు.
కథాసందర్భాలను పాత్రస్వభావాలను తేటపరచితే
అందు కనుకూలంగా యెవరి అనుభవాన్నిపట్టి లో
కజ్ఞానాన్నిబట్టి యానటుడు అభినయపద్ధతి నేర్పరచు
కొనవలెనని నాయుద్దేశ్యము. ఇవి తెలిసిన తరు
వాత సందర్భానుకూలముగ భావప్రకటన జేయలేని

నటుడు రంగమున ప్రవేశించకూడదు. అర్థము తెలిసికూడా ఆడలేనివాడిని నటుడుగ నెంచుకొనను. మన రంగంలో కనిపించే లోపాలు చాలవరకు అభినయదారిద్ర్యముచేత కలిగినవి కావు. అర్థము, ఔచిత్యము, తెలియక తప్పుడాటలు పుట్టుచున్నవి. అందు కోసము ఆవిషయాలనే యెక్కువ విస్తరిస్తాను. తరువాత మీరుచెప్పినట్లు వొకసమాజపునటులు వొకనాటియాటలో చేసినలోపాలు వారికి తెలియబరచవలసినదే కాని వారు అడిగారా పెట్టారా? స్వతంత్రించి లోపాలు యెరుకపరిస్తే గౌరవించి మన్నించెదరో? ఈర్ష్యాభరితములని కోపగింతురో? యీపనికోసము పెద్దనాటకసమాజాలు కవులను చిత్రకారులను వుంచుకొన్నట్లే ప్రత్యేకవిమర్శకులను అప్పుడప్పుడు పిలిపించుకొని రిహార్సలు చూపించి వారివల్ల సలహా పొందవచ్చును. వ్రస్తుతం వ్రాసే విమర్శకులు తమంతటతాము తమ సంతోషాన్నో అయిష్టాన్నో తెలియబరచడానికి వ్రాస్తున్నారు. అదికాక పత్రికలలోగాని పుస్తకాలలోగాని దేశీయులంతా చదవాలిసినచోట యిట్లాంటి సూక్ష్మవిమర్శన పనికిరాదు. ఏలూరు సీతారామాంజనేయసమాజంలో వొకనటుడు చేసిన పొరబాటులను తెలుసుకోవలసిన అగత్యం బళ్లారిలోవుండే ఆంధ్రపత్రిక చందాదారుల కేమిపట్టుతుంది? వారి కేదైన రసవంతంగా సుఖంగా చదువదగినది కావాలి. అందుకే

నావిమర్శనలు బహుజనరలుగా వుంటవి. ఎవరికైనా సలహాయివ్వదలచితే యేకాంతంగా చెప్పవచ్చును. అయినా విమర్శనలలో అనేక పద్ధతులున్నవి. దారులున్నవి. ఎవరిదారి వారిదే! పదిమంది వ్రాస్తేగాని మంచిచెడ్డలు బయటపడవు. (వ్రాసేవాళ్లూ బయలుదేరారు.

అనగానే కొన్నిసుకోర్టు సున్నపుచపటామీద పరుండి చుక్కల లెక్కించుచు నింతవరకు సాక్షీభావమున నూరకుండిన నాట్యకళోపాసియొకరు మన గోష్టి ప్రాసంగికులలో తృతీయపురుషు డుత్సాహోద్రేకమున నులికిపడి లేచి,

తృ :— ఇదంతా మీ నాట్యాంబుజము తెచ్చిపెట్టిన గోలయేకదా? వెనకెప్పుడో పోటీపాటలు పెట్టి, విమర్శనాలు తెప్పించి, కొంతభాగవత మాడించారు. ఇప్పుడు మళ్లా ఉడిచికూర్చోలేక (యీ నాట్యాంబుజమొకటి ప్రకటించి గందరగోళము తెచ్చిపెట్టారు. మీకేమి? లీలాపురుషులు. చక్కగా చదువుకొన్నారు. పరమేశ్వరు డిచ్చినదానిలో మీకుతోచిన వుపకారం లోకానికిచేస్తున్నారు. అయితే పైమాట, నటనభవారు యేమంటున్నారు. రాఘవాచారిగారు వస్తారా?

ద్వి :— ఏమంటున్నారో? వారికేం తెలుసు? నన్నడగండి చెప్తాను, బందరువాళ్లు బల్ వుండాకోరులని, కాం పెటేషనులని, నటనభలని విమర్శకగ్రంథాలని, పేరు పెట్టుకొని, చల్లగా పెద్దనటులను రప్పించి తామేదో ధనలాభం పొందుతున్నారని కొందరునటు లనుకొం

టున్నారు. ఈఅల్లరి అంతటా పాకింది. పెద్దనటులు రావడానికి సందేహిస్తున్నారు. వచ్చినా దారికే డబ్బు వారు బాక్కడానికే చాలదు.

ప్రి :— పాపము నటప్రకాశిక శాస్త్రులుగారి విద్వత్ప్రదర్శనాలలో యిట్లాగే జరిగింది. ఆబ్రాహ్మడు చాలా నష్టపడ్డాడు.

నేను :— నష్టమేమిటిలెండి ! లాభం లేకపోవడమే నష్టము. అయినా కవిత్వమువచ్చినవాడికీ, సంగీతం వచ్చినవాడికీ, యేకళలోనైనా రూపకల్పన మొనర్చగలవానికీ విమర్శన వ్యాపారమెందుకు ? అట్టిశక్తి లేక రసికుడు మాత్రమై యున్నవాడు కావ్యనాట్యాదికళలలో గల యందమూహించి గద్యధోరణిలో ప్రజల కెరుకపరచవచ్చును. కొందరు మహాకవులు విమర్శనలు వ్రాశారుకాని అవికూడా ప్రశస్తరమ్యాంశముల విస్తరించు గద్యకావ్యములే.

ద్వి :— నటప్రకాశిక శాస్త్రిగారు నాట్యభారతాన్ని రచిస్తున్నారు. ఇంతగొప్పపని వీరుచేస్తుండగా, దేశము దాసీనత వహించి ముద్రణకేమీ సహాయము చేయకున్నది. ఏమి ఆఅన్యాయము!

ప్ర :— సామాన్యంగా మనదేశంలో పూర్వం యెట్లాజరిగిందో తెలియదుకాని, విదేశాలలో విమర్శనలు వ్రాసేవారు ధనికులుగనైనా వుంటారు. లేక, మహాపండితులై యుంటారు. ధనికుడైతే తనపుస్తకమును తానే అచ్చొత్తించుకొనగలడు. పండితుడైతే పేరు

బలిమిన యభిమానించి, ముద్రించే విద్యాలయా
లుంటవి. పైగా విమర్శనకు నిష్ఠూర్యము తప్పదు.
విరోధము తప్పదు. ఎంతమంచి దలంచినా యేదో
వొక వ్యతిరేకపరిణామ మేర్పడక మానదు. వీటిని
సమర్థించుకొనేవాడు ధనికుడైనా కావలెను. పండి
తుడైనా కావలెను. పేదకవులకు యీపని కష్టకార
ణమేకాని, జయావహముగాదు. కవిత్వానికి, అభి
నయానికి, గొప్పపెట్టువాళ్లున్నారు. కాని, విమర్శ
కులకు అడ్డపడేవారు కనుపించరు.

ద్వి :— కష్టపడడమేమిటి? అంతకూడానా? లాయరులను
సంప్రదించి మానసష్టమునకు దావావేసి, కోర్టులను
పురిగొల్పి తప్పించకుండావుంటే బ్రతికినట్లే. ఇవి
జరగకపోయినా బండబూతులు మాత్రము, నాట్య
విమర్శకులకు తప్పవు.

ప్రి :— తప్పవంటే, వాళ్లను అధిక్షేపించడానికి విమర్శకున
కేమి అధికారముకలదు? వాళ్లు ఆడుతుంటే వీడికే
మిపట్టింది.

నేను :— మీరన్నమాట న్యాయంగాలేదు. నటుడుమా
త్రము విమర్శకుడుకాదాయేమిటి? రామాదులు
యెట్లాంటివారో యెంత రూపసులో యెట్టి మహా
నీయ సద్గుణసంపన్నులో, యెట్టి తేజస్వులో యే
జీవితసందర్భమందు వారి చిత్తవృత్తు లెట్లుండునో?
నటులెరుగున్నారా? వారిప్రవర్తనవైఖరు లెరుగు
న్నారా? ఎరుగక, తమ బుద్ధితోచ్చిన శ్రీరామ

హరిశ్చంద్రాది మహాపురుషుల జీవితార్థాలకు అభి
నయ రూపమైన సువ్యాఖ్యలు చేయుచుండగా, చూచి
సహించగల దేశము నాట్యరంగమున కులుకులాడు
నటుని చర్యలను విచారించు విమర్శన నొప్పికొన
జాలదా ? నటుడికి రామాదుల స్వభావాన్ని పుస్త
రించడానికి యెంత అధికారముందో, విమర్శకుడికి
తానుచూచిన రమ్యసందర్భాల మంచిచెడ్డలను
విప్పిచెప్పుట కంతేహక్కు కలదు. ఈ ప్రమేయ భగ
వద్విలాస విరాజితంబులగు జగదభిహాస్యముల నే
క కవికెట్టి హక్కుగలదు ? దేవుని వర్ణించు భక్తుల
కెట్టి హక్కుగలదు ? అంతటి నాటకాలకే మనీ
షులు దూషకులుండ నటప్రదర్శన నాలోచింప విమ
ర్శకులకు దగదా ?

వ్రి :— ఒప్పుకొంటి. విమర్శనలు వ్రాయవచ్చును. కాని,
వాటివల్ల నటులనోట్లో మన్ను పడుతున్నదని కొందర
నుకుంటున్నారు. శాస్త్రిగారూ మీరాపాపము చాలా
కట్టుకొంటున్నారు.

నేను :— నాటక సమాజాధికారులు, విమర్శకాభిప్రాయ
మనుసరించి, నటప్రాశస్త్యము నిర్ణయింతురని మేము
నమ్మాము. వారట్లా చేసియుంటే యిదివరకే నాట్య
కళ, యెంతో బాగుపడేది. నటుల జీతభత్యాలు,
మాయభినంద నాధిక్షేపముల నాశ్రయించునని నేను
నమ్మాను. సమాజాధికారులు, నటులు, సామా
న్యంగా గురిపెట్టిచూచే సంగతి, డబ్బురాబడి. ఇది

జనసామాన్యపు రుచులవల్ల నేర్పడుతుంది. ప్రజల రుచులెరింగి మెప్పించగల నటులకెప్పుడూ లాభ ముండనేయున్నది. అందుకు తగనివాడు వెనుక పడుతాడు. మేముకూడా కవులవలె కొంచముల్లో చూపుకలిగి రాబోయే రుచిభేదాలు సూచిస్తాము. జనసామాన్యము యింకా పదిరోజులకు తెలుసుకునే సంగతి మేమీనాడే వెళ్లబెట్టుతాము. అదిచూచి ద్వేషబుద్ధితో ప్రవాశామనుకుంటారు. కాని యేన టులపట్ల నేవిషయములు ఆక్షేపణీయములని మేము సూచించుచుందుమో, లోకముకూడ కొన్నాళ్లకు ఆలోపములనే వారియందు కనిపెట్టును. విమర్శకు డేమి? జనసామాన్యమేమి? అందరూ ఏక కాల ప్రవాహములో కొట్టుకొని పోయేవారే. విమర్శకుడు ముందుగా లోతు తెలుసుకుంటాడు. నిజానికి నటుని శాసించు అధికారము విమర్శకునకు లేదు. పైగా నటప్రతిభా సామర్థ్యమున విమర్శకుడు రూపకతాత్ప ర్యములను పాత్రస్వభావములను, తెలుసుకొన వచ్చును. విమర్శకుని రసవ్యాఖ్యానమువల్ల నటుడు పెక్కువిశేషముల గ్రహించవచ్చును. వీరన్యోన్య సహాయమున కళావైభవమేర్పరచగలరు. అందుకే కాళిదాస మహాకవి 'ఆపరితోషాద్విదుషాం నసా ధుమన్యే ప్రయోగవిజ్ఞానం' అన్నాడు. అంతా విమర్శకులే. కవి కావ్యరూపంగా ప్రకృతిరహస్యాల ను విమర్శించుచున్నాడు. నటుడు, అభినయసాధన

చేతలోకస్వభావాన్ని, విమర్శిస్తున్నాడు. విమర్శకుడు తార్కికోపాయములచేత రహస్యసందర్భాలను లెక్కిస్తున్నాడు. వీరంతా ఒకవంగడములోనివారే.

ప్ర:— పోనీ, మీరు ప్రశస్తనటులని యుద్దేశించిన వారియందు అట్టిప్రాశస్త్యము కనపడకపోవడమే కాక మీవ్రాతలు చదివినవాళ్లు కొందరు వ్యయప్రయాసలకోర్చి నాటకములను చూడబోయి భగ్నాశులై తిరిగివచ్చిరి. మీరు వ్రాసిందంతా అసత్యమని విమర్శనలు మోసపుమాటలని యనుకొంటున్నారు.

ద్వి:— అవునవును. కొందరుపత్రికాధిపతులు కూడా యిట్లానే చెప్పారు. విమర్శనములుతిమ్మినిబ్రహ్మిని బ్రహ్మినితిమ్మిని చేస్తున్నవి. నిజమంటారా లేదా? విమర్శనాలవల్ల నాటకాభిమానులకాశాభంగమువ్యయప్రయాసలు గల్గవా?

నేను:— యిప్పుడు ముఖ్యమైన నాటకసమస్యయిదే. నటన, శరీరము నాశ్రయించియున్నది. నటుని పరిస్థితిని పట్టి యున్నది. దీనికితోడు, ఆనాటి పరిస్థితులు, ద్రవ్యప్రాప్తి, సభాస్వభావము, ప్రక్కనటులపొందిక రంగపరికరములు, మొదలయిన పరిస్థితులెన్నో తోడ్పడుచున్నవి. భరతశాస్త్రమనుసరించి, అభినయముపట్ల వెంపటి వెంకటనారాయణవంటివాండ్లు తాము చదివే పాత్రమందలి రసమును స్థాయీసంచారీభావములను నాయికానాయకలక్షణములను చక్కగా విమర్శించి, వాటి ప్రకటన కనుకూలమగు సాత్త్వికాంగికాభినయవైఖరు లేర్పరచుకొని ఆడెదరు. అందుచేత వీరు

ఒకే ఆటను యెన్నిసార్లు చూపినా ఒక్కరీతిలోనే అభి
నయించగలరు. మన ప్రాచీన నాటకాలనటులు యెప్ప
టికప్పుడు క్రొత్తదారిలో తమకానిమిషమున దోచి
నట్లు అభినయించెదరు. పాత్రయొక్క సామాన్య
స్వభావమునకు లోటుకలుగకుండ, సత్వము నిలుపు
చూ, ఆ స్థాయి యిచ్చవచ్చినట్లు స్వతంత్రించి యెప్ప
టికప్పుడు క్రొత్త వ్యాఖ్యాన మొనర్చుచూ, ఆడవ
లెనని కొందరనుతురు. మరికొందరు అభ్యస్త పద్ధతుల
తో, నిశ్చితాభినయనైపుణులతో, ఒకేరీతిగ భావప్ర
కటన మొనర్పవలెనని చెప్పుచున్నారు. కాని, ప్రకృ
తమందు నటులు స్వతంత్రాభినయ మభిమానించి
నందున, దీనికొక దారియుండదు. చిత్రశిల్పకావ్యా
దులు స్థిరములైనవి కనుక వానినిగూర్చిన విమర్శ
నలు దృష్టాంతీకరింప నలవియగును. చిత్రశిల్పాలు
ఒక్కక్షణమందున్న అవస్థనే మూర్తీకరించి, దానికి
శాశ్వతరూప మొసగుచున్నవి. నటుని అభినయా
వస్థ క్షణభంగురము. కాని, యీనాడొక నటుడు
గావించిన అభినయమును రేపు లేకపోవచ్చును. విమర్శ
కుడు, ఆ ప్రకృతపాత్రము అవస్థయు మొదలయిన
కల్పనము లేకుండా వ్రాసినను, నటుడి వర్తనము
ప్రామాణికాభినయవ్యాఖ్యాన పీఠాసనమై యెప్పటికప్పుడు
మారుచున్నందున, విమర్శకుడు చూచిననాటి ఆట
కిని, తత్పాఠకులు చూచిన మరియొకనాటి ఆటకు
నూ, యెంతో భేదముండవచ్చును. ఇట్లాగని చివా

లున విమర్శకుని యసత్యవాదిగ నెంచగూడదు.

వ్రి :— అన్నను లేండి. ఇంతకూ ఆ చూచేవారి దృష్టి, పరిశీలనశక్తి, అర్థజ్ఞానము, రసికత్వము, విమర్శకుని ప్రజ్ఞతో నెనవ్వెన్నడైలేకద వీరి యభిరుచులు, శిక్షాసంప్రదాయములు, ఒక్కటైతేగద వీరి అభిప్రాయాలు ఏకీభవించడానికి. అయినా నాటకాభినయమునుగురించి యథార్థమెరుంగుటకు ప్రమాణమేమైనా వున్నదా ?

నేను :— పాటకు గ్రామఫోనే సాక్షి. బొమ్మలకు రంగుఫోటోగ్రాఫులే రుజువు. నాటకప్రదర్శనానికి గ్రామఫోను బయస్కోపులు కలిసిన యంత్రపరికరములే యథాతథనిరూపణ సాధనములు. కాని, పలుకుబళ్లకలలతో సరిగా ప్రయోగకరముగా ఆటకేరులను విపరించ లేము. ఫలానాపట్టున ఫలానావకుడు, బాగాచేశాడు-లేదు అంటాము. ఆ పట్టునగల భావము, రసము, విప్పిచెపుతాము. పాత్రయొక్క మనస్థితి, అవస్థలు, ప్రక్కసందర్భములు తెలియబరుస్తాము. ఇవి మాటలతో వర్ణించడానికి వీలవుతుంది. కాని ఆ రూపాట్టులలో నటుల అభినయాన్ని తెలిపే సాధనం లేదు. సంగీతములో సప్తస్వరములున్నవి. ఇవే మన చెవికి వినబడు త్రిస్థాయిలలో ప్రస్తరించబడుతున్నవి. గాడిద కూసినా, పిచ్చికలు కిచకిచలాడినా, బండిచక్రము కర్ణవిదారకకర్కశ ధ్వనులతో టకటకలాడినా, శబ్దప్రపంచమంతయు మొట్టి వికృతమనోహార సంచలన మొదవినా, దాని చప్పుడ నీయు

రువదిరెండు స్వరస్థాయిలలో సూచించవచ్చును. మరల నాస్వర ప్రస్తరణముచేత ఆశబ్దమును జంత్రి వాద్యములందు పలికించవచ్చును. కాని యిందులో సూక్ష్మకాలములందు స్వరము విశుద్ధముగ నుండును. అంటే, బయస్కోపుబొమ్మలు మొగంమీద కదిలి నట్లగుపడినా, ఫోటోగ్రాఫిక చిత్రి మత్యల్పకాలమును దెలుపుచూ, ఆ యములో నిశ్చలాంగవిన్యాసమును చూపినట్లు ఫోనోగ్రాఫిక స్వరము సుస్థిరవిశుద్ధ సత్వము కలిగి యుండును. అందుచేత, స్వరకల్పన సాధ్య మగుచున్నది. పాటకచ్చేరీ వినివచ్చి యందలి మంచి సంగతులను గాన విమర్శకులు స్వరరూపమున యథార్థముగ వర్ణించగలరు. నాటకప్రవర్తులకు కూడా యిట్లాగే అభినయసంకేతము లొసంగి, నిరూ పించవచ్చు కాని, స్థిరావస్థ మన చూపుబలిమినిపట్టి సెకనుకాలములో వాకనీసముమాత్రమే యుండును. 1/16 సెకన్డులో 16 నిశ్చల చిత్రములను చూడ గలము. అంతకన్న యెక్కువబొమ్మలు మనకంటి యెదుటకు వచ్చినట్లయితే వాటిలో అంగసంచలన మగుపడుతుంది. ఇదే బయస్కోపు రహస్యము కనుక మనము నాటకాభినయమును యథార్థముగ వర్ణించవలెనంటే సెకనుకు పదహారుమాట్లుచొప్పున రంగములో నిలచిన ప్రతిపాత్రయొక్క అభినయవై ఖరిని తెలుపవలసియుండును. ఈ వైఖరిలో ఫోటోగ్రాఫి కపాత్రయొక్క అంగప్రత్యంగ ప్రుపాంగములయునికి

తెలుపవలసియుండును. అభినయస్థానాలు ముప్పది రెండు. ఒక్కొక్క స్థానానికి పదిపదిహేనురకా లున్నవి. అనగా సుమారు అయిదువందల సాంకేతికపరిభాషాబీజములు (సింబల్సు) యేర్పరచుకొని ఆరుగురు పాత్రలుండే ప్రతివానిపట్ల వీటిని యనుక్షణము వివరించవలెను. 1/16 సెకండులోవుండే రంగావస్థను తెలపడానికి ఆరుగురు నిలచిన రంగమునకు రెండువందల సాంకేతికబీజములు వాడవలసియుండును. ఇట్లాగే అటుపోడుగునా అభినయవ్యవస్థను నిర్ణయించుకువచ్చేసరికి అవిమర్శన అసభ్యంగా అగ్రంకాకుండా వుంటుంది. భరతశాస్త్రపరిభాషతో వ్రాసిన విమర్శనాలు అర్థంచేసుకోడానికి చదువరులుకూడా, ఆశాస్త్రమెరిగినవారు కావలెను. అనుభవజ్ఞానముకలవారు కావలెను. పారిభాషికపదాలు వాడి మనపాండిత్యం వెళ్లబోసుకోవడమే అవుతుంద కాని చివరకు ఎవరికేయే లాభముప్పండదు. దీనివల్ల నటులకుకూడా వుపయోగంలేదు. అయినాగాని, మచ్చుకోసము రాధాకృష్ణనాటకంలో పారుపల్లి సుబ్బారావు వేషాన్ని, యీప్రకారంగా విమర్శించిచూపుతాను. ఇట్లాంటి ప్రక్రియవుంటే నాట్యసందర్భాలను సప్రమాణముగా నిదర్శించవచ్చును. కాని, ఆవ్రాతలు సగసవిమర్శనకావ్యములు కాలేవు. 'త్యాగరాజహృదయము' నకూ, నేను రసావేశమున రచించిన 'హరి నాగభూషణంగారి జంత్రి

గానము ' నకూ గల భేదమే యిక్కడకూడ కన్పిం
చును. ఇంతేకూ ప్రకృతిలోని రమ్యదృశ్యాలు,
మనుష్యులు కల్పించే మనోజ్ఞకళలు, మొదటిమీఁద
అందగించి, పరమానందం కలిగిస్తవి కాని, శిల్ప
ప్రతిభలో రమ్యంగా వుండవు. వేదాంతవిచారణ
కూడ భగవద్విషయమును శిల్పప్రతీతి సేయుచూ,
బుద్ధిని కలవరపెట్టునేకాని, ఈశ్వరసాక్షాత్కార
మొసంగదు. నిండుహృదయము చిత్రించు భక్తిప్ర
సంగములు రసేశ్వరానుభూతి కలిగిస్తవి.

ప్రి :— అట్లాగైతే నాట్యకళను సప్రమాణంగా వివరించలే
రన్నమాటేనా? నటప్రకాశికశాస్త్రజ్ఞుగారు ప్రమాణ
స్ఫూర్తితో యథార్థంగా చెప్పలేకున్నారే. కొన్ని
పత్రికలు కొందరువిలేఖకులుకూడ మీనాట్యాంబు
జము ప్రమాణవిహీనమని అన్నట్లున్నవి.

ద్వి :— పత్రికలెవరు ? విలేఖకులెవరు ? అంతా గామ
మయుండన్నట్లు, వారివెనుకనే యున్నరూపాలుగా
తోస్తుంది.

నేను :— (వివరించుకోనట్లుండి పైప్రశ్నకు జవాబుగా)
నాలుగుశ్లోకాలువిసరగానే ప్రామాణిక రచన కాదు,
అనుభవజ్ఞానమే ప్రమాణం. అప్పట్లో ప్రాచీనన్యాసము
శక్తి కట్టును. ఉక్కిరిబిక్కిరిచేసి, అనవసరమైన అంగాన్ని
బయటికి రానివ్వదు. అందుచేత నేనుయెంతోరస
వంతమైన నాట్యాన్ని రసానుభవముండగానే వర్తిస్తా
ను. భావపోషణ చేయువలసిన పాటిని బాగా మనుప్ర

తగిలేదాకా యెన్నుకొనను. అప్పుడు తక్కిన్నాళ్ళ మాగఁ
పడి, తాత్కాలిక విశేషజ్ఞాన మంతరించి, ఒక్కంపు
టందములే స్మృతియందుగా నిలచియుండును. అది
కాక చూచినఆటలో యేదోయొక ప్రధానధర్మము
మనస్సుకు తట్టాలి. ఆధర్మము కనిపెట్టి దానిని
జ్ఞాపకముంచుకొని స్మృతిస్థిరములైన రసానుభవముల
తో జోడించాలి. చక్కని విమర్శన వ్రాయగలము.
ఆధర్మము నాటకకల్పనమందుగాని, నటులొసంగిన
సరసవ్యాఖ్యానమందుగాని, చూడక్కరను. అది దొరు
కకపోతే విమర్శన బాగుండదు. రసానుభవములుకూడ
రుచించవు. నాట్యవృత్తాంతాలుమాత్రమే వ్రాయు
పత్రికావిలేఖరులకు, యీధర్మము అగుపడ లేదన్న
మాట. అందుచేతనే, వారి కబుర్లు చప్పిడిగావుంటవి

దివ్వ:— మీరు నాటకము చూచేటప్పుడు, యేవిధమైన మన
స్సులో వుంటారు? పనిపడి జ్ఞాపకముంచుకొంటారా!
ఎప్పటికప్పుడు అవస్థను, అభినయాన్ని, విమర్శించుకొ
ని ధారణచేస్తారా?

నేను:— సంకల్పపూర్వకముగా, ధారణచేస్తూవుంటే,
అక్కడే విమర్శించుకొంటూవుంటే, సరిగా చూడజా
లము. ఇది మానసికవిషయము.

ఇతరుల ప్రేక్షకాచారములు నాకు తెలియవు. నా అ
నుభవాన్ని చెపుతా వినండి. ఆట చూచేటప్పుడు
నాచిత్తము మూడు ప్రత్యేకవ్యాపారములతో,
మూడు కోశములుగా విభక్తమై వుంటుంది. ఒకటి,

కథామొత్తమును, రామణీయకమును, అందున జనిం
చు రసమును, అనుభవించుచూ, విమూఢ తదేకచింత
తో నిస్తబ్ధమై యుందును, నటవర్తనమందలి రసభా
వతరంగము లన్నీ యీకోశమును గదలించుచు, అను
రూప వికాసమును నా ముఖనేత్రములందు పుట్టించు
చుందును. ఏనటుడైనా, నావంక చూచినయెడల
నప్పటున నతని యభినయవిశేషము నావిశుద్ధనిశ్చంచ
లరసగ్రహణ పారవశ్యములో ప్రతిబింబితమై కన్ప
డుచుందును. రెండవకోశము, నాసంకల్పము లేకుం
డానే, జరుగుతున్న నటనను చూస్తూ మాటలు వింటూ
అందులో వెలుగొందు వాసిని ధారణచేయుచుందును.
దాని వ్యాపారము స్వాతంత్ర్యము. నాకు తెలిసి జరిగే
దికాదు. నాసంకల్పమువల్ల నడిచేదికాదు. ఎందుచేత
నంటేనేను రసానుభవపారవశ్యములో మైమరచియు
న్నాను. అట్టిమైమరపు లేకుంటే, రససమాధి లేదన్న
మాట; రమ్యవస్తువునందు ఏకాగ్రత కుదరలేదన్న
మాట. వ్యభిచరించి, బహిర్గతమయ్యేబుద్ధికి, అఖండర
సానుభవము లేదన్నమాటే. అందుకోసము నాకు తెలియ
కుండా ధారణచేసేకోశము వేరేయున్నదని నిశ్చయము.
కాని, యీకోశము రికార్డుచేసిన విషయాలు ఆవల
సంకల్పప్రభావమున నాయిష్టమువరకు గట్టి కట్టెదుట
వచ్చినిలచును. విమర్శన రచించెడివేళ నేనొందెడి
రసానుభవము [illegible] నేను నాటకశాలలో పొందిన
దానిశేషము కాదు అది అప్పటితో నేనది. ఇప్పటి

రసానుభవము, నాకు తెలియకుండ యేదోయొక విధ
ముగ స్మృతిస్థిత భావములకు వన్నెగలిగించి, యంతటి
తో పోవును. నాటకశాల వెడలి రాగానే మామూ
లుమనిషి నగుదును. కాని, మళ్లీ వ్రాయవచ్చు
నరికి ధారణగ్రస్తము లైన దృశ్యశ్రావ్యవిషయములు
సాక్షాత్కరించినప్పుడు, వానిమూలమున గ్రిమ్మర
రసావేశ మేర్పడును. ఈ రెండుకోశాలూ కళావిమ
ర్శనకు సంబంధించినవి. ఇవికాక, మూడవకోశము
ఇటూఅటూచూచుచు, పక్కవారితో మాట్లాడు
చు, లౌకిక వ్యాపారముల జరుపుచుండును. ఇదే నా
అనుభవము. నాటకం చూచేటప్పుడు మాత్రము
నాబుద్ధిలో రెండుభాగములు— ఒకటి తెలిసియు,
ఒకటి తెలియకనూ, కథావ్యవహారముతో నైక్యమొంది
యుండును. ఏకాగ్రతవల్ల వ్యక్తిచాంచల్యము నశిం
చును. తన్మయత్వ మేర్పడును. చూస్తున్నాను,
వింటున్నాను. అనే కర్తృత్వ మస్తమించును. ఆనం
దమనుభవించడమే మనపని. కాని అది ఎందువల్ల
కలుగుతుందో అప్పుడు ఆలోచించము.

ప్రి :— అబ్బా ! ఇవన్నీ మీకెట్లా తెలిసినవండీ.

నేను :— తన బుఱ్ఱలో జరిగే నాటకమంతా చూడనేర్చిన
ప్పుడే, నాట్యరంగాలయాటలు సార్థకంగా చూడగల్గు
తాడు. రస మందారూ ఆస్వాదిస్తారు. జీవితాను
భవాలు అందరికీ వుంటవి. బుద్ధిని, మానుపాయలు
గ చీల్చి, వ్యావహారికంలో భోక్తృత్వకర్తృత్వముల

కొకదాన్ని నియమించి!— రెండవదానితో జగన్నాటకవిలాసశోభలను, నిత్యానందతూష్ణీభావమున, అనుభవించుచూ — మూడవదాన్ని సాక్షీభావమున, ఏకాగ్రిధారణలో వర్తింపజేయగలిగినవాడే, రసరహస్యమెరింగిన విమర్శకుడగును. విమర్శకవ్యాపారమంతా లోకజ్ఞానముమీద నిలచియున్నది. లోకానుభవానికి జ్ఞానరూపమొనగూర్చుటకు, పైచెప్పిన సాక్షీభావము, యోగసాధన, అలవడవలెను.

ద్వి:— విమర్శనంటే, పనిలేని భాగ్యవంతులు, పుబుసుదొరుకని పత్రికావిలేఖకులు, గర్వంచేత, ఆక్షేపణబుద్ధిచేత, ద్వేషాభిమానాలచేత వ్రాసే పలగాకికబుర్లు అనుకున్నాము. దీనికీ చాలా మనశ్శక్తి కావలసినట్లుందే,

ప్రి:— కాకేమి! దీనిలోవుండే గొప్పకష్ట మింకొకటియున్నది. చిత్రములను దగ్గిరపెట్టుకొని ఒకదానితో నొకటి పోల్చవచ్చును. ఒకసందర్భములో వివిధకవు లెట్లా వర్ణించినారో పద్యములబోల్చి నిశ్చయించవచ్చును. వాటిఅన్నిటికీ స్థాయివున్నది. నటన, నిలుకడలేనిది. ఒకనటుడే, యెప్పుడెకప్పుడు కొత్తతరహాగా వర్తిస్తాడు. ఇక ప్రేక్షకహంగూ, రాంగికహేలూ, కొంత తోడ్పడుతవి. వీటివల్ల నటుల అభినయానికి కొంత వన్నెకల్గుతుంది. ఎటువంటి బొమ్మఅయినా చక్కని అంచుకట్టి మెరుగుచట్రములో బిగిస్తే, అందగిస్తుంది. కాని ప్రాతకాకితాలలో చెదలుపట్టిన దేవ

దారుపెట్టెలో, పడవేస్తే రుచించదు. అట్లాగే, నటులూ. ప్రసిద్ధనటుల ప్రదర్శనాలు అన్నీ ఒక మాటు చూడలేము. ఏండ్ల తరబడి కాలావకాశముతో చూడగల్గుతాము. వివిధ పరిస్థితుల అనుకూల ప్రాతికూల్యములతో వారు ఆడినారు. ఇట్లాంటి ప్రదర్శనాలు నాల్గైదింటిని ఒక్కమారు స్మరించి, పరిక్షాదోషములు వదలించి నటులందరూ ఒకేపట్టున, కట్టెదుట ఆడినట్లుగ భావించి మానసరంగమున నల్గురినటుల నొక్కపర్యాయ మభినయింపజేసి, చూచి, వారి నడతలు పోల్చివ్రాయవలె అప్పుడే అది విమర్శ ఔతుంది. అందర్ని ఒకమారు చూడలేనుకనుక కొన్నిపొరపాటులు రావచ్చును.

నేను :— అవును మన కంటితో ఒక్కసారి నల్గురిని చూడజాలము. ప్రజ్ఞాచక్షు వీపని చేయగలదు. అందులో ఎవ్విధమైన లోపముండినా, ధారణ నిలువకున్నా విమర్శన చెడుతుంది. భావాలను జ్ఞాపకముంచుకొనుటతేలిక. నటచేష్టలను ఏదోఒకవిధమైన భావములుగా మార్చి మానసకోశము, వాట్ని ధరించియుంచును. అవి మరల చేష్టారూపమున బుద్ధికి సాక్షాత్కరించును. బుద్ధిలోధరింపబడేవి వస్తువుల గూర్చిన భావాలు, కాన్నెప్పుకాని వస్తువులుకావు. ఈభావములు తొలుదొల్త యేర్పడేటప్పుడు కొంత వ్యక్తిమాలిన్యం అసంపూర్తి కలుగుతుంది. ఆత

ర్వాతవాటిని మళ్లావస్తు రూపాన సాక్షాత్కరింప జేసేటప్పుడు కొంతవ్యక్తి కల్పనమేర్పడుతుంది. ఈపని వేర్వేరు మనుష్యుల బుద్ధివికాసము, పూర్వ జన్మసంస్కారము, కులసాంప్రదాయము, ఇంద్రియ పటుత్వము, మొదలైన నాటివల్ల, అనేకరీతులుగా నేర్పడును. అంతేకాని, పనివడి, అపరిమాణముల ను వ్రాయ నెవరునూ సమకట్టరని నాతలంపు. విమర్శకుడు తనహృదయానందమును వెలిబుచ్చ డానికి వ్రాస్తాడుకాని, రాగద్వేషాలు అరబోసుకొ నుటకు వ్రాయడు. ఇందులో నాకేమీ స్వార్థప్ర యోజనము లేదు.

ద్వి :— మీ చిత్రము నిస్స్వార్థమే, కాని ఆశ్రితపక్షపాత మునూత్రము మిమ్ములను వదులదు. ఎట్లాగైనా చేబట్టినవాడ్ని పైకితీసుకురావలెననే పెనుగులాడు తారు.

వ్రి :— ఒకరిని, అణగత్రొక్కడానికి, ఒకర్ని పెద్దజేయు డానికి, ఇట్లాంటి వ్రాత లుపయోగిస్తున్నవి.

ఇంతలో నొకపరిక్ర గూర్చుండి, జరిగెడి ప్రసంగ మును క్రీగంట వినుచుండిన తృతీయసోదరుడు మాటఅందు కొని సోత్సాహుడై,

తృ :— అదుగది ! అమాటఅడుగు బాగుంది. అస్థానకవి గారిని బాగుచేయడానికి అరువందలు పెట్టి బుక్కు వేసే బదులు, ఆడబ్బు ఆతనిచేతిలో పెట్టితే, కాఫీ హోటలుకైనా క్కరకువచ్చేది. తొలకరిమెరుపుతో

చల్లపడ్డది కదా ?— ఆస్థాన కవిగారి కావ్యార్భ
టము. అసలు, అందులో కవిత్వమేమున్నది ? రాకు
బండికూతు యతికలిపాడు. చందురాత్రి, కోడిపుంజులు
సాతానిపాటలు' జొన్నచేలు, యివాకవిత్వము ?
బావకయిత్తాలట!

ద్వి :— సరిలేస్తురూ యీమాటలు యెవ్వరూవున్నవే.
మంచుపడుతున్నది. ఇక లేతాము.

నేను :— బాబూ యేమన్నాఅనుకోండి. ఆంధ్రమాతగర్భ
మహాక్తికముల మేల్మికాంతిని వెల్లడించడానికి నా[illegible]
బుజ కావ్యాంబుజాలు తలపెట్టాను. కాని, వ్యక్తు
లతో నాకేమీ పనిలేదు. వారిపల్ల కనకాభిషేక
మాశించను. వారికోపతాపాలు నన్నేమిచేయవు.
భావకవిత్వంపట్ల ఎంతఅభిమానము చూపించానో, నా
ట్యవిమర్శకులకు కూడా అంతకంటె పదరెట్లు ప్రోత్సా
హ సహాయాలు చేస్తున్నాను. నాసంతోష సాను
భూతులు భాషావిషయకముగాని, కళాసంబంధమైనవి
కాని, వ్యక్తులకు అంటిలేవు. వారిపైప్రేమేటు విరోధా
లను ఈర్ష్యలను, పట్టిమెన్నిమాటలైనా పుట్టవచ్చు !
ఎవ్వరేమనిన నాకేమి కొదువ —

అందరూ లేచి యిండ్లకు పయనమైరి. చవితిచందురు
డస్తమించిన చీకటిముసుగు లెల్లెడల వ్రాలియుండెను. కీచు
రాళ్ల గీగింత లా యుద్యానవాటిక యందొక వికృతభీభత్స
మేర్పరచి, హృదయమర్మముల గదలించుచుండెను. దక్షిణ
మున నొక పెద్ద రాలుడుచుక్క పొడచి, నిరాఘాట ధాటీ

పరిభావమున, నంతుబొంతులేని చీకటిమింటిలో నొక వెలుగు బాట నేర్పరచి, మాసిపోయెను. ఉజ్జ్వలధూమపటలి యొకింత యా చుక్క వెనుక మెఱసి, చల్లారి, చూచునంతలో నంతరిక్షమున లీనమాయెను.

" నాట్యాంబుజమింత గల్లంతుచేసింది. మాటకు పది మాటలు బయలుదేరినవి. కావ్యాంబుజముమీద కోటీలను బళ్లకెక్కించి తోలుకు రావలసినదే," అని అందులోయెవరో గొణుగుకొనుచు చెట్లమరుగున దాటిపోయిరి.

అర్ధరాత్రి రైలుదిగి, దారిబోయెడి బాటసారు లా నిర్జనపరిశాంత నిశీథసమయమున విద్యానిలయపు క్రిందిగదులలో దీపపువెలుగు సిండార గాంచిరి.



చెట్లక్రింది ముచ్చటలు.

II.

—: సీతసాగరము :—

రాధాకృష్ణుడు లేడిపిల్లవలె ప్రక్కన చెంగాట లాడుచు,-మునిమునినగవుల గుమ్మరించుచు,- శిరఃకంపమున నుదుటిపై మూగివ్రాలెడి శిరోజముల నెగురవేయుచు, -- వెనుక కుదిరిగి దివాణములోని యడివిపందుల గేరింతలభివర్ణించుచు, నవ్వుచుండెను. జీమూతనీలకాంతులతో చెక్కడుబొమ్మవలె వెలుగారు నాతని వదనారవిందమున బాల్యచాపల్యసంచలిత దృగ్జాలవీచిక లిటునటు దుముకుచుండెను.

'ఇక్కడనే' రాజహంస బెదరి, రాజుగారిని బోర్లదోసింది. చచ్చేవాడే—క్రిందరాజు, మీదబండి, గుఱ్ఱముబురదలో యిరుక్కుపోయింది. తామరతూళ్లు మట్టడించినవి. ఆవేళకు దేవుడల్లే గొల్లవాడు నీళ్లలోకిగెంతి పిలకట్టుకు బయటికిలాగాడు. రాజు, మా లావుమనిషి, ఆవుగాని కొండదొర. వడ్డిమూకను చేరుస్తాడు. మా డిబేటింగుసొసైటీ యానివర్సరీకి మీరుకూడా రండి,—పదిరోజుల్లో వస్తుంది. బందరు వెళ్లి మళ్లీరావచ్చు?

“ మీరేమి గేమ్సు ఆడుతారు ? ”

“ హాకీ ఆడుతాగాని మాస్కూలులో ఫోస్టుఫారంలో పడిగుంటడు, మాగొప్పగా ఆడుతాడు. మంచిబలముంట.

మొన్న నాపెన్సలు లాక్కునేటప్పటికి, గిర్రునతిరిగి వొక జెల్లా అంటుకొన్నా — మా యూనివర్సిటీలో డ్రామాఆడుతాము. రమణయ్యమాస్టరు, నన్ను కృష్ణుడెయ్యమంటున్నాడు. కృష్ణుడేమిటండీ ? పిల్లాడివేషం. నాకు, పటాను వెయ్యాలని వుంది. గర్వటాలు తగిలించుకుని పాపారాయుడేసి, "పులిపులి బొబ్బిలిపులి" అని అరిస్తే స్కూలుఅంతా దద్దరిల్లి, విజయనగరపు క్లాకులవారు అదరిపోవాలి." అనుచు, నూగైనా పుటకరించని నునుపుమూతిపై ప్రచండశౌర్యార్భటముతో కోరమీసము ముడివైచినట్లభినయించెను. శౌర్యప్రతాపసంస్ఫురణ మా కోమలముఖరేఖలందొక నిమేష మానిర్భవించి నిలచెను.

సీతసాగరము పర్లాకిమిడి రాజమందిరమున కుత్తరముగ విస్ఫారియున్నది. అనతిదూరమున నలుప్రక్కల చిక్కని యడవిగుబురులతో మరకతస్థగిత మేరుగిరులవలె నెండలో జెలువొందుచు, వచ్చిపోయెడి మబ్బుపింజెలకు విశ్రాంతినివాసము లమర్చుచు, నప్పుడప్పుడు మంచుతెరలచాటున దాగుడుమూత లాడుచు, కొండలువరుసలుదీరి యుండంపురాసులై యానకట్టియుండెను. ప్రకృతియంతయు మానవుని సౌభాగ్య సంతోష సంపాదనమునకే వినియోగించు ననురీతి నీసుందర రంగమునకు నడుమ రాజభవన మతికింపబడినది. ప్రాసాద గోపురములు, మిన్నుముట్టుచు, పచ్చనిగోడలమీద నెర్రగ వెలుగొందు పెంకుకప్పులతో—కొబ్బరితలలు దిట్టముగగుమిగూడి, యాకులుకలసి, పెనేసియల్లికొని, తులసిమాలికలవలె కంఠసీమల నలంకరించ—శీతకాలపు లేతయెండలో మిరమిర

లాడుచు, కలువతీగెలు అల్లికొనగ మిగిలిన నీటియద్దముల యందు తమరాజసీవిని జూచుకొని మిడిసిపడుచుండెను. సీత సాగరపు కట్టమీఁద రాజపథమొకటి గల్పింపబడినది. ఇరు ప్రక్కల చెట్లవరుసలు శాఖాగ్రముల జోడించి ముచ్చటలాడుకొనుచుండెను. దిగువలోయలో, వరిచేలు సస్యాభిముఖులై పచ్చగించినవి. రోడ్డువెంట నొకింతదూరము యేమేమో మాటలాడుచు, చేనువ కరిగి కరములదాకుచు, దవ్వునకేగుచూ, పొలపు కాపుల జూచుచు, వృషభరాజముల యున్నతిగాంచియచ్చెరువందుచు, పశుపాలకుల బలుకరించుచు, గేదెల బెదరించుచు, దూడలతో గంతులిడుచు, చెట్లకొమ్మల నందికొనుచు, చింతకాయల రాల్పజూచుచు, సీతసాగరముపై ననుక్షణము వింతరూపున వెలసి, గగనయాన మొనర్చెడి మేఘదళముల వెండిచెంగుల నవలోకించుచు, అడుగడు నిలువబడి, నవ్యవిన్యాసమున సాక్షాత్కరించు ప్రియదర్శనంబున కులికిపడుచు నడచినడచి తుదకొకతావు జేరితిమి. ఒక పెద్దమర్రిచెట్టు సాగరతటంబున వ్రాలి, చెరువులోనికి వేళ్లువిసరి, డోలికాలంకారములవలె యూడల దిగజార్చి, చక్కని ఛాయాప్రదేశ మేర్పరచినది. దానిక్రింద నీటియంచున, నొక యరుగు కట్టియున్నది. అరుగుప్రక్క మర్రిమొదలులో శివలింగమొకటి నాటబడియున్నది. ఓఢ్రవనితలు కొందరు చెరువులో జలకమాడి, శూద్రులయ్యును సూర్యున కర్ఘ్యమిచ్చి రోసెడునీళ్ల నాశివునిపై విడుచుచుండిరి. చేరువ నొక కఱ్ఱ దోనె పిల్లయలలలో నూగులాడుచుండెను. తామరాకులపై కొంగలు వ్రాలి, బకధ్యానమొనర్చును, నాసాగ్రముల సారించి,

నీటిని దడిమి జలావర్తముల రేపు చుండెను. మరకతమణి
మయ తోరణమువలె నర్ధవలయాకారమున వ్యాపిలిన చెట్టు
కొమ్మలకు దిగువ తటాకము, నారికేళవనరాజి, హార్మ్యవిన్యా
సము, దూరపుకొండల నునుపుమూపులు, నిర్మలవినీలవియద్వి
శాలశోభలు, అంచుకట్టిన చిత్రపటమువలె సొంపెక్కియుం
డెను. ఆహా! ఏమి! యీ చిత్రసౌందర్య మనుకొనుచు,
మరిక్రింది ప్రశాంతచ్ఛాయావృత రమ్యవేదికపై కూర్చుండి
ప్రియదర్శనావలోకన తన్మయత్వమున గొంతతడి యున్నదుం
టిని. రాధాకృష్ణుడు నీటిచెంగున కూర్చుండి, బొటనవ్రేళ్లతో
పిల్లయలల రేపుచు, యున్నెను. రాగముంపైనదే! కాని, తనను
మించిన పరధ్యానపరుడు నాయందు సహించనిచందమున,
నోరచూపుతో, చివాలున నావంక దిరిగి యిట్లనియె.

రాధా :— శాస్త్రుల్లుగారు! మిమ్మల్ని గురించి పత్రికలలో
చదివేటప్పుడు యెంత పెద్దగా వుంటారో అనుకున్నాను.
మీరూ కుర్రాళ్లల్లే మాఅందరితో యెంతో సోషలుగా
వుంటారండీ—అయితే మీవూళ్లో పట్టాభిసీతారామ
య్యగారని చెప్పుకుంటారు, ఆయన బురంపురంవచ్చిన
ప్పుడు నేకూడా వాలంటీయరుగా వెళ్లుదామనుకున్నాను.
మామాష్టర్లు వెళ్లనిచ్చారుకాదు. మా వెంకివాళ్లు.
సీతారామయ్యగారు కానా గొప్పవారుకాదండీ?

నేను :— కాంగ్రెసువిషయాల్లో మనదేశాన అంతటివారు
లేరు. ఇకె వర్తకవ్యవహారాల్లో కోమట్లంతా ఆయ
న దగ్గిరికే సలహాకువస్తారు. మనిషికూడా చాలా
బాగుంటాడు.

రాధా :— మీరుకూడా స్వదేశంలో తిరగరాదండీ ! మీరు వచ్చారంటే స్టేషనుదగ్గరకు స్టూడెంట్సంతావచ్చి ....కు జై అని కేకవేస్తూ తీసుకువెళ్తాము.

నేను :— అబ్బాయీ ! కొన్నాళ్లబాటు యీముచ్చట నేను కూడా అనుభవించాను. గ్రంథాలయాల మీటింగులకు లెక్క-లేకుండా వెళ్లాను. పల్లెటూళ్లకు పోయి పూలదండలు తొడిగి—నడిఎండలో పాటిబజారుల రేగకొట్టి—వూరేగింపు మర్యాదలందుకొని ఒంటిగంటకు భోజనం, రెండుగంటలకు తట్టెడుగా రెలపలహారం, ఆరగించి—మిడసరిలగ్నంలో గొంతుక నులుముకొని లెక్చర్లుకొట్టాను. ఆ దినాల్లో వాకటేమిటి, జిల్లాసంఘాలనీ, రైతుసంఘాలనీ, కాంగ్రెసుకమిటీలనీ తెగతిరిగాము.

రాధా :— ఇప్పుడుకూడా గాంధీగారితో వెళ్లరాదండీ. మా రామలింగంమాష్టరు చక్కగా జైలు కెళ్లిపోయొచ్చాడు. మాఅన్నయ్య, నాన్నకూడా వెళ్లారు. నే నెళ్లెదామని తెనాలిలో యేకుబావులదగ్గిర లెక్చరుకొట్టితే 'కుర్రాడా నీకెందు' కని సబ్ యిన్స్పెక్టరు వొక లంపకాయ యిచ్చాడు. ఆపట్టున నాన్కోఆపరేషన్ చేసి, చదువుమానాను. మళ్లీబయులుదేరండీమీరు మీవెంట మేమందరంవస్తాము.

నేను :— నాయనా ! వెళ్లచ్చుగాని, దేశనాయకులు వొక తీరూ, తెన్నూగా నడవడంలేదు. గాంధీగారికి అంతా మంచికావాలి. మనప్రభువులు గడుసువాళ్లు. గాంధీ

సత్యకాలపుమనిషి. ఏదైనా పెద్దపని సాగిస్తాడేమో
అనుకుంటే, యెప్పటికప్పుడు పత్రాల్లో కాలేసేవాడు.
ముందస్తుగా స్వార్థత్యాగ ముండాలిసిన పాలిటిక్సులు
డబ్బురుచి చూపించారు, చక్రంవెంట సిరివచ్చింది.
తిలకుపేరుగా కొందరు పప్పుఅన్నం తినేవారు. నాయ
కులకేమి ? ఎప్పటికైనా స్వరాజ్యంవస్తే మంత్రిత్వ
ముండనేవున్నది. ఇక చెడిపోయిందల్లా మధ్యస్థపు
వాళ్లే — స్టూడెంట్సుకూడా కొందరు చదువులు
మానారు.

రాధా :— ఇందుకు మానారంటారా యేమిటి ? ఎవ
రైనా నలుగురున్నారేమోగాని, బస్తువెధవలు, అల్ల
రిగుంటలు — పరీక్షకు చదవాలసి వస్తుందని యీవంక
పెట్టుకున్నారు. వాళ్లు నిజంగా నాన్ కోఆపరేటు
చేస్తే నేషనల్ స్కూళ్లు యీపాటికి కిటకిటలాడవండీ !
రామలింగంమాస్టరు బడిపెట్టారు. ఒక్క గుంట
తొక్కలేదు. వీళ్లంతా మిషన్ స్కూలుల్లోనుంచి
వెళ్లిపోయొచ్చినవాళ్లు. గాంధీగోల యిప్పుడేమీ కను
పించదండీ! ఇదివరకు పిల్లలమంతా 'మహాత్మదల్లి
శోకతల్లి' అనిపాగ్గా పాడేవాళ్లము. మేము గాంధీ
నాటకంకూడా ఆడాలని చూచాము. నన్ను సరోజినీ
వెయ్యమన్నారు.

నేను :— గాంధీగారు దేశంలోవున్న సంగతులు తెలుసుకో
లేదు. ఆయన తురకల్నినమ్మారు. దేశమంతా
రాగద్వేషాలులేని సాధువు లనుకున్నారు. చివర

కన్నీ వృత్తుల్లో అయినవి. ఇక మావంటివాళ్లకు పా
లంబొట్రా కలవాళ్లకు గవర్నమెంటుతోనూ పని
తప్పిందికాదు, ఇవతల దేశాభిమానమూ వదలదు,
పాలిటిక్సు గట్టిగా చదువుకున్నవాళ్లూ, ఆస్తులుకల
వాళ్లూ, ఇందులో వెనకపడ్డారు. అనుబంధాలుంచు
కోక ముందుకు గెంతగలవాళ్లు నాయకులైనారు.
ప్రభువులమధ్య, ప్రజలసందునా పిల్లివాటంగా వున్న
వాళ్ల పనిబాగుంది.

రాధా :— అందుకోసమే మీరు ఇందులో తిరగడం మానే
శారా ?

నేను :— తిరుగుతూవుండగా నాకుజబ్బుచేసింది. కొడుకు,
పినతండ్రి పోయినారు. ఆపట్టున ఇండియాఅంతా
తిరిగి, ఎక్కడెక్కడవుండే పట్నాలూ, దేవళాలూ
శిల్పాలూ సీనులూ నదులూ నాటకాలూచూచాను.
బుర్రంతా భావాలే. అప్పుడు ఆలోచించాను. ఎన్నాళ్లతి
రిగినా పాలిటిక్సు గాలేగదా! వట్టిగ్యాసు. మనం పండితవం
శంలోవాళ్లము. మాతండ్రులంతా యావజ్జీవము నానాశా
స్త్రాలు చదివారు. పనిచాలించుకొని తీరికగావుండి వ్రా
స్తామనుకుంటూ ఏదీ నెరవేర్చకుండా వెళ్లిపోయినారు. మన
ముద్యోగం డబ్బుసంపాదన పెట్టుకోలేదు. ఇక మనతర్వా
త ఎవరో ? నేనైన మెప్పుడు రాలిపోతానో! నిత్యం సన్ని
హితో మృత్యుః అనేమాట అనుభవానికి వచ్చింది. మని
షికి మూడుఋణాలు విధించారుపెద్దలు పితృఋణం, దేవఋ
ణం, మానవఋణంఅని. ఈమూడు తీర్చుకొనిసుఖంగా చావ

మనవాళ్లుతీర్థయాత్రలు దేవపితృఋణ విముక్తిసాధనలని చెప్పారు. అవి చేసుకున్నాము- దేవఋణానికి ఒకరామమందిరం గట్టిస్తున్నా. అందులో లైబ్రరీకూడా పెట్టుతాను.

రాధా :— అయితే పుస్తకాలు రాయటమెందుకంటే?

నేను :— అదే చెప్పుతున్నా. మనుష్యులకు చదువనేదభాషఅనేది ముఖ్యంగా గురువులవల్ల వస్తుంది. వారు కష్టపడి మనిన్ని పెద్దవాళ్లను చేశారు. అదిగాక మనమెంత శ్రీమంతులమైనా లోకంలో యెందరివల్లనో మనపోషణ, సంరక్షణ, అనేకసహాయాలు, కలుగుతుంటవి. దీనినంతా మానవఋణ మంటారు. చదువుకొన్నవాడు పుస్తకాలువ్రాసి యీఋణం తీర్చుకోవచ్చు. ధనికుడైనవాడు విద్యాలయాలు సత్రాలు ఆసుపత్రిలు కట్టించి తరించవచ్చు.

రాధా :—మీకు చాలా కిలికియస్సుగా వుంటారన్న మాట. కాపింగువుంచారేమండీ.

నేను :—ఆ. మనస్సులో నాకు రెండేపిచ్చలు పట్టుకున్నవి. ఎప్పుడూ రాముడి తలపే! రేపు చస్తానేమో? మనం చెయ్యవలసిన పనులు పూర్తికావేమో? అనే ఆలోచనే-ఇది పుట్టినతరువాత అపరిమితంగా బలంగలిగింది నాకు; ఎన్నిగంటలు పనిచేసినా విసుగుండదు. ఎప్పుడూ చదవడం, వ్రాయడం, పనిలోనే వుంటానుకనుక రోజుకు రెండుమాట్లు వృద్ధరిణ్ణ ఆడించి, 'యదహ్నాత్కురుతేపాపం తదహ్నాత్ ప్రతిముచ్యతే' అని అనుకోపలసిన అవసరం నాకుతోచలేదు. అదికాక లౌకిక

వ్యవహారాలన్నిటిలో ఏదో నిస్వార్థ్యము విరోధము వుంటుంది. చివరకు ఎట్టిబాధమూ కనుపించని స్వారాజ్యవాదంలోకూడా అంతులేనన్ని పోటీలు, ఈర్ష్యలు, పాట్లు వున్నవి. విరోధములేనిదల్లా రాముని పాద సేవయుందే! అది ఎవరికిని అక్కరలేనివస్తువ కనుక. అందులో వుండేవాళ్లు చల్లగా, కాలంగడపవచ్చు!

రాధా :—మనకు ముఖ్యముగా జాతీయవిద్య కావలెనంటే! బాగా సంస్కృతపు పుస్తకాలు, మన శాస్త్రాలు తెలుగులో వ్రాయాలి. మీరీపనిచేస్తునా.

నేను :—అబ్బాయీ! మేము చదువుకునే దినాలలో తెలుగు, సంస్కృతం, లెక్కచేసేవాళ్ళంకాము. అందులో ఆట్టే ప్రవేశం కలుగలేదు. నాలుగు ముక్కలు ఒంట పట్టే కాలమంతా ఇంగ్లీషుచదువులో వెళ్ళమారింది.. తెలుగు మాతృభాషకనుక యేదో వ్రాస్తున్నాము. నేనూ, ఆలోచించా. మనకొచ్చినయింగ్లీషుశాస్త్రాలు మనము తెలిసిస్తూ సంస్కృతపువండితులు వాళ్ళచదువులను మాతృభాషకుచేరుస్తూవుంటే వుభయసాంప్రదాయాలు తెలుగుభాషకుచేరి దేశమభివృద్ధికి వస్తుందని. ఇంగ్లీషులోచాలా సబ్జెక్టులుచదివా. ఈ మాట నాకేకాదు. ఎందరో ఎం.ఏలు భాషాసేవ చేయాలని ఆతురపడేవాళ్లున్నారు- తెలుగుచిన్నగా చదువుకోని వారు. వీళ్లువ్రాయవలెనా? మానవలెనా?

ఈ సంభాషణ జరుగుచుండగా నొక పెద్దమనిషి సన్నదివరకు గుడిలో నుపన్యసించు చుండగా చూచిన వారు

దారిపోవుచు నన్నుబోడగట్టి నేనుండుతావుకువచ్చి కూర్చుండి

ప్ర:—ఒహో! శాస్త్రిగారూ! చెట్లకింద ముచ్చటిస్తున్నారే మీకు న్యాచురల్ సీనరీఅంటే చాలా షోకీఅనుకుంటా కృష్ణాపత్రికలో రమ్యదృశ్యాలు మా పొందికగా వ్రాశారు.

నేను :— నాకు ఆర్టన్నా, సీనరీఅన్నా ప్రాణంలేచివస్తుంది. వాటిమీద ఎన్నోవ్రాశాను. అచ్చుఖర్చు భరించలేక శిల్పాలమీద వ్రాతలు ఇంకా బయటపెట్టలేదు.

ప్రి:—ఇన్నిసంగతులు తెలిసినవారు మీరు స్వంతగా ఒక పత్రిక పెట్టినడిపించాలండీ, ఆలోచించండి దానిసంగతి.

నేను :— వీటి కెరిమిది పత్రికలుండుట నా కిష్టములేదు. వ్రాసేవాడికి కరువుతీర పత్రికలున్నవి. యిది యొక వ్యాపారముగా పెట్టుకుంటే చదువు, వ్రాత, చెడుతవి ఉపాసనకు వ్యవహార సంబంధం పనికిరాదు. తదేకదీక్షతోగాని ఏపనిసాధించలేము.

ప్రి:—అయితే మీవ్యాసాలన్నీ పత్రికలకు యెందుకుపంపించరండి? పుస్తకాలు అచ్చువేసే ఖర్చుకూడా తప్పుతుంది?

నేను:— నిజమేఆమాట, కొంతవరకుకాని పత్రికకువ్రాయవలసినతీరువేరూ. అవి చిన్నవ్యాసాలుగా పలువిషయాలమీద తేలికగా వుండాలి. మనమొక శాస్త్రము పట్టుకొని వక పెద్ద గ్రంథంవ్రాసి దానినంతా ప్రచురించమని పత్రికాధిపతులను వేధించటం న్యాయముకాదు, నాలాగవ్రాసేవాళ్ళెందరో వుంటారు. అందరికీ

అవకాశముండాలి. చదువరులరుచు లెన్నోవిధాలుగా వుంటవి. అనేకసంగతులు వ్రాయాలి. యేవిషయము పూర్తికాదు. అందుచేత గ్రంథపరిచరణమే మొదలు పెట్టాను. అచ్చుపడ్డే అవకాశంలేకపోతే పత్రికలకే పంపవలసివచ్చును.

ప్ర:— మీరు చాలా సైన్సులలో ప్రవేశమున్నదిగదా వాటినిగురించి వ్రాయరేమి?

నేను :— యిదివరకు కొన్నాళ్లు అనేకవిషయాల్లో గంతులు వేస్తూ నిలుకడలేక జీవితకాలమువ్యర్థపర్చు కున్నాను. యిప్పుడు, ప్రసంగవశంగా దిగినా, నాట్యవిషయం చేపట్టానుగనుక దాని సారము సంపూర్ణంగా తెలుసుకొని, నాకు తెలిసినది. తెలుగువారికి తెలియ పర్చాలని దీక్షగా నున్నాను. ఒకవిషయమైనా సర్వతోముఖంగా చర్చించినవాడినవుతాను.

ప్ర :— మీరింగిలీషులో వ్రాయరాదండి ? దేశమంతా తెలిసి, పెద్దపేరువస్తుంది.

నేను :— బాబూ వెలుగువుంటే యెందులోవున్నా యెక్కడవున్నా మెరుగారకతప్పదు. మన రచనలే బాగున్నయెడల విదేశీయులు మన భావాలకోసము మన భాషే చదువుకుంటారు. సరుకులేకుంటే యేభాషలో వ్రాసినా, పరువుండదు. అయినా సమస్తదేశాల కవులు, వారివారి స్వంతభాషలో వ్రాసుకొని తాము గౌరవవిహీనులు కాకపోవటమేగాక, తమ భాషకంతకూ గౌరవము తెచ్చారు. అన్యదేశీయుల

చదివింపజేశారు. రవీంద్రుడు లేకపోతే బెంగాలీని తల్చుకునేది యెవరు ? అయినా నేను రెండుపనులు పెట్టుకున్నాను. యింగ్లీషు సంస్కృత భాషలలో నాట్యకావ్య శిల్పాదులనుగూర్చి దొరికేసంగతులు తెలిగించాలని ఒకపని. ఆయుర్దాయముండి యిది పూర్తి అయితే మనదేశపు కళాసిద్ధిని యాంగ్ల పుస్తకముల వల్ల విజాతీయుల కెరుకపరుచవలెననేది రెండవపని.

ప్ర :— మీరు వ్రాస్తారుకాని, మీ శైలి చాలా ఒడుదుడుకులుతో, ధారకుతగిన సాఫీలేదనీ, దాన్ని చక్కగా మెరుగెట్టి దిద్దితే యెంతో బాగుంటుందనీ, వ్యాకరణదోషాలు చాలావుంటవని మాశాస్త్రుల్లుగా రంటున్నారు. వింతవింత పలుకుకూర్పులు చేరుస్తారు. శాశ్వతంగా వుండవలసిన గ్రంధాలలో తప్పులుండ కూడదు. యేమంటారు ? మీ శైలి ప్రాణవంతమని అంతా మెచ్చుతున్నారు.

నేను :— ఈనాటి పుస్తకాలకు శాశ్వతగౌరవ మేమిటండీ. పూర్వము యెవరోఒకరు కొన్నిశతాబ్దాల యెడములో వ్రాస్తూవుండేవారు. విద్యావ్యాప్తి యింత బాహాటముగా లేదు. అచ్చులులేవు. ప్రతులుదొరకవు. పత్రికలు లేవు. పూర్వకవులు ప్రతిష్ట చక్కగా పాదుగొని, వేళ్లుపారి నిలవబడడానికి చాలా వకాశముండేది. యిప్పుడంటారా, వేలకొద్దిమంది ఒక్కొక్కవిషయంలో పనిచేస్తూ, అచ్చుసౌకర్యాలు పత్రికలు, రాకపోకలు, విద్యాపీఠములు, సాయపడు

చున్నందున ఒక భావము వెలువడగానే దాని నాను కొని, కొంచెము పెంచి, యింకొకకొత్త భావాన్ని కల్పించేవారు, యెందరో వున్నారు. మనకొకటి తోచిందంటే వెంటనే దాన్ని ప్రచురించాలి. లేకుంటే, యింకొకరు దానిని వెలువరిస్తారు. భావతరంగములు పోటీపడి పరుగెత్తుచున్నవి. అసలుసంగతి, భావ మెల్లావున్నా భావాన్నిపట్టే, విషయాన్నిబట్టే, గ్రంధానికి గాని, సాహిత్యానికిగాని, గౌరవ మేర్పడుతున్నది. ఒకరిచేత ప్రతిపాదించబడిన భావాలు చిరకాలము నిలువగలిగినప్పుడు ఆగ్రంధములుకూడా చిరప్రతిష్ట నొందినవి. యిప్పుడు గ్రంధాత్మయగు భావమునకే నవనవోన్మేషచాంచల్య మేర్పడియుండ, గ్రంధము లెట్లా శాశ్వతగౌరవము నొందగలవు? మనము అపేక్షించవలసిన దంతా భావోద్దీపనమే. నత్వరప్రచురణమే!

ప్ర:— భాషానిర్దుష్టతవల్ల గ్రంధప్రాశస్త్య మేర్పడదా?

నేను:— రసజ్ఞుడై, భావభరితుడై, ఆవేశపూరితుడై, వుత్సాహావశమున వ్రాయువాని రచనలందు యెట్టిదోషములూ వుండవు. అపరిమితముగా కావ్యాదులను వర్ణించి, యెక్కువ పదార్భాటము సంపాదించినవారికే వ్యర్థపదములు, వ్యాకరణదోషములు, చప్పిడియల్లిక, నీరసగ్రంధవిస్తారము, యేర్పడుతవి. నాశైలిప్రాణవంత మన్నారుకదా? అది యెందుకొచ్చిందో తెలుసునా? నాభావాలకుమించిన భాష

నాకు లేదు. వుత్సాహముజాస్తి- భావము, వుబికి పొరలుతుంది- దానికికావలసిన శబ్దసౌకర్యము అదేకల్పించుకుంటుంది. అదిగాక నాశైలి యెప్పటి కప్పుడు నామనస్సు, శరీరము, వుండే స్థితిని అనుస రించి అనేకరకాలుగా నడుస్తుంది. చెప్పేవిషయా న్నిపట్టికూడా వుంటుంది. మనవ్రాతలు మనజీవిత కాలంలో యెప్పుడెప్పుడు యెట్లాభావించామో చూ పిస్తూవుండాలి. శైలిలో మార్పుకనుపించినపుడెల్లా భావమే మారుచున్నదని, ఆభావమును ప్రకటించే నేర్పు విష్వాంగుచున్నదని తెలుసుకోవాలి. అయినా ఒకరు వ్రాసినది. యింకొకరు దిద్దకూడదు. యెంత అజాగ్రత్తగా వ్రాసినా, వ్రాయసియొక్క ప్రతిభా విశేషము కనుపడుచునే యుంటుంది. ఒకప్పుడు వ్యాకరణాలే తప్పుకావచ్చును. వాటికట్టుదిట్టాలు ప్రకృతవిషయాలలో విస్తరింపబడు వాఙ్మయమునకు బనికిరాకపోవచ్చును. యెట్లాగయినా రచన రక్తికట్టిందంటే దానిలక్షణము మన మెరిగిన బాలవ్యాక రణానికి సంబంధించకపోయినా దానిలో వ్యాకరణ శుద్ధి, శబ్దప్రమాణపరిజ్ఞానము, లేకపోవు. లక్షణ విహీనమైనది రమ్యముగానుండదు. రమ్యవస్తు వులన్నిటికీ లక్షణమున్నది. నోటికివచ్చినట్లు వ్రా యడంనాపని. బాగుందనితోస్తే దాని లక్షణం నిర్ణ యించుకోవడం మీపని.

ప్ర:— మీరు సజీవవ్యక్తులను విమర్శించుట సాహసము

కాదా ? ఇది మనస్తాపానికి కారణమగుచున్నది.

నేను :— నేను కావ్యనాటకాదులలో తెలుగువారి కళాసిద్ధిని తెలియజెప్పుటకు యీపని మొదలెట్టినాను. ఆంధ్రమాతృగర్భమౌక్తికముల మేలికాంతి వెదజల్లుటయే నాయుద్దేశ్యము. ఆంధ్రదేశములో ఒకేమనసులికవి చిరకాలము చాలా కావ్యములు రచించినవాడు లేకపోయినను, బాలకవులందరు పురుషార్థకీర్తిగ తలొక కావ్యప్రసూనము నిచ్చి ఆంధ్రభారతి నేయితరభాషలను తీసిపోదని చేయుచున్నారు. నేను తిరిగిచూచినంతలో నాట్యకళ మాత్రం తెలుగువారే యెక్కువ పరిశ్రమ చేస్తున్నారు, చిత్రాలను కావ్యాలను పోషించేదాతలు మనదేశంలో కనపడంలేదు. నాటకాలకుమాత్రము ప్రజావినోదంగా పరిణమిస్తున్నవిగనుక కొంతపోషణ కలుగుచున్నది. అదే పరిస్థితము మన జాతీయకళ. మనదేశంలో గట్టివాళ్లు లేకపోలేదు. పత్రికాధిపతులు అభిమానించి పెద్దచేసుకొనవలెనంటే కావలసినంత బంగారము వున్నది.

ప్రశ్న :— అయితే యింతవరకు మన బాలకవులు, నటులు, చిత్రకారులు, తెలుగుపత్రికాధిపులవల్ల యెక్కువలాభం పొందుతున్నట్లు కనుపించదు !

నేను :— దీనికి రెండుమూడు కారణాలున్నవి. పత్రికాధిపులు, గ్రంథముద్రాపకులు, సామాన్యంగా వ్యవహారదక్షులై నడిపిస్తున్నారు. సమగ్రమైన, విద్వాంసులు పత్రికల నడిపించు శక్తిని చాలకున్నారు. ఇందు

చేత భేషజము నటించగల సామాన్యప్రజ్ఞావంతులు ఆదరింపబడుచు, నిక్కంపు మనీషులు మన్నింపబడకుండుట కొన్నితావుల జరుగుచున్నది. అయినా యిన్ని పత్రికలుండుటచేత, దేశంలో పత్రికలచందాలుగా యెంతసొమ్ము ఖర్చుపడినను ఇది సారస్వత సేవకులకు పారితోషికఫల మొసంగకున్నది, తెలుగుబాసకు విస్తారముతక్కువ. పత్రికలు బయటి దేశాలలో అమ్ముడుపోవు. అయినా వ్రాసిగ గాండ్లకు కొంత పేమెంటుసిస్టము యేర్పరచడమే మంచిది. అట్లాగైతే చాలమంది విద్యాధికులు ముఖ్యంగా స్కూలుమాస్టరు పదవిలో నున్నవారు వ్రాస్తారు. మనకు ఒకేమాదిరి పత్రికలు వందలకొద్దియేర్పడడంకన్న ప్రత్యేక పరిశోధకపత్రికలు కొన్ని కావలసియున్నవి. గాలి కబురులుచెప్పేకాలం గడచిపోయింది. ప్రాచ్యపాశ్చాత్య విజ్ఞాన సర్వస్వమును సమన్వయించుకొని ఆంధ్రభారతీ సామ్రాజ్య ప్రతిష్ఠాపన మేర్పరచవలసిన కాలమువచ్చినది.

ప్ర :— నాటకకళలో అంతగా వ్రాయాలిసినది యేముంటుందండీ ?

నేను :— దేనినిగురించి వ్రాస్తేయేమి. సమగ్రంగా విచారించేవాడికి యేది యెత్తుకొన్నా సమస్త శాస్త్రాలకు, అనుభవాలకు, రసాలకు, అందులో సమన్వయావకాశము కుదురుచునే యుంటుంది. ప్రాతగాడిలో సరుకుపుంటే, యెందులోనైనా వాని యనుభవపటిమగ,

వ్యక్తి ప్రభావమూ, పోకడలు, మెళకువలు, రసికత్వ ము, కనిపిస్తూనే యుంటవి. ఇంకా వందలకొద్ది నా టకనిపుణ్యములు [illegible]లుచేరాలి.

ప్ర :— మీగారు న[illegible]వ్యక్తులను విమర్శించుట కొంత నిష్ఠు[illegible] [illegible]ముగా నున్నది!

నేను :— [illegible] [illegible]ంది, [illegible] [illegible] ము మేము వ్రాయగా లేక, [illegible] [illegible] జంతుస[illegible]తు [illegible] [illegible] మో[illegible]న్నది. వీటి స[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. వారిని [illegible] [illegible] [illegible] [illegible] లేదు. కాని, మానవజా[illegible] [illegible] [illegible] కొంద[illegible] [illegible]లు కొ[illegible] [illegible] [illegible] రాజకీయ[illegible] [illegible] ప్రి[illegible]చి [illegible] [illegible], మా[illegible] [illegible] యు [illegible]. [illegible] [illegible]దుగల గౌరవాతిశయముచేతనే, [illegible] [illegible] వారి మానవన[illegible] [illegible] యుప[illegible] [illegible] [illegible]గినే, వ్యక్తుల నారాధించుచున్నాము. మాకు మనిషిమీద గౌరవమూ లేదు, ద్వేషమూ లేదు, వారు [illegible] [illegible] ప్రదాయములు, [illegible], ముద[illegible]న వాటికి కుదురు లేర్పరచుటకు వ్యక్తి నామము లుచ్చరించుచున్నాము. [illegible] కొందరిట్లు కొన్నిలోపాలు చూపించినా, నా కలము[illegible] [illegible] [illegible]నవారినే [illegible] [illegible]. నా దృష్టిలో పము, వ[illegible]దారిద్ర్యము, చాలా [illegible]చ్చును. [illegible]

గౌరవ మొసంగ నా భావ చాలకపోవచ్చును. ప్రత్యేకనటుల అభినయాభివర్ణనము శాశ్వతస్థితి గలది కాదు. నేనుచూచినపుడు బాగా ఆడినవాడు, మరునాడు చెడగొట్టవచ్చును. నేను, లోపములుచూపినవాడు, మరునాడు మెంతో జనరంజకంగా, లక్షణయుక్తంగా అభినయించవచ్చు. నటవిమర్శలు నాయొక్క తాత్కాలికాను భవముల దెల్పునే కాని, వ్యక్తులయందు యిష్టానిష్టములవల్ల నేర్పడినవి కావు. చదువరులుకూడ యిదే భావముతో వీనిని పరిగణించి, నా వ్రాతలలో శాశ్వతోపయోగముగల రసభావవిస్తీకరణమునే, పాత్రస్వభావనిరూపణమునే, గమనించవలెను.

ప్ర :— నటులు వేర్వేరు తరాల మెక్కువతక్కువగా అభినయించడం యెట్లాకలుగుతుందో ?

నేను :— పరిస్థితులబట్టి మానవ ప్రజ్ఞ ప్రజ్వలించడమూ కలదు. దమ్మునకొని, తడియారి, వెలుగకుండడమూ కలదు. ఈబాధ నాటకాల కాంపిటీషనులలో చాలా ఎక్కువ కనుపించినది. జడ్జీలు యేమో అన్యాయము చేసారనుకొనే వారు. నిజము అదికాదు. మానవునిలో అమానుషమైన, అతీతమైన, దివ్యశక్తి సామాన్యసందర్భాలలో వెలుపలి కుబకకుండ నుండును. ఇది కొన్నిపరిస్థితులలో విప్పొంది, దుర్వార్య ప్రతాపమున కనుపించును. ఇంతకూ, దివ్యవిభూతి తేజరిల్లినపుడే, దశావిశేషము బాగుండినపుడే, నటులు

గాని, కవులుగాని, యుపన్యాసకులుగాని, రచయితలుగాని, పాటకులుగాని, మెప్పిదముగ తమ కళాప్రాశస్త్యమును చూపుకొనగలరు. అది లేకుంటే. లేని వేళల, వీరి మట్టిబుర్ర యేమీ ఆరంభింపలేదు. మనవాళ్లని గొప్పచేయవలెననీ, నాకిలుకడను, చిత్తశుద్ధికి, సర్వసంగపరిత్యాగమునకు సాధనగ సారస్వతనాట్యాదికళాసేవ యుపయోగించగలదనీ,యిందుమూలమున, వినిర్మలత్వమొనర్చి, సద్గతుల పొందవలెననీ యీపని పెట్టుకున్నాను. హృదయములో యెవర్నిచూచినా సమత్వమే; ఆనందమే; ప్రోత్సహించు కుతూహలమే! వ్రాతలో, ఏవైనాలోపాలుండవచ్చును.

ప్ర :— అట్లాయైతే, కొందరికి ఎక్కువస్థలము, కొందరికి తక్కువ ఎందుకిచ్చారు ?

నేను :— ఎందులోనూ, ప్రత్యేకంగా నటులకు యిచ్చే అవకాశముతక్కువే. ఒక్కొక నాటకకథలో ప్రాసంగికాంశములు, భావవ్యాఖ్యానము, చెప్పవలసివచ్చుటచే, వ్యాసము పెద్దదిగ కనుపించవచ్చును. వ్యాసగౌరవము గ్రంథవిస్తీర్ణమువల్ల కలుగదు.

ప్ర :— మీరు ప్రశంసించిన నటులుకాక, దేశంలో యెందరో మాననీయమహానటు లున్నారే? మీ పుస్తకములు అసంపూర్ణముగా, అసమగ్రతగానుండి, మీ ప్రాంతాలలో ఆడేవాళ్లనే మెచ్చుకుంటున్నవి.

నేను :— నాట్యవిషయంలో యెవరునూ సమగ్రంగా వ్రాయలేరు. సాహిత్యమైతే, పుస్తకములు తెప్పించుకొని

గాని, త్రైబర్లిలకు పోయిగాని, కాలావకాశమును బట్టి నవ [illegible]తో ముఖవిచారణ మొనర్పవచ్చును. నాట కాలవల్ల నిది సాధ్యముకాదు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. విద్యా భంగముతో కూడినది. ఆరోగ్యము చెడుతుంది. ధారణచెడుతుంది. [illegible] [illegible]. [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాటకాలను [illegible]. [illegible] ? [illegible] [illegible] ? [illegible] నాట్యకళా [illegible]. [illegible] [illegible] [illegible], [illegible], మొదలైన [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కావు. [illegible] [illegible] [illegible] [illegible] కారం [illegible] [illegible] మొదలైనది కాదు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సాత్త్వికభావ [illegible] మొక్కడ [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ప్ర :— జనసామాన్యము [illegible] [illegible] [illegible] అనుచున్నారు. ఇందువల్ల నాటకకళ పాడవుతున్నదా ?

నేను :— ఈవిషయము సరిగా నిర్ణయించదగినదికాదు. పెద్దవుద్యోగస్థులలో రసికత్వ ముండకపోవచ్చు పెళ్లితాంబూలములకు వచ్చి, మహాగాయకులు పాడుచుండినను వినక, కచేరీకబుర్లు కలవరించు జరీపాగాల మేటిమగలు రసికులన జెల్లునా? సభలోనికి జేరజాలక, వీధిలో నిలువబడి, చిత్తమర్పించి, చూచాయగ వినవచ్చెడి గానస్రవంతి నాకర్ణించుచు, నానందపరవశుండై, నిలుచుండు చింపిరిగుడ్డల బీదవాడు రసజ్ఞుడు కాడనజాలము. రసానుభవమొకరి సొమ్ముకాదు. ఇందుకు పుద్యోగాలు, ఐశ్వర్యము, కారణముకావు. కాని సంస్కారభేదముచేత జనసామాన్యము హాయిని, [illegible]లును, రసపటిష్ఠతను, భావప్రకోపమును, అపేక్షించుచుండ, విద్యాసంస్కార మొదవినవారు ఔచిత్యమును, సాధురసవత్సద్భావములను మన్నించుచుందురు. జనసామాన్యమునకు రుచించే కళావైఖరులు దుష్కళలుకావు. అవీ, కళలే! కాని, రూపాంతరములు. అక్కడా కళాసిద్ధి రంజించునుకాని ఆభాసము రక్తికట్టదు. ఎట్లాగైనా సాంప్రదాయములకు బానిసలైన విద్యాధికులకంటె జనసామాన్యము, పసిపిల్లలు, కళావిషయములందు నిక్కంపు రస మనుభవించగలరని నా నమ్మకము.

ప్ర :— నాటకసమాజాలు, చాలా సొమ్ము లాగివేస్తున్నవి. ఈసొమ్మంతా మంచిపనులకువినియోగిస్తే బాగుండును.

నేను :— సంపాదించినది, నాటకకళాభివృద్ధికి ధారబోసితే బాగు! అదికూడా, కలగడంలేదు. ఇంక మన దేశాల్లో ఎటువంటి నాశనముచేసి వారెందరో బయలుదేరారు.

ప్ర :— కానంటే ఇదివొక అన్యాయముగానున్నది. మనిషికొక; పత్రికకు-నొకొక ధర్మపరిపాలనము-దేశోద్ధారణ సంకల్పము-బాలికోన్నతి గృహోన్నతులను, నాటకసమాజములను, నిరంతరము పిల్చి పిల్చి చూడం. మా సామ్యంతో రేనాభివృద్ధికి సహకారి యగుచుటను మాకు, కొందరు వ్యక్తులను తొలగించుటకు కారణమగుచున్నది. ధర్మము పరిపాలించవని యువకులనము. కాని, ప్రాచీనకాల్పనిక ఉత్తరములకు కదతేరేని న్యాయస్థాన ప్రయత్నాలకే నాటకసమాజాలు తోడ్పడవలె. అయినా తన్నుపాలించిన ధర్మము విగిడదని చెప్పుడలన్నారు. నాటకములవల్ల వచ్చిన ధనమును నాట్యకళాభివృద్ధికే వినియోగించవలెనుగుచున్నాను. నిరాపరి పత్రికలు నాట్యరంగ పరిపాలనమును గురించి కళాభివృద్ధిగురించి యుక్తమైన పని చేయవలెను.

నేను :— అందరినీ శాసించే అధికారమైనా వుండాలి. ఆదరించే శక్తియైనా వుండాలి. సామూదాయమోదమువల్ల నాటకాభిమానులకు జీవనోపాయాలు దొరికే మార్గమైనా వుండాలి. ఈ సూత్రసామ్రాజ్యస్వాతంత్ర్యంలో కనుపించవు. కాలము పరిపాస్వామ్యసంకలితము. ఎవరిదారి వారిదే! శాసించేశక్తి లేదు; మాట వినే, అభిముఖ్యతా

అంతకంటే లేదు. అయినా యీమాటు పటసభలో ఏమవుతుందో, రంగుతేలుతుంది.

ప్ర :— నేకూడా విజయనగరం వస్తాను. అక్కడ ఏదో గట్టి ప్రయత్నం చెయ్యాలి. అప్పనబరుచ యివ్వాళ ఖటకి కేహార్నలకు నన్న రమ్మన్నాడు. ఇక సెలవు తీసుకోనా ?

అని లేచి యీప్రశ్నకుడు వెడలునందాక రాధాకృష్ణు డొంటిమై యనుగుకొనుచు నొకగవాక్షముగ నేరగిలి, యొడలి వంపు లభిరామరేఖావిన్యాసమున జనొన్పుద కర్పూరకటిగి మోచేతిపై నానుకొని, కోమలకరాబ్జమున ముఖపద్మము నుంచి, మోమువాల్చి, తెల్లనివాడిచూపుతో దూరపుకొండల నవలోకించుచు, నీరసనిర్వ్యాపారమున గాలము దరించుచుండిన వాడు-చప్పున నొకనిట్టూర్పుపుచ్చి, "అబ్బా! వదలిపోయింది. ఈప్రశ్నలన్నీ యెందుకంటె? మాష్టరుగారు! పట్టుకుంటేవదలరు,' అని యులికిపడెను. నాయీ సమయమే తెలిచిన లేత యెండలాగని. కుసిమిబుగ్గల నాశ్రయించి, సొగసులీనెడి దరహాసచంద్రికలలో గలసి కరగిపోవుచుండెను. ఇంతకాలము బిగపట్టియున్న సంభాషణకుతూహల మొక్కసారి పిక్కటిల్లి యుప్పొంగిపొరల, నిర్మలబాల్యలీలాచాపల్యమున దళుకారు చూపుమెరుపు లొకసారి నాపై, విరళించి,

రాధా :— టికాణాసారి ఉబ్బా,, మైలవరంవాళ్లతో ఖరగుర్రారు శ్రీకృష్ణ వెళ్లాడంటే! చాలానేర్చుకొచ్చాడు అన్నారు. వాళ్లకంపెనీ బాగుంటుందికాబోలు.

నేను :— ఇదివరకు చాలా గొప్పగా వుండేది. చిన్నవాళ్ల

కు విశ్వాసాలు లేవు. ఎంతపెట్టినా వొకచోట వుం
డలేరు. పైగా చుట్టూ పది పెద్దసమాజా లేర్ప
డ్డవి. ఒకడు శాస్త్రజ్ఞుండౌతు వస్తున్నాడంటే' పది
మంది మొగపడి వెంటనే పొరాయిస్తారు. వీడూవదిచో
ట్ల తిరిగి, యేవిద్యా, అంటుకుంటా యుండకుండా కాకుం
డా గొంతుక. బోస్ను, మిమిమిసిగాడిననాన్నా ఖో, దులికి,
తరువాత దరిగానక తప్పనలాడుతాడు.

రాధా :— నాట్యల్లో మంచి బానుక్యారక్టరులు వున్నారా?

నేను :— ఆ, బుక్కాసుబ్బారాయుడని వొకకుర్రాడున్నా
డు. అతను రాధాకృష్ణలో సత్యభామవాత్రకు చెలి
కత్తెగా వచ్చాడు. మహాత్రనులో కూడా మంచిపేరు
వచ్చింది.

రాధా :— అవునవును. విన్నాను, అతనపేరు ఆంధ్రపత్రిక
లో వెమారుసూడి శేషగిరావుగారు ఒకపద్యం చెప్పా
రు. అవిఅన్నీ పఠించావు నేను.

అచ్చముగ నాడు పిల్లయే వచ్చెననుచు,
నళినిగానిచ్చగని మెచ్చినారు సభ్యు
లీక వికగ్రహ్లాదాదుల పాకటగతుల
సొంపునేమందుగో బుక్కసుబ్బరాయ!

అని మొలుగెత్తి పికస్వరంబున పాడుచున్న దాతని వెలి
చూపులో సుబ్బరాయని గాంగికవిజయనందెంతయు
సహాయుకమైన ప్రీతిసంతోసము గుసడుచుండెను.
వానివలె నాట్యరంగమున దుస్తులాడెడి నేడుక రాధా
కృష్ణుని డెందమున బుటకరించినదా?

నేను :— విక్రముడు చూచావా కాని, దానికంటే [illegible]
[illegible] సుబ్బారావు [illegible] చాడు. [illegible]
[illegible] పులిపాక [illegible] యెరుగున్నావా ? [illegible]
[illegible]
[illegible] సుబ్బారావు [illegible]
[illegible] చాలా [illegible]
నేర్పు, చూపినాడు. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] దానికి
[illegible]
[illegible] నేను కూడా [illegible]
[illegible]
[illegible]

రాధా :— అయితే పెద్ద వేషాలు యెవరికి యివ్వనా [illegible] ?

నేను :— వెయ్యగలిగితే [illegible] నేను ? [illegible]
[illegible]
[illegible]
[illegible] నటులు [illegible] నిద్ర[illegible]
[illegible] చాలా జాగ్రత్తగా వుండి [illegible] నాటకము
[illegible]లో [illegible] వేషాలు వేస్తే కాని, ముందుకు

రారు. తెలివుంటుంది. చక్కదనం వుంటుంది. పాట కూడా వుండవచ్చును- కాని, నిలుకడ, పట్టుదల, నట విద్యాసంపాదనైకనిరతి, సద్గ్రహణము, లేకపోతే ముందుకు రావడము కష్టము. ఇవన్నీ కుదిరినవాడే బాలక వనితాపురుష వేషములను వరుసన వేసి చిరాభ్యాసపంసిద్ధి నొందినవాడే, కొంత కాలానికి మహానటుడగును. బాల్యంలో ముచ్చటలీని మెప్పించే మితారిబొమ్మలు చాలమంది తరువాత పేరుప్రతిష్ఠలు లేకుండా పోతున్నారు. సుబ్బారావుకు పాట బాగారాదట. కాని, పౌరుష వేషాలలో దిట్టముగా అభినయించగలడని చెప్పుతారు. ఏలూరువాళ్లలో ఆంజనేయులని విజయనగరం కురవ్వాడొక డున్నాడు అతనుకూడా పాదరసమువలె, తాచుపామువలె, పొడుపుచుక్కవలె, గద్యాభినయంలో మెరుగుగా రవలసిన వాడే.

రాధా :— మీరుచూచిన రాధాకృష్ణలో సత్యభామ మెవరువేసారు ?

నేను :— తిరుమలసెట్టి నారాయణుడు సత్యభామస్వభావాన్ని చక్కగా పోషించాడు. రామనాధశాస్త్రి కృష్ణుడివేషము-- సత్యవంతుడిలో ముగ్ధబాలభూమిక తొడగినట్లుగా కనుపించాడు. ఎట్లాయినా దేహపుష్టి తక్కువ. కృష్ణుడివేషంలో దుష్టులవల్ల యీలోపము కనుపించలేదు. అతని ముసిముసి నవ్వులూ, మందహాసము, చూపుబెళుకులూ, కోమలసుందరానన

మూ, నిత్యయౌవన విలాసములూ బాగా, రాణించిన
వి. ముఖ్యంగా అంతర్నాటకమును చూచుపట్టున
రామనాథశాస్త్రి రమ్యతమించి యభినయించాడు.
పాటసంగతి చెప్పనక్కరలేదుగదా !

రాధా :— మైలవరంవాళ్ల మట్లూ, పద్యాలూ, చక్కగా
పాడతాడుటండీ. ప్రభాకరశాస్త్రిగా రేమన్నారో
విన్నారా ?

చం ॥ప్రకటముగా రసార్ద్రముగఁ బద్యములంబఠియించె భావరీ
తికిఁదగినట్లు మోముకళతీర్చెను శ్రీరఘురామచంద్రమూ
ర్తికి దగఁబట్టభంగసుకృతిన్ సరివచ్చిన రామనాథశా
స్త్రికి నొకపద్యమే నొసఁగితిన్ గృతిగాఁగ నేమిచేయుదున్

రాధ వేసింది పారుపల్లి సుబ్బారావేనా ? అతనినిగు
రించి మీరెక్కడా వ్రాయలేదండీ.

నేను :— సావిత్రిలో యితని అభినయాన్ని విస్తరించాను.
ఇది నానాటికీ మహాద్భుతముగా విప్పారింది, లోకమా
న్యమగుచున్నది. మొన్న రాఘవాచారి ప్రక్కన లీలా
వతివేసినదానికిబళ్లారినటసార్వభౌముడేఅబ్బురపడ్డాడు.
ఇతని రాధ రెండుమాట్లు చూచాను. ప్రతిఅక్షరము
అభినయంలో సార్థకసరసత్వ మొంది, కనుపించింది.
అసలే పానుగంటాయన రాధాకృష్ణవంటి నాటకము
తెలుగులో లేదు. గుంటూరులో చూచా. అదేమొదటి
సారి, పాఠంవినడంకూడా? వినివినిఅబ్బో. కాళిదాసం
డీఅని అరిచాను. పక్కనున్న పెద్దమనుష్యులు నర్మ
దాపురుకుత్సీయము వ్రాసినప్పుడే మీగురువులు తిరుప

తిరపీందాన్ని అభినవకాళిదాస బిరుద మిచ్చారని అన్నా
రు. సుబ్బారావు యీవేషానికి, ఆనాటకానికి మరింత
శోభ కలిగించాడు.

గాథా:— వీరి అభినయ విశేష మేమిటి? నాగరాజరావు
గార్లకంటే గొప్పవాడా?

నేను:— ఎవరివారి మార్గమే. అయినా సుబ్బారావు పోషిం
చిన రసాభివేశాలు ఇప్పుడెవరున్నూ లేరు.
అందులో పెద్దనాటక వేషగాండ్లు సామాన్యంగా స్త్రీ
లకు పాత్రలను వేస్తున్నారు. నాటకాల్లో
కొంత భావ సంక్షోభము, తన్మూలములో తుపా
సులు పుట్టవి. భక్తిరసమందు మానస సంచారము
తాచల్లపడి సాగకుండును. మోహము, మిక్కిలి
చాపల్యమును కలుగచేయునది. అనేక చిన్నమానాలు,
భ్రమలు, ఆయాసములు, యాతనలు, పొంగు
పాటులు, అంతలో సంతోషము, యింతలో విచా
రము, వ్యాకులత, నిర్వేదపాటు, మొదలైన వికార
ములు మెండు కలుగునవి. వీటన్నిటినీ స్థిరమైన
భక్తితో మేళవించి; మోహము, భక్తి, ఏకటేనని
చూపిస్తూ—ప్రతిపదార్థము తెలియునట్లుగా; రసభా
వము లొక్కొక్కటియున గొంతువడకుండ—తల, మొల,
వేళ్లు, కళ్లు, కాళ్లు చేతులు, పాకమెరిగిన సొంపులో
నియమమెరిగిన కళావిచక్షణతో చక్కగ సాధించి
సుబ్బారావు చూపినాడు. ఇతని రాధవేషము కన్ను
లగట్టినట్లుగ వర్ణించాలని అనుకుంటాను. కాని,

సూర్యుని చిత్రించు రంగులు లేవు. సముద్రములో నెడతెగక దొప్పరిల్లు తరంగపరంపరలను, మున్నీటి యాటలను, దేటపరచు పదజాలముండదు. ఆకాశ మండలి తుషారోజ్వల రాగసంపత్తిని వర్ణించలేము. చేతి కందినట్లుండి పదములలో చిక్కుపడినట్లగుపడి యంతలో తప్పించుకొని యుండకుండును. సుబ్బా రావు రాధాభినయముకూడ మాటల కందరాని కళా పరిపూర్ణ సౌందర్యతత్త్వము.


రాధా :— పొద్దుగ్రుంకుచున్నది. ఇక లేతామా ? మీ మాటలు యెంతవిన్నా తనివితీరదు. మీతోకూడా నేను దేశానికి వస్తాను. కోరుకొండలో కలుసుకొం దాము. మీదగ్గర కూర్చుండి నాటకాలుచూడాలి.

ఆలమందలు మెల్లగ నింటిమొగమై నడుచుచుండెను. డొక్కలు కేగకొట్టిన రోమంథములు మింటికెగవ్రాకి సం ధ్యారాగములలో మతాబుకాంతుల నించుచుండెను. చిక్కని మంచుతెరలు బట్టలారేసినట్లు; కొండవరుసలనందున యేన కట్టినట్లు; మెల్లగ వ్రాలి, పార్వతీ విభుని నాట్యవిలా సములందు పాల్గొనుటకు పర్వతములనెల్ల విభూదిరేఖలతో నలంకరించినట్లగుపడెను. రాధాకృష్ణుడు పర్లాకిమిడి కొం డలోయలలో ప్రాకృతబాలుడై యనుదినము సుందరనగ రంగముల వీక్షించువాడు. జగదీశ్వరుని యనంతదివ్యాద్భుత రమణీయశోభావిలాసములనను నిమేషము మారుచుండు ప్ర కృతివైచిత్ర్యములో ననుభవించు నవకాశము కలవాడు, ఇట్టి నిత్యసుందరజగద్రంగమును జూడగల బాల్యచిత్తము.

నాటకరంగాల ట్రాన్స్ఫరుసీనులందునూ, నటుల కులుకులాటలందునూ, ఇట్టియపూర్వ కుతూహాల ముగుపరచుచున్నాడేమి? చెప్పుమా? ప్రాయశః కళల సహాయమునగాని ప్రకృతిలోని రససౌందర్యము తెలియంగజాలము. కళలు మానవును భగవంతునకును సంధాన హేతువులు. నాట్యకళ జగన్నాటక దివ్యార్థముల నెరుంగు సాధనమై యుండవచ్చును. సత్కళాపరిశీలనలో, సద్విషయవిచారణములో, సంధ్యారాగసౌందర్యవిలోకనములో రసపిపాసలో, మాచిత్తము లేకమై వయోభేదములు మరచి రసారాధన కుతూహలంబున నొక్కటియై మెలగుచుండెను. మాటలుగాని నిశ్శబ్దతన్మయత్వములో నల్లన నిలుజేరి యవనికపములమీదవారు నద్దగొంటిమి.



పావనీ ప్రెస్ ఖాజిల్లి పేట, బందరు.



శ్రీ రా[illegible]ద్ర లేఖలు.

I

మహాత్మా [illegible]

ప్రియ రామచంద్రా,

సంగుపాలలో వసంతము ఋతుకన్య
ఋతువులన్నీ పూలంతో ప్రక్కనుపోయె
ట్లు వాకిలిగా మాగుకు వచ్చింది.
తేమతమ్ముడు అంతటికి జరిగలేదు. కాని పొద్దుటిపూలు
మంచు తెరలు కనోటిగా మామిడాకులమలు గప్పివేస్తున్నవి.
మావిడగుత్తులలోని ముసుగుల్లాగవలె పిట్టతలలు, కొండమెట్లలు,
అంతాకారము చంపుకొన చల్లని సంజపయులలో వ్రాగు
లాడుతున్నవి. పగటివేళ రవిబింబము, జాబిల్లివలె చలువ
వెలుగులతో వేడిపడానుల వదలి, తన కిరణ్రపాదవాహదమున
విప్పారి వన్నెదాల్చిన పైరుపచ్చలను. పూలసొబగులను
చూచుకొని కులుకుతున్నాడు. రాత్రుల్లు నల్లని ముట్టిపట
ములో విశ్వనగరదీపికా మాలికలవలె చుక్కలు తళుకొత్తు
తున్నవి. ఈ చల్లని పొడిగాలిలో మొద్దుబారిన మందబుద్ధులు
కూడ చివురుదొడిగి ముడిసిపడుతున్నవి.

మొన్నటిదినము గొబ్బివారి కొత్తహాలులో ప్రవేశోత్సవమయింది. రాజసభాభూషణ పుట్టణ్ణచెట్టిగారు యీసంబరమునకు పెద్దపీట నలంకరించారు. ఇక్కడిబిరుదు లెంత బాగుటయ్య? ఇంగ్లీషువాళ్ళిచ్చే బిరుదులకు అర్థాలే కనిపించవు. రావుసాహెబు, రావుబహద్దరు, సర్, యిట్లాంటి మాటలు కర్థమేమిటి? మైసూరులో యిచ్చే పదవుపేర్లు రాజ్యాలంకార ప్రవీణ, రాజ్యధురంధర, ప్రధానశిరోమణి యిట్లాంటిసార్థకపూరిత నామాలు. గొబ్బికంపెనీ ప్రొప్రయిటరు వీరణ్ణగారికి మహారాజిచ్చిన పేరు 'వినోదరత్నాకరు' అనేది అతని చేతలకు సరిపోవుచున్నది.

గొబ్బి అనేవూరు మైసూరు రాజ్యంలో తుంకూరుదగ్గర వున్నది. 1884 లో ఆవూరి దేవతపేరుగా యీ 'చిన్నబసవేశ్వర' నాటకసమాజాన్ని పెట్టారు. అప్పటినుంచి యిది క్రమంగా వృద్ధిలోకివస్తూ, కన్నడదేశంలో తిరుగుతూ, ఆటలాడుతూ వుంది. వరదాచారిగారి రత్నావళీకంపెనీకి పేరు వరువులు హెచ్చుగానున్నవి. ఇంకా మైసూరురాజ్యంలో వున్న యితర కంపెనీలలో కులుకులాడే [illegible], వుడిపీ వడుగులు, యిక్కడ అంతగా లేవు. కాని మొత్తముమీద వాటన్నిటికంటె యెక్కువ [illegible]గా పనిచేస్తూ, డబ్బుబల [illegible]కన్న ఐకమత్యంతోనూ, [illegible]తోనూ, వృద్ధిలోకి వచ్చినట్లు కనిపిస్తుంది. నాట్యాంబుజములో కర్ణాటక నాటకాలమాట చెప్పుతూ గొబ్బివారి సీనరీ, అందులో బాగా అభినయించే కొందరు నటులనుగురించి చెప్పాను. ఇప్పుడు

నాగేశ్వరరావు, మల్లప్ప, వీరన్న, వాసుదేవను మొద
లైన గట్టివేషగాళ్ళు యిందులో నటిస్తున్నారు.

మొన్న రాత్రి [illegible] సంకీర్తన, [illegible] వాత్స
ల్యాలను తెలిపే కబీరునాటకము ఆడారు. ఎన్నిమాట్లు
చూచినా ఆ కథలు రంజింపజేస్తాయి, [illegible] ఒ
కటి కనుపించదు. కృష్ణకథలు బాల్యలీలా కాలంలో చిలిపి
చేష్టలు, గోపికాప్రసాదనము, రుక్మిణీ సందేశాలు, దేవకాంతలో
అందగిస్తూ విరోధులను [illegible] రాక్షసులు, [illegible] మాపి
స్తవి [illegible] కృష్ణుని చేతులలో కుట్రలు, అ[illegible]
టపి [illegible] నగలు, దొంగతనాలు, మొండివాదాల భూభా
రాన్ని తొలగించే ప్రయత్నాలు, మధ్యమధ్య దేవతల
మహాత్మ్యం చెప్పుకోవడం, సహించడం చూడడం. యిటువంటి
మానవస్వభావాతీత [illegible], నిండివుంటాయి.
ఇతర చరిత్రలు [illegible]. ఇతర [illegible] కథలు, [illegible] వై కి
తప్ప [illegible]. [illegible] కనుపించే [illegible] యింటి
ప్రయత్నాలు, [illegible] చూడడానికి [illegible] గుంటాయి
గాని, [illegible] వినుగొస్తుంది. తెలిసినకథేగా అనుకుంటాము.
[illegible] అనుకుంటాము. [illegible] అపార
రసామృత [illegible] విస్మరించి [illegible] కలపోసి
అనుభవించినట్టి [illegible]. ముగ్ధంగా, అం
దంగా, రుచిగా, [illegible], [illegible] వర్ణిం
చిన వాల్మీకి, తులసీదాసు, పోతరాజు, [illegible], మొదలైన
[illegible] చేరుకు [illegible]. [illegible] పాడిన
కబీరు, [illegible] రామదాసాదులు [illegible] దేశంలో

ఆబాలగోపాలము విని పడి యానందిస్తున్న జాతీయగీతము లైనవి. నీ సుతులై గానసారమును గురిపించి, స్వరసామంతి నాడించి కైవల్యమొందిన త్యాగరాజే, పాటకుల యొజ్జగా వెలుగుచున్నాడు. నిన్నుదలంచి నీగుణచరిత్రముల వర్ణించి, నీరూపు, నీచూపు, నీపలుకుచేతలు, జెప్పుకొనిన పాటలైనా, కృతులైనా, హరికథలైనా నాటకాలయినా, భజనలైనా, విసుగురానితియ్యదనమును [illegible] సూరజేయుచుండును. కృష్ణుడి జీవితాన్ని విమర్శించినవారు పరిశోధించినవారు, ఇది కా దిది కాదనువారు అనేకమంది బయలుదేరారు. పైకి చిలిపిగా గర్వంగా, దుడుకుగా, దొంగటక్కరిగా కనిపించే ప్రకృతికి పరమ వేదాంతులతో [illegible] సంపాదించి ఆచేతిలో వైకుంఠము [illegible] [illegible] ప్రత్యక్షము [illegible]. నీకన్న అంత మానసికంగా [illegible]. [illegible] మనుష్యులలో ఒక్కొక్కరియందు ఒకటి దొరికే సుగుణాలు లక్ష్మి [illegible] [illegible] [illegible] గూడ కనిపించునే [illegible] మొదలకూ మంచి మనుష్యులవలె సంచరించుచుండేవాని, యలౌకిక దివ్యానుభూతులను, మంచి చెడ్డలు, పాపపుణ్యములు, ధర్మాధర్మములు, అన్నిటిని లక్ష్యపెట్టి [illegible] సామాన్యమానవ మార్గమునకు వ్యతిరేకము గ భిన్నముగ జరించెడి ప్రవృత్తిని నీవగుపరచవు. అందుచేత 'కాబోలు' కథలు చదివేవారికి దొడ్డి [illegible].

గొబ్బిరాజు ఆడిన కబీరులో కబీరుదాసు అనుభవించిన సంసారపుకష్టాలు కొన్ని చూపబడ్డవి. అప్పటికే కబీరు సీను అన్నిటిని సమర్పించి భక్తిసిద్ధుడైవున్నాడు. ఈమధ్య

బందరులో ఆంజనేయ నటేశ నాటకసమాజమువారు కబీరు
నాటకము ఒకటి ఆడారు. దానిని వ్రాసింది విజయనగర
కవిరాజు మల్లాది విశ్వనాథశర్మగారు. ఆడగా చూడలేదు
గాని, జబ్బుగావుండి వెళ్ళలేకపోయినాను గాని, శర్మగారు,
చదివి, వినిపించగా కథంతా విన్నాను. అందులో కబీరుదాసుకు
భక్తిసాధనలో మొదటగలిగిన యిక్కట్లులు, కాశీపురంజేరి
పురదేశమొందుట, తోడు తురకలు వీరిని మతభ్రష్టుడుగ
నెంచి చిక్కులు తెచ్చిపెట్టుట, సుల్తాను వద్ద దెబ్బలు,
శిక్షలు, వీటన్నిటిని దాటి కబీరు నీసేవకొసలచి యితరులకు
నీభక్తజనావన సామర్థ్యమును చూపించుట మొదలైనవ
ప్రథమశిక్షా సందర్భాలు, చూపబడ్డవి. ఇది కొంతవరకు
రామదాసు నాటకాన్ని పోలివుంటుంది. రామదాసు మొద
టినుండి కొంత సంపత్తిగలిగి నీసేవచేస్తూ తరువాత లౌకిక
పదార్థసంపత్తి వదిలి యుండుటలో కూడా [illegible]జసేవకమార్గాల
కును, భగవత్సేవకును, భేదము గనలేక, చిక్కులజిక్కి, బాధ
లనుభవించి, దానిలో నన్ను త్రిప్పి, సంశయములిగ, నీ వుపేక్షకు
విసిగి, [illegible] చిలిపిమాటల [illegible] నెంచి, [illegible]
పించి, శపించెదనని, [illegible] దెప్పుతానని, బెదిరించి, యేది
చేసినా [illegible] “ప్రూహా
గలుగి [illegible] టోలమునంబడి పోరుచున్ మహామోహాలతా
[illegible]బద్ధపదమున్ విడిపించుకొనంగ లేక [illegible] దేహము బొందు
దేహి [illegible]’ [illegible], ప్రథమశిక్షా బోధించి బాధ
కుని రీతులు కనుపరుస్తాను. శర్మగారి నాటకకబీరులో యిట్టి
సంశయా లగుపడవు. ఆ వేదన లేదు.

భ్రమ పుట్టదు. ఘటుకతో పురోకు తగిలిన రామభక్తి, విశ్వాసము వదలదు. మొదటినుంచీ కబీరు దరిద్రుడే. నేత పనిలో జీవనోపాధి సంపాదించువాడే. తలపులు, చేతలు, నీకర్పించి కర్మబంధము వదలి నీయందు బుద్ధిని, చిత్తమును, యింద్రియములను, వీటి స్వతంత్ర సంచారమును, మగ్గజేసి యుండినవాడు. సంగీతమంటే చెవులు కోసుకునేవారు చక్కని పాటకచేరి నెంత సంతోషముతో వినుచుందురో, ఆటలలో కులాసాగలవారు మంచి ఫుట్ బాలు, హాకీ పోటీలను చూచునపుడు యేరీతిగ నాటగాండ్రతో తన్మయత్వమొంది పొంగి పడుచుందురో, వన నగ నదీ గగనంబుల విచిత్రానేక రమ్య దృశ్యంబులం దుత్సాహులగువారు శ్రీనగర మార్గములో నడుగడుగున కొత్త వింతల గూర్చెడి ప్రాకృత చిత్రపరంపరల జూచి యేవిధి నులికిపడుచుందురో అట్టి తన్మయత్వము, ఉత్సాహము, పొంగుపాటు, యులుకు తెరవులు, రామదాసులో నగుపడును. అందమైన సంగతులు చూచి, సంతసించే రసికులందువలె రామదాసులోకూడ 'ధ్యాతృధ్యేయ విచక్షణ', తాను వలచువాడు, నీవు వలపుల కుదురు, అను జంటచూపులగుపడును. కబీరులో యిట్టి కర్తృత్వ మగుపడదు. త్వైదగ్నితబుద్ధి-కర్మసంగ మంతరించినవాడు సిద్ధుడు. మనోవ్యాపారాలు నశించినవాడికి నీ చింతకూడ కలగదు. పన్న తలచడం, పాడడం, నీతో కష్టసుఖాలు చెప్పుకోడం, నీ సహాయమూశించడం, యివన్నీ నీవొకటిగాను, తానొకటిగాను, తలచే పచ్చిబుద్ధని చూపిస్తయ్యి. కబీరు బుద్ధి నీలో చేరిపోయింది. ఇట్లా పూర్తిగ అసలే స్వతంత్ర వ్యాపార

విహీనమై నిన్ను చేరినయెడల, శుకునివలె అవధూతలల్లె, లో చూపు బయటకు రాకుండ నుండును. కాని కబీరు జ్ఞానియైనా యోగాగ్ని దగ్ధకర్ముడైనా సంసారములో ఆలుబిడ్డలతో నిలచినవాడు. దేహసంబంధమున కష్టసుఖములు, మంచిచెడ్డలు, కృత్తికరోహిణీకార్తులలో తలజూపు చలిగాలిపిసరులవలె, నీతో నొక్కటియై మొద్దుపారిన యుల్లము దప్పుడప్పుడు మొలకెత్తుచుండును. ప్రహ్లాదనారదరామదాసాదులకు నిన్నుకీర్తించుచు, పాడుచు, నీదివ్యచరిత్రలాలాపించుచు, పొద్దుపుచ్చు అలవాటు యెప్పుడూ వుంటుంది. గానాభ్యాసి వీధులవెంట నడుస్తూ తనలో తాను గుయి గుయిలాడు కొంటూ గానలోలుడైనను, గాయకప్రవృత్తిని జూపునట్లు రామదాసాగులు నీ యపారమహిమాసౌందర్య వారాశిలో మునిగి యుండియూ, నైహికభావప్రకటనా సాధనములగు పద్యగీతములలో తమ సంతోషమును ఆనందసమాధిని వెలువరించుచుందురు. కబీరులో భగవత్సంకీర్తనముకూడ, బయటికి యెబికి పొరలెడిభక్తిపారవశ్యముకూడ, యెప్పుడో వొకమాటు సందర్భవశాన మిగిలిన రసాలన్నిటివలెనే లేచాయగ-పగటివేళ మింటితెరవున నల్లాడు మబ్బుపింజల లేనీడలు దూరపుకొండల నునుపు వీపులపై యాడినట్లు, మన్నిటి మూపుపై కెగయు ఓయచేపలు వెన్నెలరేయిలో తళుక్కారునట్లు—కనుపించి యంతలో మరల నాతని నిన్నుగ నిరహంకార యోగసమాధి బయలుపడును. ప్రహ్లాదుని యందింత మాత్రపు వెలుపరింపుకూడ వుండదు. “పారపు లేచి దిక్కులకు బాహువులొడ్డడు బంధురాజిలో దూరడు......

...గానివే యనదు" దేహసంబంధ మానవికమంతమైనా కనబ
పించదు. కబీరుకో అప్పుడప్పుడు వొడలిపోవు గలిగెడి
పులకరింపు లగుపడుచు సర్వసామాన్యముగ త్వదర్పిత
చిత్తుడై, నిష్ప్రాణియై, బాహ్యస్మృతిరాహిత్యాది భక్తస్వభా
వము లేవియు గాక, నిత్యానందమును కూడ యనుభవింపజేసెడి
యోగసిద్ధితో, సిద్ధపముగ కనుపించును భక్తిసాధనలో
ఆనందోపలబ్ధి యొక మెట్టుగ వేరొక్కటెంచుచున్నారు
కాని, ఆనందమును అనుభవించెడి ప్రక్రియకూడ నమస్కార
సంజనితమనియు, భోక్తృభోక్తవ్యభేదమును నపేక్షించు ననియు.
కర్తృత్వ భోక్తృత్వవ్యాపారములు లేని మొద్దుబడగలే
నిర్జీవ సమాధియే యోగసిద్ధికి పర్యవసానమనియు, వా
తలంపు.

వేదాంతా భక్తుల మాట యిది. కబీరు, తులసీవంటి
మహాభక్తులు మానవిక స్వభావములో గ్రహించరు. పుస్తకాలలో
యోగిలక్షణాలు కొన్ని చెప్పబడ్డవి. కాని భక్తుల చిత్త
వృత్తులు, వారి హావభావాలలో తెలుసుకొనవచ్చు. అర్జునునంటి
మహాతపస్వి యొక్కటిపోట్లాటలలో చేతలలో యోగిత్వభావ
మగుపడునని తలచి, స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య
కేశవ ॥ స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిం॥ అని
కృష్ణుని ప్రశ్నింపగా, అతడు, స్థిరబుద్ధి స్థితిలో లేదనియు,
"ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే"॥ అని జవా
బిచ్చెను. ధ్యానజ్ఞాన కర్మయోగముల [illegible]
భక్తిహృదయం దీమూడు పద్ధతులు చేరి జ్ఞానవైరాగ్యాలొక పక్క-

నాటూ, వినక గురించిన సందర్భములలో మోహాస్వభావ [illegible] లక్షణము లగునవి. సిద్ధకర్తలు కేవలము [illegible]సంగులని చెప్పారు. మామూలు లౌకిక పదార్థముల మీద వలపు లేని కన్నా, ఏమిడ సత్యాంత సంగము వహించి, [illegible] బిడ్డవలె, [illegible]వలె, దాతవలె [illegible]వలె, [illegible], భానువలె, భావించి నిజవిషయములో — మోహ [illegible] సుకాముబంధు - చూపించు సంగోష్ఠ్వ మనోవృత్తు లన్నిటిని చాటుచుందురు. నిజానికి [illegible] మోహామే పరమార్థమందు భ[illegible] [illegible]. స్థాయీ [illegible] భక్తి పేరు మోహామాలు ప్రాకృతికే [illegible]. [illegible] సర్వము మనోవృత్తులు, సంచారీభావములు, విభావానుభవములు, ఒక్క [illegible]. [illegible] అన్నిటిని [illegible] [illegible] భక్తుల [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] లౌకిక ప్రవర్తన మంతా [illegible] సంక్రమించి భక్తుం [illegible]. [illegible] భక్తుల [illegible], ఆచారము, [illegible] చెప్పవలెను. మిగిలిన [illegible] గురించి [illegible], ప్రస్తు[illegible] [illegible] పట్టితే చక్క[illegible] [illegible] భక్తుల [illegible] చేయుటకుకూడ నా అనుభవమే నా కు ప్రమాణమగుతున్నది. వారియొవలసిన పని

రొకటి వెంబడించుటచే భక్తిస్వభావము తెలియరాసిదయ్యెను నా అనుభవాన్నిపట్టి తెలిసినంతలో కబీరాది మహాభక్తు లిట్లుందురేమో యని వూహించెదము. రామదాసులో కబీరు మహమ్మదీయ భూనాధునకు హిందూ దేవతల మీద భక్తివిశ్వాసము లేర్పరచవచ్చి కథా వ్యవహారమంతకు సూత్ర ధారిగ నుండి నడిపించెను. రామదాసుకు స్థిరమైన రామ భక్తియుపదేశించి, మరల తానీషాను కవిస్పించి, రామదాసు తానీషాల విరోధములు పోగొట్టి, కథనంతను జరిపించినవాడు అక్కడి కబీరు. యోగశక్తిని లౌకిక వ్యవహార నిర్వాహణ మందుపయోగించెను. గొబ్బివారి కబీరు స్థిరచిత్తుడై తన సంసార సంబంధములలోనే తనకుగల దృఢభక్తి విశ్వాసము లను జూపించుకొనెను. అక్కడ కబీరొకనియంత సూత్ర ధారి వ్యవహారదక్షుడు. ఉద్దేశ్యసమేతుడై వ్యవహరించిన వాడు. ఇక్కడ తనసంసారములో యదృచ్ఛగావచ్చు సందర్భ ములందు స్థిరబుద్ధి చూపినాడు.

గొబ్బివారు ఆడిన "మహాత్మాకబీరు" అను నాటక మును కవి కేసరి బెళ్ళావ నరహరశాస్త్రిగారు కర్నాటకంలో వ్రాశారు. మల్లప్ప కబీరువేషాన్ని, వీరన్న శాకోదరుడు గాను, నాగేశ్వరావు రత్నాకరుడుగాను, వాసుదేవుడు మధుమాలసిగాను, అభినయించినారు. మొదటి సీనులో కబీరు పెళ్ళాము నూలు వడుకుతుంటూ పెనిమిటి యెల్లప్పుడు రామనామము చేసికొంటూ, కుటుంబపోషణ విషయమై ఆలోచించడని చింతపడుతూ వుంటుంది. ఇంతలో కబీరు వచ్చి నారుపోసినవాడు నీరుపోయడా? రామనామామృ

తము దాగ్రివువారికి భోజనభాజనవుంజంబు లెందుకని సతీమణి కుపదేశించి, తిరిగివచ్చిన యలసటచే పండుకొని నిదురించు చుండును. మగ్గముమీద వేసిన నూలుబట్ట అసమాప్తిగ పడియుండును. అది పూర్తి చేసి అమ్ముకొనినగాని కబీరు కుటుంబానికి రావూట గంజి దొరకదు. ఇంతలో నీదివ్య మూర్తి కబీరుపాకిట ప్రత్యక్షమై "యస్యానుగ్రహమిచ్ఛామి తస్యవిత్తం హరామ్యహమ్—"ఎవ్వని గరుణింపనిచ్ఛగింతును, వాని యఖిలవిత్తంబు నే నపహరింతు" నని చెప్పుతూ కబీరు నాకొరకెన్నో త్యాగాలు, వ్రతవాసాదివరీతాలు, చేశాడుకాని నే నాతనికెట్టి సేవచేయలేదని, 'పరిత్రాణాయసాధూనాం... సంభవామి' యనే ప్రతిజ్ఞ నీతనివట్ల ఆచరింపలేదని, అంటూ భీష్మాదులమీద నిలపిన లేతచూపు లొకసారి యాపేద దూదే కుల సాయిబుమీద సారించి, మగ్గముకడకూర్చుంకి, ఒక క్షణములో ఆపోటా ఖద్దరు పంచను స్వర్ణవల్లీసమాలంకృత దివ్యచీనాంబరముగ మార్చి పూర్తిగావించెను. కబీరు, పట్టీ పట్టని నిదురలో మగ్గపు చిటుక యాటమోగినను విని యేమి టిదని లేచిచూడగా యీ వింత యగుపడెను. ఇది నీచేత జరిగి నదనితలచి ధ్యానింప, నీభాసురస్వరూప మాతని కొకసారి సాక్షాత్కరించి చూపి యదృశ్యుడ వైతివి. దివ్యప్రభావ లోకనమువల్ల గలిగెడి భ్రాంతి, నిశ్చేష్టత, కొంత తగ్గుపడిన వెంటనే కబీరు భార్యను లేపి యీ సంగతిని తెలుపును. మరునాటి ప్రొద్దున కబీరు ఈ మేల్మిబంగరుచీర బజారులో నమ్మజూపగ, కొంతసేపు చూచువారేకాని కొనువార లగు పడరు. ఇంతలో ఒక ముసలివాడు చలికి వణుకుతూ కబీరు

నెదుర్కొనెను. వీని జీర్ణాంబరములు చూచి, కుచేలావస్థకు చింతిల్లి, ఆనాటి పొట్టకూటికి గతియైన చీనాంబర మాగుడు నలికి గప్పి నమస్కరించెను. ఇంతకూ యీ యిద్దరివాడెవరు? నీనే కబీరని దర్శకుల్లో పరీక్షింపవచ్చి, బ్రాహ్మణవేష మున నగుపడినది. నురలా యీ అనుభవము గొంపోయి రామచంద్రుడు దాతయైయుంటనే పడనైచెను. కబీరింటికి వచ్చి యీసంగతి చూచుకొని, యీ రాముడే రామునిగా తెలిసికొని, రాముని కరుణాప్రసాదమునకు సంతసించును.

కాశీపురము లో రత్నాకరుడను వణిగ్వ్యాపకుడు చాల సంపన్న లోకమున్నాడు. ఈతడు విత్తవ్యామోహముచే విద్యా బుద్ధి వ్యర్థములలో మిడిసిపడుతూ, దుష్ప్రవాసనులనెక్కి, అవివేకియై, మదాంధుడై తిరుగుచుండును. ఇతనికి కాళో దగుడు దాపించెను. ఈ కాళోగడు మహోన్నతమైన వ్యక్తి. చాలవరకు గిరీశం పోకడ. చేసాచే చేతిలేకుండ, నా ఋణగ్రాహకులు లేకుండ, గొప్పవారని చెట్టి, మత్యా హస్తమునందించి స్నేహితుడై, తెలియచెప్పేనట్లుగ చేస్తూ, చూచిన యిన్నితోటంగుంట చెప్పు దలచుచూ, నమ్మక ఖాయముగా పరిస్తుడబ్బు హరించుకొనే మనిషి గిరీశానికి ఆమినులు మొదలగు వారంతా చాలు వ్యాపారాళ్ళన్న యింట్లో గొప్ప మొత్తి అయినా రెండు మెతుకులు తిని, సారె వెంకటేశులదగ్గర చుట్టముక్కలకు రెండు పైసాలంటి కొని, పరాయి శ్రీకాకుళం బాగా తిరగటం అప్పనెయ్య మహాభాగ్యమని అనుకునే మనిషి. గిరీశానికి డబ్బు వెనకేసు కునే ఆలోచన లేదు. తన తెలివి తేటలకు గడుసుతనానికి

తనలో తాను సంతోషించుకొంటూ, యితరులయెదుట పెద్ద పాయాల చదువరివలె నటిస్తూ, నవ్విస్తూ పెద్ద పోకడలతో తిరుగుతుండే వేషధారి. [illegible] ఆకారాన్ని చూస్తే కన్ను చెదిరే స్వభావమున్నదిగా: గిరీశము డాబుతో నెట్టుకొస్తూ చాలామట్టుకు హాస్యగాడివలె చరించేవాడు. కాకోదరుడు దరిద్ర్యగ్రస్తుడు. సర్వావగుణ సంపన్నుడు. ఇతనికి స్నేహం రత్నాకరుడికి యేర్పడ్డది. రత్నాకరుడు [illegible] మధు మాలిని అనే వేశ్యస్త్రీని లేవదీసి యుంచుకొంటూ, దానికి జీవితకాలం ముందు పోషించుతానని వాడు కట్టుకొన్నాడు. కాకోదరుడు కొత్తస్త్రీలను చూపిస్తానని, ఒకనాడు గంగా ఘట్టములకు రత్నాకరుని దీసుకొని వెళ్ళును. అక్కడ పీరు నీళ్ళకోసం వచ్చిన కబీరు భార్య పతివ్రత [illegible] [illegible] మోహితుడై దాని నెట్లైనా కొట్టవలెనని నిశ్చయించుతుండు. అప్పటినుంచి రత్నాకరుడికి మధుమాలినిమీది ప్రేమ తగ్గి — అతడు [illegible] కబీరు పెండ్లాము మీద కోర్కె తీయ కూడదని. కాకోదరుడీ సందు కనిపెట్టి డబ్బు లాగుతూ, ఆ దెంకపని "కబీరు వట్టిగరీబ్ ఆద్మీ రామనామం చేస్తూ, సంసారమేమిటో చూసుకోడు." అని చెపుతూ, ఒకనాడు నీళ్ళు తీసుకొని పీధివెంట పోయే సమయంలో, కాకోదరుడు ఆమెను సంబోధించి సగుకులోకి దింపవలెనని యాలోచించాడు. కాని యీ ప్రయత్నము కొనసాగనట్టు కనిపించెను. కబీర్ బీగము విదిలించుకొని తనదారిన తాను పోవును.

ఇంతలో తలవని తలపుగ ముగ్గురు సాధువులు కబీరింటికి వచ్చి యాతిథ్య మాశింతురు. ఇంటిలో వారికి గింజైనా

లేదు. ఎంతతిరిగినా బట్ట లమ్మలేదు. డబ్బు దొరకలేదు. అందుమీద కబీరు, అతని కొడుకు-సిరియాళుని మించిన గుణశాలి-కమాలు, ఒక కోమటింటి కిటికీ కమ్మల పెకలించి యతిథి భోజనమునకు వలయు పదార్థములను సంగ్రహించిరి. కాని, తమను తెరచిన కిటికీగుండా యికెవ్వరు దొంగలు లోన జొచ్చి గృహస్థులకు ద్రవ్యనాశము కలిగింతురేమో! ఆపాపముకూడ తమకు చుట్టుకొనును గదా యని కమాలు మళ్లా యింటిలోకి వెళ్ళి యింటివారిని నిద్ర లేపెను. దొంగలని వెంటపడి వారతని కాళ్ళు గట్టిగ పట్టుకొందురు. కుర్రవాడు తాను చిక్కితే తండ్రిసంగతి బయలుపడి యతిథి సత్కారమునకు ఆటంక మేర్పడునని తలచి తన తలకాయి కోసుకొని పొమ్మని తండ్రితో చెప్పెను. కబీరు పుత్రశిరమును ఛేదించి యింటికి జని, దొంగిలించిన పదార్థములతో సాధువుల భోజనమమర్చి, ఆవల ఇల్లాలునకు కమాలు శిరమును చూపెను. ఆమె దుఃఖించి యాతలను గంగలో పారవైచెను. రాజభటులు చోరీవృత్తాంత మెఱిగి తలలేని మొండె కట్టినే కొరత వేయుదురు. ఇంతలో సాధువు లీసంగతి తెలిసికొనిరి. గంగవొడ్డున నీ స్మరణము చేయుచు, వీరందరూ వెళ్లుసరికి కొరత బల్లెమువీద నాటబడిన కమాలుని మొండెకాయము నీ నామోచ్చారణ మాకర్ణించి చేతులు మొగిడ్చి భజనలో పాల్గొనుచుండెను. గంగాదేవి శిరమునొసంగెను. సాధువులు దాని సతికించి, కమాలుని మరల బ్రతికింతురు.

ఇంతలో కాశోదరుడు కబీరు నివసించు గుడిసెకు దగ్గిరగా నొక రత్నాభరణ క్రయాలయమును యేర్పరచుకొని

దారివెంట వస్తూ పోతూ వుండు వీలుచొప్పున కబీరుపరిచయ
మొకింత సంపాదించి, చాల మంచివానివలె నటించుచుండెను.
కబీరు పేరుగా, తుకారాం, గురూరామదాసు మున్నగు
భక్తులందరికీ కొన్ని జాబులు వ్రాసెను. కబీరు రామయజ్ఞ
మొకటి తలపెట్టినట్లును, వీరందరు ఆనాటికి సుత శిష్య బృంద
ములతో వచ్చి, నాను కార్యము నెరవేర్చ వలసినదనిన్ని,
కబీరు ప్రార్థించినట్లు వ్రాసెను. వ్రాసి, రత్నాకరుడుతో
"వీళ్ళంతా వచ్చి పడ్తారు. ఇంట్లో గవ్వైనా లేదు. కబీరు
రామయజ్ఞం మూసడు. మెల్లిగా నీదగ్గరకు డబ్బుకోసం తీసు
కొస్తాను. కొడుకూ, పెళ్ళాంతప్ప వేరేఆస్తి లేదు. పెళ్ళాని
నీకు వప్పగిస్తే, అడిగినడబ్బు యిస్తాసను. కబీరింతపనీ చేస్తాడు.
చేస్తాడుకాని పత్రియాగం వదలుకోడు. ఇక నీకోర్కె దీరు
నని చెప్పెను. ఈసంగతి మధుమాలిని వెనుకనుంచి విన్నది.
పిమ్మ వొకనాడు రత్నాకరుని గంగాతటోపాంత విహారోద్యాన
సీమలో గలసికొని, హిరికుటీరలోచన వెళ్ళడించెదనని, భయ
పెట్టును. అంతమీాద రత్నాకరుడీయమను గంగలో పార
వేయును.

తరువాత సంగతంతా కాకోదరుని వన్నిదము వెంటనే
జరిగినది. వందలకొద్దీ రామభక్తులు, పెద్దపిన్నలు, విచ్చేసి
కబీరు యింటిమీాద పడ్డారు. కబీరు అమాయకుడై, కాకో
దరునినమ్మి, డబ్బుయిప్పించమనను తలపుతో వచ్చి. రత్నాకరు
నను తనభార్యను వశపరచ నిశ్చయించి, యింటికిపోయి,
ఆమెను వీపుపై నెక్కించుకొని, పిడుగులవానలో తడియుచు,
తెచ్చి, ధనికునియింట ప్రవేశపెట్టి, నామయజ్ఞమాచరింప వెళ్ల

లును. రత్నాకరుడు భోగముపొందుచుండగ నామెయొక్క వలపుచేతలు కొనసాగును. ప్రతిదినము రాగశాలలోకి [illegible] సరికి, [illegible]! [illegible]! చలువ రాళ్లుపరచిన చప్టానుంచిలేచి, రత్నాకరుని బెదరించసాగెను. ఇవ్విధి కొంత [illegible], రత్నాకరుడు [illegible] తెలసికొని, యాంపె చరణారవిందముల శిరమును దాల్చి [illegible]. ఇంతలో కబీరుయింట రామయజ్ఞ [illegible] వైభవముతో-విద్వద్వంశ్యులు, ధర్మమూర్తులు, త్రిజగద్విఖ్యాత తేజులు, రామపదప్రేమ కుశలులు, తపోధనులగు పెద్దలందరు [illegible] -వీరు తనగరీసభాంగణంబుల [illegible] సాధు [illegible] [illegible] మహా [illegible] దివ్యగీతికాలాప [illegible] జరిగెను, [illegible], [illegible] - [illegible] సభ్యులందరూ [illegible] సంగీత [illegible] దేలుచుండెడి [illegible], [illegible] రత్నాకరుడు వచ్చి, తనతప్పు తెలిసికొని, [illegible] రామకైంకర్యమున కర్పించి, కబీరు శిష్యసంఘములో నొకడగును. నిరంతర రామభక్తిచే, సర్వసమర్పిత చిత్తవృత్తిచే కబీరునకు కలిగిన దారిద్ర్యకష్టములు తొలగి, యర్థాంగి పాతివ్రత్యము నిలిచి, సుతుని యసువులు తిరిగి వచ్చినవి. వీని కాటంకములు గలిగించినందున ధనమదాంధుడగు రత్నాకరుడికి రామభక్తి కుదిరినది.


పై చెప్పిన కథాంశమువల్ల యీనాటకములో నెక్క-
డెక్కడ రసవత్సందర్భము లుండునో తెలియగలదు. మల్లప్ప
గారు మొదటినుంచి చివరవరకు, కబీరుని సిద్ధభక్తిరూప
మును చూపుచు, అంతర్దృష్టి సంపూర్ణముగ సిద్ధించిన,
భక్తివిశ్వాసములు కుదురుగానేర్పడిన, కామ్యకర్మ వివర్జితు
డైన, ముద్దుమొగమును నిలుపుకొనుచు, మధ్యమధ్య సంద
ర్భాగతములైన అవస్థలను చూచాయగ ప్రకటించుచుండిరి.
వీరు హిందీ, తెలుగు, కన్నడ భాషలలో సర్వస్వతంత్రముగ
మిక్కిలి రసవంతముగ వాచికాంగికాభినయముల జరిపి,
కబీరుమహాత్ముడు కన్నెదుట నిలచి, తన జీవితోదంతములు
20 వ శతాబ్దపు పాపిష్టిప్రేక్షకులకు చూపవచ్చినట్లుగ, నపార
నటకౌశల మగుపరచిరి. నిజముగా కబీరుచరిత్రమే మన
యెదుట జరిగినట్లు కనుపించినదిగాని, ఒకనాటక మాడుకొరకు
వేపుకొనిన, తెచ్చిపెట్టుకొనిన, సాంకల్పిక నటప్రయత్నము
లీ మహానటుని వర్తనమం దగుపడలేదు. వీరి యభినయ
విశేషములను తెలుగువారు చూచెడి భాగ్య మెప్పుడు కలు
గునో! నాగేశ్వరరావుగారు చక్కని మూపుకలవారు.
నాట్యాంబుజములో చాలసార్లు యీతని రాజవేషములను
గూర్చి సౌభాగ్య విషయములో ముచ్చటించి యున్నాను.
వరదాచారి శిష్యుడందురు. వరదాచారి నాట్యకళలో నిగ్రి
హామగుపడును సహజవైఖరు లగుచుండును. నాగేశ్వర
రావు పాటకచ్చేరీ సంఘముల కచ్చెరువంది చెవులు నిక్క-
పొడుచుకొని ప్రక్కవారి యీవలింపగూడ నైపసేవక
కొంకారలాడు, బెంగుళూరు జరీపాగాల ...కోస్వగప్రముఖు

లీతని యాటలతీరుల నెట్లు అభినందింతునో కాని నాకు మాత్రము యితని గానమాధుర్యమందును, మహాద్భుత స్వర ప్రసరణ నైపుణ్యమందును, గొంతు వారక యెద తెరపిలేకుండ, సంగీతసంగతి ప్రపంచన మొనర్చు గానవిద్యా కౌశల్యమందును యెంతగౌరవ మున్నను, యితను ప్రవేశిస్తే యెప్పుడు ముగించివెళ్ళునా యనిమాత్రి ముండేది. కొన్నిమాట్లు 'కచేరీ చాలించమని తరువాతి ప్రవేశమున కెడమీయుమని' నైడువింగులో గంటకొట్టినట్లు నాకనుమానం తగిలింది. వీరన్నగారు హాస్యప్రసంగములో సర్వసమర్థుడనియు, ప్రహాసనాభినయ విద్యాసర్వస్వ కోవిదుండనియు, మన్నించి, మహిసూరు మహారాజుగారు 'వినోదరత్నాకరు' అను బిరుదమొసంగి యున్నారు. ఈ బిరుదమునకు ఒప్పిదముగ వీరన్నగారు తమ కాకోదర పాత్రమును నిర్వహించిరి. మల్లప్పగారి కళానైపుణ్యముమాత్రము మిక్కిలి మెచ్చదగి యున్నది. వీరు తెలుగులోకూడ చక్కగ అభినయించగలరు. కనుక యేనాటికైనా తెలుగుసీమలలో తమ తెలివితేటలు చూపుదురని కోరుచున్నాను. వీరి కంసవేషము రేపుచూచి ఆసంగతికూడ త్వరలో దివ్యసన్నిధికి వ్రాసి, యర్పించుకొంటాను. ఏది చూచుటకైనా, చూచినదాని సరసముగ నూతార్థదృష్టితో మన్నించి యమర్చి వ్రాయుటకైనా నీకృపాసంపూర్ణకటాక్ష ప్రసాదములే, కదా? కారణము!


వాని ప్రసాదింప వేడెడి భవత్సేవార్పితస్వాంతుడు,

పురాణం సూరిశాస్త్రి.





శ్రీరామ నాట్యలేఖలు.



II

రా మ దా సు.

భక్తశ్రేణిపరాయణా! వేయికన్నుల చూపు ప్రోడవు. నీ వెరుగనిదీ, వినినదీ, కననిదీ, యుండదు. నా కడుపులో గుటగుటలాడు భావభారాన్ని సడలించుకొనుటకు నే చూచిన మంచి సంగతులు నీకు రాస్తున్నాను కాని, నీకే కాదు నీపేరుగా యీ జాబులను చదివే తెలంగీలోకులకు కూడ, వీనివల్లఫలానా లాభం కలుగుతుందని చెప్పలేను. ప్రత్యక్షంగా అనుభవిస్తేనే నాట్యగీతాదుల సొబగు తెలియగలదు కాని, వట్టిమాటలతో యెంత అల్లుకొచ్చినా మనోజ్ఞవిషయాలను కన్నులగట్టినట్టు కూర్చిచూపలేము. అయినా, మా దేశంలో బుద్ధిమంతు లేయేకళల నేవిధి సాధించు చున్నారో విచారించు తెరవున నీకీ లేఖలు పంపుకుంటున్నాను.

మా తెలుగు దేశంలో యింతవరకు శాశ్వతసత్కీర్తి గలిగిన నాటకాలు ఫలానావని యేర్పడ్డవని చెప్పలేము. సాహిత్యప్రసక్తిలో, యిప్పటి నాటకా లేవి ముందునాటికి

నిలుచునో కాని, నాట్యరంగాన మాత్రము మూన్నాళ్ళ ముచ్చటగ వొక వెలుగెలిగించి తరువాత వాసితప్పుతున్నవి. గయోపాఖ్యానం, రసపుత్రవిజయం, పాండవ నాటకాలు, చింతామణి, తళ్ళికోట వీటన్నిటిసారమింగిరిపోయినట్లు కనిపిస్తున్నది. సావిత్రి, హరిశ్చంద్ర, చిత్రనళీయము, ప్రహ్లాద, మొదలైనవికూడ వెనకటంత వొత్తిడిగా చూపరుల రాబట్టడంలేదు. ఇప్పుడు కొన్ని క్రొత్తఆటలు తెలుగు రంగాన చిందులాడుతున్నవి. కాని, యివి యెన్నాళ్ళు ముచ్చటించునో చెప్పలేము. సామాన్యంగా కావ్య నాటక సంగీతాలు పదిమార్లు వింటే, గారెలు కనరెక్కినట్లు వెగటు పారుతవి. 'హరినామస్తుతి సేయుకావ్యము సువర్ణాంభోజ హంసావళీసురుచిభ్రాజితమయిన మానస రసస్ఫూర్తిన్ వెలుంగొందు' నని పోతన్న చెప్పినట్లు, యెన్ని పాటలు విన్నా "ఇకనైన నామొరవినరాదా" "వతీరుగ నను నీకృప జూచెదవో ఇనవంశోత్తమరామా" వగైరా వాటిలో కనుపించే అందం, యేపల్లవిలోను, రాగాలాపంలోను కానరాదు. నాటకాల్లోకూడ నీమహిమార్ణవతరంగములను చిత్రించు ఆటలే యెన్నిమార్లుచూచిన వెగటొంకని యందంపుప్రోగులై జెన్నారుతున్నవి. ఇంతకూ, లలితకళలు రచించుట వాటిని చూచి ఆనందించుట, నిన్ను జేరు ముముక్షుసాధనలలో ఒక పద్ధతిగా కనిపిస్తుంది. మనుష్యుడి పెద్దకోర్కె, బాల్యం నుంచి ముదిమిదాకా నిలిచే సర్వవయః సామాన్యసంకల్పము పరమసంతోషము, నీదివ్యస్వరూపసౌందర్యాన్ని తెలిసికొను వేడుకగా కనిపిస్తుంది. ఈకోర్కె కడుపులో మండుచుండుట

చేతనే మనుష్యుడు కల్పించుమనోజ్ఞకళలన్నీ నీపరంగా, నీ విశ్వధర్మాలను, లీలావిలాసాలను, రూపసంపదను, చూపునవి గనున్నవి. రమ్యవిషయానుభూతి, రమణీయ వస్తుసంకలనము, మోక్షావేక్షతో నరుని మనోవృత్తు లవలంబించెడి మార్గాలే.

" నినుజింతించుచు పాడుచున్ బొగడుచున్ నీదివ్య
చారిత్రముల్
వినుచున్ జాతురుగాని యితరాన్వేషంబులన్ జాతురే
ఘనదుర్జన్మపరంపరాహరణ దక్షంబై మహాయోగి వా
గ్వినుతంబైనభవత్పదాబ్జయుగమున్ విశ్వేశవిశ్వంభరా॥"

సావిత్రి, హరిశ్చంద్ర, నాగానందం, మొదలైన నాటకాలు ప్రాపంచిక ధర్మాలమీద ఆధారపడివుంటవి. ధీర నాయకులందరిలో కొంతపట్టుదల, బిగింపు; లౌకికమర్యాదలను మానవధర్మాలను, పరమప్రమాణంగా యెంచుకొని వాటికోసం పెనుగులాడే యహంకారము,—సంకల్ప ప్రవృత్తి కనుపడుతుంది. అంతేకాని "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ। అహంత్వాంసర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ॥

' చిక్కడు వ్రతముల క్రతువుల జిక్కడు దానముల శౌచశీల తపముల ... హరిభక్తి జిక్కినభంగిన్।

అనేమాట వారిలో కనపడదు. ఇట్లాంటి యూహాలు వదలుకొని స్థిరచిత్తులై, నన్నే తలచుతూ, నీమీదనే దేహసంబంధమైన మనోవృత్తులన్నిటిని చూపుకొంటూ, ఆత్మత్వ

ప్తులై చరించు మహాభక్తుల జీవితాలను తెలిపేఆటలు దరిలేని మరందసాగరములై, యనంత సౌందర్యరాసులై యున్నవి. మా తెలుగువాళ్ళు యీనాటికి వృథాచమత్కార కలుషితంబులగు నాట్య వినోదములతో విసుగొంది, నీ భక్తకథల నాదరింప మొదలిడినారు.

హిందూదేశంలోకల్లా నీపేరు పెంపులు తెలుగుసీమ లందే యెక్కువ నిలచి యున్నవి. నీగొప్పభక్తులు చాల వరకీప్రాంతాలలోనే వాడుకవచ్చి, ప్రాచుర్యమొందినవి. నీ కష్టాలన్నీ యిక్కడనే వెళ్ళమారినయి. ఇంటింటా రామ పటము. పూరపల్లెలలో రామభజన. సరిగోలు జనాని కి సీతారామనామధేయాలు. పాటలన్నీ రామమయం.

"గౌతమ్యాంత్రితయంవరం" అన బేరొంది, పవిత్రమై చెలగు గోదావరితల్లిచే తన మూపుపై నీవుమెట్టిన గుట్టనీడలను మోయుచు, నీవు తిరిగిన భీకరారణ్య ముదరిలను దాల్చుచు, సీతమ్మ జలకమాడిన వేడిబుగ్గల మొదలు, పట్టిసపు కొండ వరకుగల కొండకొండకు, చెట్టుచెట్టుకూ, వాగువాగుకూ, పట్టి యున్న నీ దివ్యపాదాంబుజ రజస్సంపర్కమును పొంది యుల రుచు, గాలి యూపులకు మూలిగెడి వెదురుపొదలలో నీస్మృతి గీతికారవముల నాలకించుచు, మెలికమెలికలో వింతరూపుల తేజూపు వన్య సౌందర్యమున కబ్బురపడుచు, కొండదరులపై నొంటరిగ నిలచు పొదరిండ్లలో, నీ బహుపర్ణాశ్రమమున వీత కంటకమై, మునిజనావాస యోగ్యమై, చెన్నారుచుండిన జన స్థానపు జడదారి గుడిసెల స్మరించి, యులరుచు, అడుగడుగున

మ్రొక్కులిడు వేడుకతో నల్లన పారశాలకు జేరనరిగెడియాట లమారి బాలకునివలె, వంకరటింకరలు దిరుగుచు, యుగసం ధులవలె దినసంధ్యలందుచూ, విశ్రాంత రాశముల దీండ్రించు నీరవి కుల వ్రితాప ప్రిభావపూర్ణ రాగవల్లరి నవలోకించి, సంబరపడుచూ, గిరితటంబులవిల్లయులలతో నీభజనరాశముల వినురుచు, మెట్టలనుండి దొర్లును, వల్లాన పొరలుచు, రాళ్ళ సందున బురబురలాడుచు, సుడిగుండములలో సలసలలాడుచు నీ వనవాస చరితాలంకృత సారభూముల సంపర్కమున దోహ దవర్గముల సంగ్రిహించుచు, నీ లోకాభిరామ నిత్యకల్యాణ సంకల్పములు నెరవేర విప్పొంది చవిటికారుచే నల్లాడు వల్లపు ప్రరలను బహు సస్యశోభితంబులగు సుక్షేత్రములుగ జేయు చు, ఘన దురితానుబంధమున నలసులై కలిదోషతుపార విలుంఠిత మానసాంబుజులగు త్రిలింగ దేశీయుల కైహికా ముష్మిక విభూతిపరంపర లొసంగుచు, దనరెడి మా గోదావరి తల్లి, నీ భద్రగిరీ సామిప్య సంచారిణీ యగుటనేగదా యింతటి పుణ్యశీల మైనది ? నీసేవక వనేచరుల నివాస నిలయముల నుండి పారివచ్చెడి పంపాతరంగిణీ సలిలవర్థితములేగదా మా భాగ్యభోగాలు? ఏనాడు విడిసితివో పర్ణశాలయందు? ఏనాడు చూచితివో పంపాసరోవరపు తమ్మిసొబగులను? ఇక్ష్వాకు మొద లఖండైశ్వర్య మనుభవించిన సాకేత సామ్రాజ్య నిలయమే సిథిలమైనది. ఇక నీ వనవాసచిహ్నము లేగతి నిలువగలవు? ఆర్యకులప్రదీపకుడవై, రవివంశ ప్రభాభరితుండవై, యఖం డైశ్వర్యముల ననుభవింపవలసియు, మాపుణ్యవశమున నెటు లనో యీప్రాంతముల దిరుగ వచ్చితివి. తప్పిపోయిన సీత

మ్మనీ ఒడిలో బెట్టుకొని యూనాడే గాలితెరవున 'ఇదిగో జనస్థాన'మని చూపుచు ఒకపూటయిన విడిది సేయక, ఎగిరి పోతివి. నిన్ను పట్టి, కట్టి, తెచ్చి, మా యందరి నడుమ నిలువజేసినది - యింటింట నీవేళు మ్రోగునట్లొనర్చినది- మా బైరాగిబంటు గోపన్న. వీని భక్తిప్రహేలాపాలే రామదాసు నాటకంలో కనపడేవి!

నే నీయేడు మూడు రామదాసు ప్రదర్శనాలు చూశాను. మోతేవారిదొకటి, నటప్రకాశిక శాస్త్రుల్గారు ఆడించినదొకటి, అల్లూరి కృష్ణవిలాస సభవారి దొకటి. ఇందులో చెప్పదగిన పెద్దవేషాలలో అల్లూరు రామచంద్రారెడ్డిగారు, ఘంటసాల రాధాకృష్ణయ్యగారు కబీరుగాను; కొచ్చర్లకోట రంగారావుగారు తానీషాగాను; యడవల్లి సూర్యనారాయణ, రామాయణం సర్వేశ్వరశాస్త్రి, అల్లూరు రామరెడ్డిగార్లు భద్రాద్రి భక్తాగ్రేసరుని రూపులోను, చెప్పకోతగినట్టుగా అభినయించినారు.

నాట్యాంబుజంలో రామదాసు భక్తిస్వభావాన్ని విపులంగా విప్పి చెప్పాను. అందులో బళ్ళారి రాఘవాచారిగారి అభినయ వైఖరిని తప్సీలుగా విడిమాటలకందువరకు చిత్రించినాను. ఇప్పట్లో వీరి వ్యాఖ్యానమే ప్రమాణంగా తోస్తుంది. వీరి ఆటను బట్టిన్నీ, దాశరథీ శతకం, రామదాసు కీర్తనలు భక్తియోగపు లక్షణాలు, చదివిన్నీ, నేను తేల్చుకొనిన స్వభావస్వరూపములోనే రామదాసు నాకంటి కగుపడుతాడు.

ఈతని భక్తిస్వభావంలో బాలకచేష్ట లగుపడును. చిన్నొక వేల్పు పెద్దగ, నెక్కడనో పాలకడలి పాము సెజ్జపై బరుండి సుఖించు శ్రీపతిగ నూహించలేదు. వైకుంఠ పురములోని మందార వనాంతరంబుల చలువరాతి యరుగులపై భక్తశ్రేణి గుమిగూడి శాంతింప రమావినోదమున హాయిగ కాలముగడపు లీలాపురుషునిగ భావించలేదు. సాకేత నగరములో తమ్ములు గొలువ, నాంజనేయాది మహాబలులు దాసులై పరివేష్టింప, దుష్టభీకరంబుగ శిష్టజనానంద సంధాయకంబుగ భూశాసనమొనర్చు చక్రవర్తిగ నెంచలేదు. తనతో ఆడుకొను సైదోడువలె, తమ్మునివలె, ముద్దుల మరందివలె, గొప్పగుణాల పెనురాశివలె, సకల సద్గుణ సంపన్నుడగు పరిచయస్తునివలె చింతించి. యీ భావమునకు తగిన ప్రవర్తనతో రాఘవాచారిగారు రామదాసునడతలను చూపించిరి. రాముని కళ్యాణోత్సవములో చూపిన యుత్సాహము తనకూతురు పెళ్ళియైనట్టు కనుపరచెను. కబీరు వచ్చినప్పుడు వాని మహిమను చప్పున తెలిసికొనడంలో ఆదరించడంలోకూడ నిట్టి యమాయక బాల్యోత్సాహమునే వెలిబుచ్చిరి. తరువాత తానీల్దారీ పని రాకముందు భద్రాద్రి పౌరులను రామాలయము గట్టించుటకు డబ్బు వేడినప్పుడును, రఘురాముడు పిల్లవాండతో రామభజన వేడుక జరుపునపుడు వెనుకనుంచి వచ్చి 'పుత్రాదిచ్ఛేత్ పరాజయం' అను న్యాయ మీ బుడుతని భక్తివిశేషములో సిద్ధించెనను గర్వానందముల బ్రకటించునపుడును, తానీషావద్ద జరిపిన సంభాషణములోను, రాఘవాచారిగారి పోకడలు పైచెప్పిన స్వభావ నిర్వచనానికి అను

గుణ్యంగా వుండినవి. మొత్తంమీద వీరి అభినయంలో, రామదాసు మంచి గృహస్థుగాను, మూడు తరాలనుండి వంట బట్టి జీర్ణించిన రామభక్తి కుదిరిన వాడుగాను, అమాయక నిత్యానంద చిత్తవృత్తికలవాడుగాను కనపడ్డాడు.

జైలుసీనులో రసానేకముల ప్రకటించుచు, భావ పరంపరల రేపుకుంటూ, నాస్తికపు అవిశ్వాసము మొదలు సర్వము రామునకు వశపరచిన చిత్తవృత్తిపరకు గల వృత్తి భేదములను, రామునొక పెంకెచిలిపివడుగుగ దలంచుట మొదలు, సకలకళ్యాణ నిలయుమగు రమావిభునిగ దలంచు వరకును ఏర్పడు మర్యాదక్రమములను, మీదుమిక్కిలి తానేపావచ్చి రాము డగుపడి వెళ్ళెనని చెప్పినప్పుడు గలుగు ఉత్కంఠ పరితాపములను, నిరుపమానంగా రాఘవాచారి గారు చూపించినారు. వీరి అభినయంలో సామాన్య మానవ స్వభావోచితమైన రసభావప్రకోపన మెక్కువగ కనుపించినది. కాని పైకలవరింపు చర్మమాత్రములుగ గోచరించెను. సర్వేశ్వరశాస్త్రిగారి జైలునడతలు వైరాగ్యమును, సాధుత్వమును, సంస్కారమును, చూపునవిగనుండి మొత్తము మీద జనరంజకముగ నందముగ మాననీయముగ నుండెను. జైలుసీనులో సూర్యనారాయణగారు కైకమాట వచ్చినప్పుడు ఆచార్యులగారికంటె యెక్కువ రసస్ఫురణ కలిగించినారు. కాని దశరథుడితో చెవుతాను, శపిస్తాను మొదలైన పటు దలలో వెనుకపడ్డారు. మొదటిరంగాల్లో సూర్యనారాయణ గారు సిద్ధభక్తి చూపించదలచి లోచూపు లమర్చుకొని

కండ్లలో తెలివితేటలు, జీవసంచలనము, కనుపించకుండ చేసెను. కబీరును కలిసికొనినప్పుడితని వర్తనము బాగున్నది. కాని, గురుసాంప్రదాయపద్ధతిలో కబీరునకుస్వస్తిచెప్పిన సందర్భాన్ని కొందరభినందించలేదు. మొత్తంమీద రాఘవాచారిగారి తరహాలో మెక్కువచోట్ల నీతడే యభినయింపగలిగెనని, చెప్పవచ్చును. కాని, ఆపద్ధతియే ప్రమాణమని వారి అభినయరీతులనే అనుకరించినగాని రామదాసు స్వభావము వ్యక్తపడనేరదని, చెప్పజాలము. కొన్ని భక్తజనసామాన్యపరిమితులలో, కొన్ని లక్షణాలతో వుండి, నటులు తమతమ స్వతంత్రరీతులలో అభినయించవచ్చును. సర్వేశ్వరశాస్త్రిగారు జైలుసీనులో స్వతంత్రముగ సరసముగ వర్తించి ప్రేక్షకులను తృప్తిపరచిరి. ఇటులనే మొదటిభాగమునను అల్లూరి రామదాసు నిరాడంబరముగ, సహజముగ, చక్కని యభినయ మర్యాదలతో మనోరంజకముగ నెరవేర్చెను. ఈ సమాజమువారు వీలైనంతవరకు రామదాసు కీర్తనల పాడుచు, నపూర్వరామణీయక మొనగూర్చిరి. మిగిలినహంగు విషయములో బెంగుళూరు యామెచ్యూర్సు కంపెనీవారిలో నెనర్మైనది యీ మూడునాటక సమాజాలలోను కనుపించలేదు. తెలుగుదేశపు కూడలియందుండి, నిజాము రాజ్యాన కనతిదూరమునందుండి యీ యుభయప్రాంతముల సాంఘిక జీవనమును చూపవలసిన పట్టులను మన సమాజములు యింకెక్కువ నైపుణ్యముతో నిర్వహించి యుండవచ్చును. రామదాసులో సూర్యనారాయణగారు కొంతకౌశల్య మగుపరచారు. కాని, యాతనిరూపు రాజవేషాలకు తగినంత

మెరుపుగా యుక్తంగా రామదాసు మున్నగు భక్తపాత్రల
కొప్పదేమోయని సంశయించుచున్నాను. చక్కని అర్థజ్ఞానం,
మంచిగాత్రము, రాచనడవడికి పెట్టినపేరు, వొప్పియున్న
ఈతడు గద్యాభినేతల దారులంటక తనకు దైవమొసంగిన
ప్రత్యేకశక్తి ప్రసాదములు విప్పారి రంజించునట్లుగ, ధీరోదార
శృంగార నాయక వేషములను, దుర్యోధనాది రాజరాజభూమిక
లను ధరించి, యాంధ్రుల నెక్కువసంతోషపెట్టగలరని యూను
కొను చున్నాను. సర్వేశ్వరశాస్త్రిగారు సహజముగ బ్రహ్మ
తేజంబొలికించు స్ఫురద్రూపి. ఆడంబరము, గంధరగోళము
లేక యుక్తముగ మంచి నిగ్రహముతో కథాంశములను
జాగరూకతతో పరిశీలించి సందర్భోచితముగ
అభినయించగల సమర్థుడు, వివేకి, తూకమెరింగిన మనస్వి.
వీరు యేమూలనోవుండి ప్రస్తుతనాట్యలోకపు నడతలను గరవ
జాలకున్నారు. వీరిస్థితిగతులు కొంచము రకాటపువైనను
మహారాజుగారే యిట్టి నటులను అప్పుడప్పుడు యితరప్రాంత
ములకు బంపి యచ్చటి నాట్యాభినయ విశేషములను జూచు
అవకాశము లేర్పరచినచో, సర్వేశ్వరశాస్త్రిగారు తెలుగు
నటులలో పెద్దపేరు వహింపగలరని నానమ్మకము.

అల్లూరి రామచంద్రారెడ్డిగారి కబీరు వేషమునుగురించి
యెరుగనివారు లేరు. వీరి విగ్రహము, గాత్రము, నడవడి,
ప్రశంసాశీలమై ప్రథమప్రవేశమందు తక్కుడునటులను, ప్రేక్షక
సమాజమును, ఒకవిధమైన భక్తివారిధిలో ముంచివైచును.
ఈపట్టులో నాటకకర్తయే కబీరునకు యెక్కువ యవకాశ
మిచ్చియున్నాడు. అదియొకపాటకచేరీగా పరిణమిస్తూ,

మిక్కిలి బాగుసేయుచున్నది. గానలోలుర ఇది యెంతయునో హారముగనున్నను, కథాసంవిధానమునకు అడ్డమువచ్చి, బండ కొయ్యవలె కథతో అతుకని యడ్డంకి కలుగుచున్నది. రామదాసు, కబీరునకు ప్రణమిల్లు నవసరమున రామచంద్రారెడ్డి గారుకూడ రామదాసునకు వందనమొనర్చిరి ఇది యితర కబీరు లెవరునుచేయలేదు. శిష్యుడు కొంచె మించుమించుగా గురువంతవాడు అయినప్పుడే గురువుయొక్క మహిమాతిశయములు తనంతట తాను తెలిసికొనగలుగును. గురుశిష్యు లొకరిశక్తి నొకరు తెలిసికొనినప్పుడే, వీరి మానసప్రవృత్తు లొక్కరీతిగ నుండినప్పుడే. పొందు కలియును. అట్టి గురు శిష్యసమాగము యేర్పడినప్పుడే, లోకోపకారకంబగు మహా కార్యములు సిద్ధించుచుండును. ఈవిషయమును ప్రకటించి, కబీరుని వినయ హృదయముల చూపినందుకు రెడ్డిగారిని మెచ్చుకొన్నాను. చివరభాగాలలో తానేపాతో మాటాడు సందర్భాల్లో, బెంగుళూరి రాఘవాచారిగారి అభినయ మిప్ప టికిని యుత్కృష్టతమముగ నెంచుచున్నాను. కబీరు, రామదాసు నకు భక్తితాత్పర్యములు కలుగ జేయుటకన్న మహమ్మదీయ ప్రభువుకు హైందవదేవతలమహిమాప్రభావములనుచూపించి, భక్తుల తపశ్శక్తిని తెలియపరచి, హిందూమతమం దాదరణ ముదర్చవచ్చిన సూత్రధారిగ భావించి, రాఘవాచారిగారు అభి నయించారు. అదే సమంజసముగ తోస్తున్నది. ఈఅర్థ మును రెడ్డిగారు సంపూర్తిగ మన్నించి నట్లగుపడదు. ఘంటసాల రాధాకృష్ణయ్యగారి రూపరేఖావిలాసములు, గారినమాధు నాట్యాంబుజములో ముచ్చటింప బడినవి.

వీరి అభినయము చాలవరకు, రెడ్డిగారి పోకడల ననుసరించి వుండును. మొత్తముమీద శ్రీరెడ్డిగారు కబీరు వేషధారణ కుపయుక్తమగు అంగవిస్ఫూర్తికలిగి, హిందీకీర్తనల పాడుటలో మనోహరముగ స్వతంత్రించగలరు. ఈనాటకంలో కబీరు సిద్ధభక్తుడై ప్రవేశించి, కథాంశములు యితన్ని అంటీఅంట కుండుటచే, యిందులో నాతడు అభినయించాలిసిన భావవిపర్యయాలు-రసోద్రేకాలు వుండవు.

తానీషా వేషంలో కొచ్చర్లకోట రంగారావుగారు బహుబాగుగా చేసిరని విన్నవించుచున్నాను. వీరి నబాబు ముస్తాబు, నడవడి, గాంభీర్యము, పలుకుపదునులు, గోలకొండ ధరాధినాథునకొప్పిదముగ నున్నవి. గూఢచారిగ రామదాసును పరీక్షింప వెళ్లినప్పుడును, రామలక్ష్మణులు, సొమ్ము చెల్లింపవచ్చినప్పుడును రంగారావుగారు చక్కని సందర్భశుద్ధిని రసపారవశ్యమును వెల్లడించిరి. నటప్రకాశిక శాస్త్రిగారి నాటకాల్లో రంగారావుగారు చిల్లరవేషాలుకూడ కొన్నిటిని అందముగ నాడి హాస్యప్రసంగములో కొంతసామర్థ్యమును చూపించెను.

చిల్లరవేషాలలో, బందరులో పెద్దవేషాలు రాజపార్టులు అభినయిస్తూ నాట్యసంబంధమైన ప్రజ్ఞలుచాలా సంపాదించిన కృత్తివెంటి సుబ్బారావుగారు మంచి హాస్యనైపుణ్యమగుపరుస్తారు. తెలివితేటలకుతోడు నిగర్వము, యేవేషమిచ్చినా సంతోషంగా అందుకొని చక్కగా నేర్పుగా ఆడడం, కలిసికట్టు, యీతనిలో యెంచదగిన గుణాలు. పెద్దవేషాలలో మెప్పించగల సర్వాంగ శిక్షితులైన నటులు హాస్య

భూమికల దాల్చుచు చిల్లర వేషములు వేసేటెడల నాటక మెక్కువ రక్తి కట్టుతుంది. భావశారమున్నచోట సంగీతాన్ని విసిరి రసాభినయాన్ని అడ్డపరచేకన్న, హాస్యప్రసంగాల్లోనే సంగీతాని కెక్కువ యువకాశ మివ్వవలసి వుంటుంది.

తెలుగుదేశానికి పేరెత్తిన దివ్యమూర్తి భద్రాద్రి నివాసు డొకడే. వానిపేరు పెంపులకు కారణమైనది, గోపన త్యాగన పోతనాదుల భక్తివిశేషమే. అందుచేత మా దేశంలో నీ యుత్సవాలు జరిగినచోటల్లా రామదాసు చరిత్ర జనరంజకంగా వలుపురాడేటట్లు నీవు ప్రసాదించవలెను. ఆడగల నటులు లేకపోలేదు. ఇదివరకు పేరెన్నిక లేకపోయినా నీ యనుగ్రహాన నిన్న మన్నించు మంచి ఆటలో పెద్దవేషాలు వేసి ముందుకు రాగలరు. తెలుగుదేశపు యూరివల్లెలలో నీభజనలు, నీ నామ సంకీర్తనము, నీభక్తుల చరిత్రములు సర్వదా తాండవించునట్లు నీవే చేయవలెను. భవద్భక్తి మేన భవాన్దేహి మహ్యం భవానేవదాతా త్వదన్యంనయాచే,"॥

ఇట్లు ప్రార్థించు,

భవత్కటాక్ష చంద్రికా సంతృప్త ధీశ్చాతకంబు—

సూరిశాస్త్రి.





శ్రీరామనాట్యలేఖలు.

III

హరిశ్చంద్ర.

సర్వేశ్వరశాస్త్రి — హరిశ్చంద్రుడు.

విభీషణవిభో! జానకీమనోహరా !!

మావూళ్లో ఒక అపూర్వమైన నాటక మయింది. ఆట పాతదేకాని ఆడినరీతి కొత్తది. తెలుసుకొనేవాళ్ళకు దానిలో కావలసినంత తెలివగుపడ్డది. విజయనగరాన్నించి వచ్చిన ఒకబ్రాహ్మడు సత్య హరిశ్చంద్ర నాటకాని కొక కొత్తఅర్థము తెచ్చిపెట్టాడు.

రామాయణం సర్వేశ్వరశాస్త్రి స్వాభావికంగా మంచి సాధువు, నిగర్వి. పుటుకపరువు, కొంచెము సంస్కారము, సత్ప్రవర్తన నియమపరిజ్ఞానము, చల్లనిమనస్సు, కొంత భక్తి వైరాగ్యసంపత్తి, యీతని నిత్యజీవనములోనే స్ఫురించుచుండును. మంచిబ్రాహ్మడు, స్ఫురద్రూపి. నిష్కపటమైన నిరాడంబరమైన మనస్సు. ఇదంతా, యీతని పరోపకారసంకల్పము లన్నీ, చందమామవలె నగవుసొబగులతో ప్రకాశించు ముఖ

మండలంబున తేజరిల్లుచుండును. ఇతను నాబుద్ధితో విద్యా నాథవేషము వేయడానికి తగిన తేజస్వి. పరాశరుడు, వరశు రాముడు, అశ్వత్థామ మొదలైన బ్రాహ్మణ తపోధనుల కితడు నిస్సంశయముగ పనికివచ్చునని నమ్ముతాను. నిజంగా విశ్వప్రదర్శనాలనాటి యాపత్కాలను లో సర్వేశ్వరశాస్త్రి గారే దయదలచి అడ్డుపడకుండిన నట ప్రకాశిక నవ్వుడే క్రింద పెట్టియుందుము. ప్రసిద్ధనటులందరివలె నీతనుకూడ పాత్ర స్వభావమును, కథాసందర్భమును లోతుగ పరిశీలించి అభిన యించువాడు. హరిశ్చంద్రనాటకమున కీతడొసంగిన భావ వ్యాఖ్యాన మపూర్వ మగుటయేకాక, అందీతని యభినయ రీతులు నవీనాంధ్ర నాట్యాభినయాభిజయములలో నొక్కటిగ నుండునని భావించుచున్నాను. ఈతని నిగ్రహము కొంచెము తుదిమట్టుపుదై షట్చక్రవర్తులలో మొదటివేగాక బరిధవిల్లు న సప్తద్వీపవిశాల భూధరణభార ధురంధరుని పెంపుగటితుల జూపకున్నది. ఈ విషయములో హరిప్రసాదరావుగారికి చాలినవాళ్ళు మనవైపున లేరనే చెప్పవచ్చును. సర్వేశ్వర శాస్త్రి, గొనలో కొంచెము మునిగిపోయినట్లు కనుపించెను.

సామాన్యంగా హరిశ్చంద్రనాటకం చూచేవాళ్ళకు ఆకథ యీరీతిగ తోస్తుంది. రవికుల సంజాతుడగు హరిశ్చం ద్రుడు సత్యశీలుడై పుడమి నేలుచుండెను. వనితాసందర్భ ములందుకూడ నితడు నిగ్రహము కలవాడు. ఇంద్రసభలో సత్యవంతుల ప్రశంస రాగా, రవికులపురోహితుడగు వసిష్ఠుడు హరిశ్చంద్రుని పేరు, వేల్పుకూడలితో బాహాటముగ ప్రకటిం చెను. ఏనాటినుండో వసిష్ఠునిమీద పాటుగొనియున్న విరో

ధమును మనస్సులో పెట్టుకొని, విశ్వామిత్రుడు, హరిశ్చం
ద్రుని సత్యవ్రతము వెడగొట్టి చూపెదనని అసూయామాత్స
ర్యప్రేరిత మగుప్రతిజ్ఞ బట్టెను. హరిశ్చంద్రుని పెక్కుకష్ట
ములలో పరీక్షించి చూచెను. హరిశ్చంద్రుడు తనమాట
నిలుపుకొనుటయందుగల పట్టుదలచేతనో, వసిష్ఠుని సంకల్పా
శీర్వచన ప్రభావమునకో, మాట తప్పకుండ చివరవరకు నిల్పు
కొనెను. ఈతని సత్యదీక్షకు విశ్వామిత్రుడు లొంగిపోయెను.
వసిష్ఠునిమాట చెల్లినది. ఈకథాసంవిధానములో, సత్యవ్రత
మును పట్టుదలతో నిర్వహించు పెంకితనములో "ఏకాత
పత్రం జగతః ప్రభుత్వం నవంవయః కాంతమిదం వపుశ్చ।
అల్పస్య హేతో ర్బహుహాతు మిచ్ఛన్ విచారమూఢః ప్రతి
భాసిమేత్వం"॥ అనునట్లుగా, హరిశ్చంద్రుడు, లౌకికనీతి
మర్యాదలలో నొకదాని సమర్థించుకొరకు తన్ను నమ్మియు
న్నప్రజలను, తన్ను వరించి యాశ్రయించిన సామ్రాజ్యలక్ష్మిని
విడనాడి యడపులబట్టిన పెంకెమతమగుపడును. ఈశాస్త్ర
కథాంతమున త్రిమూర్తు లరుదెంచు అవసరమగుపడదు.
ఇదంతా యీదేవతాసాక్షాత్కారము కథాంతమును సరస
ముగ కూర్చలేని కావ్యదౌర్బల్యముగ కనుపిస్తూవుండేది. దేవ
తలువచ్చి మానవవ్యవహార పరిష్కారణమందు పాల్గొనుట
నాటకకవుల తెలివితక్కువను జూపు తరుణోపాయముగ నెంచి
యేవగించుకొనుచుంటిమి.

సర్వేశ్వరశాస్త్రిగారు యీకథకు ఒక దివ్యమైన అంత
రార్థమును కల్పించుకొన్నారు. ఇతను మొదటినుంచి చివర
వరకు కథలోని అవస్థలను, భంగపాటులను, దశావిపర్యయ


ములను లౌకికార్థమున మన్నించవ, చిట్టచివరకు త్రిమూర్తు లగుపడుదాని యాధ్యాత్మికార్థమును కథకంతకు పునాదిగ చేసి కొన్నారు. త్రిమూర్తులగుపడుటలో మోక్షసిద్ధిని యూహించెను. విష్ణుమూర్తి వైరాగ్య మొసంగెడివాడు. గాంకమనోహరుడు అష్టైశ్వర్యములను, నిత్యసంపదలను ప్రసాదించువాడు. మొదటివేల్పు సాత్వికమైన బ్రహ్మానంద మొసగూర్చువాడు. వీరి ముగ్గురిలో యే యొకడు ప్రత్యక్షమై, వర మొసంగినా యేదో యొక రకపు సంపద గల్గియుండును. త్రిమూర్తులు ఒకేసారి వచ్చుటచే సచ్చిదానంద స్వరూపమగు పరమేశ్వరాంశము సాక్షాత్కరించి, గుణత్రయ సంపర్కమును వదలించి, సంపూర్ణమగు కైవల్య మొసంగెనను అర్థము తెలుచున్నది. ('త్రైగుణ్యవిషయా వేదాఃనిస్త్రైగుణ్యో భవార్జునా నిర్ద్వన్ద్వోంనిత్యసత్వస్థో నిర్యోగక్షేమఆత్మవాన్') యీ విధమైన మానసిక శిక్ష మోక్షప్రాప్తికి సాధనముగ శ్రీకృష్ణ భగవాను డాదేశించి యున్నాడు. హరిశ్చంద్రునకు కథాంతమున గల్గిన సుఖప్రాప్తి రాజ్యము, పెండ్లాము, కొడుకు, తిరిగి హస్తగతమగుట కాదు. ఇన్నికష్టాలు సహించిన తర్వాత, యీ వైహికసంపదల పునఃప్రాప్తికూడ వెగటుగనే యుండును. షేక్స్పియరు మహాకవి యిట్టి సందర్భాలలో నిత్యసుఖ మీ జన్మమందు లేదనుటకు కథానాయకులను చంపివైచెను. మన నాటకాలలో సాధారణంగా మరణాంత మేర్పడకున్నా, కష్ట పరంపరల దాటిన కథానాయకుడు సన్యాసాదితుకీ యోగాభ్యాసముల జేయుచుండును. హరిశ్చంద్రునికి లభిం

చిదాభాసః త్రిగుణాతీతము బ్రహ్మానందోపలబ్ధి- మోక్షము.
దీనిని మనవారు తపస్సువలన సాధింపవచ్చునని చెప్పుచున్నారు. తపస్సంటే మంత్రపునశ్చరణము కాదు. శిష్టవేషధారణము కాదు. 'సత్యం తపశ్శాంతం తపః ఋతంతపః శమస్తపః దమస్తపః' మున్నగు శ్రుతివాక్యములలో దానము, విద్య, సత్యము, శమదమాదులు, శాంతము మున్నగు మానసిక వృత్తి విశేషములను మోక్ష సాధకంబులగు, పరతత్వ నిరూపక సమర్థంబులగు, తపోవిశేషములుగ నెంచియున్నారు. సత్యతపంబున మోక్షము సిద్ధించగలదు. కాని అభ్యాసములో సత్యయోగి నిర్ద్వంద్వుడై యోగసిద్ధిని సంపాదింపవలెను. అనగా సుఖదుఃఖములు, లాభాలాభములు; జయాపజయములు అనే విచక్షణ సహించవలెను. వీనిని సాధించుటకు ధన దార పుత్రాత్మకంబగు నీషణత్రయము సంపూర్ణముగ సహించవలెను. హరిశ్చంద్ర నాటకములో మును మొదలు హరిశ్చంద్రుని ధనమంతయు కౌశికున కర్పింపబడినది. ఇందులో హరిశ్చంద్రుడు ధనేషణమును జయించినాడు. తరువాత చంద్రమతి లోహితాస్యుని అమ్ముకొనుటయే గాక పుత్రుని మృత కళేబరముపై నిర్మొగమాటముగ శ్మశాన సుంకమును వసూలుచేయగల ధీరుడైనాడు. ఆవల పెండ్లాము గొంతు తెగనరుకు దండిగుండెను సంపాదించినాడు. ఈరీతిగ ధన దారాపుత్రరూపమున మనుష్యుల కర్మబద్ధుల గావించు నీషణత్రయముల జయించుటచే, సుఖదుఃఖ సమీకరణముచే నియత కర్మానుష్ఠానముచే, హరిశ్చంద్రుని సత్యతపస్సు మోక్షదాయకమైనది. ఊరకే 'నేనబద్ధమాడను' అను ప్రతిజ్ఞ

పెట్టుకొని యొండిపట్టుతో పెనుగులాడినందువల్ల మోక్షము
సిద్ధించదు. అప్పట్టున సత్యవ్రతముకూడ రాజస సంకల్పము
లలో నొకటి యగును. సంకల్పమున్న తావున యోగ
సమాధి కుదరదు. సంకల్పము సద్విషయాశ్రితమైనా దుర్విష
సంగ ప్రేరకమైనా, సరే, కర్మస్పర్శ కలిగించక మానదు.
ఈషణత్రయములను జయించుటకు ప్రేరణ హేతువై,
బుద్ధిని ద్వంద్వ విహీనముగ నొనర్చుటకు కారణమై,
యుపచరించినప్పుడే యేవ్రతమైనా, యెట్టి నియతియైనా,
తపస్సనిపించుకొనును. ఇట్టి తపస్సుచేతనే మోక్షము సిద్ధిం
చును. హరిశ్చంద్రనాటకపు పరమావధి రాజసంకల్పమైన
సత్యసంరక్షణము కాదనియు, నిర్గుణమైన మోక్షోపలబ్ధి
అనియు, నాటకములో వచ్చు రాజ్యదానము దారాపుత్రవిక్ర
యము మున్నగు అవస్థలు ఒకమహారాజునకు దశావిపర్యయ
ముచేత కాలవశమున యేర్పడ్డ యిక్కట్టులు కావనియు,
నివియన్నియు నీషణత్రయమును జయించు యోగసాధనము
లనియు, శిబిరంతిదేవ బలిచక్రవర్తి ఇత్యాదులు దానతపస్సుచే
మోక్షమును సాధించినట్లు-వ్యాసాదులు విద్యాతపస్సుచే
కైవల్యమొందినట్లు - హరిశ్చంద్రుడు సత్యతపస్సుచే
సంసారవారిధి దరించి త్రిమూర్త్యాత్మకంబగు నిర్గుణబ్రహ్మ
స్వరూప సాక్షాత్కారమును పొందెననియు, హరిశ్చంద్ర
నాటకపు ఆధ్యాత్మికార్థమిదియనియు, సర్వేశ్వరశాస్త్రిగారు
భావించి తదనుకూలముగ ప్రతిసందర్భములో నిర్ద్వంద్వ
యోగసమాధిని, అరిషడ్వర్గములను, ఈషణత్రయములను,
యింగము సాధకవెలరిని యగుపరచిరి. చిన్ననాట నుండి

బాలివాలా మున్నగు ప్రసిద్ధనాటకసమాజాలు పెక్కింటిలో హరిశ్చంద్రనాటకమును చూచుచుంటిని. ఇంద్రసభ, ఆటవిక రంగములు, అడవులుకాలుట, గంగదాటుట, శ్మశానవాటికల భీభత్సతామసాకారములు, విశ్వేశ్వరాలయము, నక్షత్రకుని పెకిలిగంతులు, విశ్వామిత్రుని క్రోధానల విస్ఫులింగములు, కలహకంఠిని 'అనేక శతభాండాని భిన్నానిమస్తకే' యనెడి సంసారతాపత్రయము, బడిపిల్లల చెలగాటలు, లోహితుని పాముగరచుట, రాజసభలకొలువు బడాయిలు, దండధరుల దుడుకుడాబులు, మున్నగు ప్రాసంగికరంగ ప్రదర్శనాలంకార సంపత్తితో నొకరినిమించి యొకరు కలకలలాడించుచుండిరే కాని, యీనాటకపుఆధ్యాత్మికార్థమును నాటకావస్థల వేదాంతసాధన సూచనలను, గుర్తించి వెలిబుచ్చినవారొకరైన కనుపడలేదు. ఈ మహాకార్యమును క్రొత్తగా స్వతంత్రముగా భావించి యొద్దికపొందికలతో రమ్యముగ నిర్వహించి యభినయించిన మొదటినటుడు మన సర్వేశ్వరశాస్త్రియని దివ్యసన్నిధి కెరుకపరచు సాధువిధేయుడు, సూరిశాస్త్రి.





శ్రీ రామ నాట్య లేఖలు

IV

నటపరిశీలక నాటకాలు.

హనుమద్గురో! కరుణానిధే!

మావూరొక చవిటిపఱ్ఱ. నీవు నివాసముగ నేర్పరచుకొన్న భద్రగిరీ ప్రాంతముల కున్నందు విచిత్రాద్భుత రమణీయదృశ్యములు మా మాగాని గోతులలో కనపడవు. కొండలేవు, నదులు లేవు, చెరువునున్న సముద్రమైనా, నూతుల్లో వుప్పు నీళ్ళు, యిండ్లగోడలకు చవిటిపెత్తికలు కలిగిస్తున్నదే కాని సైకత వేదికాతలంబుల వెన్నెలరాత్రుల విశ్రమించి వినీలవీచికాపరంపరలను తరంగభంగ ముక్తాహారరామణీయకమును వీక్షించు భాగ్యమొసంగదయ్యె. బందరు వాళ్ళము చల్లగాలికికూడ కఱువు వాచాము. నీవు పదునాల్గేండ్లు అడవులపట్టి దిమ్మరిన దక్షిణాపథములో యీనాటికి నిలచియున్న హిందూరాజ్య మిదియొకటి అనే కాబోలు, నీభక్త సేవకుడు ఆంజనేయుని యునికిపట్టు లీసీమ లని కాబోలు, మహిసూరు రాజ్యములో యింత వనారామసౌందర్యమేర్పరచి చల్లని

పిల్లగాడ్పులతో, వచ్చి పోయే జల్లువానలతో, చక్కని పచ్చిక పట్టులతో, కమ్మని ప్రసూనసౌరభములతో, కండ్లకింపుగ విలుగొందు సంజసొబగులతో, వలంకరించియున్నావు. ఈగాలిలో యిచ్చటి పచ్చిక పూజొంపముల మనోహర పరిస్థితులలో చేతము చల్లవడి కలము కాకితము సందడించుచున్నవి. బందరులో తాండవము గందళించు ప్రకృతివైచిత్ర్య మగుకడకున్నను పౌరప్రధానుల యంతఃకరణలు వుప్పుగాలిలో తుప్పుపట్టి కళాప్రసంగములందు విముఖులై యున్నను, యీయేడు మాయూరనాట్యకళాలలామ నిజరసస్ఫూర్తితో తాండవమాడ జూచెడియవకాశము లేర్పడ్డవి.

ఎన్నేళ్ళనుంచో వసుమర్తి యజ్ఞనారాయణ శాస్త్రుల్లుగారు ఆంధ్రనాటక సమాజాలకు వుపయోగించే పెద్ద పుస్తకమొకటి రాయాలని అనుకుంటూ వుండేవారట. ఈయనకు కవిత్వంలో కొంత ప్రవేశముంది. సంగీతంలో కొంత నేర్పేర్పడ్డది. చిన్నప్పటినుంచి అనేక నాటక సమాజాలతో మొంబరుగా వుండి వేషాలు వేశారు. సమాజాలకు తర్ఫీదు యిచ్చారు. లంకా దహనం, రామరావణ సంగ్రామం, సావిత్రి మొదలయిన నాటకాలు వ్రాసి, అందులో ఆంజనేయవేషాన్ని మెప్పుగా అభినయించారు. కొన్నాళ్ళబాటు వీరి లంకాదహనం మూవైపు నాట్యరంగాన్ని యేలింది. వీరు, నాటక సంబంధమైన సంగీత విషయాలు, భరతము, అభినయ సందర్భాలు, కావ్య లక్షణాలు పనివడి నేర్చుకొన్నట్టు తెలుస్తుంది. లక్ష్య లక్షణ సమన్వితంగా ఒక పెద్దబుక్కు వ్రాయాలనుకుం

టూ, వుండగా నాట్యాంబుజ కుచ్చింది. కడుపులోనున్న భావాలన్నీ రగుల్కొని జ్వాలా పరితాపమున బయట పడ్డవి.

శాస్త్రుర్లుగారు తెలుగు దేశపు నాట్య చరిత్రమంతా తెలిపే నాట్య మహాభారతాన్ని వ్రాయ తల పెట్టారు. ఆదరి నటులను అన్ని ఆటలను చూడాలని, చూచి సమగ్రంగా రాయాలని అనుకున్నారు. చాలా పెద్దప్రయత్నం మొదలెట్టి పత్రికలన్నీ మోగించారు. నటులు, సమాజాలు యెవరికితోచినసహాయము వారు చేయబూనారు. బందరులో చిట్టూరి నరసింహంగారు, తురగా నరసింగరావుగారు, వడ్డి రామయ్యగారు, వీరికిసంబంధించిన రామమోహన్, బాల భరత, దేశీయనాటకసమాజాలు, నేను, పడ్లమన్నాటి కుటుంబరావుగారు శాస్త్రిగారికి తోడుపడ్డాము. కాని, అనేక ప్రత్యర్థి వ్యవహారా లుదయించినవి. కాలమానపరిస్థితులు వ్యతిరేకించినవి. శాస్త్రిగారు నంచినటులను బందరు కేరప్పించి విద్వత్ప్రదర్శనాలు ఆరంభించారు.

శాస్త్రుర్లుగారు కొంతవరకు పుస్తకంవ్రాసి, చేత్తోపుచ్చుకుని, ఆంధ్రదేశమంతా పర్యటనమొనర్చి, అక్కడక్కడ లెక్చర్లిచ్చి, తమ వుద్యమాన్ని తెలుపుకుంటూ, పోషకులసంపాదిస్తూ, యెక్కడినాటకాలను అక్కడచూచి విమర్శించుకొంటూ వస్తే వీరికార్యము సుళువుగా తీరేది. అప్పుడు అలస్యమైనా పత్రికలకు వ్రాస్తే కొంతపేరు వచ్చేది. కాని అందరినీ బందరే రావించాలని సంకల్పించుకొని నాట్యవిద్వత్ప్రదర్శనాలు మొదలెట్టారు. దేశమంతా గోడచీటీలంటించారు. పత్రికలలో మోగించారు, అడిగిన ప్రసిద్ధనటులంతా వుత్సా

పొంగా మాటతీసేయకుండా వచ్చారు. కాని యిక్కడ సరియైన సమాజము మిగతా వేషాలు వేయడానికి సిద్ధంగా లేదు. వచ్చిన నటులకు తోడు బలము లేక కొంత కష్టం తోచింది. ప్రయాణపు ఖర్చులు అమితంగా అయినవి. రామదాసు పిల్లాన్ని బెంగుళూరునుంచి తెప్పించారు. ఒక్క నెల్లూరు కబీరే మూడువందల చిల్లర పీల్చేశాడు. అంతకుముందు జి. ఐ. టి., రామావిలాస మొదలైన బయటవూళ్ల కంపెనీలు వచ్చి గ్రామంలోని డబ్బంతా వూడుకొనిపోయినాయి. ఎండలొచ్చాయి. వానలొచ్చాయి. అడ్డంకులొచ్చాయి. ఆటలు వాయిదాలు పడ్డయి. వూళ్లో యెన్నో ప్రత్యర్థి వ్యూహాము లేర్పడ్డయ్యి. బహిరంగ లేఖలు, కరపత్రాలు, ఆకాశ రామన్న జాబులు కుట్రలు, కోపాలు, పార్టీలు, వెక్కిరింపులు, పాలగిన్నెలో పుప్పినపోటువలె జలరేగాయి. ఏమైనా మాటయిచ్చిన వాళ్లము తలొకచెయ్యివేసి శక్తైనంతవరకు శాస్త్రుల్లగారి ప్రయత్నాన్ని దరిజేర్చ చూశాము.

కాని, తిథి వారనక్షత్రాలు బాగుండని దుర్యోగంలో విషాదసారంగధరతో మొదలిడిన నటప్రకాశిక విద్వత్ప్రదర్శనాలు యెప్పటికప్పుడు దెప్పరిల్లి కదలబారి మరల యింతటితో చలువలుగమ్మి వ్రేలాడుచు వచ్చినవి. ఇప్పటికి శాస్త్రిగారు సుమారు వెయ్యి పేజీల గ్రంథము వ్రాసియున్నారు. ఇది మొదటి వాల్యూము. రెండవసంపుట మింకొక పుటసహస్రకంబును మించి పెంపొందనున్నది. అచ్చువేయించే పోషకు లమరియున్నారు. కాని యింతవరకు యేపని చిగురించలేదు. 'లక్ష్మీవిలాసా విదుషాం కటాక్షా వేంకటప్రభో!' అని పెద్ద

లంటున్నారు గనుక 'అరయన్ శంతనువుతుపై విదురుపై నక్షూరుపై, కుబ్జపై', వ్రాలి కరిశేని కుయ్యాలించి ప్రోచిన భవత్కృపారస మొకింత నటపరీక్షక శాస్త్రుర్లుగారిపై రాల్చి వారి మహోదార్యమ మచిరకాలమున దేశోపకారకంబుగు గ్రంధపరిమానముల నీనునట్లు సర్వకారణముల కారణంబైన నీవే యనుగ్రహింపవలెను.

శాస్త్రుర్లుగారు ఆడించిన ఆటలైదు. సారంగధర, రామదాసు, హరిశ్చంద్ర, కృష్ణలీల, లంకాదహనము నటసామాజికులను బందరు బాలభరత, దేశీయసమాజం, రామమోహన్ సభ్యులనుంచిన్ని, మరికొందరు బయటవాళ్ళను చేర్చిన్ని, అభికించినారు. సారంగధరలో బ్రిటగుంట కావురస్తులు రైల్వే గార్డుపనిలోనున్నవారు బి.వి.కృష్ణయ్యనాయుడుగారుచిత్రాంగి వేషాన్ని, శ్రీకాకుళవు వాస్తవ్యులు ఉభయభాషా ప్రవేశలక్షితులు కళ్లేపల్లి కూర్మనాథకవిగారు రాజనరేంద్రపాత్రన్ని, యుడవల్లి కనకసుందరంగారు సారంగధరుడుగాను, రామమోహన్ వారి గోవిందరావు నాయుడుగారు రత్నాంగిగాను, అభినయించిరి. కవిరాజ మల్లాది విశ్వనాధ శర్మగారు యీ నాటక మహోత్సవాన్ని చూడవచ్చిరి. కూర్మనాధ కవిగారు సారంగధర నాటకంలో తమ పార్టునంతను సంస్కృతాలంకార శాస్త్ర పద్ధతులతోను, భరత శాస్త్రానుసారంగాను, విమర్శించుకొని నోట్సు రాసుకొని యేపట్టున యెట్టి హావభావములు, నేత్రహస్తాలు చూపించాలో యేర్పరచుకొన్నారు. కాని ఆనాటి సారంగధర ప్రదర్శనంలో మూడుపాళాలు పోటీపడి తంజావూరు దగ్గర రైలుబళ్ళవలె పడుగులిడినవి. కొందరు

నటులు బళ్లారి పాఠం చదివారు. కొందరు పానుగంటివారి శిష్యులు. మరికొందరు విష్ణుభొట్ల సుబ్రహ్మణ్యంగారిని అభిమానించారు. ఇక చిల్లరవేషాలు దాసీకపుల మొదలయిన వాళ్ళు స్వతంత్ర వాచాలప్రభావమున విజృంభించారు. ఎట్లా వుండాలో అట్లా వుంది. సాయంత్రే మైదుగంటలదాకా ఆట పడేది, ఆగేది తెలలేదు. పదకొండు గంటలకు తెరయెత్తాము. దుస్తులు లేవు. అన్నిటికి వెతుక్కోడమే. కూర్మనాధ కవి గారు నిరుత్సాహులైనారు.

సరిగా బొబ్బిలికథలో బుర్రమీసాల కథకుడివలె వీరి చాళుక్య సార్వభౌమ భూమిక తయారయింది. రాజు వేటకెళ్లె మొదటి సీనులు తీసేశారు. అవి వుంటే ' రార పోదాము వేటాకుయేగాను, నేరీనజీవాలు పారాడిపోకుండా ' మొదలైన ఆటవిక గీతికా వినోదముతో కొంతరక్తి కట్టి వుండేది. రాజమహేంద్రమున కొమరునకు పట్టంబు గట్టనెంచెడి చెడి ' పోలగ రాజ్యము నేలుము తనయా ' మొదలయిన సీను కూడ తీసేశారు. అది యుంటే, రాజుకు కొడుకుపైగల ప్రేమ, సారంగధరుడి గుణగణము లెరిగిన మనస్థితి వెల్లడై, తరువాతి విషాద సందర్భానికి వెనుకపీటగ రక్తి కట్టేది. ఇది లేకుండ ముందుగానే సారంగధరుడు పావురాయులాడుకొంటూ ప్రవేశించెను. తరువాతి రంగంలో చిత్రాంగి విరహావేదన, యింతలో పావురమువచ్చి వాలడం, ఆతర్వాత సారంగధరుడు రావడం చూపించారు. భగ్నమనోరథమైె కొమరుని యువతికు ప్రత్యుపకారదీక్ష వహించి, చింపిరి బట్టలతో పక్కనంటు కొని పడియున్న, గయ్యాళి చిత్రాంగి పడకగదిలోకి ప్రవేశిం

చదమే రాజనరేంద్రుని ప్రథమ దర్శనము. రేచీకటి వదక ఇంటిలో జొచ్చునపుడు, ఏవస్తువెక్కడనున్నదో పరిశీలించు అవసరము వుండవచ్చును. రాజును చిత్రాంగి నెపుడుచూతు మా కౌగిట జేర్తుమా యను నుత్కంఠ ముండవచ్చును. పెద్ద వాడగుటచే నడుగులు తడబడ వచ్చును. కాని వేటకరిగిన బంటుమానిసి. తాను చిన్ననాటనుండి నివసించి తిరిగిన యింటిలో, కండ్లు తెలియని చీకటి కమ్మినను నిజగంభీరగమనోద్ధతితో నడునగలడు. ఇటుకాక కూర్మనాథ కవిగారు శార్వలికుడు ముచ్చుతలపుతో చారుదత్తునినట్టిల్లు జొచ్చినట్లు, తన యింట నతిథియై, తన్ను బ్రేమించి గారవించెడి ప్రభుసత్తముండై, నిద్రించు దంకను భూపాలుని రాజ్యకాంతచే జంప వచ్చిన మాళ్వత్తు సేనానివలె-ముచ్చిలి చూపులలో, అడుగడుగు సందేహాలతో, భయముతో, అనుమానముతో, నవవధూముఖ చంద్రికావిలాస శోభితంబగు, చాళుక్యరాజ మహిషీశయనాలయంబును ప్రవేశించెను. ఈనటన సందర్భోచితంగా కనపడలేదు. తరువాత చిత్రాంగి సారంగధరుని పేరు తన్ను వంచించినవానిగ దెలిపినపుడు రాజు మూర్ఛిల్లిన యవస్థను కవిగారు బాగా చూపించారు. ఈనాటకంతో వారూ సంతోషించలేదు. వారితో ప్రేక్షకులూ తృప్తి పొందలేదు. నేనుమాత్రం వీరు తెనిగించిన పుష్పబాణవిలాసంలో కొన్ని పద్యాలు, శ్లోకాలు వినుపించుకొని యానందించాను.

బి. వెంకటకృష్ణయ్య నాయుడు.

చిత్రాంగి వేసిన వెంకట కృష్ణయ్యనాయుడు వెంకట

గిరిలో కొన్నాళ్ళు నాట్యకళ నేర్చుకున్నారు. వీరికాయము పెద్ద యెపుగలది. ముఖము కూడ వయస్సుచేత కొంత ముదిరినది. వక్త్రముజూడ ముచ్చటగా కంపాశకున్నది. తెరలుదిగి గడ్డము పెరిగి వాకిటవచ్చి నిలబడగానే సారంగధరుడు వచ్చెనేమోనని అనుకున్నాను. కాదు చింత్రాంగి అంటే, 'ఇదేమిరా పూతకని పట్టుకొచ్చి సారంగధరజారిణిగ చేయుచున్నారే' యని వెక్కసపడ్డాను. రెండోసీనులో తెర ఎత్తారు. వేషముదాల్చి నిలబడ్డాను. రంగంలో - మన ఆయుశ్శకట సంరక్షకుడు. దూరానికి చూచేవాళ్ళకు యౌవన మహాశిల్పకుల వీనసు (రతిప్రతిమ)వలె, రవివర్మ హంస దమయంతి చిత్రమువలె నిరుపమరూప సౌభాగ్యముతో జవ్వని సొగసు లూడిపడ కన్నులగట్టెను. విరహావస్థలో నీతని యభినయము, సారంగధరుని ప్రతిమచూచి యబ్బురపడు నవస్థలు, జాబు వ్రాయుట, తరువాత సారంగధరుని సంబోధించి వలపు మాటలు అందించుట, ఆతని సుబోధలను వేశ్యోచితుల నర్థము చేసికొని, ఆశావిమోహితయై పలుతెరంగు లాలోచించుట, ప్రవరాఖ్యుని పొందదలచిన వరూధినివలె తన యాత్మ సంకల్పమును వెలిబుచ్చుకొనుట, ఆశాభంగమొంది సారంగధరునిపైగల ప్రేమను, సమర్పిత చిత్తమును, మెల్లగ మరలించి, మాత్సర్యక్రియా సంకల్పములను రేపుకొనుట, వీనిలో పట్టరాని మోహమునకును, భంగపడినమానాభిమానములకును, పొరలివచ్చెడి దుఃఖమునకును, సంకల్పించు గురాలోచనకును, నేర్పడిన భావ సంరంభమును మిక్కిలి చమత్కారముగ నభినయించి చూపుచున్నారు. వీరి నటనలు ఆంధ్రనాటకముల భావి

స్థితిని సూచించునవిగ గారవించవచ్చును. ఒకచో భరత
శాస్త్రాభ్యాసులగు వెంపటి వెంకటనారాయణ మొదలైన
వారు నాట్యాలంకార శాస్త్రయుక్తముగ విభావానుభవ సం
చారీ భావములను విడదీసి పద్యమందలి ప్రతిపదార్థము తేట
పడునట్లుగ నాట్యకళా ప్రసిద్ధమైన సాంకేతిక ముద్రలతో
చిరంతన సాధనచే, భావ ప్రకటనానుకూలముగ స్వాధీనమై
యున్న నేత్రహస్తాది యభినయములతో, నవరసములను వా
నిచే గర్వాది మనోవృత్తులను ప్రకటించుచున్నారు. వీరి నటన
శాస్త్రసిద్ధము. భావరాగ తాళాభినయములలో విశేష పరి
శ్రమ మొనర్చి సంపాదించిన నైపుణ్యము. మరియొక
చోట సహజ జీవన ధోరణులలో పాశ్చాత్య నట పద్ధతులలో
బయల్పడు భావ ప్రకటన రీతులలో కామక్రోధాది మనో
వృత్తులను ప్రాకృత పాటవంబున వెలిబుచ్చును, నవీన నాట
కములందు రక్తి కట్టించెడి నాగరాజరావు, రాఘవాచారి
మున్నగు రసాభినేతలున్నారు. వీరి యభినయము, రంగ
మర్యాదలు, కొంతవరకు లెస్సగ నాలోచించి, కథా సంద
ర్భానుకూలముగ నేర్పరచుకొనబడినను, నిర్ణీత నియమములు
లేనందున యేనాటికానాడు మారుతూ చిత్తవృత్తిని పరిస్థితు
లను అనుసరించి యుండును. వీరి అభినయము హృదయాహ్లాది
యయ్యును, పెద్దపరువులదాల్చియున్నను, ప్రమాణ విహీనమై
నియమరహితమై, నిలుకడలేనిదై, యాంధ్ర నాటకాభినయ
రీతులను నటుల స్వేచ్ఛాప్రవృత్తికి వదలివేయుచున్నది. ఇక
వందలకొద్ది సామాన్యనటులు వాక్యార్థమును తెలుసుకోకుండా
అభినయమర్యాద తెలుగకుండా, సుసంగీతరీతు లెరయకుండా

తమకు తోచినరీతిగ తామనుకొనిన దారులలో రసా
భాసముగ నాడుచున్నారు. మనకుగల భరతశాస్త్రమును
వదలుకోజాలము. గ్రొత్తగ ప్రవేశించు పాశ్చాత్యభావ
ప్రకటన పద్ధతుల నుపయోగించుకొనక తీరదు. భాగవతాల్లో
విసుకుపుట్టించే అత్యంత సూక్ష్మమగు భావాభినయమును
కొంతతగ్గించి, సత్వరముగ, తెలివితేటలకన్న రసావేశ
మెక్కువ బయటపడునట్లుగ, భారతీయాభినయపద్ధతుల సాధు
పరచి, విపరీతభావ ప్రకోపమును చూపించు బయస్కోపు
అభినయానికి సరససాధుత్వ మొనగూర్చి, స్వాభావికాభిన
యమును, సాంకేతికాభినయమున " సమన్వయపరచి, నాటక
పాత్ర స్వభావప్రదర్శనంబులకు కొన్నిపరిమితులను, నియమ
ములను, లక్షణములను, మర్యాదలను నిర్ణయించి, వాని
కనుకూలముగ నాడుచు, నాట్యకళ కొకస్వరూప మొసంగెడి
స్థితి భావికాలములో రాగలదు. ఇట్టి సమన్వయమును నాయుడు
గారి నడతలతో నవీననాటకముల రసస్ఫూర్తిని త్వరితగతిని
జూపించుచు సామాన్య జీవితానుభవములలో గోచరించు
స్వాభావికరస ప్రాచుర్యరీతుల నగుపరచుచు భరతశాస్త్ర
సమ్మతమగు నొద్దికలతో జెలువార నభినయించిరి. వీరు
చూపిన ప్రతిపోజు, చిత్రార్హముగ శిలాశిల్పితపాటవంబున
రసభావ సామంజస్యమేపార, నపూర్వముగ, స్వతంత్రముగ
భావికళా పరిణామ సూచకంబుగ, పండితజనామోద వాహ
కంబుగ నుండెను. పూతకికి తగునని యనుకొన్న బిట్రగుంట
రైలు గార్డులో నింతటి యపూర్వకళాచాతుర్యము, నట
విద్యాపరిజ్ఞానము, సాధనవిశేషము గోచరించినవి. ఏపుట్టలో

యేపామున్నదో యెవరు తెలుసుకోగలరు! అగాధగర్భేషు మహార్ణవస్య సంత్యేవరత్నాన్యమిత ప్రభాణి । తథాహి యోగ్యాని యథాసుమాని వృథాభజంతే గిరిగహ్వరాణి । నాగరాజరావుగా రీనాయుడుగారిని శిష్యుని చేసి పంపినందులకు మూలకను అలరించుచున్నను, నాట్యకళావిచక్షణులకు ప్రాచీన నవీన నాట్యమర్యాదల సమన్వయ స్వరూపమును చూపి నాయుడుగారు చిరస్మరణీయులై మాబోంట్ల యభినందన వాక్యాంజలుల కర్హు లగుచున్నారు. రత్నాంగి వేసిన గోవిందరావు నాయుడు వేషము బాగానేవుంటుంది అభినయం కూడ జాగ్రత్తగ నేర్పుగ చేస్తాడు.

రామదాసు నాటకానికి బయటనుంచి రామాయణం సర్వేశ్వర శాస్త్రులుగారు, ఘంటసాల రాధాకృష్ణయ్యగారు, సరస్వతి రంగస్వామి అయ్యంగారు వచ్చియుండిరి. చిల్లర వేషాలలో రామమోహన్ తాలూకు కృష్ణుడనే కుర్రవాడు వేశ్యవనితా భూమికలోను, సితారాణిగము వేషం లోను, మోహనీయ రూప లావణ్యముతో, మంచి చకచకతో జూడ ముచ్చటగ నుండెను. శిశు తక్కువైనది కాని, సితారా స్వరూపాని కీతను మిక్కిలి తగియుండి, తురుష్క జనాల లోని గులాబీ సుమకోమల సుందరాంగుల రూప వైభవమున మెరుగారుచుండెను. రఘురాముని వేషముదాల్చిన గంపల సుబ్బారావు అను బాలుడు చాల కాలమునుండి బాలవేషములలో కర్పిదు పొంది ఆనుచూ, యీ వేషమునుకూడ చక్కగా నిగ్రహించెను. రంగస్వామి అయ్యంగారు గోప రాజు పెండ్లాము కమలాంబపాత్ర మభినయించినారు కాని

వీరి శక్తి సామర్థ్యాలకు తగిన యవకాశ మా వేషములో కనుపడలేదు. సర్వేశ్వరశాస్త్రిని గూర్చి రామదాసు మీాది ప్రత్యేక లేఖలో ముచ్చటించి యున్నాను.

బందరు దేశీయ నాటక సమాజమువారు శ్రీ యజ్ఞనారాయణ శాస్త్రిగారు రచించిన లంకాదహనాన్ని అభినయించి నటప్రశంసల బొందిరి. ఇందు పింగళి వీరయ్యగారు ఆంజనేయ వేషమును దాల్చిరి. వీరి వేషంలోను నటనలోను కనుపించిన ప్రత్యేకవిషయ మేమిటంటె, సామాన్యంగా నటులందరు ఆంజనేయులకోసం యేర్పడ్డ బొమ్మ చౌకాళ్ళను పెద్దతోకను ధరించుచుండ వీరయ్యగారు యిట్లాంటి వనేచరరూప సాదృశ్య మభిలషించక కొంచెము యీాడు ముదిరిన బుద్ధిమంతుడివలె, రాయబారివలె, కొంచెమించుమించుగా మానవునివలె కోతిరేని నగుపర్చారు. ఆంజనేయుడు నిజంగా కోతే అయినయెడల నారదతుంబురాదులతో డీకొని గాంధర్వ గీతికా ప్రపంచన మొనర్చలేడు. నవ వ్యాకరణముల సాధించలేడు. రావణ సభాంగణంబున సద్ధర్మముల నుపన్యసించలేడు. ఈ వ్రితిష్ట కోతిరూపుతో సమన్వయ మొందదు. ఆంజనేయుని మానవ సాదృశ్య స్వరూప మొసంగి కార్యభారమును వహించిన రాజ కార్యవ్యవహర్తగ, చూపినందుకు, వీరయ్యగారిని మెచ్చుకొంటున్నాము. ఈ ఆటలో నుసర్ల గామచంద్రుడను పిల్లవాడు సీత వేషమును మిక్కిలి రసవంతముగ నభినయించెను. వడ్డిరామయ్యగారి లంఖిణి కొందరు చూపరులను సర్వదా దనియించుచుండును.

నటప్రకాశిక కోసము మొదటిపట్టులో ఆడిన చివర ఆట కృష్ణలీల. ఇందు నెల్లూరి నాగరాజరావుగారు కంసపాత్రను ధరించిరి. ఈ ఆట కృష్ణలీలయని పిలువబడినను నిజంగా కంస మోక్షమని చెప్పవచ్చును. ఇదియొక సీనికు నాటకము. కర్ణాటక దేశంలో కొన్ని సమాజాలు పెక్కు మంది పిల్లవాండ్రను చేర్చి విచిత్రమైన రంగపరికరములతో, పిస్తోలు పేలేటప్పటికి భ్రమదుజ్వల చక్రగర్భములో చక్కని బాలకృష్ణుడగుపడుట, స్టేజి మీదికు గుర్రపుబండీవచ్చుట, జైలుగోడలు విచ్చి కొనుట, యమున దాగిచ్చుట, కాళీయమర్దనము, బృందావన లతాంత వాసములలో గొల్లబొట్టెలగూడి 'అంగనామంగనా మంతరే మాధవో' యను ముచ్చటలాడు ముద్దు కృష్ణుడు, విశ్వరూప సందర్శనాలు, కంసుని సభావేదిక, మొదలైన ట్రాన్స్ఫరు సీనులు విచిత్రంగా చూపుతారు. వుడిపి పిల్లవాళ్ళు తీయని మందహాసముతో, వచ్చిరాని వయ్యారముతో, గోప బాలికా భూమికలతో తళతళలాడుచు, పకపకలాడుచు, ముచ్చటలీను మురిపెంపు రాసులై మెరయుచుందురు. ఇంతటి రంగచమత్కారము, బాలకనటవర్గము, వస్త్రాభరణ సామగ్రి, లేనివారు కృష్ణలీల నాడకూడదు. కృష్ణపరంగా అయితే నేను చెప్పిన మాటనిజము. కాని యీనాటకము కంసవిమోచనమని తలచినయెడల కంసుని స్వభావమును, మనోవృత్తిని గుర్తించి యందలి తత్వమును గ్రహించి ప్రకటింపగల నటశేఖరులు దీని నింకింత రమ్యముగ జేయగలరు. బందరు కంపెనీల పేదహంగులో చింపిరి రంగములో నాగరాజరావు గారు యీనాటకాన్ని కొంత అర్థయుక్తముగ చేసిరి.

కంసుని స్థాయీభావము భయము. భయసాధనచే నైహిక బంధములు తెగినవారు.

శా॥ కామోత్కంఠతగోపికల్ భయమునన్ గంసుండు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్ సంబంధులై వృష్ణులున్
ప్రేమన్మిత్రలు భక్తినేము నిదెచక్రింగంటి మెల్లనను
ద్దామధ్యానగరిష్ఠులైన హరిజేరన్ వచ్చుధాత్రీశ్వరా॥

కంసుడు నిజప్రాణసంరక్షణార్థము దేవకీసంతతిపై పగ బూనెను. భాగవతాది పురాణాలలో యితని దుశ్చేష్టలు, క్రూరోపాయములు దేవకీవివాహసందర్భాన ఆకాశవాణి పలుకులు విన్నతర్వాత మొదలిడినట్లగుపడును. హిందుస్థాని ఫిలిమ్‌కంపెనీవారికృష్ణజననం, కృష్ణలీల, కంసవధల భాషానాటకాలలో కంసుడు మొదటినుంచి దుండగీడుగ, త్రాగుబోతుగ, సాధుద్వేషిగ, పితృద్రోహిగ, బంధువిరోధిగ. నున్నట్లును అల్లరిపడుచుల వెంటగొని తండ్రిని బంధించి గద్దెనెక్కినట్లును చూపుచు కంసునొక క్రూరరక్కసిగ చిత్రించియున్నవి. ఈ వృత్తాంతము పురాణాలలో కానరాదు. నాగరాజరావు పురాణఫక్కినే అవలంబించి, దేవకీ కల్యాణాంతమునుండి భయావిష్టుడై తనమేలు చూచుకొను గృహస్థుడుగ కనుపించెను. హిరణ్యకశిపుని వేషమందువలెనే కంసభూమికలో కూడ చక్కని రాజలక్షణాలు, గృహస్థమర్యాదలు, మానవసహజమైన సద్గుణస్ఫురణ చూపించారు. చివరకు శిక్షలన్నీ వమ్ముగ చెల్లిపోయి కృష్ణుడు మధురానగరిలోని మల్లకూటమును ప్రవేశించగానే, వాటన్నా సమరాంగణంబున నొక మాయా

తమిస్రము నెపోలియనుధీరాగ్రేసరుని డెంద మాక్రమించినట్లు చావు నాటికి సీజరుచక్రవర్తి యొక్క యనిమేషబుద్ధి వైశద్య మహాంకారపటలీ పరివృతంబైనట్లు, కంసుని యుల్లమున చావు దరిజేరిన భయోత్పాత తరంగము లావిర్భవించి, భావనాశక్తి శిథిలమై, బుద్ధిమాంద్య మేర్పరచి, యల్లనమూర్ఛావస్థ దెచ్చి పెట్టుచుండెను. మాయాశిశువు మింటికెగయునపుడే చూపుల బరిభ్రమించెనో వానినే గ్రమ్మర బరవుచు నేయెడనుండి కృష్ణుడరుదెంచునో, పీకపిసుగునోయను భ్రాంతితో చేయునది తోచక వగ్లాడుచుండెడి పట్టులను మిక్కిలి విచిత్రముగ నెల్లూరినటకేసరి చూపియున్నారు. బీభత్సభయానకాఖ్యుల కితని మించిననటుడు కానరాడని విన్నవించు,

భవత్కృపాపోషిత విమర్శన సామర్థ్యమున కులుకులాడు,

నూరిశాస్త్రి.



శ్రీరామనాట్యలేఖలు.

V

ఆంజనేయ నటేశము.

రామచంద్రా!

నటనన్నా, అభినయమన్నా, యేవో లేని భావాలు తెచ్చిపెట్టుకుని కళ్లూ, చేతులూ, వళ్లూ, తిప్పుకుంటూ చూచే వాళ్ళకు వొకవిధమైన భ్రాంతికలిగించేపనికి యర్థమగుచున్నది మామూలు సంసారంలో తటస్థించే అవస్థలను మించి, అసామాన్యంగా వుండే పెద్దపోకడలను తెచ్చిపెట్టుకొని, వాటిని రక్తిగా చూపగలవాడే మంచి నటుడనిపించుకొంటున్నాడు. ఇట్లాంటి యలౌకికసందర్భాల్లో యెవరెక్కువ కొత్తతరహాలు చూపగలిగితే వాళ్ళనే మహానటులంటున్నారు. నిజమే! తనకు లేనిది, సామాన్యంగా కనపడంది, తెలివిబలంచేత తెచ్చిపెట్టుకొని కనపడడం, అట్లానటించడం, గొప్ప ప్రజ్ఞయే. కాదనను కాని, మొత్తంమీద యెంత తెలివిగలవాడైనను తనస్వభావానికి, వుద్దేశ్యాలకు, మామూలునడతలకు సరిపోయే పాత్రలనే మిక్కిలి వొప్పిదంగా అభినయించేటట్టు కనిపిస్తుంది. మా తెలుగు నాటక సమాజాలు చాలావాటిల్లో

వారి తెలివిగలవాడు పదిమంది కూళలను వెంటవేసుకుని మేళంకట్టి, అన్ని పెద్దవేషాలు తానే వేస్తూ, తన ప్రకృతికి భిన్నమైనపట్లలో రక్తికట్టించలేక, భంగపడుతూ వుంటాడు. ఇప్పుడిప్పుడు బయలుదేరిన వ్యాపారనాట్య సమాజాలలో పెక్కుమంది నటులుండి యుచితపాత్రధారణ కవకాశముంటున్నది. కాని అక్కడకూడా యేసంగీతమో, రూపసౌందర్యమో, పెద్దనటుడి ముఖ్యలక్షణమని తలచి యీ సంపత్తు వున్నవారికే ప్రధానపాత్ర లిచ్చుచున్నారు. ప్రతివాడి నైజంలో, నిత్యానుభవంలో, కొద్దోగొప్పో కామక్రోధాలు చేరుచుంటవి. కనుక యేదోవిధంగా శృంగార వీర రసాలను కొంచ మనుభవసిద్ధంగా చూపగలరు. శోకరసంకూడా జీవుల నిత్యానుభవమైన దుఃఖంవల్ల యేర్పడుతూ, సామాన్యంగా స్త్రీవేషధారులందరు శృంగారాభినయము తరువాత చులకనగా, రక్తిగా, చూచువారి కడుపులు తెగిపోవునట్లు ప్రకటించ గలిగియున్నది. కాని భక్తిరసం సామాన్య నిత్యానుభవం లోనిదికాదు. దీనిని లౌక్యులు తెచ్చిపెట్టుకొనుటకూడ కష్టము. దాని అనుభవము కలవాళ్ళే దాని నభినయింప యోగ్యులు. అట్టి అనుభవసిద్ధమైన భక్తిరసాభినయములో ఆంజనేయ నటేశము తన నిత్యప్రవృత్తిని వెల్లడించుకొంటూ యొరుల కవలీలగ నందరాని తెరవుల విప్పొందుచున్నాడు.

నటేశము చిన్ననాటనుంచి సహజంగా రామభక్తిగల వుపాసకుడు. 1911 లో పచ్చయప్ప పాఠశాలలో చదువుతూ, తొలిసారి ఆంజనేయ వేషము దాల్చినప్పుడే యీ దా పాత్రను వేషధారినై నటించడం లేదనిన్నీ, నిజభక్తి పార

వశ్యమును వెల్లడించుకొంటున్నాడని స్పష్టమైనదట. తరువాత 13 లో మైసూరు పండితులు, అరసులు, యెదుట నాడినప్పుడు ప్రత్యక్షంగా ఒక పెద్దకోతి, చుట్టూ గోడలు తలుపులు బిగించివున్న నాట్యరంగంలో ఆవిర్భవించి, 'ముఖ్య ప్రాణదేవరు' సాక్షాత్కరించెనను విశ్వాసమెల్లరకు గలిగించి యదృశ్యమైనదని వినికిడి. ఈవింత చూచియున్న మంత్ర సిద్ధుడు ఒకడు నటేశంగారి యోగ్యతను గమనించి యాంజనేయ మంత్రముపదేశించెను. దానిని యథావిధిగా జపించుకొంటూ, చక్కని భక్తిశ్రద్ధలతో నియమాలతో నడుచుకొంటూ, నటేశము కలియుగాంజనేయులను సార్థకబిరుదమును వహించి, దానపరుడై, అర్ద్రచిత్తుడై, నీకృపామహిమచే, సామాన్యంగా ఆశ్రయించినవాళ్ళని గుల్లచేసి దివాలా తీయించే నాట్యకళలోనే, దినదినాభివృద్ధి పొందుతూ సుఖించుచున్నాడు. తిరుపతి వెంకటేశ కవిశేఖరులీతని యాంజనేయాభినయముజూచి యిది నాటకవేషము కాదనియు, సీతమ్మగారి వరప్రసాదాన చిరంజీవుడై నిలచియుండి, వాయుతనయుడు, యీనాటి రైలుకూతలకు ఫ్యాక్టరీపొగలకు, కలిబుద్ధులకు బెదరకుండా, ముల్లోకములు తిరుగుచుండునట్లు నటేశకంపెనీవారి యాటవల్ల రూఢియైనదనియు, పద్యరూపంగా ప్రశంసించి యున్నారు.

నటేశము అనుభవభక్తుడు. అందులో ఆంజనేయోపాసి. ఈవేషము వేయుటలో ఇతడు యథార్థంగా తాను రామకార్యముల సాధింప నియుక్తుడైన దొల్లిటి కోతిరేడుగ దలచుకొనునే కాని, రామునిగుణవిభూతులకు మెచ్చి మొదటి

చూపులో నేభక్తి ప్రేమ విశ్వాసప్రవృత్తులుపులకరించి పెల్లుబ్బ దాసుడై, నిష్కారణంబుగ, నిరీహతగ, నవచిత్తముగ శ్రీరామ పాదారవింద సంసేవన కర్పించిన సాధుత్వమును, తన్మయత్వమును కనపరచునే కాని, అతుపచ్చ బొమ్మచొక్కాయిలో పిప్పిగంతులు, వెకిలిచేష్టలు, కోతివేషాలు, చూపసేర్చిన నాటకనటునివలె యగుపడడు. ఇతడు లంకాదహనంలో సాధక హనుమంతుడి ప్రవృత్తిని, గరుడ గర్వభంగంలో సిద్ధభక్తుల యోగిలక్షణాలను, సందర్భోచితమైన యీ మర్భేదాలతో ప్రకటించగా చూచియున్నాను. లంకాదహనంలో ఆంజనేయులు సుగ్రీవునికి పట్టము కట్టించడము, వాలిని చంపించడము, తరువాత సీతకోసము వెతకడము, లంకాధీశునకు తన రాక నెరింగించుటకు లంకలో కొంత యల్లరి చేయడము, తరువాత అమ్మవారిని దర్శించడం, రావణరాజ సభలో రాయబారము, లంకాదహనము మొదలైన లౌకిక వ్యవహారముల నన్నిటిలో-అప్పుడప్పుడే మొలకెత్తి అతితీవ్రముగ సంక్రమించి ప్రాకుచుండిన రామసేవాపరత్వము, పుత్సాహము, భజనకీర్తనాది రాజసోపాసన వైఖరులు దేలుచుండును. అప్పుడప్పుడు భక్తిపరవశుడై యొడలెరుంగని యావేశముతో నగుపడియు, లంకాదహనములోని యాంజనేయ భక్తిస్వభావము లౌకికరాజ సక్రియంబు లనుసరించి యుండును. దీనిలోకూడ నటేశము చాల నిగ్రహము, ఔచితి, పారవశ్యము కనుపరచుచు, చేతలవలనకన్న పాటలవలనకన్న, మూక సూచనలచే నెక్కువగ తన రామసేవాపరాయణత్వమును, రామకార్య ధురంధరత్వమును చూపించు

కొనెను. సామాన్య నటులు మట్లమీద సంగీత ప్రసంగాన్ని చలాయిస్తూ, ఆంజనేయ పాత్రనంతను ఒక విధమైన నాట్య సంగీత ప్రదర్శనావకాశముగ నెంచి, యప్పుడప్పుడు కోతిచేష్టల నతిశయించుచూ, అల్లరితో, పాటలతో, తను వేషవిధి నెరవేర్చుచుందురు. నటేశ మింతకన్న నెక్కువ భక్తలక్షణము లగుపరచెను. అశోక వనములో రాక్షసస్త్రీ పరివృతయై, 'జానకీ విషవల్లీభిః పరీతేవ మహౌషధిః' వలె, చింతాకుల నడుమ మిణుకులాడు ఖద్యోతమువలె, తొలుదొల్త కనుగట్టి నప్పుడు ఆంజనేయుని యుల్లమున మొలకెత్తు తలపుగుత్తులను నటేశము చమత్కారంగా చూపించాడు. దక్షిణాది అడవులు తిరిగితిరిగి యెచ్చటను సీతను పొడగాంచనేరక, నిర్విణ్ణులై, యలసి సొలసి, ప్రాయోపవేశ మొనర్చి, కంఠగతప్రాణులై, యావల సంపాతిపలుకు లాలించి, తెప్పరిల్లి, రామనామోచ్చారణ శక్తిచే నుదధి లంఘించి, లంఖిణి మొదలగు రక్కసి బంటుల గెలచి, యక్షమాయల దరించి తుదకు సీతను గనుగొన్న సంతసము, యిదియు రక్కసి సీతలేమోనను భ్రాంతియు, విరోధిరాజ్యమున నొంటరిగానున్న సీతకు తన యుదంత మెరింగించి ప్రత్యయగౌరవ మొందుటయు, మున్నగు భావములు అప్పట్టున నాంజనేయుని బాధించుచుండును. వీని నన్నిటిని నటేశము చక్కగా చూపినాడు.

గరుడగర్వ భంగములో ఆంజనేయుడు త్రేతాంతమున రామావతారము ముగిసినది మొదలు ప్రాణాపానముల గట్టి పెట్టి యోగారూఢుడై యున్న తెరవును చూపించును. ఈ నాటకంలో సత్యభామ తనంతటి భక్తిప్రేమ లింకొకరికి

లేవనియు, బలరాముడు తనంత బలశాలి లేడనియు, గరుత్మం తుడు తనంతటి వారి నేవాహకుడు లేడనియు గర్వపడుచుండిరి. ఇది నారదునకు విచిత్రంగా తోచింది. కృష్ణుడుకూడ వీరి గర్వాల కచ్చెరువొందు చుండెను. శ్రీకృష్ణ నారదులు ఆలోచించి గరుత్మంతుని వలన బలరాముని బలగర్వమణచి ఆంజనేయునివలన వీరిరువురికి వినయసౌశీల్యముల యమేయ ప్రభావమును నిదర్శింప దలచిరి. ఇప్పట్టున సర్వసంగ పరి త్యాగియై, సంకల్పశూన్యుడై, నిరహంకారుడై, యోగస మాధిలో నిలిచియున్న ఆంజనేయుని రావింపవలసి వచ్చెను. నారదుడు వెళ్ళి యెన్నివిధముల స్తవించినా కదలడు. విష్ణుస్మ రణచేసినా యులికిపడడు. చివరకది యుపాయముకాదని రామమంత్రమును బిగ్గరగా జపింపమొదలిడెను. ఆంజనేయుడు యోగారూఢుడై యుండియు, రామనామోచ్చరణ వీచికలు వీనుల సోకగానె, దానిలో నిస్సంకల్పముగ జేరి, నామమందు కొని, యింకనూ మైమరచియే, అదివరకు అంతర్భావమున ధ్యానవీధిలో నిరంతరావర్తమొనర్చుచుండిన రామమంత్రము నకు వాక్ప్రకాశ మొసంగి, నారద భజనలో లయమొంది, పాల్గొనును. నిస్తబ్ద సమాధిలోనుండి నేమియు వినక స్థిర చిత్తుడై స్తంభించిన ఆంజనేయుడు క్రమముగ, నిస్సంకల్పముగ దాని నుచ్ఛరించుటయు, దురిత సంభరితమగు కలికాల మహా సన్నమగుచున్న ద్వాపరాంతమున గూడ రామస్మరణ మున్న దాయని యచ్చెరువందుటయు, నయ్యది వీనుల దాకునందున పరమానంద పరవశు డగుటయు, నీ ప్రవృత్తులన్నియు, మానసకోశమందుదయించిన వ్యభిచారీ భావ క్రమంబున

గాక, బుద్ధివ్యాపారమే నశించిన యాత్మ ప్రవృత్తివలన, జగ
న్మయమైన బ్రహ్మానంద సంపర్కమున, నేర్పడినట్లునూ, నటే
శము చక్కగా యోగరహస్య మెఱింగిన నేర్పుతో నభినయించి
చూపెను. లంకా దహనములోకన్న గర్వభంగములో సీతని
తత్వ పరిజ్ఞానము, అభినయ సామర్థ్యము యెక్కువగా కన
బడ్డది. తరువాత గరుత్మంతునితో గినుకులాడు సందర్భమున
కూడ లంకాదహనములో లంకిణిని యులికించు దానికెంతయో
భిన్నముగ జూపించెను. నిజంగా కలియుగాంజనేయుడను
బిరుదీతనికే చెప్ప నొప్పియున్నది.

ప్రహ్లాద నాటకంలో నటేశము హిరణ్యకశిపు వేషాన్ని
వేశాడు. రాక్షస ప్రభువుగా వూహించి అభినయించినను,
మంచి రాజదర్జా, నిగ్రహము చూపించి పూర్వపుకత్తులో
మేటి నటుడనిపించుకొన్నాడు. ఇందులో నాగుమణి అనే
నటీతిలకము ప్రహ్లాద వేషమును రసవంతంగా ఆడెను. ఈవిడ
సీత వేషంలోకూడ బాగున్నది. సాధుత్వము, సౌశీల్యము,
భక్తి, నెమ్మది చూపవలసిన వేషాలకీమెరూపము, నడతలు,
చూపులు, యొద్దికలు మిక్కిలి యొప్పిదమగుచున్నవి.

నటేశం కంపెనీవారు దశావతారమనే నాటకాన్ని
ప్రదర్శించారు. దీనికి కథాసంధి యేమీయుండదు. ఒక్కొక్క
అవతారము ఆవిర్భవించుటకు పూర్వము జరిగిన సందర్భములు
చూపబడి విష్ణుమూర్తి ఋషులకు దేవతలకు సాక్షాత్కరించి,
యవతరించి భూభార మడంచెదనని చెప్పి తరువాతనే తదవ
తారపు నిమిత్తకారణంబైన కథాంశము చూపబడును.

• వేదానుద్ధరతే జగన్నివహతే భూగోలముద్బిభ్రతే

దైత్యాన్ దారయతే, బలింఛలయతే, క్షత్రక్షయంకుర్వతే। పౌల
స్త్యంజయతే, హాలంకలయతే, కారుణ్యమాతన్వతే। మ్లేచ్ఛాన్
మూర్ఛయతే దశాకృతికృతే కృష్ణాయ తుభ్యంనమః।'
అనువరుసలో మత్స్యాది కృష్ణపర్యంతముకల దశావతారము
లను సందర్భోచితముగ జూపించిరి. ఇందలి పద్యములు
చాలవరకు పోతన భాగవతమునుండి సేకరింపబడినవి. కీర్తనలు
కృతులు, పాటలు, సామాన్యంగా తెలుగు లోకాన వాడుకలో
నుండు గీతికాజాలమునుండి సంగ్రహింపబడినవి. ఇందుచేత
నాటకము మొదటినుండి తుదివరకు మిక్కిలి మనోహరమైన
పద్యగీతములతో నిరుపమలావణ్య మేపారియుండెను. వచ
నము మాత్రము కవికల్పితము. కాని యివి బహుతక్కువ.
మొత్తముమీద నిది పోతరాజును నాట్యరంగ మెక్కించెనని
చెప్పవచ్చును. ఆంధ్రుల జాతీయగీతముల పాడుచు సుప్ర
సిద్ధమహాకావ్యములలోని పద్యరత్నముల జిలికించుచు ప్రాచీన
పౌరాణిక కథలకు సంబంధించిన తెలుగునాటకములు కూర్ప
బడవలెననియు, అందుచే మన కావ్యములకును, పాటలకును
నవ్యజీవన ప్రచార మొసంగి కుప్పతిప్పలుగ ఖండకావ్యాలు
బయలుదేరెడి యీకాలములో బుట్టిన బుక్కుల చదువజాలని
యల్పబుద్ధులకు ప్రాచీనాంధ్ర మహాకవుల కావ్యగీతికలను
నాట్యవినోదమూలమున నందించవచ్చుననియు, నమ్మిన
వారిలో నేనొకడను. ఇట్టి ప్రయత్నము నటేశకంపెనీవారి
దశావతారమున కొంతవరకు సిద్ధించినది. ఇందు నటేశుడు
హిరణ్యకశిప వేషమును, ఆంజనేయ వేషమును, బలిభూమిని
ను, మరికొన్నిటిని దాల్చి యభినయించెను. బలి వేష

ములో మిగుల ప్రశంసనీయముగ నాడెను. మోహినీరూప
ములో నాగుమణి యతులిత చాకచక్య మగుబరచెను.
తెలుగుకవులందరిలో పోతరాజు చంచల ప్రవృత్తుల జిత్రిం
చుటయందసమానుడు. అందు మీదుమిక్కిలి అమృత
మథన సందర్భమునందు దేవదానవులు కవ్వముకొండ నెత్తెడివిధ
మును, మోహిని నడకలను యసదృశ వైచిత్ర్యమున వర్ణించి
యున్నాడు.

సీ॥ పాలిండ్లపై నున్న పయ్యెద జారించు
జారించి మెల్లన చక్కనొత్తు
దళ్కుదళ్కను గండ ఫలకంబు లొలయించు
నొలయించి కొంగోర నుజ్జగించుఁ
గడు మెఱుంగులు గారు కడకన్నులల్లార్చు
నల్లార్చి తెప్పల నందగొలుపు
సవరనిదరహాస చంద్రిక జికిలించుఁ
జికిలించి కెమ్మోవిఁ జిక్కుపరచు
తే॥ దళితధమ్మిల్ల కుసుమ గంధమ్ము నెరపు,
గంకణాది ఝణంకృతుల్ గడలుకొలుపు
నొడలికాంతులు పట్టులే కులుకఁ బారు.
సన్నవలి పంపుబయ్యెద సౌకలింప॥

నటేశ సమాజపు నటీతిలక మీపద్యార్థమును
ప్రత్యక్షరార్థశోభితంబుగ నభినయించి మెరిపించినది. మరల
యీమె పరశురాముడుగను, ప్రహ్లాదుడుగను, సీతగను ప్రవే
శించి మిక్కిలి సామర్థ్యముతో నిర్వహించెను. జమదగ్ని


వేషధారికూడ ప్రశంసనీయుడే. నటేశకంపెనీలో నటులందరు కడుంగడు నిగ్రహముతో ఆడనేర్చినవారలే.

కొంచెము నిగ్రహవిహీనమై నటన వినోద రత్నాకర పి. రంగనాయకులు నాయుడుగారి హాస్యాభినయమం దగు పడును. ఈయన వొక విధమైన యిమిటేషను ఆచారి. బౌద్ధావతారాన్ని స్ఫురింపజేయు ముఖకవళికతో, కండుంగడు విప్పారిన కాయపుష్టి కలవాడు. భరతశాస్త్రపు నడకలు, సంగీతము, తాళప్రశంస రాగపరిచయము, అభినయము, బయస్కోపు వైఖరులలో ముఖాంగ ముద్రలందు నవరసములను, సర్వభావములను ప్రకటించు నేర్పు, హాస్య నటనయే కాక, వీర గంభీర భయానకాది స్వరూపముల జూపు తెలివి, మున్నగు ప్రజ్ఞ లెన్నిటినో సంపాదించి హాస్యవైఖరిలో వీని నన్నిటిని చూపగల ప్రౌఢ. నిగ్రహము లేదని కొందరాక్షేపించెదరు. కాని 'ఏకోహిదోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః' అన్నట్లు యీలోపమును సైచి బందరులోని రసజ్ఞశేఖరులు, యిన్ని ప్రజ్ఞలు గల హాస్యనటకుని చూడలేదని మెచ్చుచు గొల్పి వీరన్నగారి కొప్పిదమైయున్న 'వినోద రత్నాకర' బిరుదమాతనికిస్వర్ణపతకసమేతంగాసమర్పించినారు.

ఇట్లు సమర్పించుకొను నాట్య వృత్తాంత విశేఖరి

పురాణం సూరిశాస్త్రి,





శ్రీ రామ నాట్యలేఖలు.

VI

కన్యాశుల్కము.

లీలావినోదా! రామచంద్రా!

అప్పారావుగారు యెట్లాంటి నాటక రత్నాన్ని కల్పించాడని మనవిచేయను! చూడడానికి పెద్ద నవలవలె వుంటుంది కాని, ఆడవచ్చేసరికి కన్యాశుల్కంలో కనుపించే పోకడలు, స్వభావాలు, ప్రత్యేక వికాసాలు, తళుకు సొబగులు, మరెక్కడా కనపడవు. పేరునుపట్టి విచారిస్తే కథంతా లుబ్ధావధానుల వ్యవహారం, అగ్నిహోత్రావధానుల కన్యావిక్రయ వ్యాపారం మటుకే వుండవలసి వుంటుంది. ఇందులో గిరీశం చేసే పని యేమీకనుపించదు. మధురవాణి, రామప్పవంతులు, కరకటశాస్త్రి పన్నిదానికి, తెలిసియూ, తెలియకనూ, తోడ్పడుటకు అవసరమయి యుండవచ్చును. కాని అక్కడకూడ పిల్లను కొనుక్కొనే ముసిలిలో భీతి కలుగవలసిన శాస్తి, దుష్పరిణామము, చూపించడానికే వీరుచేసిన కథాభాగము జతయైనది. గిరీశం వృత్తాంతమంతా కన్యాశుల్కగాథకు సంబంధించిలేదు. కాని అప్పారావు యీయొక ఆటలో అనేక రకాల సాంఘిక దుర్నీతులను చూపించ నెంచాడు. ఒకచెంప గిరీశం కొంచె

మింగ్లీషునేర్చి, దొరల తరహాలు పట్టించుకొని, చదువెక్కువ
అంటక పోయినా, డబ్బు దుగ్గాణీ, పేరు పెంపు, వుద్యోగము
సద్యోగము యేమిలేకపోయినా, పెద్దచదువరివలె ధనికునివలె
బింకాలు నడుకుతూ, పోజులుపట్టే, నవీనవిద్యతోసంబేరుల
దుర్లక్షణాలను కనుపరుస్తాడు. వీనిమాటలలో దేశాభిమానం
నేషనల్ రిఫారమ్ మొదలయినపెద్దపోజులు కనిపిస్తూ బుద్ధులు
మాత్రం నీతివిహీనంగా వుంటవి. బతుకు నేర్చినవాడు
గడుగ్గాయి. సమయముగుర్తించి నడువనేర్చిన లోకసంచారి.
కృతిపాండిత్యానికి, వచ్చిననాల్గుముక్కలను పెళపెళడబాయిం
చడానికి లోటులేదు. ఆడ్రెస్సు, ఆ నడక, ఆ చుట్టపీల్పుడు,
ఆ యెకసక్కెపు,ఆపలుకులు మనదేశంలో మరేవేషానికి యిప్పి
యుండలేవు. కాని గిరీశం అడ్డంకుల దప్పించుకునే యుక్తికల
వాడైనా బందబారిన దుశ్చింతకలవాడు. కొన్నిసందర్భాల్లో
విచికిత్సయు, బెదురుపాటు,తనతెలివికి తానే సంతోషించుకొను
లేతబుద్ధి కలవాడు. ఈగడుగ్గాయి కెదురుగా వెంకటేశాన్ని
అమర్చాడు- మాముత్యాల సరములుగూర్చే మేటికోవిల.
చదువుకు పట్నాలు జేరి పల్లెటిపొలాలలో గేదెలుకాచే బుద్ధి
మాంద్యమింకా వదలక, బాగోగు లేమి తెలియక, పోజులుపట్టే
పెద్దవాళ్లసాంగత్య మభిలషించుచూ,మంచికన్న చెడ్డను లీలగా
నలవరచుకొను మూఢవిద్యార్థులలో వెంకటేశంవొకడు. ఇప్ప
టికాడీ పరిభాషలోపల్లెటిగబ్బిలాయి. గబ్బిలాయికూడ కాదు.
కోటులేకుండా, ధోవతిలోపల మడచిన షర్టుమీద వంకరగా
ఫరంగీ కంటాభరణపీలికనుధరించు వాడుకాదు. కాని వట్టి
యువివేకి, విశ్వాసి. తెలివిలేమిని సర్వదా సర్వత్రగనపరచు

జడసత్వము. గిరీశ మెంతపోకిరీజాణయో వెంకటేశ మంతటి ముగ్ధచేతన్యుడు. బుచ్చమ్మకూడా వట్టిముగ్ధయే. వీళ్లిద్దరు అంతనిర్ధూమ ధాముడు గడుసుబొంద అగ్నిహోత్రావధానుల కడుపున పుట్టిందే మహావిచిత్రము.

తెలివి తేటలలో వెంకటేశాన్ని వెనుకపీటికగా చూపినట్లే, పోకిరితనంలో మరియొక రకపు పాత్రాన్ని గిరీశానికి భిన్నంగా నిలువపెట్టాడు. రామప్పపంతులు నియోగి; కాదా? వ్యాపారి. గిరీశం వైదికపువాళ్లల్లో తప్పబుట్టినవాడు. రామప్పపంతులు పైరివేటు వృత్తిలో సంపాదించుకొంటూ, తనలౌకిక ప్రభావానికి, తనపంతులు వేషానికి, తనసంపాదనకు వొకచంప నెరవారుచున్న మీసంపుటందమునకు, తనవలపు షోకులకు, పొంగిపడుతూ తనయంతటి రసికుడు, వ్యవహర్త, రూపసి, లేడనుభావముతో సంచరించువాడు. నాల్గింగ్లీషు ముక్కలు లేకపోయిననుగాని ఆగిరీశం విధవని తలయెత్తనిచ్చేవాణ్ణా, అని మధురవాణిదగ్గర ప్రతాపాలు తెగనరికిన కోతగాడు. బుద్ధిలోనేకాదు. యొత్తుల పోటీయందునే కాదు. బలపరాక్రమాల్లోకూడ ధైర్యసాహసాల్లోకూడ నసహాయశూరుడనని పొక్కపొరలెడి చవిటిబుద్ధి. గిరీశం కనిపిస్తే పిలకెక్కేస్తాననే మేటిబంటు. అతడు యేమరుపాటున ప్రవేశించగానే-యీమాటలు వాడిచవినపడలేదు గదా, అని తత్తరపడుచు మంచముక్రింద శరణుజొచ్చెను. రామప్పపంతులు తన రూపసంపద్బల ప్రభావముల విశ్వసించి, వెలయాలిచేతలను తీరుగా గుర్తింపనేరక, డబ్బు తగలేసుకుంటూ, తావలచినది తనన్నుగూడ వలచునను భ్రాంతిలో దేలువాడు. ఒక్క

చిటికలో కరకటశాస్త్రి రామప్ప పంతులెదుటనే మధురవాణికి కన్నుగీటి, పంచకసటుని యీడుతెగిన కోమలాంగిగ జెప్పి, కంటిలో మన్నుపోసి, లుబ్ధావధానులిచ్చిన కన్యాశుల్కంలో చిల్లిగవ్వైనా పంతులకందకుండా తప్పించుకొని, యింతపెద్ద పైరేటుకుంతులుకూ దబాయించి దుంకీయిచ్చి దొబ్బేశాడు. (విశాఖపురి ప్రాంత పరిభాష వాడినందుకు చదువరులు మన్నించెదరుగాక.)

తుదకు సౌజన్యారావుగారు యోగ్యవిధంగా గిరీశంయొక్క దేశాభిమాన సంఘసంస్కరణ మిథ్యాడంబరములకు సౌశీల్య విరాజితంబగు వెన్నుకట్టిగ వర్తించుచున్నాడు. మధురవాణి కూడ గిరీశముయొక్క దుశ్శీల దుర్విదగ్ధ మానస మాంద్యమునకు, జీవితానుభవములలో మంచిచెడ్డలు తెలిసికొని బుద్ధి తెచ్చుకునే సుస్వభావాన్ని చూపుతున్నది. బుచ్చమ్మను లేవదీయు ప్రయత్నము భంగమైనాక "డామిట్ కథ అడ్డంగా తిరిగింది" అని చివాలున సౌజన్యారావు చెంతనుండి మరలిపోవుటే కాని బుద్ధిని గ్రహింపజాలరయ్యెను రామప్పపంతులు, వెంకటేశము, సౌజన్యారావు, మధురవాణి యీ నలుగురు గిరీశము స్వభావాన్ని అట్టిటెరవులలో భేదంగా సంచరించే వివిధ ప్రవృత్తులను చూపడానికి కల్పించబడ్డ కూడలి.

అగ్నిహోత్రావధానులు వ్యాఖ్యాలకోరు. రేయింబగళ్ళు ప్రక్కయింటివాని పెత్తనస్వీకరించ నుంకించుచుండును. కడులోభి. ఆచారపరాయణుడు. వీరేశలింగం పంతులుగారి రాజశేఖర చరిత్రలో భోజనపు సమయానికి యవతరించిన సోమయాజుల వంటివాడు. దర్భాసనపు కట్టులో, దేవతా

ర్చిన మాటతో, మూడు కోర్టులూ తిరిగివచ్చే లౌకిక వైదిక
మర్యాదా సమన్వేత, శుద్ధలోభి. కూతుల నమ్ముకొని సొమ్ము
చేసెడి పంద. గిరీశానికి అవునెయ్యి, గేదెపెరుగులతో కలప
కోజాలన్నీ విందు చేయడానికి వొప్పుకోక పోయేవాడే కాని
గిరీశం మోహనాస్త్రమంటే యేమిటో తెలిసినవాడు. పాలి
టిక్సులో మెరిగిన చెయ్యి. 'నీవు అన్నమాట మహా బాగుంది'
అనే సమ్మోహనవాగ్బాణ ప్రయోగసామర్థ్య మెరిగివర్తించెను.
గిరీశము. అగ్నిహోత్రావధానులు తన వ్యాజ్యాలలో
గిరీశము తోడ్పాటు నాశించియుండెను. కొడుకు చదువుకు
ఖండలలో గుర్రాలు తోలేవాడైనా, కోర్టువ్యవహారాలలో
మాత్రము వెనుక తీయడు. అక్కడకూడా వీలైతే చవుకగా
మంచి ప్లీడరును కొట్టెయ్యాలని ఆశపడతాడు. పల్లెటివైదిక
లలో అగ్నిహోత్రావధానులది వొకవిధమైన ప్రకృతి.
లుబ్ధావధానుల దింకొకటి. నలతమనిషి. డబ్బుకు గింజలాడే
స్వభావం. వొంతవరకూ చేతిపైసా వదలకుండా మంచి లాభం
వెతుకుచూ కొద్దికర్చులో బంగరు మేల్బంతిని కట్టికొనచూచు
వాడు. వీరిద్దరు దొవరిదారిలోవారు చాదస్తులే. పల్లెటి
బ్రాహ్మణుల తృతీయ ప్రకృతి కరకట శాస్త్రియందు మూర్తీ
భవించియున్నది. ఇతను తగని గడుగ్గాయి. మంచిలౌక్యుడు.
యుక్తాయుక్తము మంచిచెడ్డలు లాభనష్టాలు తెలిసినవాడు.
శిష్యులుండుటచేత చదువుకొన్నవాడని యూహింపవచ్చును.
ప్రియుడు కావ్యనాటకవిలాసపరిజ్ఞాత. ఇవివుంటూ సమ
యానుకూలమగు కార్యసాధనగలయుజూచినవాడు.
బహుశా చీట్లాడగలడు. వేశ్యాప్రసంగంలో ఆరితేరిన తెరువరి.

ఈమూడు స్వభావాలు వెంకటేశంతో సహా పల్లెటిజీవులవయః ప్రకృతిభేదములను చూపుతున్నవి.

ఇక ఆడవేషాలలో మధురవాణి పణ్యవనితావిచిత్రవైఖరులకరచిన మేటిసాని. కాని యీమెలోకూడ కొంతమంచితనము, స్వజాతి విరుద్ధమైనవిశ్వాసము, చివరకైనా పడుపుబ్రతుకుల కేలతనము గుర్తించి బుద్ధి మరలించుకొను ఆత్మశక్తియు గోచరించును. బుచ్చమ్మ ముగ్ధలలో ముగ్ధ. గిరీశంగారు గొప్పవాడనుకుంది. ఆయన చెప్పిన మాటలు నిజమనుకొన్నది. పునర్వివాహము దోషముకాదని నమ్మినది. అందుకులోబడ్డది. మీనాక్షి చాలవితంతువే. కాని మధురవాణివలె వేశ్యాంగన కాదు. బుచ్చమ్మవలె సద్గతి విచారించునదియూ కాదు. తన యింటనేయుండి రహస్యముగా పడుచుపొగరును దెల్పించుకొనజాలు దుశ్శీల. ఈ మూడు రకాల స్త్రీ స్వభావాలను యీ నాటకంలో కూర్చినాడు.

పట్నాల్లోను, పల్లెలలోను వుండే విపరీత స్త్రీ పురుష స్వభావాలను, రెండు మూడు కథా వ్యూహములను వొక్కయెదురున కేర్చి దేనికది చక్కగా విప్పారి, నిజ ప్రవృత్తి నగుపరచి, రసపుష్టితో రాజిల్లునట్టుగ, నతికించగల శక్తి అప్పారావుకే చెల్లినది. మరియొకరైతే కథాంతానికి యేదో భక్తి జ్ఞాన వైరాగ్య మేర్పరచి, నీతిబోధకు గడంగి యుందురు. గిరీశంచేత డామిట్ అనిపించుటలోనే యప్పారాయని యసాధారణ ప్రతిభా సామ్రాజ్య మగుపడుచున్నది. తివాచులలో రేఖా సంస్ఫూర్తిగల చిత్రవిన్యాసములకన్న యంచులోనుండి సగము ముప్పాతిక రూపములతో నగుపడుచు మరల నటులనే

యావలీశునియందు నిర్వహించు పూలపాత్రములు కెక్కువ
యందగించినట్లుగా, కన్యాశుల్కంలో చూపబడ్డ గిరీశచరిత్ర
అవివరకు లెక్కకు మించి జరిగిన సాహసాలలో యిది యొకటి
యనియు, దీని భంగపాటుతో చిత్తవైకల్యమొందక, రణ
వీరుని వగిది మరియొక పోరుతో తొల్లి చేజారిన విజయ ఫల
మును పొందెదనను అహంకారమును సూచించుటయే
మిక్కిలి నేర్పుగా తోచుచున్నది. సుగుణములు, దుర్గుణ
ములు, సత్ప్రయత్నములు, దురాచారములు, అనంత పారం
పర్యములో వచ్చుచుండును. కాని చప్పన మొలకెత్తి చివా
లున వాడిపోవు, పుర్రెకు పుట్టినబుద్ధి పుడకలతోగాని యంత
రించదు.

తెనాలి రామవిలాస సభవారు బందరులో యీ నాట
కాన్ని ముచ్చటమీర నాడి చూపారు. ప్రదర్శనంలో కన్యా
శుల్కపు యసామాన్య ప్రదర్శనౌచిత్యము బయట పడినది.
ఇందులో నామద్దింపుమీద గామప్పపంతులై అభినయించిన
తంగిరాల ఆంజనేయులుగారికి ఫస్టుమార్కులు చేరుచున్నవి. తరు
వాత స్థాణం నరసింహారావుగారి మధురవాణిన్ని, కరకట
శాస్త్రుల్లయిన పులిపాక వెంకటేశ్వర్లుగారున్నూ మన్నింపదగిరి.
బుచ్చమ్మ, మీనాక్షి వేసిన జక్కుల కఠారివాడు, అగ్ని
హోత్రావధానులు వెంకటేశము కూడ మొదటి తరగతిలో
ప్యాసు అయినవారే. డాక్టరు గోవిందరాజుల సుబ్బారావు
గారి నటన విషయమై చెప్పవలసిన ముచ్చట లేదు. గిరీశవు
వ్యవహారా లన్నిటిని మిక్కిలి చక్కగా నిర్వర్తించారు. కాని
వేషంలో బిడ్డల తండ్రివలె గృహస్థోద్యోగివలె కనుపించెను.

గాని గిరీశము యొక్క యిర్రెస్పాన్సిబిలిటీ పలుగాకితనము, షోకు డంబములు చూపించే యిరువదిరెండు, యిరువదిమూడేండ్ల ప్రాయాన్ని సుబ్బారావుగారు చూపలేకపోయిరి. అనగా వేష సౌష్టవము, పాత్రోచిత్యము కొరవడినవి. అభినయానికి లోటు లేదు.


సుబ్బారావుగారి వొద్దికలు కొన్ని శారదలో కన్నుల గట్టినవి. మొదటిరాకడ - బెత్తం ఆడించుకొంటూ, చుట్టపొగ దులుపుకుంటూ, 'యిక యీవూరులో వుంటే ఆబోరు దక్కేట్టు లేదు' అని ఆలోచిస్తూ, చేరవచ్చిన యూనికి అప్పుడే ఓడదిగి వచ్చిన హాఫ్ యింగ్లీషు మైర్ వెళ్ళబోస్తూ వుండింది. తరువాత 'యే మోయ్ మైడియర్ షేక్స్పియర్ మొహాం వేళ్లాడేసావ్' అని పితృవాత్సల్య సూచకమగు నౌదార్యముతో వెంకటేశమును పలుకరించు పట్టుకూడ విచిత్ర స్వభావిక రామణీయకము మొదవియుండెను. ఆ వెనుక నెంటరిగా బుచ్చమ్మను తలచి 'నీదు మోము వైటుటూ మూను లైటూ వైటు టూ టాటాటా' అని మున్నగు మోహావేశ ప్రకోపితా శుకవితా వ్యాపారమందు వలపుల వారిబోయు పట్టు లలివిచిత్రముగ నుండెను. పాలిటిక్సు దెబ్బలు వుపదేశించాలిసినపుడల్ల గిరీశముయొక్క సర్వజ్ఞత్వాన్ని, వెంకటేశానికి కలమైన మెడ్యుకేషను ప్రసాదించవలె ననెడి వ్యాజాభిలాషను దిట్టముగ ప్రకటించెను. మొత్తముమీద సుబ్బారావుగారి అభినయ వ్యాఖ్యానంలో గిరీశం సంప్రదాయాలు తెన్నగా బయట పడ్డవనే చెప్పవచ్చును.

తంగిరాల ఆంజనేయులు బహు సమర్థుడైన నటుడు. ఖునూని వేషంలో మహమ్మదీయ రాజకుమారుల పారాయి భంగు నిషాలను ముద్రించిన ట్టగ పరచెను. రామప్పపంతులు ఘూమికలో దరిలేని పంతులు తరహాలన్నిటిని వెళ్ళబోసెను. రామప్పపంతుల గుణాలు యెట్లాంటివో పైన విన్నవించుకొన్నాను. ఆంజనేయులు యీ వేషానికి సంగిన నాట్యవిలాసము చూస్తేనే మా చదువరులు తెలుసుకోగలరు. కాని మాటల యల్లికతో విప్పి చూపలేము. ఇక కరకటశాస్త్రి వత్తి వాగుడుతో, దయ్యాల కోతువలె, మంత్రోపాసివలె, వరుదెంచి పులిపాక వెంకటేశ్వర్లు చూపిన తెలివికి మేరయే లేదు. తమ శిష్యుడికి పడుచుపిల్లల వేష మతికించి రామప్పపంతులు సహాయాన లుబ్ధావధానులకు అంటకట్టదెచ్చి బేరములాడు తరుణములో, మధురవాణి నిజవృత్తాంత మెరింగి, కన్నియ మగతనము గుర్తించి, యచ్చెరువంది వాడ నొక్క చూపులో వెంకటేశ్వర్లు ఆమెను వారించి సద్దుపరచి యామెతో పాలు కుదుర్చుకొని పైగా నామెతో పూవిల్తు సయ్యాటలకు వలయు సంధాన మమర్చుకొనెను. ఈచూపుకు వేయి వరాలిచ్చినా ఋణము తీరదు. వెంకటేశ్వరుల మొగము స్ఫోటక విలుంఠనముతో కొంత గొగ్గురు వోయినను స్త్రీ పురుష పరిధానపాత్రల ధరించ యోగ్యుడు. చక్కని మొగము. విశాలమయిన నేత్రములు. గొంతువారని కంఠ మాధుర్యము. నాటక విషయాల్లో అరితేరిన ప్రతిభ. ఇన్ని చాకచక్యాలు కలిగియు, సుందరాంగుడై విలసిల్లియు, చకుముకీ, కరకటశాస్త్రి మొదలయిన హాస్య ప్రసంగాలతో

కడుంగడు నేర్పు వహించి యాడగల్గుచున్నారు. స్థానాపతి సింహారావు కులటవనితా వేషధారణమున నత్యంత మనోహారముగ, మెప్పారు మెలకువతో ప్రవర్తించెను. రామవిలాస సభవారి మేళము, సర్వవిధములా కూర్పువడి మిక్కిలి తెలివితో ఆలోచనతో శక్తితో నేర్పుతో మంచి నాటకాభినయింపగలిగిరని విన్నవించు,

నాట్యకళా వైదుష్య సంకీర్తనోత్సాహుడు,
భవత్పాద సేవకుడు,
పురాణం సూరిశాస్త్రి.





శ్రీ రామ నాట్యలేఖలు.

VII

ప్రతాపరుద్రీయము

భక్తవత్సలా, దశరథరామా!

మా నాట్యరంగాన భారతీయ మహావీరుల సాహసాల ను చూపించే చరిత్రనాటకాలు చాలా ఆడుతున్నారు. కాని, తెలుగుదేశపు వీరచరిత్రాలు రెండుమాత్రమే యిప్పటికి గద్దె నెక్కినవి. ఇందులో శ్రీనివాసరావుగారి రామరాజ్య వినాశ నము-ఆంధ్రుల రాజనీతి, క్షాత్రపౌరుషము, బంటుపదునులు, సన్నగిలి క్రుంకిపోయెడి విషాద సందర్భాన్ని చూపిస్తున్నది. వెంకటరామ శాస్త్రులుగారి ప్రతాపరుద్రీయములో మాత్రము ఆంధ్రుల రాజ్యతంత్ర ప్రభావము మహోన్నతవిజయ మొం దిన సంగతి తేటపడుచున్నది. వేగినాటి యడవులందు శ్రీ కాకుళ విభుండవై నీ వవతరించి, నిశుంభాదుల దునిమి, యాంధ్ర రమానిలయ మేర్పరచినది మొదలు యెన్నెని వీర వృత్తాంతములు, రాజ్య ప్రతిష్ఠాపనలు, దేశారాధనజీవన ములు, మా తెలుగు సీమలలో లోకఖ్యాతి నొందవలసిన మేటిపట్టు లేర్పడినవి. కాని, తెలుగు దేశపు బడి పిల్ల లందరూ, నెపోలియను నేనాడు పుట్టెనో, రిషిలో రాజ్యతాం

త్రికు డెట్టి కౌటిల్య మర్యాద లవలంబించెనో, ఆగిన్కోర్టు రణకూటమున నెంద రాంగ్లసైనికులు మడసిరో, పాశ్చాత్య విజయ వైభవంబు లేసీమల నేగతి నే మహనీయ జీవిత సమర్పణంబున సిద్ధించినవో, జిహ్వాగ్రమున ధరించి, తప్పిళ్ళతో వప్పజెప్ప గలిగి యుండ, - సత్సంస్కార విరాజితులగు నాంధ్ర విద్యార్థులు కూడ నూటికొకరయిన విద్యానగర మే నా డెవరిచే ప్రతిష్ఠింప బడియెనో, మనుమసింహ మహీపాలు డేపురంబున వసించెనో, ఓరుగంటి విజయతోరణము లెవరు కట్టిరో, పోతన గోపనాదు లేప్రాంతముల నధివసించి భక్తి తాత్పర్యముల వెల్లడించిరో, అమరావతి దయ్యాలదిబ్బ లందెట్టి శిల్పరత్నము లస్మృతనిద్ర నొందుచున్నవో లెక్కింపకున్నారు.

ఆంధ్ర చరిత్ర గాధలను నాట్య రూపమున ప్రదర్శించినచో జన సామాన్యమునకు తమ దేశవృత్తాంతము తెలియ గలదు. కవులు, చిత్రకారులు, వీనియందలి రసవత్సందర్భముల గుర్తించి వర్ణింపగలరు. నాట్యరంగాన చూచినదాన్ని భావప్రపంచములో బెంచి చిత్రకారులు చిత్రించుటవల్ల మరల నాట్యాభినయమునకు, రంగవిరచనమునకు, సంస్కార మొదవును. ఈ ఆచార మితర దేశాలలో జరుగుచున్నది. కళ లన్యోన్య సహకారమున నభివృద్ధి నొందవలెను. చారిత్రరూపక ప్రదర్శనంబున దేశాభిమాన ముజ్జ్వల విస్తరణ మొందుటయే కాక, పూర్వ సాంప్రదాయము లెరుకపడుటయే కాక, కావ్య చిత్రాదుల కమేయ ప్రోత్సాహ మేర్పడును. వీటివలన నాట్యకళ విచిత్ర రమ్యవైఖరుల విప్పొంద

గలదు. అందుచేత ఆంధ్ర చరిత్రమంతా నాట్యరంగాని కెక్కవలసి యున్నది.

ప్రతాప రుద్రీయమును కూర్చుటలో వెంకటరాయ శాస్త్రిగారు అసాధారణ ప్రతిభా విశేషాలను చూపించినారు. హిందూ దేశంలో చరిత్రనాటకాలు సామాన్యంగా 1905 లో జాతీయోద్యమ మంకురించిన తరువాత యేర్పడ్డవి. ఇవి చాల మట్టుకు రసపుత్రమహారాష్ట్ర వీరుల స్వాతంత్ర్య సంరక్షణారంభము లను దెల్పుచూ—సాధుపతనము, మ్లేచ్ఛ విజయము దేశ స్వాతంత్ర్యనిర్మూలనము, యుద్ధములు, చావులు, బొబ్బలింతలు, దేశాభిమాన భరితమైన యుపన్యాసములు మొదలగు గగ్గోలుతో నిండియున్నవి. ప్రస్తుత రాజకీయ దురవస్థల అనుభవములు పూర్వ చరిత్రగాథల కతికింపబడ్డవి. అందుచేత యివన్ని ఒకే కత్తులో వుంటవి. ప్రతాప రుద్రీయము, జాతీయోద్యమ మంకురించుటకు చాల వెనుక కూర్పబడ్డది. పాత్రోచితమైన గ్రామ్యభాష నుపయోగించుటలో కూడ సమకాలిక సాహితీసిద్ధాంతము లనుమించి ముందంజవేసి నది. వెంకటరాయ శాస్త్రి, యుభయభాషా వ్యాకరణ పారంగతులయ్యును, నిర్దుష్ట ప్రయోగకుశీలురయ్యును, బహుజనంబులు చూచి, విని, బోధపరచుకొని, యానందించవలసిన రూపక కవిత్వమందు, వాడుక భాష కొప్పియుండెడి సరస పటిష్టతను గుర్తించి, బెదరక వాడియున్నారు. కథాకాలపు దశావస్థనే వర్ణించినదిగాని, యీకాలపు భావాలను వెనక్కు నెట్టి ఆరోపించలేదు. అందలి దేశాభిమానులు తమ చర్యలచే పట్టుదలచే స్వామి భక్తిని, స్వాతంత్ర్య నిరతిని, చూపు

కొనిరిగాని, వృథోపన్యాస వాగాడంబరమున దేశాభిమానము వెళ్ళబుచ్చలేదు. పాత్ర స్వభావాలు స్వభావసిద్ధంగా పోషింపబడ్డవిగాని నాయక నాయికా లక్షణము లెదుట బెట్టుకొని పెంచబడ్డవి కావు. అద్భుతమైన రాజ్య తంత్రము, పక్కలు పగిలించు హాస్య ప్రసంగము, పేక పదునులవలె, యుక్తిక సొబగు లమర, చక్కగ కూర్చబడినవి. సాంఘిక మర్యాదలను దెలుపు, నవీనరూపక పద్ధతులకు దారిజూపుచున్నది.

ఇటీవలి చరిత్రనాటకములు వ్రాసినవారు ప్రధాన నాయకులకు మహోదార వీరస్వభావములను ఆపాదించియున్నారు. పురాణకథాత్మకమైన ఆటలలోని పాత్రలు నిర్ణీతాలంకారిక స్వభావమువ్వచు, లోకోత్తరముగ స్వభావేతరముగ నగుపడుదురు. శ్రీరామహరిశ్చంద్రాదుల స్వభావంలో మనకు భక్తివిశ్వాసాలు కుదిరిపోయినవి. అభ్యాసంగా వాళ్ళని మన్నిస్తాము. అంతే కాని వారిచేష్టలను, ప్రవృత్తులను, లక్ష్యమర్యాదలను, లౌకికానుభవ ప్రమాణమున విమర్శించ జాలము. ఇట్టి భక్తివిశ్వాసములు నవీన చారిత్రవీరులపట్ల అలవరచుకొనజాలము. చరిత్రలు లౌకికకథాంశముల విప్పిచెప్పునే కాని యలౌకిక సందర్భముల గల్పించవు. చరిత్రనాటకాలు సాంఘికస్థితికిని లౌకికసంసారమునకును చేరువగనుండవలెను. ప్రతాపరుద్రీయము వీరగభీర ప్రతిజ్ఞార్భాటములతో నల్లముదల్లడింపజేయక, సాంఘిక చారిత్రక రూపకంబుల కనువగు స్వాభావిక సామాన్యతగలిగి హాస్యరసాయన మొలికించుచున్నది. దీని పాప్యులారిటీ చూస్తే ఆంధ్రులు వాడుకభాషలో జాతీయ చమత్కార మెప్పరకు

అటలజూడనుంకించు చున్నారని విశదమగును. రాజ్యాలునిలు చుటకు ప్రజలందరు, రాజసేవకులందరు సంకల్ప పరిశుద్ధతతో యేకముఖమున వర్తించవలెననియు, నైకమత్యమున నెంతటి కార్యమైనా సాధించవచ్చుననియు తెలుపుచున్నది.

ప్రతాపరుద్రీయము యీనాటి తెలుగునాటకా లన్నిటిలో మిక్కిలి ప్రీతిణీయమై పండిత పామరులను సమానంగా సంతోషపెట్టుతున్నది. ప్రతాపరుద్రుడు, యుగంధరుడు విద్యానాథుడు, చకుముకి, పేరిగాడు, యెల్లి, ఖుసూ్రి మొదలైన సమూర్తులు ఒక్కొక్క రొకవిధమైన పాత్రస్వభావాన్ని విపరీత స్వాభావిక చాతుర్యంతో చూపుచున్నారు. ఈ నాటకంలో వసతిగలవారు పెక్కు రమ్యరంగములను ప్రదర్శింపవచ్చును. నాటక భారము పలుపాత్రలమీద పరచబడి విసుగొదవకుండ నిర్వహింపబడ్డది. పాత్రస్వభావపోషణలో అనౌచిత్య మెక్కడా లేదు. నాయిక లరుదెంచి వలపుతెరవుల కులుకకున్నను రక్తికొరవడలేదు. తెలుగువారి ప్రస్తుతాశయముల నన్నివిధముల దనియించుచు, తళుకుసొరుల నతిశయించుచు, నసామాన్య రామణీయక మొందియున్నది.

కాని, యిందులో సంధినియమా లేవీ కనుపించవు. ప్రతాపరుద్రుని తురకలు యెత్తుకొనిపోవుటవల్ల నాటకబీజ మేర్పడ్డది. రాజును విడిపించితెచ్చి కాకతిరాజ్యలక్ష్మి వియోగమును బాపి భద్రముగ సింహాసనారూఢుని గావించుట యిందలి ముఖ్యాంశము. నిదురలో మైమరచియుండిన రాజును వంచించి చెరగొనిన తురక సర్దారుల శిక్షించుటయు, దేశము అరాజకము గాకుండ గాపాడుటయు, తురకసుల్తానునకు

హిందూ తంత్రజ్ఞుల యుదారమర్యాదలను తెలియబరచు టయు, తరువాతి సమస్యలైనవి. రాజును విడిపించుటకు రత్నాల వర్తకులు కారణమైరి. ఖుస్రూవల్లీల జంపించుటకు చకుముకి పాటుపడెను. రాజు, దేశములోనే యున్నాడని వెల్లడించి ముద్రికాసహాయమున వ్యవహారముల నడిపించుటకు జనార్దన విద్యానాథు లల్లినపన్నిదము తోడువడినది. సుల్తాను నకు హిందూమర్యాదలను యుగంధరామాత్యుడు పడవలో నెరుకపరచెను. ఈ నాల్గుప్రత్యేక సమస్యలను నిర్వహించు టలో కల్పనసౌష్టవము దిట్టముగ నున్నదిగాని నివి యొకదాని తోనొకటి సంబంధించియుండలేదు. ముఖ్యాంశము రాజును విడిపించుట. అందుకు సాధనము రత్నాలవర్తకులు మిగిలిన కథలు యీప్రస్తుతాంశానికి సంబంధించలేదు, తోడ్పడలేదు. ఆ కాలపు కాకతిచరిత్రములో రాజ్యధూర్వహులు నిర్వహిం చిన నాలుగు ప్రత్యేక కార్యములను పరస్పర సంబంధము లేని వానినికూర్చినందున దృశ్యరూపమున నొక యితిహాసమును రచించినట్లైనది. కాని సంధిసంబద్ధమైన నాటకముకా లేదు.

విద్యానాథుడు ముద్దుటుంగరమును దెచ్చుటయు, పేరిగాసిని గద్దెనెక్కించుటయు, ప్రధానకథాంశమగు రుద్రబంధవిముక్తికి ఏవిధంగానూజరుపడవు. అరాజకనివారణము మేమూహించిన సంగతికాని, పాత్రసంభాషణలో తేలిన అంశము కాదు. విద్యానాథుడొనర్చిన పనిలో రాజును ఢిల్లీకి తురుకలెత్తు కొనిపోయిరను నిశ్చయవృత్తాంత మొకటియె నాటకకథావిన్యా సమున నుపయోగించునదియై యున్నది. ఖుస్రూవజీరుల జపించుటకూడ ప్రధానకథకు సహాకారమైన అవసరమైన విష

యుండాదు. వాళ్ళు బ్రతికియున్ననూ రాజును తప్పించడానికి యాటంకము లేదు. శాస్త్రిగారు ఈ అతుకులన్నీ తీసివేస్తే కథ చాలా చిన్నదైపోతుందని, స్వారస్యంగా నుండదని, ఆలోచించి చెప్పారు. ఇంత ఆక్షేపించినా, పేరిగాడిసీను తప్ప మిగిలినవి తీసివేయుమని మేము చెప్పము.

ఈ నాటకంలో మిక్కిలి ప్రీతికరములగు వల్లు, పేరిగాడి సారా కొంబుసీను, యుగంధరామాత్యుని పిచ్చెంబు బైరాగి చేష్టలు. ఇవి రెండూ కథాసంవిధానానికి తోడ్పడవు. విప్రయోజకములు, నీచప్రసంగభరితములునై, పై పెచ్చు అసంభావ్యత నేర్పరచుచున్నవి. పేరిగాడు గద్దెనెక్కిన సంగతి ఆనాటి కాకతిప్రజ లెరుంగరు. తుంటలు యెత్తుకొనిపోయినది పేరిగానినియు, ప్రతాపరుద్రుడు సుఖముగ నిజరాజ్యస్థానమందున్నాడనియు, జనార్దనవిద్యానాథులేర్పరచిన పుకారు కాకతిరాజ్యసంరక్షణకవసరమే! మంత్రుల జాగరూకత ప్రశంసనీయమే! కాని పేరిగాడు యెన్నడూ కాకతిప్రజల కగుపడలేదు. రెక్కలు మూసిన పల్లకీలో గాయపడిన రాజు, రామావధానుల యింటినుంచి, నిజాంతఃపురంబున కరుదెంచినట్టు చూపిరి. అప్పటినుంచి, ప్రతాపరుద్రుడు తిరిగివచ్చుదాక, రాజనామకుని యంతిపురమందే దాచియుంచిరి. సారాసెంబుసీను” లో కూడ చతుమఃకీత్యాద్యమాత్య నియుక్తవరి జనంబులే కవిగాయకభూమికల దాల్చియరుదెంచిరి. కాలక్షేపమైన వెనుక నీ వెట్టివెంగళప్పను బహిరంగసభలోకి జేరనీయకూడదని జనార్దనుడు నిశ్చయించెను. పేరిగాడి పొందిక, వేగము పట్టించుకొను పట్టుననే వెల్లడైనదికనుక, వాడి

సారాసెంబుసీసు నాటకపల్లికకు జతగాదు కనుక, ఈసందర్భాన్ని పరిశోధించవలసిన అవసరము లేదు. ప్రజలకు తెలియడానికి ఎల్లితో చెప్పిన మాటలే చాలును. తా జెంగానినది పెరిగా డని సుల్తానునకు తెలియకూడదు. తెలిస్తే, సుల్తాను ఆత్మ గౌరవసంరక్షణార్థ మీయుదంతమును గోప్యముగ నుంచి, బిడాలోపాఖ్యానములోని, జమీందారు తాబట్టినవి పులి పిల్లలే యని డాబినట్లు పైకి ప్రతాపుని చెరగొంటిమని చెప్పు కొంటూ రత్నపరీక్షాసమయానికి వాడిని వెంటగొనిరాడు. లేక, రాచవేసాల మోసపుచ్చి, యిభపురంబున రాజమర్యా దలందుకొనెనను అవమానముచే, ఖైదీని దండించవచ్చును. ఈరెండు వ్యవస్థలు అనిష్టములే. కనుక ఈసంగతిని సుల్తాను నకు తెలియజేయదు. అందుచేత యీవృత్తాంతము బహిరం గంగా చూపవలసిన అగత్యం లేదు. నాటకప్రేక్షకులు కథా కాలములతోనూ, కథావస్థలోనూ తాదాత్మ్యతన్మయత్వ మొందరు. పొందినగాని రసగ్రహణశక్తి యేర్పడదు. ప్రేక్షకసమాజము ఆనాటి కాకతిప్రజలగుచున్నారు. వారు యెరుగనిది వీరెరుంగకూడదు. రత్నాలసంపెంగి సుగంధ కుడు పిచ్చివాడై యిభపురంబున గంతులిడవలసిన అవసర ముగుపడదు. వృథాచమత్కారం తప్ప ప్రాకృత జనరంజనం తప్ప వేరొండు ప్రయోజన మీపట్టులలో కనుపడదు.

కథాభారాన్ని నిర్వహించింది బ్రాహ్మణామాత్యులు. వీరి నిత్యధర్మములగు అహింసాసత్యములకు భంగము వాటిల్ల కుండ గల్పించుటలో వెంకటరాయశాస్త్రి యమేయకౌశల మగుపరచియున్నారు. చకునుక, సుగంధరుడు తాము

తలచినపని సూచిస్తూనే కార్యము సాధించారు. కథావ్యవ
హారాలు తంత్రప్రయోగమున వైరివీరుల నొండొరులచే మడ
యింపజేసిరి కాని తమ చేతులు రక్తకలుషితంబుల జేయలేదు.
ఈ హాస్యరసానికి ప్రయోజనౌచిత్యములు లేకపోగా శ్రీ
శాస్త్రిగారు సమకాలికాయిష్టకరిజనంబులపై తమకున్న భావ
ములిందున వెల్లడించిరను మాటకూడ కలుగుతున్నది.
నాటకపాత్రలన్నిటిలో చరునుకి విచిత్రముగ పోషింపబడ్డారు.
యుగంధరునకు యెక్కువ ప్రాముఖ్య మగుపడదు.

ఈ నాటకంలో కథాబీజము విపరీతముగ కూర్చబడ్డది.
సామాన్యంగా రూపకాలన్నిటిలో ప్రధాననాయకుల (అనగా
కథాఫలితాన్ని అనుభవించే స్త్రీ పురుషపాత్రముల) మనో
వాంఛ్ఛాయ కర్మలవలన నేర్పడి వారివల్ల వర్తించును. ప్రభావ
కథావిస్తరణము నాయికానాయకుల ప్రతిస్పర్థల జరుప
బడును. ప్రతినాయకుల వ్యతిరేకప్రచార మొనర్చుచుం
దురు. ఈ నాటకంలో ప్రతాపరుద్రుని తురకలు నిర్బంధించుకొని
పోవుటవలన కాకతిరాజ్యలక్ష్మిని భూదేవునకు కలిగిన
వియోగమే కథాబీజము. ఇది ప్రతాపరుద్రుని గుణములవల్ల
చేష్టలవల్ల జరుగలేదు. సుల్తానుకు బుద్ధిపుట్టి భావవిపర్యాస
మేర్పడి, అందువల్ల ప్రతాపరుద్ర బాధకమును కల్పింపగలేదు.
దీని నేర్పరచిన తురకలు రాజును కారాగారమునందుతప్ప పేరొందు
వ్యతిరేక ప్రచారము సలుపలేరు. బంధవిముక్తుడై నిజ
రాజ్యశ్రీని మరల గ్రహించుటయే కథాఫలము. ఇది ప్రతా
పరుద్రుని ప్రయత్నమువల్లగాని గుణవిపర్యయము వల్లగాని

సిద్ధించలేదు. రాజానుచరులు తురక లెత్తుకొనిపోయినట్లై యేమరుపాటున రాజును యెత్తుకొనివచ్చిరి. ఇందు చేత బీజస్థాపనమందుగాని, ఫలసిద్ధియందుగాని, కథావిన్యాసమందు గాని, నాయకప్రతినాయకుల స్వభావచారిత్రవికాస మేమియు నగుపడదు. తురకల అజాగ్రతను, నీచస్వభావమును అంధుల తెలివితేటలను, సద్గుణంబులను, వెలిబుచ్చుటకే కాని కథావిన్యాసమును [illegible], కాకతాలీయ ఫలప్రాప్తులను, మానవస్వభావవికాసములను, ప్రమాదములను, భంగపాటులను, వక్రగతులను, విరోధాభాసలను, చూపట్టదు. బీజస్థాపకులొకరు, ఫలభోక్తలింకొకరు. కథార్థసాధకులు మరియొకరు. పాత్రప్రాధాన్యము [illegible] మైనది. కథలోఁగలిగిన సంక్షోభమంతా [illegible] ఫలప్రతిష్ఠితము. [illegible] సిద్ధపరచినందున [illegible] ప్రధాన పాత్రము [illegible] మంత్రి యని చెప్పవచ్చును.

ఈ వేదము [illegible] నాట్యరంగాన ప్రతాపరుద్రీయము మొదటిసారిగ [illegible] చెప్పవచ్చును. మోతే వారి ప్రదర్శనము [illegible] యేటుకూరు, తెనాలి [illegible], బంగారయ్య [illegible] సుబ్బారాయుడు [illegible], దేశీయ [illegible] యము [illegible] ప్రదర్శించగా చూచినాను. ఇందు ప్రత్యేక ప్రశంసనీయముగ పాత్రధారణ [illegible] మేటినటులు [illegible] పాత్రలకొసగిన [illegible] ప్రాశస్త్యమును దిగువ విశదపరచెదను.

—• ప్రతాపరుద్రుడు •—

ప్రథమ ప్రవేశ మరణ్యమధ్యమున నిద్రావస్థయందు కూర్చబడినది. తురకలు సంకెళ్ళు తగిలించిన వెనుక రాజు మేల్కొనును. అతులిత బలాఢ్యుడు- అసహాయశూరుడు- కాని, నిరాయుధుడై కాలుచేతుల సడలింపజాలక, యేమరుపాటున చెరగొనిన తురుష్కుల నీచసాహసమున కలికిపడుచు, పొంగిపొరలెడి ప్రతాప వాహినీతరంగముల ద్రొక్కిపెట్టుచు, కోపమును, పరితాపమును, క్షాత్రపౌరుషమును, నిస్వతంత్రదురవస్థను, స్వీయసామ్రాజ్య వియోగమున తగుల్కొనెడి శోకభారమును, తురకల నీచ వర్తనమున కసూయయును, వొక్కమారు ప్రకటించి చూపును. జి. ఏ. టి. ఆచార్యులగారి ప్రతాపరుద్రవేష మాంధ్ర సామ్రాజ్యధూర్వహణ సమర్థమై, నిండారవిప్పొందిన రెడ్డివెలమ రాజపురుషుల మూర్తిపటిష్ఠతను జూపుచుండెను. వీరీభాగమును చక్కగ నిర్వహించిరి. తెనాలివారి చలపతిరావుగారి ముఖసౌందర్యము మేటిసపుత్రి వంగడమున జనించి నీడలో చల్లగ పెరిగిన సుకుమార సుందరరేఖా విన్యాసమున రాణిల్లుచుండును. ప్రతాపరుద్రుని యుంకించు భావసంక్షోభమీతని కోమలాకారమున సంస్కృతసాధుత్వమొంది స్ఫురించుచుండును. కాని నేజూచిన నటులెవ్వరు తమకీయవస్థ చిరకాలముండదనియు, వేయికన్నుల గాపాడు మంత్రివరు లెట్లేని పాయపడి బంధవిముక్తు జేతురనియు, మంత్రులపై విశ్వాసమును భావికళ్యాణమం దాశాభంగమును చూపులలోగాని పలుకులలోగాని చేతలందుగాని వెలుపరించలేదు. మంత్రులకు

రాజునందెంత భక్తివిశ్వాసములున్నవో రాజునకుగూడ, వీరాదు మిక్కిలి - సరసాగ్రేసరియగు ప్రతాపరుద్రునకు మంత్రిల నేర్పుపెంపుల యందంత నమ్మకముండుట మానసధర్మమై యున్నది. ఈసంగతిని ప్రతాపరుద్రీయ రచయితలుగాని యభినేతలుగాని గ్రహించినట్లగుపడదు. కాళిదాస శూద్రకాది మహాకవులిట్టి సందర్భమున భావిప్రయత్న పరిణామ సూచన బంధించకమానరు.

రెండవరంగము నౌకాగర్భమున జరుగును. నిజంగా పడవ కడుపులోనే ప్రతాపరుద్రుని గూర్చుండబెట్టుటవల్ల నిర్యోడ ఆచార్యులగారి యభినయవైఖరి చీకటిలో మరుగు పడిపోయెను. విద్యానాథుడు తన కావ్యరత్నమును ఓరుగల్లు నకు గొంపోయి రుద్రున కందించి మెప్పొంద నుంటినను సంద ర్భమును వెల్లడించినప్పుడు రాజునకు గల్గెడి పశ్చాత్తాపమును, అశక్త్యౌదార్యమును చలపతిరావుగారు హృదయవిదారకంబగు శోకస్థలభిత కాకు గౌరవముతో నభినయించిచూపిరి.

రత్నాలవర్తకులు సుల్తానునకు నగలమ్మ జూపెడివేళ మనరాజు మూడవసారి నాట్యరంగాన వెలయును. మూల్య నిర్ణయార్థ మాతని చేతి కందింపబడిన దొడవుదినుసుల గాంచి నంతనే యవి తన యంతఃపురమునుండి దోచబడినవిగను వర్తకులు తన్నువిడిపించుకొనరకరుదెంచినకృత్రిమోపాయములుగను గ్రహించి లోపలితలపుల వెలికుబుకనీయక మంత్రిల సేవాపరత్వమున కచ్చెరువంది సంతసించుచు, సభాసదుల అనుమానము లేవ కుండ, తన సన్నిహిత బంధవిమోచనౌత్సుక్యమును ప్రాకట ముగ పొక్కనీయక, నొకచూపు మెరుపులో యథార్థ వివేక

మును, కృతజ్ఞతను, సంతోషమును వర్తకుల కెరింగించును. కాకతీయప్రధాని వెంగలిన్యై ఢిల్లీశాధుల దిరుగుచుండెడివార్త రాజెరుగునో లేదో కాని, యిది అంతా అతని విశాల మానసాగరమున మొలకెత్తి విస్ఫారిత యుపాయవల్లరి యనియే రాజు గుర్తించియుండును. పైజెప్పిన చూపుమేరలు లోకవంక దలచుచు స్వకీయదీనావస్థలో సర్వమును మరచిపోయిన చీకటి మొగమును దాల్చి రత్నాఘనిర్ణయ ప్రవృత్తిలో తదేకధ్యానమున సవధానియై నిస్సంగమూకీభావమున వర్తించు రాజచేష్టలన్నియు చలపతిరావుగారి నెమ్మొగంబున యథారనముగ దేజరిల్లినవి.

సుల్తాను పరివారములో చేరి పడవలోని కదలెంచుతరి ఆచార్యులుగారు, చలపతిరావుగారు, అడుగులలో మడుగులేచుకుంటూ నతశిరస్కులై -భావిగతి యెట్లుపరిణమించునో తెలియక పరలోక స్వభావమును గుర్తింపనేరక కఫవాత జర్జరితంబగు నైహిక కళేబరంబున విడువనాయాసపడెడి జీవునిభంగి-ఖిలానుకోట కైదీపలికిన I left the prison with a sigh అను మాట లక్ష్యయించునట్లు-నడుచుచుండిరి. ఇప్పట్టున వీరి యాంగికవిన్యాసము మానవస్వాభావికముగ నున్నది. ఇంతలో దారినడుమ పిచ్చివాడగుపడెను. సుల్తాను తమాషాకొరకు వానిని పడవలోనికి రానిచ్చెను. పాంగపైరాగ సంయుద్వారి కెనని పరిజన మాలికాంతమున జేరును. రాజా మంత్రిదగ్గరకు వచ్చెను. చిరకాలవియోగముచే కెప్పలార్పక జేవురించిన-నిద్రితరాజాపహారణ దుష్కర్ములగు తురుష్కులపై దీంద్రించి చూలసిన-కన్నులుగవ నొకసారి రాజుపైమరల్చెను. ఉపీతుడా

సంస్ఫురణమందుకొని రాజు తానదివరకు దేలుచుండిన దివా
స్వప్న వీచికలనుండి దెప్పరిల్లి యుగంధరుని బోల్చిన కృతజ్ఞతా
భినందనముల నొక్క వీక్షణస్ఫురణమున జిలికించి యథాపూ
ర్వమెరుగనివానివలె నడచిపోవును. ఇచ్చట ఆచార్యులుగా
రంతభావద్యోతకంబుగ నిర్వహింపలేదు. చలపతిరావుగారి
యెడ తన్నుదామించిరని చెప్పవచ్చును.

—♦ పేరిగాడు ♦—

జి. ఐ. టి. కందుకూరి అంబయ్యగారు కమ్మసంస్థానా
ల్లో మాష్ట్రీ పనులమీద జీవించు చాకలివాయుల రూపులో
పేరిగాని వేషమును దాల్చిరి. ఇదే మాకు రుచించింది. చలపతి
రావుగారి వేషము దీనితరువాతది. పేరిగాడు మూఢుడు.
లోకజ్ఞానశూన్యుడు, అల్పసంతోషి, విశ్వాసి, రాజరికానికి తన
యునికికిగల వ్యత్యాస మెరుగునుగాని పెద్దలు వోగంపట్టానని
చెప్పినందున నిజమని భ్రమించినాడు. రాజరికము అబ్బితే
అనుభవించాలని కోరువాడు. రాచనడకల కులుకజూచును.
మంత్రిపెట్టిన నియమముల నవలంబింప యత్నించును కాని
స్వజాతీయస్వభావము నతిక్రమించి నవ్యావస్థానురూపముగ
భూధవలక్షణంబుల నొప్పించుకొనలేదు. సాగాశంబు లాడెం
తలాగినా, జనార్దనుడురిమి చూచినా, పేరిగాని నాకిలిపుట్టక
పెల్లుబ్బపొంక్కుచున యుండును. పేరిగాడమాయకుడు. వెర్రి
బాగులవాడు. కాకతీ సామ్రాజ్యనికేతనములో, లలితకళాం
గన భువనైకమోహనంబుగ నాట్యమాడిన ఓరుగల్లులో,
తాంబూలముగ మెక్కని పాలుండుట యసంభవము, అసహ
జము; కాని కవివ్రాసిన తెరవు అంబయ్యగారి అభినయంలో

స్వాభావిక వికాసమొంది మిక్కిలి వినోదకరముగనుండెను
జోస్యునకు పుర్రచెయ్యి అందించినప్పుడును మెల్లితోడి జగ
డమును తనవక్రీకృత ప్రణయకోపమును విప్పిచెప్పుటయు,
రోగము నటించుకొనుటయు, చక్కగ నిర్వహింపబడ్డవి.
ఈరంగములో చలపతిరావుగారు యుగంధరాదులకు పంకా
విసురుచు, కుర్చీలుమున్నగు సభాలంకారములదుకుచుచు, వీరి
గాని నిజోద్యోగ పారతంత్ర్యమును నొకింత వెల్లడించిరి. ఈపని
నంబయ్యగారు చేయలేదు. వీరిగడి ఘట్టములో యోగ
స్వీకరణరంగమే ప్రీతికరముగ నుండెను. అందు చలపతిరావు
గారు మంత్రిసమాగమంబున మౌనముద్రవహించు తత్తరపా
టులో ప్రాకృతలోకోక్తి ననుసరించి ముఖస్పృష్టంబుల కరద్వ
యంబున మూసికొనిరి. ఈవిపరీత స్వభావాభినయాన్ని, తరు
వాత సారాకొంబురంగములో చలపతిరావుగారు వాడినకొన్ని
యసాధుపదములను కొందరు ప్రేక్షకులామోదించలేదు.
మొత్తముమీద అంబయ్యగారి నిర్వహణము చలపతిరావు
గారికన్న నెక్కువ స్వభావోచితముగ నున్నది.

—♦ విద్యానాధ మహాకవి ♦—

ఇంతవరకు నేను చూచిన విద్యానాథులు సంతృప్తికర
ముగ లేరు. పదునాలుగేండ్లలో సప్తాదశ విద్యలను
సాధించిన శేముషీవైభవము, ప్రతాపరుద్రీయ సరస ప్రబం
ధమును గల్పించిన రసజ్ఞత, దీర్ఘబ్రహ్మచర్యమున సిద్ధించు
తేజస్స్ఫూర్తి, హయమును చూచినంతనే రాజస్థితి నెఱింగిన
సూక్ష్మవిచక్షణ, ముద్దుటుంగరము చేజిక్కినంతనే రాజ్యసం
రక్షణోపాయముల నూహింపగల రాజ్యతంత్ర ప్రవీణత,

శత్రుశిబిరమున సమయానుకూలముగ వర్తించుట, విజోద్యో
గమును సాధించు కార్యనైపుణ్యము, చకచక, మెళుకువ,
తెలివి, నేర్పు, తపః ప్రాండిత్యసంపత్తి, నిగ్రహము, సమయ
స్ఫూర్తి మున్నగు మేధావిభూతి విద్యానాథుని పాత్రప్రదే
శమున చెప్పక దెలియుచుండవలెను. ఇదిగాక సాహిత్య
పరిజ్ఞానము, అర్థానుభవము, నిర్దుష్టగానకౌశలము వీనిలో నగు
పడవలెను. ఇవి యన్నీ సిద్ధించిన విద్యానాథ నటులగుపడ
లేదు. జి. ఐ. టి. వారి లక్ష్మీనారాయణగారి ముఖకవళిక
అందముగ బ్రాహ్మణ సాధుత్వముతో నుండెను. కాని పాత్ర
నిర్వహణమంతగా నాకు రుచించలేదు. తెనాలి కంపెనీలో
అబ్బూరి లక్ష్మీనారాయణగారు పడపరంగములో ప్రీతికరముగ
వర్తించలేదు; గాని యోగవృరంగమున జనార్దనాదుల యాం
తరంగికుడై యుండియు, నోరుగల్లునకు క్రొత్తగవచ్చేసిన పర
దేశపండితునివలె నచ్చటి పరిస్థితులెరుంగని వానివలె జ్యోత్స్య
మహిమచే నుద్యోగుల గుట్టుమట్టుల వెలిబుచ్చు పట్టున
లక్ష్మీనారాయణగారు వసినంత నిగ్రహము నుపచరించిరి. పడవ
సీనులో వెంపటి వెంకటేశ్వర్లుగారికి సాటియగు వారరుదు.
ఉంగరమును సంగ్రహించి వచ్చినతరువాత, గోదావరిని
దాటించిరిగదా తురకలు మహారాజును, అను సందర్భమున
ఓరుగల్లున కేర్పడిన కష్టములను, ఓరుగంటి మెట్టులో సాకేత
పాలన విధాన మవతరించినట్లు, ప్రజల నేర్పుమై బాలించు
రసికరాజాగ్రణి కేర్పడిన కష్టములను చింతించుచు రాజును
విడిపించుటకును, రాజ్యమును భద్రపరచుటకును పన్నవలసిన
యుల్లికయంతయు తనపైబడిన తెరంగున వెంకటేశ్వర్లుగారు

శోకము, ధైర్యము, కార్యశూరత, వుపాయాన్వేషక నైపు
ణ్యము, మనోనిశ్చయము, నొక్కసారి ప్రకటించిరి. రామా
వధానుల మాట యిక్కడ చెప్పకూడదు. భావసంజనిత
మైన కార్యమునకే నాటకస్థితి యొప్పిదమగునుగాని, కేవల
భావప్రచురణ మంతరసవంతముగ నుండదు. కార్యా
కార్యపర్యాలోచన మేర్పడి విరోధిభావతరంగములు జెలరేగి
డీకొను సందర్భమున భావప్రకాశ మొప్పిదమగును. ఇచ్చట
విద్యానాథుని యూహలు ప్రతిపక్షబాధితములు కావు. గాన
నీపన్నిదమును విప్పి జెప్పకయే మంత్రికూటమున తంత్రఫల
మును జూపించుట మంచిదని మన్నించెదను.

—♦ చకుముకి శాస్త్రి ♦—

ఆంధ్రనాటకపాత్రలలో చకుముకికి సరియగు వ్యక్తి
కానరాడు. ఆంధ్రనటవర్గములో సర్వాంగసామర్థ్యమున
పులిపాక వెంకటేశ్వర్లుగారిని సమీపించువారరుదు. వేష
వాచిక గీతికాసౌష్టవములందు నాయకభూమికల దాల్పగలి
గిన సామర్థ్యముండియు, చక్కని హాస్యఖేలనమునర్పగలరు.
ఔచిత్యము, నియమనిగ్రహము, పాత్రస్వభావపరిజ్ఞానము
అవస్థావివేకము, సందర్భోచిత విజృంభణము మున్నగు,
సిద్ధనటలక్షణము లితని యందగుపడును. బందరు దేశీయనాటక
సమాజపు మహోన్నతదశలో హాస్యవేషములదాల్చుచుం
డిన భావరాజు నారాయణమూర్తిగారు చకుముకివేష మపార
కౌశలముతో నిర్వహించిరి. కాని, వారి దేహచ్ఛాయలు
బ్రాహ్మణేతరపాత్రల కొప్పిదమగునంతగ బ్రాహ్మణభూమికల
కనుకూలించలేదు. మరియు వారు ప్రయత్నపూర్వకంబగు

కౌటిల్యవృత్తిని ప్రకటించుచుండిరి. వెంకటేశ్వర్లు చకుముకి నిజోద్దేశ్యము లప్పుడప్పుడు తలజూపుచుండినను, ఆరితేరిన గూఢచారుల కనవగు గోప్యము సమయానువర్తనము యథార్థభ్రాంతి గలిగించుచుండెను.

చకుముకి ప్రవేశముతో ప్రతాపరుద్రీయ మత్యంత ప్రేక్షణీయత నొందుచున్నది. ఈతని నడవడి దూతప్రపంచమునకు మార్గదర్శకమగుటయేగాక, వర్లాకుపాఠమైనను దుమ్మీకొట్టు గూఢచారనైపుణ్య మగుపరచుటయేగాక, సింహపురీ మహోపాధ్యాయుని కల్పనాచాతుర్యమున కఖండ కీర్తివైభవ మొసగూర్చుచున్నది. ప్రథమప్రవేశములో వెంకటేశ్వర్లుగారు చకుముకి గడ్డాయితనమంతా వెళ్ళబోసిరి. రొమ్ముమొండిన పెదబాపడువలె కనపడినను, యీనాటిదుష్టన్వైవక భటవర్గములోని సుప్రసిద్ధ డిటెక్టివులవలె పలువిద్దెల గరచి దేహసాధనజేసి మిక్కిలి బలవంతుడై యుపాయశాలియై మానసవ్యాపారవిజ్ఞాతయై పలుతెరంగుల నడుపవే ప్రభువాజ్ఞకెదురుజూడకయే స్వయంనేతృత్వమున వర్తించి కార్యసిద్ధి నొందగల తంత్రస్వతంత్రుడు. చకుముకియందీయోగము నసే దేశాభిమానసద్భావములచేతను, అపేక్షారహితమగు స్వామిభక్తిచేతను, వర్తించునట్లగుపడును. నవీన డిటెక్టివులవలె సీతడుకూడ స్వకీయ కౌటిల్యవ్యాపారము నొక లలితకళగ భావించి దాని నాచరించుటలో, రత్యానందముల బొందుచుండెనని చెప్పవచ్చును. విద్యానాథుని వర్తనమం దుదార నిస్సంగ సద్భావము లగుపడును. చకుముకి కీర్తి సా నవస్థిత

యున్నను, భేదోపాయప్రవర్తనమందు జనించు కులాసాయే ప్రధానలక్షణముగ కన్పించును.

—• జ నా ర్ద న మం త్రి •—

అన్నగారు దక్షిణతీర్థముల సేవింప దూరదేశమున కేగియుండిరి. రాజు, మంత్రిసత్తముల యానమీరి కొద్ది పరివారముతో నెచ్చటనో యుడవుల వేటాడుచుండెను. తురక సర్దారులు నిశాప్రయాణము నొనర్చివచ్చి పట్టింట విడసిరి. కాకతీయుదళంబులు సంసిద్ధముగ లేవు. ఇట్టి సమయములో నేమరుపాటున రాయబారినెపమున తురక సర్దారు ఓరుగంటి సభాంగణంబున నభిముఖులై నిలచినప్పుడు జనార్దనునిపై నెంచరాని వ్యవహారభారము పిడుగుపాటువలె వాలినది. అన్నగారు పూరలేని సంగతి దాచలేము, కాని, యొవలించిన పేగులు లెక్కగొను బుద్ధినైశద్యముతో భావి కార్యముల నూహించి సత్వరముగ, తురకలు గోదావరిని దాటకుండు నుపాయములను తురకశిబిరమున శ్రేణాలవల నుంపురింపజేయు చతురుక్తి తంత్రమును, అన్నగారిని రాపించు ప్రయత్నములను, పరివర్తింపజేసెను. తురక సైన్యముల నాటప్లానక్కజేసి కాకతీసీమలలో నిర్మూలన మొనర్ప నాలోచించెను. మహామంత్రుల యాలోచన ద్వైకర్ణికము. ఎట్టి సంక్షోభ మొదవినను, మనస్థైర్యము, భావగోపనము, నిశ్చల గూఢాలోచనమును, వీరరసముఖముద్రలను, ప్రదర్శింతురేగాని లోకితంశపుల వెలుపలి కుబకనీయరు. వీరి నడతలు ధీరగాంభీర్యభరితమై, దిట్టమై, దట్టమై, యమేయమై, యుపా

రమై కనుపడుచుండును. మొదటి రంగమున మొలకెత్తు భావభారము, వ్యాతిథ్యము, తంత్రప్రావీణత్వ, ఏలూరు కంపెనీలో జనార్దనభూమికను దాల్చిన పి.వి. సుబ్బారావుగారి నడతలయందు జక్కగ గోచరించెను. ఇప్పట్టున పిల్లలమర్రి సుందరరామయ్యగారు కొంతమనశ్చాంచల్యమును తత్తరపాటున వెలిబుచ్చిరి.

ద్వితీయప్రవేశము యుగంధరుడరుదెంచిన తనువాత విద్యానాథ సహకారమున పేరిగానికి రాజయోగము నుకట్టించు రంగమైయున్నది. ఇందు సుందరరామయ్యగారు తానేదో పెద్దతప్పుచేసిన వానివలె పరీక్షాఫలితములు వెలువడిననాటి విఫలవిద్యార్థివలె తలవంచుకొని కూర్చుండును. జనార్దనుడు అప్పటిలో శేయదగిన ప్రయత్నములన్నీ లోటులేకుండ నేర్పరచినవాడే. అన్నగారి పెద్దరికమునకు విశముద్రైయుండవలసినను తన యేర్పాటుల నన్నగారు ఆమోదించినందుకు జనార్దనుని చూపులో నొకింత సంతసము, ఆత్మగౌరవము, హెచ్చరిక కనపడవలెను. దీనిని సుందరరామయ్యగా రూహించినట్లగుపడదు. ఏలూరు జనార్దనుకే యిచ్చుటకూడ నెక్కువ నాట్యవిచక్షణ మగుపరచెను.

సారాశేంబుసీనులో జనార్దన విద్యానాథుల నడుమ కొంత మూకాభినయము జరుగుచుండవలెను. మూఢప్రభుసేవలో నాయాసపడు కుశాగ్రబుద్ధుల యోచనపులు, ధర్మకూనాచనలు, గుసగుసలు బాహ్యవినయము, సభ్యవర్తనము, వ్యాజగారవము, మున్నగునవస్థల ముఖముద్రలందు జిత్రించుట

కే రంగమున నెన్నెని యవకాశములు కలవు. నటులీవిషయ మును గుర్తించి వర్తింపవలెను.

—♦ యుగంధరుడు ♦—

ఏలూరివారిలో ముంజులూరి కృష్ణారావు, తెనాలి వారిలో గోవిందరాజుల సుబ్బారావు, మెమోరియల్ తరపున నెల్లూరి నాగరాజరావు, యుగంధర వేషమును దాల్చియభిన యించిరి. కాకతీయప్రధాని రామేశ్వరగంనుండి తిరిగివచ్చు నప్పటికే జనార్దనాదులు సామ్రాజ్య సంరక్షణకు వలయు నుపాయముల నన్ని పేరిగానివి భద్రపరచి యుంచిరి. విద్యా నాథుడు ఆగంతుకముగ గోదావరిలో రాజున్నపడవను చూడ లేదనియు, నీతడు జనార్దనుని పంపున రేవులగాపాడ నేగిన నావికులలో నొకడనియు, దోచుచున్నది. భోజనమును తీసుకొని పొమ్మనుటలో జనార్దనునిచే విద్యానాథునకు కర్తవ్య మెరింగించి యుండును. విద్యానాథుడు నిజంగా పర దేశములనుంచి వింశద్వర్ష సంచారమొనర్చి వచ్చినవాడైతే గుర్తింపను బోల్చలేడు. ఆభరణాదులవల్ల రాజహాయముగ తలంచినను అది ప్రతాపరుద్రునిదనియు, నానికేపో సుస్వా వాటిల్లియుండునని యు, సాహించుట సుసంభవము. ఆసామ్రాజ్య నికి నీటిలో దుమికి పడవనందుకొని, లోని సంగతుల నరయ తలచను. గౌతజ్యోత్స్న మభ్యసించినవాడైనను, ప్రశ్న ముల్ల ముందున మొలకెత్తినగాని యథార్థము స్ఫురించనేరదు. పడవ లో వారిచ్చినట్లు ప్రతాపరుద్రుడు లక్షణకావ్య సూరాజున దించనగుచుండినచో చిత్రసూరాజు నందేదిలచి సందర్భ ములు నెమ్మనంబున గోచరించవచ్చును. కాని ప్రస్తుత సంద

ర్భముల బట్టి చిత్తాగ్రికగల్గి వర్ణించెనని చెప్పలేము. అందు
చేత, విద్యానాథుడు, చకుముకివలె జనార్దన నియుక్తమైన
గూఢచారియునయి, నంతకుముందు చేసుకొనిన యేర్పాటు
చొప్పున, సభలో పభ్యాగతునివలె ప్రవేశించెననియు తోస్తు
న్నది. దీని వాస్తవ మెట్లున్నను సభాంగణము ప్రవేశించు
లోపల నితడు యుగంధరాది మంత్రివర్గముతో సంప్రదించి
యుండును. కాని, రాజు వేటలో దెబ్బ తిని రామావధానుల
యింట నుండెనను కొవగంతి సభాసదుల కెరుకపడి యోరు
గల్లులో వెల్లడియగుటకు యుగంధరుడు విద్యానాథుని
క్రొత్తగా నరుదెంచిన మహావిద్వాంసునిగ గౌరవించి ప్రశ్న
చెప్పించి లేఖను చెప్పించి వాని జోస్యప్రభావమును పేరాను
మున్నగు ప్రేక్షకులకు విశదపరచెను. పేరాను రుద్రసింహా
సనమధిష్ఠింపను నమ్మకించను. పెరగొంది వెనుకపడును.
కావున, దీనికే యోగముపట్టునను భ్రాంతికలిగించ వలసివచ్చిం
దెను. ఇందుకు యుగంధరుడు విద్యానాథు నుపయోగించెను.
భక్తివిశ్వాసములు గతానుగతికముగ గలుగును గాన ముం
దుగా ప్రభుకోద్యోగముల నిట్లునట్లును బయటబెట్టిం
చి అందుచే నిపుడుకి విద్యానాథుడై నుతించినదిర్ఘ్యము. ఈసంద
ర్భమున గోవిందరాజుల సుబ్బారావుగారు
ప్రశంసనీయమగు నటనైపుణ్యము కనుపరచిరి.
విద్యానాథుని తేజోవిలాసమును, సోదరునిగ గ్రహించు
టయు, తేలసిన్నిగను, మంత్రిరక్షకుడుగను, జనార్దనునకు
దెబ్బతుయు తల్లినద్దుడు చేసికొని పోవుచుంటయు, స్వాభావిక
రసపటిష్ఠతతో నిర్వహింపబడినది. విదేశ విద్వాంసుని

విద్యాసరిత నన్వేషించు నుదారదృష్టిని వీరుచక్కగ జూపిం చిరి. నిజముగ తమ్ముడేయను భ్రాంతిజనించు నట్లభినయించిరి. ఇందున ముంజులూరు కృష్ణారావుగారుకూడ నిట్టి యవస్థాపరి జ్ఞానమునే రసస్ఫూర్తినే కనపరచిరిగాని వీరి నడవడిలో నొకింత తొందరయు ముఖకవళికయందొకింత హాసస్ఫురణయు నగుపడెను. సుబ్బారావుగారి సభాప్రవేశము, వర్తనము మిక్కిలి గుంభనగ గాంభీర్యముగ నుండును. లోనికలవర మావంత యేని వెలికుబుకలేదు. అన్నియోచనలు కడుపులో నిడుముకొని కర్తవ్యమింగిన విస్ఫుటమేధావిభూతి నితడగు పరచెను. నాగరాజరావుగారి యభినయములో దీర్ఘాలోచ నము, చింతాక్షుభితమానసము, పనివడికల్పబడిన భావసం క్షోభము యీ సందర్భమున దెల్లమాయెను. తమ్ముని సంబోధించి "యేలజొరంగనిచ్చితివి" యీ తురకన్ మనరాజ ధానిలోనని వితర్కించిన పలుకులు విషాదాత్మకములుగాని, నిగ్రహార్థకములు కావు. యుగంధరుడప్పట్టున తమ్మునిపై రాష్ట్రీకమున జూపుట లేదు. తమ్ముని జాగ్రతకు లోన సంతసించుచుండెను. ఈ పట్టున కృష్ణారావు స్థానికాధికారుల యజాగ్రత్తనొకింత నధిక్షేపించినపగిది యభిన యించెను. సుబ్బారావు నేజెప్పిన యర్థములో జనార్దనుని చూచి చూడనట్లే వాక్యములనుడివిరి. నాగరాజరావు కించిదా వహాసనంబుతో తిర్యఙ్ముఖంబుగ తన్ను దాప్రశ్నించుకొని నట్లగుపడిరి. రంగారంభమున నీముగ్గురునటులు యుగంధరుడె ద్దియో కార్యభారమున వ్రాసుకొనుచున్నట్లు చూపించిరి. ఇందు నాగరాజరావుగారి మూకాభినయము మిక్కిలి స్వాభా

విశదముగ నుండెను. తొడవులదాల్చుటలో సభానుకూల వర్తనములో నెల్లూరు, తెనాలినటులు సమానస్తవ మొం దగలరు. క్రిష్ణారావుగారి వేషము, వర్తనము సభారంగమున పైవారితో తులదూగ లేదు. వీరి నరములు నిరంతరభావ చాంచల్యమున కనిపించుచుండును. కృష్ణ రాయబారములో వీరిచాకచక్య మవసరమగును. రాయబారములో కృష్ణుడు “ననుదూతగబంపిరి. సంధిసేయ మీబిడ్డలు బాపలుర... పెంపు వహింపగ” అని సంధిపొసగింపవచ్చిన సాధుసంకల్పములు వెలి బుచ్చుకొంటూ, లోపల స్వయంపాక మూహించుతూ, శత్రు కూటములో బరస్పర విరోధములు బురికొల్పి, నల్వురి మనో వృత్తులను గనిపెట్టి, సహపాత్రుడై చరించవలసియుండును. అక్కడ కృష్ణారావుగారి తెలివి తళుకులు బాగా దేజరిల్లుచుం డును. కాకతీయ మంత్రికూటమున జూపవలసినది మంత్రి గోపనము, యుపాయశీలత, అదురుబెదురు లెరుగని భావ గాంభీర్యము. ఇవి కృష్ణారావుగారి చురుకునడకలలో విజ్ఞప్రేక్ష కా మీద సంధాయకంబుగ నగుపడ లేదు

పేరిగాడు రోగము పట్టించుకొనుచున్న వాని నొక్క సారి పరిశీలింప నరుదెంచి నాగరాజరావుగారు అపూర్వవీక్షణ చాతుర్యముతో నొక చూపు వాని పై బరపుచు రంగస్థలమున వెనుకప్రక్క నవతరించిరి. వీరి చూపులో పన్నుగడకు నం తసము, పేరిగాని పొంగుపాటునకు నగవు, “శునకముసింహాస నమున శునకము గూర్చుండబెట్టి” యను పద్యార్థము, తమరెంత తర్ఫీదుచేసినా రజకప్రకృతి సమయానికి బయటపడునను పరి ణామ వివేకము మిక్కిలి రసవంతముగ స్ఫురించెను. ఈఅభి

నయ విశేషమును నాగరాజరావొక్కడే చేసిచూపెను. అంతి
పురకాంతలకు యుగంధరుడొసగిన సమాశ్వాస వాక్యములను
కృష్ణారావుగారు సందర్భోచిత రసప్రదీప్తితో వెలిగింప జేసిరి.
ఈపట్టున "నేనెట్లులేకుంటినో చూచెదరుగాక' అనువాక్యముల
ననమాన నటసిద్ధియొదవ భావిప్రయత్న సూచకంబుగ
సుబ్బారావుగారు వెలిబుచ్చిరి. ఈవిచిత్రాభినయవైఖరి శార
దాచిత్రమందు ఆంధ్రులకు చిరపరిచితమై యున్నది.

పిచ్చిబైరాగి వేషములో సుబ్బారావు సోక్రిటీజు
మున్నగు జ్ఞానిసత్తములవలె పిచ్చిచేతలకన్న వేదాంత తత్వ
మెక్కుడు గోచరించునట్లు తమ వేషాభినయముల నిర్వహించిరి.
వెఱ్ఱిచేతలలో వీరతిశయించలేదు నాగరాజరావు 'డిల్లీసుల్తాన్
పట్టుకపో తాన్' అనుచు మున్మొదలు ప్రవేశించినప్పుడు మాత్ర
మద్వితీయాంగిక విన్యాసమగుపరచిరి. తరువాత వీరి నడవడి
బాగుండలేదు. వీరిరువురిలో నొకరియందు యుగంధరుడొక
జ్ఞానివలెను, మఱియొకరియందు నిక్కంపు దివానావలెనూ
గోచరించెను.

ప్రతాపరుద్రుని మోడమీఁదికి గొనివచ్చువేళ నాగ
రాజరావు రాజునకందించిన స్మారకవిలోకన మపూర్వాభినయ
ప్రజ్ఞావిరాజితంబై సామాజికుల మెప్పువడసినది. ఇచట
కృష్ణారావుగారు కూడ నట్టిచూపునే యింతను రసవంతముగ
చూపిరి.

ఈనాటకములో యుగంధరుడు నిర్వహించవలసిన
యభినయ వ్యవహారము సభారంగమునకన్న డిల్లీవల్లకాడులలో
నెక్కువ గూర్పబడినది ఇందు మంత్రివర్యుడు తుమ్మకూడ

చారుల వేషమూన్పుడు వారికి నిక్కాపు దినానావలె నగుపడుచు నిజచారులకు రహస్యసంకేతములందించుచు కర్తవ్యమా దేశించుచూ ద్వంద్వప్రవృత్తిలో సంచరింపవలెను. చూడు వారికి యోగసిద్ధుడుగను పిచ్చివానిగను, స్వర్ణవిద్యారహస్యవేత్తగనూ, యెవరి కోర్కెల చొప్పున నెవరియూహాల చొప్పున వారికగుపడుచు పిచ్చి పాటల కలవరించుచు, తన మంత్రాంగమును కొనసాగించుకోవ వలసియున్నది. ఇందుకు తగినరూపము నడతలు, చేష్టలు, పలుకు తెరవులు, సర్వతోముఖమైన ప్రణ్యాసమున సందర్భోచిత్య మతిశయింప కృష్ణారావుగారి వేషాభినయములలో సంపూర్ణవికాసమనుభవించెను. ఈనాటకంలో యుగంధరుడు ప్రధాన కార్యవ్యవహర్త కాదు. పిచ్చిరంగపు ప్రయోగమును మేము గమనించము కాని కవి రచించిన యుద్ధములో యితరనటులు వేర్వేరుపట్టుల నతిశయించుచుండ మొత్తముమీద నుంచాలూరి కృష్ణారావుగారే యుగంధరాభినయ వివేకమొప్పిన నటపెద్దడని మన్నించగలను.

ఖుస్రూ

చకుముకిది యెంతచురుకు తెలివో, ఖుస్రూది అంత మందబుద్ధి; పిరి తెలివితక్కువ, ఆదలింపులు, జేవురింపులు, గాభరాలు, అసూయలు, అతివిశ్వాసము, హాస్యదృష్టి, మున్నగు లక్షణాలన్నీ తెనాలివారి తంగిరాల అంజనేయులు పాలుపాడ జూపినాడు. మాధవపెద్ది వెంకటరామయ్యగారి స్వరూపం వల్ల పాత్రనిరూపణానికెంతో తోడుగనుండింది.

పిచ్చివాడు.

"ఎందుకో ఎక్కడకో పోతాను, మా సంకేతములు గల చారులవలన తరువాతి యోచన నెరుగవలెను. అని చెప్పి యుగంధరుడు ప్రతాపరుద్రుని బంధవిముక్తి నేర్పరచుటకు ఢిల్లీపురంబున కేగును. ఏడుమాసము లున్మత్తభూమికను దిరుగుచుండెను. యుగంధరుడువంటి తెలివిగలమంత్రి "వేసిందే ఒకరాయి, పడిందే ఒకపిట్ట" అన్నట్టు సరిగా యోచించి ఫలించదగిన పన్నిదమే వేయునుగాని నాలుగయిదుపాయాలు ప్రవర్తింపచేయుడు. వేసిన పన్నుగడ రత్నాల వర్తకులది. ఇది నెరవేరుటకు సుల్తానును గురించి రెండేసంగతులు తెలియవలెను. అతనికి యేవస్తువులందు ప్రీతిమెండు? అనేదిఒకటి-ఇష్టంకాని వస్తువలగాతే మోహపడి చప్పున పడవలోకి రాడు. రెండవది తనపాయాకు సరియైన వర్తకులు, ప్రమావులు, మున్నగు వారియిండ్లకు సుల్తాను వచ్చునా? గాని వాడైతే ఈపతకము కుదురదు. అందుకోసము వర్తకపు పన్నిదానికి ఈ రెండు సంగతులెరింగిన చాలును. ఇక రత్నాభరణమూల్య నిర్ణయార్థము ప్రతాపరుద్రుని పిలిపించుట ఆంధ్రవర్తకులందిడిన సూచనను బట్టి, వారిఅదృష్టవశమునను, సుల్తాను తెలివితక్కువచేతను జరిగింది. దీని నిశ్చయమును యుగంధరుడు పరిగణించియుండడు. ఏవస్తువులిష్టము? నగరి వెడలి యురుదెంచునా? అను రెండు సంగతులు తెలిసికొనుటకు యుగంధరు డేడుమాసములు, దివానాయై తిరుగ పనిలేదు మాటలెవరివల్లనైనా యెక్కడనుండియైనా తెలుసుకోవచ్చును.

"ఢిల్లీసుల్తాన్ పట్టుకపోతాన్" అని బహిరంగంగా చాటుతూ, తురుక లవలంబించిన నీచవంచక రీతులలోగాక, బాహాటధీరత్వమున రాజును విడిపించి దెచ్చెదనని యీ యని చేసెనా! తురకు బంధవిముక్తి రత్నవిక్రేతల వంచక ప్రవృత్తి వల్ల గలిగింది. ఇందు ధీరోన్ముఖత్వమేమి అగుపడదు. దినానా బింకాలకునూ వర్తకుల వ్యవహారాలకినీ సంబంధం లేదు; కార్యకారణ సందర్భం లేదు. అదిగాక కాకతీయమహీధవుడు బంధితుడై, తమపురంబున నుండుటజేసి సుల్తాను నౌకరులతిజాగ్రత్తతో విదేశీయుల నరయుచుందురు. ఆసంగతి యుగంధరు డెరుగును. ప్రమాదభూయిష్టములు అనుమానాస్పదములైన దారుల నీ మంత్రిపుంగవు డవలంబించునా!

రాజు నిజసామ్రాజ్య విభూతినంతయు వదలి, మ్లేచ్ఛాధీనమున జిక్కి వంతల గుందుచుండెనని తానును రాజువలె నిజోద్యోగ వైభవంబును వదలి, నిద్రాహారముల వర్జించి, స్వామి భక్తిపరాయణత్వమున, తన తమ్ముని యజాగ్రత్తచే 'ఏలచూరంగచ్చితివి యీ తురకన్ నున రాజధానిలో' నింతటి ప్రమాదము ప్రభువునకు వాటిల్లెనను పశ్చాత్తాపముచే యుగంధరుడు పిచ్చిబిచ్చగాని రూపున రాజున కత్యంత సాన్నిధ్యమున దిరుగుచుండవచ్చును. అనగా రాజుమీది ప్రేమచేత రాజున్నతావున రాజువలె తానును దీనదశలో గాలము గడుపదలచి యుండవచ్చును. లేక, తమ్ముని యేమరుపాటునకు ప్రాయశ్చిత్త తపంబొనరించుచుండ వచ్చును. పడవలోనికి ప్రతాపరుద్రుడు రాగానే తానగుపడి యింత ఘనకార్యమును నేనే చేసినానని వెల్లడించుకొను నపేక్ష యు;

సందు గాలేని కృతజ్ఞతాభి నందనముల నందికొను వేడుకయు యుగంధరునివంటి ధీమంతున కుండవు. గంగాయమునాతటంబుల శాకతి సైన్యములను, కటకవీరులను, నిలపి యోదను గాచు నేర్పాటుల గావించుటకు యుగంధరుడు డిల్లీలో నుండ అవసరము లేదు.

జోస్సులుభాయి అదివరకే తురకలలో కలసి ఢిల్లీలో తురకసర్దారుల స్నేహవిశ్వాసము లనుభవించుతూ తిరుగుతూ నేవున్నాడు. ఇట్టి సందర్భంలో తెలియవలసిన సంగతులల్పమై పన్నవలసినయెత్తు లతిసులభమై యుండునపుడు ఫలానుచితంబగు దీర్ఘోపాయముల యుగంధరు డవలంబించునని నమ్మనేరము. పిచ్చివానివేషమూ యమాత్యశేఖరుని నీతివైశద్య మగువర చనేరదు. పైగా మంత్రభంగమున కవకాశ మొదవవచ్చును. ఎప్పటికప్పుడు జారీచేయవలసిన జిహూర్ హుకుములునూ కనుపించవు. కొంతదూరాన వుండి చారులవల్ల తంత్రము నడిపించవచ్చును.

ముద్రారాక్షసములో రాక్షసామాత్యుడు నిజప్రతిభా వైభవంబున "మౌర్యసైన్యంబు చాణక్యమతినిగూడ" నాయాస పెట్టుచుండెను. అచ్చట నాయకుడు, ప్రతినాయకుడు, మహాధీమంతులు. కౌటిల్య మొకప్రక్కను సద్గుణ గణాలంకృతంబగు బుద్ధిచాతుర్య మొకప్రక్కను, యెత్తుపై యెత్తులతో బోర్లపడుచుండెను. ఇచ్చటనమేయమేధావిభవోన్నతులగు బ్రాహ్మణామాత్యులు—సారాయి భంగునిషాలతో, వెలయాలి కౌగిలింతలలో, మైమరచి యావలించెడి తురుష్కప్రభువుల నేమార్చి, స్వకార్యమును సాధింప

వలసియున్నది. ఈవసికి యుగంధరుడు పిచ్చివాని వేషము ధరింపవలసిన యగత్యమగుపడదు. ఇది పేరిగానిరంగముల వలెనే కొంత దృశ్యచమత్కారములను గల్పించి చూడ వినోదముగ నగుపడినను, కథాసంవిధానములో నిరుపయోగముగను, బలహీనముగను, వెకిలిగను స్ఫురించక మానదు. యుగంధరుడు పాడిన పాటలలో ద్వ్యర్థిసూచనలు ధ్వనించుచుండినయెడల కొంత బాగుండెడిది. పిచ్చివాని జూడవచ్చిన డిల్లీసోమరుల కొకరీతిగను, నిజవృత్తాంత మెరింగిన కాకతీయ గూఢచారుల కొకరీతిగను, రెండర్థములు స్ఫురించు పలుకుటల్లికలతో నా పాటలు గల్పింపబడిన కొంత సమంజసముగ నుండెడిది. కాని యివియంతగ కనుపించవు. ఇట్లాంటికారణాలన్నిటిచేతా పిచ్చివాడిపాత్ర వ్యర్థంగాతోస్తుంది. అనగా కథాంశనిర్వహణానికి నిరుపయోగమని నాఅభిప్రాయము హాస్యవినోదంగా మెంచుకుంటే తకరరు లేదు. కథానందర్భాన్నిపట్టి పిచ్చివేషమే అవసరంలేదన వలసి వస్తుంది. కనుక దాన్ని ఎట్లాఅభినయించాలో నిర్ణయించ నేరము.

ముద్రుటుంగరము – విద్యానాథతంత్రము

ముద్రారాక్షసములో కథాదియందు పాముల వాడు చందనదాసు నింటికడ నాడుకొనుచుండిన రాక్షసతనూజుని వినోదపరచి రాక్షసుని ముద్దుటుంగరము సంపాదించిన సంగతి ప్రకటింపబడినది. ముద్రాసాధనమున చాణక్యు డొక లేఖను సృష్టించి దాని మూలమున రాక్షసునకును, మలయకేతునకును, మనస్పర్థ లేర్పరచెను. రాక్షసుడు నందు లంతరించి

నను, క్షత్రియుడెవ్వరైన మగధసామ్రాజ్య మధిష్ఠింపవలయు నను పూనికతో మలయకేతును జేరదీసెను. మంగలి తొత్తుకొడుకు-చంద్రగుప్తుడు నందస్థాన మాక్రమింప నీయ కూడదనియు, నుత్తమక్షత్రియుల సంభూతు నాపదవియం దుంచవలెననియు మంత్రిరాక్షసుడాపేక్షపడి యందుకై పాటు పడుచుండెను. ముద్రారాక్షసనాటకపు అధికారిక వృత్తాంత ము రాక్షసునిచంద్రగుప్తరాజ్యధూర్వహునిగా వించుటయైనను, యిది చందనదాసు మారణశిక్షను తప్పించు నవసరంబున సాధింపబడినను దీనికి ముఖ్యాంగము రాక్షసుని క్షత్రియ పక్షపాతనిర్మూలనమాయెను. ఇందుకు ముద్రుటుంగరము తోడ్పడినది. ప్రకాశప్రదీయములో ముద్రాసంగ్రహణము ప్రధానసమస్యసాధనమున కుపయోగించలేదు

—విశేషాంశములు—

ఈనాటకంలో రాజనీతి సామాన్యనీతి మర్యాదలతో మేళవించబడ్డది. ముద్రారాక్షసంలో కుటిలోపాయతరంగములు సెల్లెలికట్టలను దాటి దుముకుచుండును. నంద విధ్వంసి, లెక్కరి దొంగల వెంటగొని, గడుసరిచేతల నతిశ యించి సద్గుణగణాలంకృతుండగు రాక్షసామాత్యునిమాయా పరిచారమున నోడించి మంగలి దొరకు మగధసింహాసన మిప్పించెను. అందుకుకూడ స్వాభిమానసంజనితమగు నంద ద్వేషమె కారణము. కాకతీయ పురోహితులు నిస్స్వార్థమైన ప్రభుభక్తితో తామవలంబించిన ప్రచారం మెరుగనేర్చిన వాది కెరుకపడునట్లు, అహింసాసత్య దీక్షలువాసిదప్పనటుల, జక్కని నేర్పుతో నడిపించుకొని వచ్చిరి. ఇదంతా వాళ్ళుచేసారో

లేదో? వారి కారోపించబడ్డ తెలివంతా శాస్త్రిగారి ప్రతి
భాసంజనితమేగదా! చతురులగు యుగంధరాదు లెక్కడివారు?
తెలుగు జాన్పను పుర్రెలో నంకురించిన ప్రజ్ఞాప్రసూనములే?

సామాన్యంగా యీనాటిచరిత్ర నాటకాలలో విషాద
పరిణామ మేర్పడుతున్నది. నాయకదుర్మరణము, అంతిపుర
మచ్ఛకంటుల సహగమనము, వంశవినాశనము, నగరోన్మూ
లనము, సామ్రాజ్య విచ్ఛేదనము మొదలగు జాతీయపరా
భవప్రాప్తిని సూచించకుండ, రాజును చెరగొనిన తురక
సర్దారు లిరువురనే జంపించి, కోశక్షయముగాకుండ, సైన్య
విదారణ మేర్పడకుండ, ధర్మభ్రంశ మొదవకుండ, శత్రుభూపా
లునకు సైతమాంధ్రామాత్యకార్యనైపుణ్యమందమేయగౌరవ
మేర్పడువట్లుగ నీతిమైవర్తించి, రాజును వదలించి, రాజ్య
ధరారమణుల వియోగభార మవలీలగ మాపి, కాకతిప్రాభవ
మష్ట దిగంతరాళముల వెలుగింప, నంజనాసుత గిరీశ విజయతో
రణాలంకార వైచిత్ర్యమం దాంధ్ర శిల్పకనైపుణ్యమతిశయిల్ల,
నాబాలగోపాల మఖిలసద్విజములానందమున మునిగినతిశయిల్ల,
కళ్యాణాంతముగ, సరసముగ, దుష్కరసమస్యల జిక్కుదీసిన,
నీతిసత్తములు, స్వార్థదూరులు, ప్రభుసేవాపరాయణులు,
సద్గుణ మహాదధులు, పరమదేశాభిమానులు నగు నమాత్య
శేఖరుల జిత్రించి వెంకటరాయశాస్త్రియమేయ నాట్యకవితా
నైపుణ్య మగుపరచియున్నాడు.


ప్రతాపరుద్రీయము మొత్తముమీద మిక్కిలి మనో
హరమై, ప్రదర్శనానుకూలమై, వివిధాపూర్వ రమ్యదృశ్యం
బుల నొనగూర్చుచు, నసాధారణ ప్రతిభాసంకలితంబుగ నెంచ

తగియున్నది. దీనిలోని కల్పనలోపములను కార్యైక్య విహీనతను, స్వభావేతర మానస ప్రవృత్తులను, విమర్శనవశంబున నుచితరీతి మన్నించియున్నాను. వేంకటరాయశాస్త్రిగారి ప్రతిభావిశేషము చారిత్రరూపకము నుద్దేశించి యాంధ్ర చరిత్రలోని కథాంశమును గైకొనుటలోనే వెల్లడియగుచున్నది. వీరీ నాటకమును వ్రాయునాటికి భారతీయుల జాతీయోద్యమ శంఖారవములు మాతృమానసమందైన బులకరించియుండలేదు. వందేమాతర గీతి స్రవంతి 'యానందమఠ' పుటంబులలో నజ్ఞాతసంచార మొనర్చుచుండెను. లోకమంతకు కాకపెట్టిన కాకతీయుల కదనపాండితి చీకిపోవని చేవమాటల చేర్చి పాడవె తుమ్మెదా !" యను పరాకుకూతలాంధ్రుల వీను తెరవుల జేరియుండలేదు. ఆంధ్రచరిత్రాంశములు కవిజీవిత ప్రస్తావనములందును చెన్నై తంజాపురంబుల తాటాకుల పెళులందును మరుగుపడి చూచువారును, వినువారు లేక జిక్కియుండెను. అట్టికాలములో నాంధ్రసామ్రాజ్య సంపోషకుల వీరోదార చరితముల నుగ్గడింపసమకట్టి ప్రతాపరుద్రీయ రూపకరత్నమును గల్పింపనేర్చిన, మేటిమతి, మాతృవైభవసంతోషి, వీరజనార్చకుడు, సింహపురీమహోపాధ్యాయుడనియే తమ దివ్యచిత్తమున నిరుకపరచుకొని, విద్వద్విధేయుడు,

సత్యశారదపిపాసి,

సూరిశాస్త్రి





శ్రీ రామ నాట్యలేఖలు

VIII

షోరబు — రుస్తుము.

అరిభయంకరా! కరుణాసింధే!

బందరులో రామావిలాససభవారు షోరబు-రుస్తుముల అజ్ఞాతవిరోధాన్ని, సమరసందర్భాన్ని తెలిపే నాటకమాడారు. ఇంగ్లీషు కవిమాళి మాధ్యూఆర్నాల్డు రచించిన పద్యకావ్యాన్ని ఆధారపరచుకొని ద్విజేంద్రలాలురాయి బెంగాలీ భాషలో ఈ నాటకాన్ని వ్రాసారట. దాన్ని శ్రీపాద కామేశ్వరరావుగారు తెనిగించారట. ఆర్నాల్డు, పారసీకకవి ఫర్దూసీ రచించిన షానమా అను మహాకావ్యమునుంచి యీకథావృత్తాంతాన్ని యేరుకొని తనకావ్య మేర్పరచాడు. ఆనాటి పారశీకవీరమర్యాదలు, తార్తారుబుద్ధులు, యెట్లుండనో, మనము, మన సంప్రదాయాలతో యీకాలంలో గ్రహించలేము. కాని, యిది మనదేశపు అభిప్రాయాలకే కాక పాశ్చాత్య నాటకకవుల ఆచారాలకు కూడ భిన్నంగా వున్నదనిమాత్రము చెప్పగలము. తండ్రి కొడుకులకు పోరుగల్గుట, అందు నొకనిచే నొకని సమయించుట, నాటకకవు లంగీకరించిన పద్ధతికాదు. యూరిపిడీస్ నాటకా లొకదానిలో మాత్రము కొడుకు తెలియక తండ్రిని చంపిన యుదంత మాను

పడుచున్నది. సామాన్యంగా తండ్రికొడుకులు అపరిచితులైనను యొండొరుల సమీపించినపుడు "అనేన కస్యాపి కులాంతరేణ స్పృష్టస్య గాత్రేషు సుఖం మమైవ" అనునట్లు ఒకవిధమైన గగుర్పాటు, సందడింపు, గందరగోళము పుట్టి యంతటిలో నొకరినొకరు తెలిసికొనుటగాని మారకప్రయత్నమంతరించుటగాని కవిసమ్మతమైన పద్ధతిగా నుండినది. పాండవాశ్వమేధంలో ప్రమిళా తనూజుడు బభ్రువాహనుడు తండ్రియగు విజయు నెదుర్కొని చంపినట్లును, ఆవల దేవగణంబుల సాయమున నర్జునునిశిరము మొండెమున కతుకువడి యాతడు తెప్పరిల్లినట్లును నొకకథగలదు. ఇందు పుత్రుడు తండ్రికన్న బలపరాక్రమ సమన్వితుడుగ చిత్రింపబడియున్నాడు. కుశలవుల చరిత్రములో (ఉత్తరరామాయణము, రాఘవాశ్వమేధము, లవకుశ మొదలైన నాటకాలలో) కుశలవులు పినతండ్రులాది గాగల యోధవరుల నోడించి, తండ్రిని దాకవచ్చిన వృత్తాంత మగుపడును. అందు పుత్రుల వీరసామర్థ్యము బేలవడకుండ, రాముని జగదేకవీర బిరుదమునకు భంగము వాటిల్లకుండ, రామసంకల్పానుకూలంబుగ సర్వారిసాధనసమర్థమగు రామబాణము పూలమాలయై తనయుల గళప్రాంతముల గారవించి యుద్ధతవీరమర్యాదల నందించెను. "పుత్రాదిచ్ఛేత్ పరాజయం"—తండ్రుల మర్యాదలు, తెలివితేటలు, శౌర్యప్రతాపములు, కొమరులయందు మిక్కుటముగ బెంపొంది నవ్యకాలోచిత వైఖరుల దాల్చి దేశకాలపరిస్థితుల కనుకూలముగ వికసించి, యగుపడుటయే లోకస్థితికిని సృష్టిప్రచారమునకును కారణమగుచున్నది. నవ్యసంత

తులు, ప్రాచీనప్రతిష్ఠాపనల సంప్రదాయబలముచే వాసికెక్కియు వానిని అంతరింపజేసి, క్రొత్తపరిస్థితుల కనుకూలమైన నవ్యరూపములతో, నూతనమర్యాదలతో, నవోన్మీలిత పాటవంబున విగతధీరుల పదవి నాక్రమించి లోకవ్యవహారమును సాగించుచుందురు. 'The old order changeth yielding place to new. Lest one good custom should corrupt the world' అని టెన్నిసన్ మహాకవి చెప్పినట్లు నూ The function of death is life—Newer, stronger, nobler and wider అని విన్కెల్మను తత్వజ్ఞు డుపదేశించినట్లున్నూ "వాసాంసిజీర్ణాని యథావిహాయ నవానిగృహ్ణాతి నరోపరాణి" అని శ్రీకృష్ణభగవాను డానతిచ్చినట్లున్నూ, జీవవాహిని, యెప్పటికప్పుడు బలవయస్సంపన్నమగు నవ్యదేహముల నాశ్రయించి సృష్టిప్రచారమును నిరంతరాయముగ సాగించుచూ, ప్రాచీన జీర్ణాశయముల వదలుచుండును. ఇది ప్రకృతిధర్మము; లోకస్థితికి కారణము; దీనిననుసరించియే కవినియమము లేర్పడ్డవి. కళాన్యాయము లమర్పబడ్డవి. రాముడు రాగానే పరశురాముని ప్రభావ మస్తమించినది. బౌద్ధావతార ముదయించినంతనే శ్రీకృష్ణవ్యాస భట్టారకాదులచే నిరూపింపబడిన మతనియమములు వాసిదప్పినవి. కుశలవులు రామునిమించు పరాక్రమ సంపన్నులగుట ధర్మసిద్ధము, ప్రకృతిసమ్మతము, న్యాయానుసరణము. అర్జునుడు తనయునిచే మడయుటకూడ లోకవ్యవహార సూత్రముల నిదర్శించునదై యున్నది. రుస్తుము, సోరబుచేతిలో చచ్చిగాని, విజితుడై గాని, తన వీరవృత్తమును పుత్రునకందించి, దిగ్విజయాయా

తన్ను సంతృప్తమగు నాత్మవిజయమును అపేక్షించి, అధ్యా
త్మిక సాధనపై తన మనోనిశ్చయమును
వ్యాపింపజేసినయెడల కథాసరళి బాగుండెడిది. షోరబు
రుస్తుముచే జచ్చుట లోకవిరుద్ధము, ధర్మదూరము, అస్వా
భావికము, అన్యాయము. అదికాక పోరులో నలసి మూర్ఛిల్లిన
ప్రతివీరుని పొడిచి చంపుట వీరధర్మమునకు విరుద్ధముగనున్నది.
రుస్తుము యావజ్జీవము ఉదారగుణసంపన్నుడై ధర్మరక్షకుడై
సత్యవ్రతుండై యుండియు, ముక్కాళ్ళముదిమిలో తన చిరా
భ్యస్త సద్ధర్మముల విడనాడి దయావిహీనుడై సత్యభ్రంశుడై
చరించుట యావీరుని చరితమున కెన్నటికిని మాయనిమాసిక
నేర్పరచుచున్నది. ఈకారణములన్నిటిచేతను, పఠాను
దుర్వ్యాపలు హిందూ సభ్యులకపరచితములగుటచేతను, ఈ
నాటకము మొదటినుండి తుదిదాక ఘోరభీభత్సభయానక
భరితమై, ససహ్యముగ నుండును. ఇందులో కళానియమ
మగు రత్యుదయము, ఆనందము పులకరించలేదు. విషాదనాట
కాలకు ముఖ్యనియమమైన యుత్తమవిషయ సంరక్షణము,
ఇందలి పోరువకు కారణము కాలేదు. రుస్తుము బాల్యాది
తానుగెలిచిన శతసమర విజయములతో సంతృప్తినొందక
బలాహంకారచోదితుడై యాత్మప్రాగల్భ్యము కొఱకును
పరాత్కృష్ట్య మొప్పుకొనజాలకను, దీండ్రించిన నీచాహం
కారప్రవృత్తు లగపడునేకాని వేరొండు ఉదారసంకల్పము
లితని చర్యలందగుపడవు. సభ్యులకు రుస్తుము చర్యలందు
జాలి గౌరవము కలుగలేదు. షోరబుచర్యలందు దోషమగు
పడలేదు. ఇట్టి సంవిధానంలో షోరబు దుర్మరణ మొందుట

కావ్యన్యాయమును సంపాదించలేదు. అందుచే యీ నాట
కము నిజమైన విషాదనాటకము కాదనిన్నీ క్రూరభీభత్సభరిత
మనిన్నీ ఆడ చెల్లదనిన్నీ మనిచేసుకొంటున్నాను. ఇందున
గల్గునీతిబోధయు కానరాదు. పరతత్త్వప్రభావసూచకంబగు
సందర్భము లేమియు లేవు.

పారసీకభీమసేనుడగు రుస్తుము, అడేరుబైజాను దేశపు
అడవులలో వేటాడబోయి, యలసి, యొకచెట్టుక్రింద నిదు
రించుచుండ, నాదేశపు వీరు లీతనిగుర్రంబు, తమ రాజువద్దకు
గొంపోయి సకలాతిథ్యమర్యాదల నొసంగిరి. అచ్చటనుండు కాల
ములో సమానానురాగామత్తై టేమినే యను నాపె రుస్తుము
ను వరించి యాతనిపొందు ననుభవించెను. ఇంతలో రుస్తుము
కార్యాంతరములచేతను, సమరోత్సాహముచేతను, అత్తవా
రింట నుల్లగుడిగాడి సోమరిబ్రతుకునందు సంతసింపకనూ,
విజయాభిలాషియై వెడల సమకట్టెను. అప్పటికే టేమినే
గర్భవతియై యుండెను. పుత్రుడుదయించినయెడల కబు
రంపవలసినదనియు, తానువచ్చి తీసుకొని పోయెదననియు
పుత్రిక గల్గెనేని తనకు అవసరము లేదనియు చెప్పి, ప్రణయ
స్మారకంబుగ తనకవచమును టేమినే కొసంగి, సమరారంభ
దీక్షితుడై రుస్తుము దేశాంతరంబుల దిరుగ వెడలెను.

షోరబు పుట్టి యిరువది సంవత్సరములైనది. పుత్రుని
గొంపోవునను తలంపున టేమినే భర్తృవియోగ మత్యంత
ముగ పీడించుచున్నను, పుత్రోదయ వృత్తాంతమా బంటుసిం
గమున కెరుకపరచకుండెను. ఈమెకు రుస్తుముతోడి శస్త్రోప
జీవన వ్యాపార మొనర్చుచు ద్రిమ్మరుట కిష్టములేదు. తండ్రి

యింట సుఖముగా కొమరుని చూచుకొనుచు, రాజోచితభోగముల ప్రశాంతముగ ననుభవించుచు, నుండదలచెడి బుద్ధి యామెది. షోరబు శస్త్రవిద్యల జక్కగ గరచి, బలరూపపరాక్రమ ప్రభావమున తండ్రికి జతయై మెలగుచుండెను. తన తండ్రిపేరు చెప్పుమని పలుమారు వేడగా తుదకామె జరిగిన వృత్తాంతమును పుత్రున కెరింగించెను. అందుమీద షోరబు తల్లి యనుమతి వడసి, స్మారక కవచమును గైకొని, తండ్రి తెరవరయుచు, తండ్రికి తన వీర్యస్థైర్యముల నెరుకపరచదలచి పయనమాయెను.

పోవు దారిలో షోరబు ఒక రాజుకోటను ముట్టడించ నెంచెను. ఆరాజునకు ఆఫ్రీద్ అను కుమార్తెకలదు. హాజీర్ అను సేనాపతి యాకోటను గాపాడుచు, ఆఫ్రీదును వలచి, పరిణయింప జూచుచుండెను. కాని ఆఫ్రీదు హాజీరును ప్రేమించ లేదు. ఇంతలో షోరబు దాడివచ్చిన సందర్భ మేర్పడ్డది. హాజీరు శత్రుసైన్యమునకు గుట్టందించి కసిదీర్చుకొన నాలోచించుచుండెను. ఒకనాడా కోట పరిసరంబుల షోరబు ఒంటరిగా తిరుగుచుండ నొక యువకుడు వచ్చి 'నీవేనా షోరబు' అని యడిగి, తనతో జంట పోరునకు రమ్మని సవాలుచేసి కత్తి దూసెను. షోరబు యువకుని దెబ్బ తప్పించుకొని మరల తన కరవాలమును విసర, నది యువకుని శిరముపై దగిలి, ముఖాచ్ఛాదనమును తొలగించి, నవవయోవిలాసిని యగు యువతీ ముఖాంబుజమును తేటపరచెను. అందుపై షోరబు ఆవనిత సాహసమును మెచ్చుకొని వలపుపలుకు లందించి, తన్ను పరిణయింప వేడును. ఆఫ్రీదుకూడ తన మోహమును

తెలుపుకొని తండ్రి యనుమతి వడసి పెండ్లాడెదనని చెప్పి పోవును.

ఇంతలో హాజీరు షోరబు శిబిరముఁజేరి, హెచ్చరించి, మొగగుడారముల జూపి, శీఘ్రసమయమున కోటను దొమ్మిచేసి, లోన బ్రవేశపెట్టును. కోటనాక్రమించెడి సందడిలో షోరబు పొరపాటున నజ్ఞానవశమున అఫ్రీదు గండ్రిని పొడిచివైచును. ఈసంగతులన్నీ తెలిసికొని యావీరకుమారి, రాజద్రోహమునకు హాజీరును, తండ్రిని జంపినందుకు షోరబును, చావజూచి తాను మున్ప్రియుని పరిణామముగ బొందుచుకొని వచ్చెదనని ప్రతినబట్టును. కట్టి, పైకి షోరబు చెలిమి నటించుచును గాని శిబిరములను మరియొక రాజ్యాపై బుత్తెంచును. షోరబు రుస్తుము తమవాడనిన్నీ, రుస్తుమును గలియవచ్చెననిన్నీ, రుస్తుము ఆరాజు సైన్యములో నుండెననిన్నీ, అఫ్రీదెరుంగును. ఈ సంగతి హాజీరుకు కూడ తెలుసును. కాని, రుస్తుము చేత షోరబును చావనిచ్చి, యాఫ్రీదును తానే పెండ్లాడవలెనని హాజీరనుకొనుచుండెను. అఫ్రీదు హాజీరులు, షోరబున కీసంగతి తెలియనీయక పారసీక శిబిరముల జూపునపుడు సయితము రుస్తుము అచ్చట లేడను భ్రాంతిగలిగించిరి. ఆ ఉభయ సైన్యములు సమరాభిముఖులై నిలుచుగానే షోరబు తన్ను డీకొనజాలు ప్రతివీరు లెవరైన నుండినయెడల జంట పోరుకు రావలెనని సవాలుచేయును. బహుశా హాజీరు మొదటి కలవరంలో మ్రగ్గననుకుంటున్నాను. సవాలందికొని రుస్తుము-సేనాని యమ్మాత్రను, నిజోద్యోగలాంఛనంబుల విడి, ప్రచ్ఛన్నవేషమున నొంటరియై షోరబును మార్కొన

వచ్చును. సోరబు నీపేరుచెప్పుమని యెన్నివిధములనో బ్రతి
మాలుకొనును, రుస్తుము చెప్పడు, చెప్పక కయ్యముమానుమని
పిరికిపలుకుల నుపదేశించును సోరబు వినడు. ద్వంద్వయుద్ధము
భయభీకరముగ రెండుదినములు జరిగెను. రుస్తుము నేలగూలెను,
అప్పటినమరాచారము ననుసరించి సోరబు పతిత వీరునిపొడువ
బోవరుస్తుము రేవు మరలపోరాడెదమని చెప్పెను. మూడవనాటి
కయ్యము మరింత హెచ్చరికతో జరిగి పర్యవసానమున రుస్తు
ము వ్రేలాడు సూచన లగపడుచుండ, నాఫ్రీదు యావలిప్రక్క
నుండి బలేరుస్తుము అని కేకవైచును. సోరబు వులికిపడి
తిరిగిచూచును. ఇదే సమయమని రుస్తుమా యువకుని పొడిచి
నేలగ్రోయును. 'ఇప్పటికైనా పరాజయ మొప్పుకొను' మని
రుస్తుము దబాయించెనుగాని 'రుస్తుము తప్ప నన్నోడించగల
ప్రతివీరుడీ పుడమిలో గానరాడని సోరబు గర్జించుచుండెను.
అందుమీద రుస్తుము యోధశాలుని హస్తంబు లకరబోసిచి
వైచెను. మరణావసానములో తల్లిదండ్రుల పేరెత్తి కలవరిం
చుచు సోరబు తన నిజస్థితి నెరిగించుకొనెను. రుస్తుముకూడ
తనసంగతి చెప్పుకొని కవచనిదర్శనంబున నిక్కముగా తాను
పొడిచినది తన్ను అన్వేషించవచ్చిన పితృపూజాంతుండగు
నిజతనూజుని గుర్తించి, నిర్వణ్ణుడై, పొడుచుకొని ఈవిధ
మున పారశీక వీరమార్తాండుడ స్తమించెను ఇదే ఈనాటకపుకథ.

తెనాలి రామవిలాససభ వారి ప్రదర్శనములో మాధవ
పెద్ది వెంకట్రామయ్యగారు రుస్తుము, స్థానం నరసింహారావు
గారు టామినే, రామేశ్వరపు సాంబశాస్త్రిగారు సోరబు,
గోట్ల కేశవరావు ఆఫ్రీదు, పులిపాక వెంకటేశ్వర్లుగారు

హాజీరుగ నగుపడి తక్కుంగల సహకార నట సామంజస్య
ముతో పాలు పార నభినయించిరి. క్రొత్త ఆట
మొదటిసారి చూచుటవల్ల, చూచి చాలకాల
మైనందువల్ల, ఆ దే సందర్భమును ఎవరెట్లు అభినయించిరో
యేపాత్రానికెవరే యర్థవ్యాఖ్యాన మొనర్చిరో విప్పుగ చెప్ప
జాలను. కాని, మాధవపెద్ది వెంకట్రామయ్యగారు "ఆత్మ
ధర్మములు దేహాంతరాలలో ధర్మ ఇవాశ్రితాః" అన్నట్లు, రూప
మందు, కాయపుష్టియందు, సమరభీకరాకారమందు, ధైర్యో
న్నతులందు, రుస్తుము వేషానికి మిక్కిలి తగి యుండిరని చెప్ప
వచ్చును. ప్రథమ ప్రవేశంలో ఆ మహావీరుని బలోద్ధతిని,
తుదిరంగమందు వయఃప్రాప్తిచే నస్తమించుచుండిన శక్తులను,
చక్కగ ముద్రించి చూపిరి. ముసలితనమువల్ల బలపరాక్ర
మములు పటిమ తప్పుటమే కాక, (ప్రొద్దుగ్రుంకెడి వేళ సూర్య
బింబము మధ్యాహ్న నిర్మలగగనస్థితుల వేడివెలుగులొప్పడి
రాగకలుషితంబై యుదయించినట్లు,) విశుద్ధమైన [illegible]యము
మాలుకూడ పీడి జరాజీర్ణమై చల్లపడి, రాగద్వేషవశాభిష్వ
మనుభవించియుండును. ఈ మహాతత్వములో [illegible] చేతా
బల మగపడదు సరిగదా! ముసలివారల [illegible]వత్సలము లు,
ధైర్యసాహస్యములు చిరరసు, భక్తి, పరచింత, మున్నగు మనో
వృత్తులుకూడ దేహావటుత్వముతో బాగు [illegible]ది, యుక్త
మించుట లోకవిదితమే. "అనాకృష్టప్రవిష్టైః విశ్వా
[illegible] [illegible]"
దేహావ్యవధి [illegible] [illegible] పరచింతా [illegible]


జీర్ణమయ్యెను, వారి మానస ప్రవృత్తులు నిందు బలమున తేజరిల్లు చుండును. ఇది భీష్మ, దిలీపాదులపట్ల రుజువగు సంగతి. రుస్తుము లౌకికపద గౌరవాతిశయముల గౌరవించెడి యహంకార ప్రవృత్తి. ఈతని ముసలితనము, ధృతరాష్ట్రుని వలె 'మాటకూడ నాకు గుడ్డిదయ్యె' అనునట్లు దేహమును మనస్సును, ఆత్మను అన్నిటిని, క్రుంగదీయున దాయెను. ఈ స్థితిని గురించియు, అస్తమిత ప్రభావముగల మహాపురుషు లందు, (యింగువకట్టిన గుడ్డ కొంగును పట్టియుండెడి సౌర భమువలె, సూర్యాస్తమయాంతమున గగనసీమల వెలిగించు నుజ్వలరాగవల్లరివలె,) నిలిచియుండు, పూర్వప్రతాప సంస్ఫు రణముల నెరింగియు, వెంకట్రామయ్యగారు చివర పట్టులో రుస్తుము స్వభావాన్ని నేర్పొప్ప నభినయించి చూపారు. కన్యాశుల్కంలో కరకటశాస్త్రి శిష్యుడై కన్యక వేషమును దాల్చి రాజు మంచి తెలివితేటలను చూపించెను; సొరబు రుస్తుములో ఆఫ్రీదు రాణోమరితె రూపుదాల్చి యత్యంత మనోహరంబుగ వర్తించెను. గోరంట్ల కేశవరాజు కడుంగడు చాకచక్యము గలవాడు. ఈతని యాఫ్రీదు వేషానికి చాలా సంతోషించినాము. కాని పొరుపు తగిలినందున వివరముగా వర్ణించలేము. సొరబు వేషము ధరించిన కుటుంబశాస్త్రి గారు పలసినదానికన్న నెక్కువ సాధుత్వ మగుపఱచిరి. ఇందు, వెంకటేశ్వర్లుగారు హాజీర్ భూమికను వహించిరి. కథాంశము రమ్యమైనదే కాని, కవిపోషణ రసవంతమే కాని, భావాభినయావకాశము లున్నవి కాని, చూచుటకు ఘోర ముగనుండి, యుత్తమ నీతులనుగాని, సద్ధర్మములగాని ప్రతి

పాదించనిదై నీ సాధుజనావనపారతంత్ర్యమును వితర్కించు నదై భారతీయ నాట్యరంగాలకు అనుచితంగా కనుపిస్తున్నది, అని మనవిచేయ సాహసించు,

నీపదధ్యానోప లబ్ధ వివేకసంపన్నుఁడు,

సూరిశాస్త్రి.





శ్రీరామ నాట్యలేఖలు.

IX

దొరస్వామి - దుష్యంతుడు.

రామచంద్రా!

తంజావురి సరస్వతీ మహల్‌లో కొటాకు కవిశ్యసందున పచారులుచేసి విసిగినాము. ఉన్నసంగతులు కన్న కొనుకటి తెలుగునాటకాల్లో లేని విషయాలేవో తెలుసుకోడానికే తంజావూరి మకాము సాయపడ్డది. మెల్లగా యింటిముఖంబెట్టి యస్. ఐ. ఆర్. బండ్లు కట్టిన నిర్దాక్షిణ్య యాంత్రికులను తిట్టుచూ, అలుగుతూ, మూలుగుతూ, చిత్రక్షోభనొందుతూ, చెన్ననగరము చేరినాము.

దక్షిణ ఇండియా రైలుమీద కొబ్బరిచెట్లు, యేనుగ, గుడిగోపురాలు, బిరుద చిహ్నములుగ చిత్రిస్తారు. ఇంతకంటె నల్లినివేస్తే బాగుండేది. బృహదేశ్వరుని పశుపతి నామమును మత్కుణ గణాలే సార్థకపరుస్తున్నవి. మాగాని పెంపుతో నిలువ నెలవు, తిన గడ్డియు, దొరకక పశుజాలము నన్నగిలినది. భూసురవర్గములు లెక్కకు మిక్కుటమై విదేశముల కెగబ్రాకి కాఫీపిపాసుల నారాధించుచున్నారు. నల్లి మూక మాత్రము యింటిపట్టును వదలజాలక దివ్యక్షేత్రముల

నాశ్రయించి, శివకేశవారాధన కుతూహలురై సంచరించెడి భక్తపాంధులకు నిర్నిద్రవిరాగ సూత్రముల నుపదేశించుచు నిత్యసంభావన లొసంగుచున్నవి. ముఖ్యంగా, నీవు విచిత్రానేక దివ్యమూర్తి సమాలంకృతమైన నింద్రోపగంబుల రత్నస్థగిత జాంబూనద దివ్యహారమును జేబూని కంబుబూరెడి కోదండపాణివై సాక్షాత్కరించిన కుంభకోణము నల్లిదళముల పుట్టినిల్లు. దానవానీకముల గుండియ లదరజేసిన నీ దివ్య కోదండము, అగాధసాగర గర్వాపహరణ సమర్థమగు నీమేటి విల్లు నల్లుల చెలగాట మపనయించ జాలకున్నదే! దీనబాంధవుడవై యుపేక్షించుచుంటివా? లేక వల్కలాజినముతో-నెంటిపూట దుంపాకుతిండితో - వెదురుబద్దల మోటువింటితో వనవాసదైన్యపు హెచ్చరింపులతో-జగన్మాన్యముగ నఖండ వీర ప్రతాపప్రదీపకంబుగ వెలుగొందిన నీ తెలివి బలములు దచ్చివాది దేవళాల యారగింపులలో సన్నగిలినవా! కత మెరుంగము గాని నల్లిగుంపులు సైనిక దళంబులవలె దాడి వచ్చుచు, పరుగులెత్తుచు, దాగుచు, వ్యూహ క్రియంబుల నతిశయించుచు నిద్రావిఘంగ పాండిత్య మేపార జరిపెడి చర్యలు-వాటినడకలు- మెళుకువలు-యెంత చిత్రంగా యెంతసమర మర్యాద సిద్ధంగా వున్నవి! నెపోలియన్ మున్నగు మహాసేనానుల కంత గాని నడక తెలువులు, మహామంత్రిలు నేరవలసిన పారగ్రాహణోపాయములు దాక్షిణాత్య మత్కుణ మహోపాధ్యాయుల నిత్యజీవనములో నశేషముగ దొరుకుచున్నవి. (ప్రాచీనాంధ్ర నాటక వైదుష్యముకన్న నల్లి చదువులనే

యెక్కువ పట్టించుకొని చెన్నపురి జేరి నెల్లూరులో సమయాని కందికొంటిమి.

5-12-34 రాత్రి నెల్లూరు టౌనుహాలులో శాకుంతల ప్రదర్శనము — దొరస్వామి దుష్యంతుడు — పాత్రము వెంకటరాయ శాస్త్రులుగారిది! ఏనాటినోములో యీనాడు తలవని తలపుగ కలసివచ్చినవి. చెన్నపట్నంలో కన్యాదశావతారాన్ని, రాఘవాచారి యముడ్ని, వదలివచ్చినందులకు శాకుంతల ప్రదర్శనావలోకనమైనా సిద్ధించెనని సంతసించాము.

చిన్నప్పుడు యెప్పుడో ఎడ్వర్డు పట్టాభిషేక సమయాన బందరు బుట్టయ్యపేట కంపెనీవారు, దాసు నారాయణరావుగారి పాఠంలో శాకుంతలమాడగా చూచాను. అప్పటినుంచి మళ్ళీ యీనాటకాన్ని చూడలేదు. తరువాత చదివిచూస్తే వడ్డాది సుబ్బారాయుడు, వీరేశలింగం పంతులు, వెంకటరాయశాస్త్రి, నరసింహశాస్త్రి మొదలైన పండితకవులు సంతరించిన శాకుంతల పాఠాలన్నిటికంటె దాసు నారాయణరావుగారిదే చక్కగా వున్నట్లు తోచింది. అంటే- పాఠము, నడక, మార్దవము మాట చెపుతున్నా. అప్పటిలో పసుపులేటి సుబ్బారావు శకుంతల వేషాన్ని రూపలావణ్య మేర్పడ కనోహారంబుగ నాడుచుండెను. ఇక పల్లెవాడి వేషంలో భావరాజు నారాయణమూర్తిని మించిన స్వాభావిక వైచిత్ర్యము దుర్లభము. మళ్లా యీయాట నాడమని యెంతవేడినా బుట్టయ్యపేటవారు సాహసించరు. నారాయణరావుగారి ప్రాతప్రతిని అచ్చొత్తించరు. ఒక అమూల్యాంధ్ర రూపకరత్నము

మరుగుపడ నక్కరదని విచారింపక తీరదు. ఈమధ్య బెంగుళూరులో, మైసూరు రాచప్ప సువర్ణపతకాల కాసుల పేరులు తగిలించుకొని, ఫరంగీవేటకాండ్ల పట్టినిక్కరు షికారీకోట్ల సొగుసులో, గవాయిపాటకుల గాత్రఝురీ విజృంభణాహంకార కోలాహలంబున, దుష్యంతపాత్ర మభినయిస్తా ననుకొంటూ, కొన్ని పల్లమొగ్గలు, వాడిచూపులు, పాటకచేరీ వచనములు, వొలికించి పోయినాడు. రాచప్పది పెద్దపేరు. కాని నాటకమంతా అపభ్రంశంగా తగలడ్డది. కణ్వుడుమాత్రము, శకుంతలకంటె చలికత్తెలుమాత్రము, నాటకంకంటెహాస్యం మాత్రము, కొంచెము బాగున్నవి.

మా వైపుల హరిప్రసాదరావుగారు, పుడవల్లి సూర్యనారాయణ, జొన్నవిత్తుల శేషగిరి, మొదలైన నటులు ప్రసిద్ధంగా దుష్యంతవేషాన్ని వేస్తున్నారు. కాని వాళ్ళను చూచే అవకాశము నాకు యేర్పడలేదు. ప్రస్తుతము నెల్లూరు ఆంధ్రభాషాభిమానసమాజంలో కందాడై శ్రీనివాసఅయ్యంగారు (దొరస్వామి) దుష్యంతభూమికను, రామానుజయ్యంగారు కణ్వుడుగను, సరస్వతి రంగస్వామి అయ్యంగారు శాకుంతల, అభినయించారు. పల్లెవాని వేషం వేసినాయన బాగానే చేశారు. గాని పేరు జ్ఞాపకంలేదు. అనేక సమాజాలు దీని నాడగా చూడలేదు. కనుక యిందలి నటపాత్రత్వమును ఆనుషంగిక విమర్శన పద్ధతులతో నిర్ణయింపలేను. నెల్లూరులో శాస్త్రుల్లుగారి ఆటలను వారి తర్ఫీదు, అనుమతి, లేకుండ ప్రదర్శించకూడదను పశ్చాత్తాపమునను (వెంకటరామశాస్త్రి కృతి వెంగలిమూక కెరుగ శక్యమే!) చక్కగ విరచి

చెప్పి, సందర్భానుకూలమైన అభినయ మలవడిన దాక ప్రదర్శింపనీయరు. అందుచేత నటులంతా సుశిక్షితులనే చెప్పవచ్చును.

అంటేగాని రుచి తెలియదు. నాట్యరంగాన ప్రదర్శించనగాని నాటకాల నాట్యయోగ్యత తేటపడదు. శాకుంతలలో వుండే అందము మూప్పాలు కాళిదాసు కవిత్వమందున్నది. ఆసొగసు సంతరింపులో నెన్నటికిని కుదురనేరదు. ఈఆటను చూడవచ్చేవాళ్లు చాల మట్టుకు విద్యాధికులు,విద్యార్థులు.దీని అభిమానులంతా సంస్కృతమూలమును గుర్తెరింగినవారై యుందురు. కాళిదాసు రచించిన సరసకోమల గీర్వాణపాకము ఘుర్రెకపట్టి పిశాచమువలె వెంబడించుతూ యెట్టి చక్కని యనుకరణమైనా అందగింపనీయదు. ఏదో లోపం కనపడుతునే యుంటుంది. తరువాత కాళిదాసు తెలివియంతా ముందురాబోయేకథాంశాలను, యిటుక మీద యిటుకపెట్టి మేడకట్టినట్లుగ చక్కని సూచనలతో, ధ్వనులతో నల్లుకొనిపోవుటయందున్నది. ఈఅల్లిక బిగివి పూర్వోత్తర సందర్భాలను వెతుక్కుంటూ చల్లగ కూర్చుండి చదువుకునేటప్పుడు విశదమైనట్లుగా నాటకము చూచేటి హడావిడిలో బోధ పడదు. వ్యంగ్యార్థము, భాషా సౌకర్యము, చదువుటకునూ, వినుటకునూ, అందగించినట్లుగా ఆడుట కుపయోగించదు. రంగస్థలాన మెప్పొందే ఆటలందు రసముకన్న భావమెక్కువగను, సూచనకన్న అభినయార్థము నెక్కువగను, అధికారిక ప్రాసంగిక వృత్తము లనేకములుచేరియు, నాయక ప్రతినాయకులవిరోధప్రచారములతో,గలవరించియు

పెక్కుపాత్రల ప్రవేశపెట్టియు, అవస్థానేకమును స్వభావా
నేకమును విస్తరించియు నుండవలెను. ఇది శాకుంతలలో
లేదు. లేళ్ళగుమిపై విలుసాచి దుమికెడి మొదటిరాక మొదలు
మరీచాశ్రమంలో భరతునకు మంత్రకంకణము తొడిగేదాక
కథాభారము దుష్యంతు డొక్కడి మీదనే నిలచియున్నది.
శాకుంతలము యొక వ్యక్తివివిధావస్థల నభినయించు వ్యవహా
రమైనది. ఎంత తెలివిగా ఆడినా కొంత విసుకు పుట్టక
మానదు,

శాకుంతల ఋషిప్రియుడగు నాయకుల సరసజీవన
మర్యాదల చూపించునేగాని, జయస్కీపు బిగింపుల కెడ
మీయదు. చప్పున కొట్టవచ్చినట్లు రంగుమీరి గత్తికట్టదు
అవస్థావైపరీత్యకల్పనమందు కన్న జీవితావస్థలకు సాధు సం
స్కృత రసస్ఫూర్తి నేర్పరచుటలో కాళిదాసు వన్నెకెక్కిన
వాడు. కథాచమత్కారంలో కన్న అల్లిక సొబగులందునూ
పలుకుటందములందునూ, జాణతనము చూపుకొన్నాడు. ఈ
ఆటను అభినయించేవాళ్లు సంకెళ్లు తగిలించుకొని ఆడినట్లు
కాళిదాసప్రయుక్తములైన సాధురసములనులౌకిక రాజసాను
భవములకు భిన్నగా నూహించి కడుంగడు నిగ్రహముతో
నడుపవలెను. చదివి యానందించవలసిన కావ్యరూపమునకు
పనివడి, ప్రయోగరామణీయక మేర్పరించవలసి యుండును.
శాకుంతల మాడి మెప్పించుట కష్టము. చూపరులు కదల
బారి యొకింత కలవరించుచుండుట కిదే కారణము.

నటి శిశిర ఋతువుమధ్యలో గ్రీష్మ ఋతువును వర్ణించు
గీతిక పాడును. మామిడిపళ్ళతో, మల్లెపూవులతో, చల్లని

తెల్లని కేవెఱుంగులతో, కమనీయమై తలపున కెంతరుచికరం బుగనున్నను నటీసంభాషణమందు అప్పట్టున గ్రీష్మఋతువర్ణ నము కాలౌచిత్య మెఱుంగనిదై యుండెను. నాటకకవులు యేదోవొక ఋతువును వర్ణించి వదలుటకన్న అనుబంధములో షడ్ఋతువర్ణనములను రచించి నటులకందించినయెడల కథా సందర్భానికి, అభినయకాలానికి, అనుకూలమైన దానిని పాడ గల్గుదురు.

కణ్వులవారి వేషము ధరించిన రామదాసు అయ్యం గారు పలుచగ పొడుగుగ వేష సౌష్టవ మమరి 'ఊర్ధ్వరేతా మహాభాగో భగవాన్ లోకపూజితః, చలేద్ధి వృత్తాత్ ధర్మోపి నచలేత్సంశితవ్రతః' అను భారతవాక్యముల కనురూప ముగ నుండెను.

శకుంతలను విడుచుట కష్టంగను దుఃఖకరమైనను, ధర్మ నిరతుడై "నారీణాం చిరవాసోహి బాంధవేషు నరోచతే, కీర్తిచారిత్రధర్మఘ్నః తస్మాన్నయత మాచిరం" అను తల పుతో, శకుంతల ప్రయాణమును సంకల్పించిన తెరంగున, తాను వలపుతెరవు లెఱుగని బ్రహ్మచారియయ్యును, యువ తీజనంబులందు మధ్య వచ్చిన ముద్దుల మగనిపై నుండు వ్యా మోహమును గుర్తించినవానివలెను, తన యాశ్రమ గౌరవము నత్తవారింట శకుంతల నిలుపవలెననెడి యౌత్సుక్యమును, రామదాసయ్యంగారు రసవంతముగ సూచించిరి.

యాస్యత్యద్య శకుంతలేతి "పట్టున" ప్రేక్షకులు తమ్మ యత్నమెుంది కన్నీళ్ళ దాచుకొనుచుండిరి.

మొదటి ప్రవేశములో శకుంతల (రంగస్వామి అయ్యం గారు.) వల్కలాజినములో నాతిమనోహరంబుగ నుండెను. చెట్లకు నీళ్ళు పోయునపుడు, తుమ్మెద పోటుకు వెరగంది కలతపడుచున్నప్పుడు, వీరి యభినయము, అంగవిన్యాసము, కొంటెము పొందికగ నుండెను. తరువాత గౌతమి పిలచినదని యావలకు వెళ్ళునప్పుడు, శకుంతలయొక్క కన్నును డెందంబును, విశుద్ధాశ్రమ పరిసరంబుల భూతసేవలో, సత్కలప్రవృత్తులతో బెరిగిన ఋషికన్యామానసపీఠిపై - మదనవికారము తొలుదొల్త బులకరించిన తెరంగును అయ్యంగారు ప్రశంసార్హముగ చూపించిరి. శకుంతల బూతుపాటలు వినలేదు. వరముల గదలించు నవలలు చదువలేదు. నాటకాలు బయస్కోపులు చూడలేదు. తోటివారివల్ల ప్రణయ రహస్యములు గనలేదు. వయస్సంపన్న యయ్యును పూలమొక్కల బెంచుచు, లేడిపిల్లల నాడించుచు, విశుద్ధమైన వ్రతంబున కాలము గడపుచుండెడి ముగ్ధవనిత. తుమ్మెద ముసుకులకు నిజముగ భయపడ్డదిగాని, రాజు నాకర్షించుటకు మురిసిన వలపుటక్కులుగావు. అనసూయ ప్రియంవదల మాటలెత్తిపోటులని అనుకొనెను గాని వాటిలోని యర్థమును అనుభవించినది కాదు. నాలుగైదేండ్ల ప్రాయంపు నీచబాలురు బూతుమాటల నుచ్చరించియు వానియర్థ మెరుంగనియట్లు శకుంతలకు ప్రణయ వాచకముల అంతరార్థ మననుభూతమై యుండెను. దుష్యంతుని చూచినప్పుడు ముందుగా గౌరవము గల్గినది. తరువాత యేదో అనిర్వచనీయమైన అభిమాన మేర్పడ్డది. లజ్జయు కుదిరింది. మనస్సంతా గగ్గోలు పడుతున్నది.

కాని యీ గౌరవము, లజ్జయము, కలవరము, తాపము, పురుషసాంగత్య మాశించెడి వనితా ప్రవృత్తిగ ప్రణయ లక్షణముగ నింకను శకుంతల తెలుసుకొనలేదు. తన అవస్థ తనకే అర్థము కాకున్నది. కాని శృంగార ప్రసంగమున పరిణమించవలసిన యీ మనశ్చాంచల్యము, భీతిని, కంపనమును, కల్గించుటకు మారు ప్రీతికరమగు నిర్మల సాధుత్వమును ప్రశాంతవీక్షణ సంస్ఫురణమును పుట్టించెను. ఓరు మొగమును పెట్టుకొని, రాజుపై కీగంటిచూపు నిలుపుచు మోమున చాంచల్యమును, అర్థముకాని కందరగోళమును జూపుచు శాకుంతల నిష్క్రమించిన పోజు చిరస్మరణీయముగ నుండెను. తరువాత ప్రయాణసన్నద్ధమై వెడలువేళ రంగస్వామి అయ్యంగారు దుస్తుల మార్చి రవివర్మ జిత్రించిన వాసవదత్తవలె మనోహరరూప సౌభాగ్యమున నగుపడిరి పిమ్మట పట్టులలో వీరి యభినయమందు ప్రత్యేకముగా చెప్పవలసిన నాట్యోద్ధతి కనపడలేదు.

శకుంతలను వెన్నంటివచ్చిన ఋషికుమారులలో నొకడు అంటీయంటని నిర్విణ్ణ భావముతోను, మరియొకడు మునినైజముగు సులభ కోపముతోను మునిజనులయం దగుపడు రెండు విధముల ప్రకృతులను చక్కగ నగుపరచిరి.

దొరస్వామి.

మొదటి ప్రవేశంలో లేళ్ళను తరుముచు, మాతలి పురస్సరుడై, యధిజ్యశరాసనుడై, దుష్యంతుడు సత్వరగంబున ప్రవేశించును. పౌరవవంశసంభవుడు, ఆ సముద్ర క్షితీతలంబును భుజసీమను దాల్చువాడు- లేళ్ళను వెన్నంటి దరుముచు,

క్రూరవనేభముల మర్దించుచు, భీకర శార్దూలముల బరిమా
ర్చుచు, నలసియు, నాటవిక సంచారమున డస్సియు, బలోద్ధ
తిచే క్షాత్ర పౌరుషముచే ముందుకురికెడి మూర్తితో నీయెడ
నగుపడును.

దొరసామి నేలమంచు పట్టుధోవతికట్టి, పార్శ్వతరహా
యోధక కవచమును ధరించి, తలకొక పట్టుపాగ రసపుత్ర
ఫేటామాదిరిగ చుట్టి, విల్లుచేగొని సమరభీకరంబుగ వేటయం
తయు మూర్తివిన్యాసములో దీపించునట్లుగ రంగ మధ్యమున
వచ్చి నిలచెను. దుష్యంతుని బాహుబలమంతా నారబిగిం
పులో దెల్లమగుచుండెను. ముఖకవళికమాత్రము వయసు
దిరిగి వలపుచేతల కంత అనుకూలముగ నుండలేదు. వైఖా
నసుని ప్రవేశించి • వలదు వలదు కోలనైవ నీచిన్నిజంకన్'
అనుపదము లుచ్చరించు లోపలనే-మాయాసింగమును చూచి
నప్పుడు దిలీపుని విలుసారింపు గట్టువడి శిలాశిల్పిత మూర్తి
వలె నాతడు నిలువబడినట్లు-దొరసామి, యాశ్రమ పరిసరం
బుల తపఃప్రభావమును తెలియబరచునట్లుగ, మంత్రస్తంభిత
కృష్ణోరగంబువలె చేష్టావిహీనుడై, మునిజనుల దేరబారిజూచు
చు నిలువబడెను. వారి వాక్యములు పూర్తి యగులోపల
నిస్సంకల్పముగ జారినట్లు ఆతని యాకృష్టధనుస్సు చల్లగ
దిగజారెను. ఈ అభినయము, తొల్లిటి మహోగ్రమృగయా
నిబద్ధమానసమును ఆశ్రమ మర్యాదానుకూలముగ (తెచ్చి
పెట్టుకున్న ధూర్తవినయమువలె గాక దుష్యంతుని రాజర్షి
సంప్రదాయముల సంపర్కవశమున బయట కుబికినట్లు(

చల్లపరచి చూపినప్పుడునూ, దొరసామి అయ్యంగారు మిక్కిలి మెచ్చుకొనదగి యున్నారు.

ఆశ్రమంలో ప్రవేశించునప్పుడు తలపాగను దీసివైచి తలకు ధరించిన రంగరాల విగ్గుతో ఆయుధమును వదలి ప్రవేశించును. ఆయుధ విసర్జనము, శిరోభూషణమును పరిత్యజించుట, ఆశ్రమమందు దుష్యంతునకుగల గౌరవాతిశయమును వినయ విధేయతలను జూపనెంచబడినది. ఇది దుష్యంతుని పట్ల శ్లాఘనీయ ప్రవర్తనమే కాని యాశ్రమవాసులు పౌరవుని యుత్తమ భూజానిగౌరవంబును మన్నించ సంసిద్ధులై యుండ నిట్టి బాహ్యవేష విపర్యాస మవసరము లేదని తలచెదము.

శకుంతలను మున్మొదలు చూచునప్పుడు, తరువాత మునికన్యకల యాతిథ్య మంగీకరించి యరుగుపై కూర్చుండునపుడు, శకుంతలా సంభవ వృత్తాంతమును వినునపుడును, మొదట గలిగిన యనుమానములు మెల్లగ మంచుకు విచ్చినట్లు కరగిపోయి వలపుతలపులు మొలకెత్తునప్పుడునూ, సార్థకంగా అభినయించి సరసంగా చూపించారు. తుమ్మెదను తరుముటకు దుముకునప్పుడుకంటె తరువాత నెమ్మదిగా కూర్చుండి ప్రణయ ప్రబోధముల జీర్ణించుకొనుచు చప్పరించెడిపట్ల నీతని యభినయము వాసిమీరి యగుపడెను.

విదూషకునితో తన ప్రణయ వృత్తాంతమును చెప్పుకొనునప్పుడునూ ఆశ్రమంలో యింకా కొన్నాళ్ళు యేపేరు పెట్టుటకు కాలము గడుపుదునాయని యోచించినప్పుడునూ దొరసామిగారి యభినయవైఖరి చూచితీరవలసి యుండును.

మొత్తముమీద ముఖకవళికచేనేమి వయస్థితిచేనేమి, వలపు
తళుకుల గురిపించు పట్టులందుకన్న, భావగాంభీర్యము, పర్యా
లోచనము, మున్నగు గభీరావస్థలను జూపు నవకాశములు
గల్గినప్పుడు దొరసామి యసాధారణ క్రియానైపుణ్య మగు
పరచియుండిరి. అనగా నటసిద్ధి మానసీయమే. కాని వయః
పరిపాకమున గల్గు వేషలోపములు మాత్రము వీరిలో నగు
పడుచుండును. దుష్యంత వేషమును నిర్వహించుటలో వీరు
చూపిన యభినయ పద్ధతులను బట్టి వీరి హిరణ్యకశిప,
బాహుక వేషములను చూడవలెనను ముచ్చట గల్గినది.
శకుంతల వచ్చునప్పటికి రాజు వేత్రవతితో మాటాడుచు
నిజసభాంగణంబున నిలుచుండి యుండెను. ఇప్పట్టున దొర
సామిగారు రాజవేషమును దాల్చి యొకింత సేపును, ఆవల
నంగీ తీసివేసి పట్టి లాల్చితో కొంత సేపును కనపడిరి. శకుం
తల చెప్పినకథ స్మరింపనేరక చేసుకొన్న దాన్ని విడు
చుట పాపమా? లేక గర్భవతియైన పరకాంతను గైకొ
నుట పాపమా? ఇందులో యేది యెక్కువతప్పు అని యోచించి
శకుంతలా బహిష్కారమును నిశ్చయించు పట్టును బాగా
చూపించిరి.


తుదిరంగంలో దుష్యంతుడు మరల సమరసన్నాహితుడై
యగుపడును. మొదటి రంగంలో రాజపురుషుల దుర్వ్యస
నంబగు మృగయావినోదమున నదిరిపడుచు తన బలపరాక్ర
మములను వన్యసత్వముల హింసించుటలో ప్రకటించుకొనుచు
యౌవన బలోద్ధతితో ప్రవేశించును. తుదిరంగాన అ...
పరాక్రమములనే దేవకార్యనిర్వహణమున కుప...

సద్వృత్తిలో జూపించుచు ప్రవేశించును. మొదట తనపాత్ర పరిభావమున యాశ్రమనివాసులకు మన స్తాపము గలిగెనేమో యను సంశయముండెను. ఇప్పుడు తన వీర్యసంపత్తి దేవ కార్యముల సాధించుట కుపచరించెనను సంతసమున్నది. మొదటిరంగంలో దుష్యంతుడు రాగపరిపూర్ణుండై శకుంతల యొక్క వయఃప్రౌఢిమకు యుప్పొంగి ప్రాకృత శృంగార పద్ధతిలో యామెయొక్క యాశ్లేషసౌఖ్య మాశించెను. ఆ ప్రణయము, రాగోద్ధతమయ్యును స్వార్థపరము దైహిక వాంఛాకలుషితము, శారీరసుఖాన్వేషణము. ఇట్టిప్రేమ చిర కాల ముండునదికాదు. భంగపాటులకు గురియగుచు కంట కావృతమై శాశ్వతానంద సంధాయకము గానేరదు. అందుకు తగినట్లే శకుంతలా దుష్యంతులకు వియోగకష్ట మేర్పడినది. జీవితానుభవములలో బుద్ధి తెచ్చుకొని జ్ఞానవంతుడై మనుష్యుడు తన దేహమనోబలములను సిరిసంపదలను సామ్రాజ్యవిస్తరణ మునకుకాక, దరిద్ర్యసంపాదనమునకుకాక నైహిక వాంఛాసంతృప్తి కొరకుగాక బలైశ్వర్యప్రదర్శనంబునకుకాక పారమార్థిక దైర కార్యములసాధించుట కుపయోగింపనేర్చి, 'ఆంతేగమిష్యసిపదం పునరాశ్రమేస్మిన్' అనుకణ్వవచనములసిద్ధింపజేయు మనోవృత్తు లలవరచుకొన్నప్పుడు ప్రణయప్రవృత్తులు మరియొకతీరుగా మారును. తుదిరంగములో దుష్యంతుడు శకుంతలనుచూచి చప్పున కౌగలించుకొనలేదు. చిన్ననాటి మోహముచే నేర్పడ్డ వివాహపరిణామము భరతుడైనాడు. మోహప్రణ యము పుత్రరూపమైన పారమార్థిక స్నేహముగ బరిణమించి నది. పుత్రునిమీదుగా భార్యనెరింగి గార్హస్థ్య ధర్మ నిర్వహ

ణార్థ మామెను, స్వీకరించును. ప్రణయవల్లరి వలపుకత్తెగో
మొలకెత్తి పుత్రుని యాధారపరచుకొని కుటుంబమునకెగ
బాకి జాతిమతాది పరిధులమించి జగద్వ్యాప్తమై సకలజీవు
లను సర్వలోక విధాతయగు పరమేశ్వరుని యాశ్రయించును.
తనయుని ప్రేమించు శిశుతోడనే మోహము పారమార్థికముగ
ప్రణయస్వరూపమును దాల్చును. ఈ మనస్స్థితి యేర్పడిన
వెంటనే భార్య స్పర్శసౌఖ్య మొసంగు సహాయమునగాక
సద్ధర్మచారిణిగ నగుపడును. ఇట్టిమనోవృత్తిని దుష్యంతుడీ
పట్టున వెలిగించవలెను. దొరసామి దీనినంతా చక్కని సంద
ర్భశుద్ధితో కనవరచియున్నారు.

తెలుగులో స్వతంత్రనాటకాలు ఆంగ్లగీర్వాణ రూపక
ములతో సమమైనవి యింకాపుట్టలేదు. ఆంధ్రనాటక మహా
కవి యుదయించలేదు. సాధారణంగా అన్ని దేశాల వాఙ్మయ
చరిత్రలోను స్వతంత్రకావ్యకల్పనము తనంతటతాను మొల
కెత్తదు. విదేశసారస్వతరూపము లశేషముగ సంగ్రహించి
వాడుకలోకి వచ్చువేళలందే వీటికిని, స్వకీయజాతీయ పద్ధతు
లకును, సమన్వయ మేర్పరచి నడిదారి త్రొక్కిన కవులు
చక్కని స్వతంత్రకావ్యాలను వ్రాయుచుండిరి. తెలుగు
నాటకరంగాన రూపక ప్రపంచములోని ముఖ్యంగా సంస్కృ
తభాషలోని యుత్తమనాటకాలు యింకాకొన్నిటిని బ్రదర్శిం
పవలసియున్నది. నాటక సమాజము లీపని జేయునట్లు నీవే
ప్రసాదించవలెను.

భవత్పాద సేవకుడు,
పురాణం సూరిశాస్త్రి



శ్రీరామ నాట్యలేఖలు

X

గంజాంనటులు.

మనోనాథా! దాశరథీ!

నీ కృపామహిమ యెంత శక్తివంతము? నిన్నుదలచి రెండు గ్రంథదళముల విసరినంతనే దేశమం దెట్టియనురాగ మేర్పరచి మదీయవిమర్శక వ్యాపారమునకు అవకాశము లమర్చుచుంటివి! యావజ్జీవము నీసాధులోకముల నారాధించు సుచరిత్రుల కెట్టి యపారలౌకికాముష్మికసంపద లొసంగి పెద్దసేతువో గదా? 'సుకృతందుష్కృతంచైవ గచ్ఛన్త మనుగచ్ఛతి' అను వాక్య మిహామందే సిద్ధించునట్లు నేను వెళ్లు సరికే గంజాము మండలములో నాయం దపారప్రేమాతిశయముల వెలిబుచ్చు మిత్రులను కూర్చియుంటివి. ఈ గౌరవమంతా నీకుగాక నాకుచెల్లునా? రాయించేది నీవే, చదివేది నీవే! మెచ్చుకొనేది నీవే! మెప్పునీవే! మేమంతా నీచేతి పనిముట్లము! నీవాడించు, కీలుబొమ్మలము!

చుట్టపుచూపుగా గంజాము మండలము తిరుగవచ్చాను. కొన్నేళ్ళక్రింద చిల్కాసరోవరపు రామణీయక మవలోకించి

రమ్యదృశ్యా'లనే పలుకుబొమ్మలలో నివేదించియున్నాను. మళ్లా యీనాటికి గంజాంమండలపు శిశిరసౌభాగ్యమును చూడగల్గితిని.

మెట్టగట్టు లన్నీ చిక్కని, నల్లని, యడవిచెట్లతో—కొండవాగుల రక్తనాళములతో—పాకుడుబట్టిన బండరాళ్ళతో—వనలతలల్లికొన్న తరుస్కంధములతో—వరుసలుదీరి—గుమిగూడి—చేరువకరుగుచూ, దవ్వునకేగుచూ, నగరంగపరంపరల తెరచిచూపుతున్నవి. లోయలలో చిన్నగుంటలు, పెద్దచెరువులు, చల్లగాలిలో తపతప లాడుతున్నవి. పొలాలన్నీ పైడిరేకులు పరచినట్లు పండిన వరిచేలతో వచ్చగించియున్నవి. వెండిరేకులవలె చెరువులు విప్పారి తళుకుమీర; బంగారు మారబోసినట్లు పంటచేనులు అందగింప; ముఖమలు టోపీలవలె దూరపుకొండలు నునుపుమీర; పూరిగుడిసెల కెగ్రాకి గుమ్మడితీగెలు పూత సొబగుల జాటుచుండ; బ్రహ్మదండికంచెల కల్లుకొని గిరిమల్లెకలు విరియబూయు; కళ్లముల చుట్టు మూగి గోమహిషశాబకంబులు నవగ్రాసబుభుక్షాకుతూహలులై సందడించ; కోతవనితల ప్రాకృతగీతగానినాదములతో వినువీధి ఝుంకరింప; పులుగుకూతలు పల్లెటిబాలకుల యాటకోలి కలకలముతో మేళవించ; బంతిపూవులు సొంపుమీరి పండువకళ తేర్పరచుచుండ; బాతుజంటలు రెక్కలగోరుకుచు గ్రీవాభంగమున జెన్నారి కోనేటినీటిపై విశ్రాంతయానము సలుపుచుండ; సెలయేళ్ళబులపాటములతో; సుభయసంధ్యల విచిత్రోజ్జ్వల గగనవిన్యాసములతో; వెన్నెలనిశల మంచుసోగనులతో; గంజాముమండల మత్యంతప్రేక్షణీయమై,

పలుకులకందరాని యందంపురాసియై చూడ కన్నులు చాల వట్లున్నవి.

గంజాములో ప్రస్తుతము వుత్కళాంధ్రసమస్యలు మనుష్యులను కలవరపెట్టుచున్నవి. వాదప్రతివాదాలు నీవెరుగనివికావు. కాని, నాట్యాదికళాసేవలో అభిప్రాయభేదాలేమీ కనుపించవు. జిల్లాలో జమీందారులు జాస్తి. రయితుబలం తక్కువ, అందుచేత జమీందారులు పోషించే సంస్థానలు తప్ప ప్రజాపోషితమైనవి అంతగా వృద్ధిపొందకున్నవి. కాని అన్నిటిలో ముందంజవేయు ధీరధీనిధులనేకులున్నారు. ప్రాచీన సాంప్రదాయాభిజ్ఞులగు పండితసింహము లోకవ్రిక్కను, సంప్రదాయ నిర్బంధములు వదలించుకొని పరుగులిడు నవ్యవిద్వత్సంతతు లోకప్రక్కను, గంజాం, విశాఖమండలములలో కనుపడుచుందురు. జమీందారు లుండుటచేత వీణమొదలైన దేశీయగానసాధనములం దాదరణ, మంచి రాచమర్యాదలు, ప్రజలందరికి యలవడి వుంటవి.

ఈ ప్రాంతాల్లో గృహస్థులు వీణపాట నెక్కువ మన్నించి సాధించుచుందురు. తెలుగు పద్యాలను, సంస్కృత శ్లోకాలను విచిత్రతాళగతులతో మనోహర రాగవిలసనముతో జదివెడి నేర్పు మావైపునలేదు. ఈ పద్ధతులు మనవారు గరపవలసియున్నవి. పర్లాకిమిడి కళాశాలలో సంస్కృతోపాధ్యాయులుగనున్న ముల్లయ్యశాస్త్రిగారు యాఫక్కీలో పురాణశ్రవణ మాదరణీయముగ జేయుచుందురు.

అవడాని కొక చిన్న కొండ జమీందారేకాని, వరుంబడి పాలుకారులతులను మించవుగాని, పర్లాకిమిడిరాజు తనయా-

తిలో స్వదేశసంస్థానాధీశుల రాజనగరులలో నగుపడు విద్యా పోషకసంస్థాపన లన్నింటిని నిలపి పోషించుచున్నారు. సహజంగా మాపైపు జమీందారులు స్థానికరాష్ట్రీయ పురములాదలి న్యాయవాదుల మోటారుబడాయిలను పోషించుటకు తమ బొక్కసమును గుల్లసేయక, తమతమ ప్రాంతములలో జనోపకారమగు సంస్థలను నెలకొల్పి పోషిస్తే, ఎంతో బాగుండును. పర్లాకిమిడి రాజు సంస్కృతాంగ్లేయ యువతీ విద్యాలయములతో బాటు నొక చక్కని నాట్యశాలను కట్టించి యుత్కళనాట్యసమాజ మొకదానిని పోషించుచున్నారు.

ఈ ఓఢ్రనాటక సమాజమువారు కృష్ణలీల ఆడించి నాకు తమదేశపు నాటక గానాభినయపద్ధతులను చూపించినారు. ఇందులో బాలురను బహుజాగరూకతతో తర్ఫీదు చేయుచున్నారు. నాట్యశిక్షకుడైన అప్పనభరుచా పిల్లవాండ్రకు పాటనేర్పుటయేగాక యేసందర్భాన యెట్టిముఖాంగ విన్యాసమును పెట్టుకొనవలెనో చక్కగజూపించి, అది యలవశమువఱకూ సాధనచేయించుచున్నారు. మాపైపు వ్యాపార సమాజాల్లోకూడ ముందు పద్యాలు, గద్యవాచకాలు వల్లించిన తరువాత రిహార్సులలో అభినయమును శ్రుతిసమ్మేళనమును అలవరచుచుందురు. మొదటి ప్రయోగాల్లో నటులు యిచ్చటా అచ్చటా కూర్చుండి తమపాత్రలు ఒప్పజెప్పుచుందురు. అప్పనభరుచా మొదటినుండి రంగస్థలంబున నాటకమును ప్రదర్శించినట్లే ప్రతిపాత్రను ఉచితస్థాన మాక్రమింపజేసి, ప్రయోగార్హమగు గానాభినయములతో నటులను తర్ఫీదు చేయుచున్నారు. అందుచేత నటులు ప్రదర్శనమునాడు

క్రొత్తగా పోజులు తెచ్చిపెట్టుకొనవలసిన అవుసరం ఉండదు.
వాచకము మనోగతమైనట్లే అభినయంకూడ మొదటినుంచి
అలవాటై ప్రమాదరహితముగ చిరాభ్యస్త సరససంస్కృత
మార్గములనంటి నడచును ప్రత్యేకనటుల కీవిధి శిక్షించు
టయేకాక రంగస్థలాన నిలువవలసిన వ్యూహక్రమంబును
కూడ మొదటినుండి యలవాటుచేయును. అనగా పాఠము
మొదలు పెట్టిననాడే సీరియస్సుగ నాటకమాడడముకూడ
మొదలెట్టుచున్నారు. ప్రాంప్టింగు చేయునపుడు అప్పనఫరుచా
అప్పటిపోజును తానే పట్టి చూపుచుండును. అందుచేత యీ
సమాజములో ప్రతినటుడు అభినయించెడి రీతియంతా వారి స్వ
మేధస్సునుండి, యొక సూత్రధారుని నిర్ణయమునుండి, యుత్ప
న్నమై కళాలక్షణ మొప్పుచున్నది. శాంతనయా మున్నగు
నవీన నాట్యకళావిమర్శకులు నాటకమొక కళకాదనిన్నీ, వారి
బుద్ధినుండి వెలువడిన రసప్రకటనమే కళాభిధేయమున కర్హమ
గుననియూ నాట్యవిద్య కళాగౌరవ మొందుటకు సూత్రధారుని
నేర్పు నిర్ణయముల ననుసరించి నడువవలెననియు చెప్పుచున్నా
రు. అప్పనఫరుచా యిట్టి సర్వనిర్ణాయిక సూత్రధారి
ప్రచార మవలంబించెనని చెప్పవచ్చును.

వినడానికి యుత్కళభాష ప్రాకృతమువలె నున్నది.
సామాన్యంగా అర్థమవుతూనే యుంటుంది. సింగలీభాషంత
మార్దవముగ లేదు. బెంగాలీలోనుండు వర్ణభ్రంశము కటూచ్చ
రణములు లేవు. వీటిరెండింటికిని నడుముగ నడుస్తుందని చెప్ప
వచ్చును. గద్యోపన్యాసాలు నొకమాదిరిగ నున్నవి. పాటలు
బెంగాలీ తెలుగు పద్ధతుల ననుకరించుచూ వినసొంపుగనున్నవి.

పర్లాకిమిడిలో తెలుగుకంపెనీ వొకటివుండేది. ఇందులో చిలుకూరి బుచ్చన్నపంతులు అన్నాపంతుల రామమూర్తి మొదలైననటులు అభినయిస్తూ వుండేవారు. ఇప్పుడీ సమాజం పనిచేయడంలేదు. అందలి నటులుమాత్రము తమతమపాట్టలను కొన్నిచదివి పాడి వినిపించారు. ప్రస్తుతము గంజాం జిల్లాలో టెక్కలిగ్రామమందు ఆంధ్రకళాప్రచారక సంఘమున్నది. శ్రీకాకుళపు సూమెచ్యూర్డు కంపెనీవారు దయచేసి నా కొఱకొక నాటకాన్ని ప్రదర్శించిరి. కాని కోరుకొండ యాటలజూచు నలసటచే నీసవకాశమును యుపయోగించుకొన జాలకుంటిని.

పైజెప్పిన నటులుగాక టెక్కలి ఆంధ్రప్రచారక సంఘమువారు ప్రహ్లాదను, పూర్తిగాను, కుశలవ, సావిత్రినాటకములలో కొన్నిరంగములను చూపించిరి. ప్రహ్లాదలో జమ్మంతి వెంకటజగన్నాధరావుగారు బి. ఏ. యల్. టి. గారు హిరణ్యకశిప వేషమును వేసిరి. వీరి విగ్రహము కొంచెము పొట్టి సంగీతముకూడ ఎక్కువనే చెప్పవచ్చును. కాని హిరణ్యకశిప పాత్రానికి నాగరాజరావొసంగిన లౌకిక సంపన్న గృహస్థుడనే అర్థమును స్వతంత్రముగా నూహించుకొని యీ అర్థంలో "లోకములన్నియున్ క్షణములోన జయించినవాడ వింద్రియానీకము చిత్తమున్ గెలువనేరవు" అనే భావముతో కథాసందర్భములన్నీ కొంచె మించుమించుగా నాగరాజరావువలె అభినయించి చూపారు. పైకి యెంతకోపం నటిస్తున్నా పుత్రునియందారని ప్రేమను సంతోషమును మధ్యమధ్య వెళ్ళగక్కుతూ బాలభక్తాగ్రణి నారాయణ

స్మరణ మొనర్చునప్పుడు ద్వేషమునకన్న అసహ్య మెక్కువ చూపుచూ సరససాధుత్వముతో చితాభ్రశ్వముఖముద్రలతో నిర్వహించిరి. "మంచితిశార్థులన్" అను పద్యములో చివరకు 'చావనిదేమిచిత్రమో' యనునప్పుడు జగన్నాధరావుగారు తమచూపుల మింటిపై బఱపి పరమార్థ సంస్మరణ ముదయించి నట్లొకనిమేష మగుపరచి యంతలో పినమ్రులై 'ఇన్ని లౌకికశక్తులు భక్తిప్రభావానికి చాలవ' న్నట్లు చూపించి యంతలో చివాలున తన యహంకారపరివృత్తిని గర్విస్మర నందుకొనెను. ఇచ్చట నాగరాజరావు నిర్వేదమగుపరచెను. మరునాటియాటలలో జగన్నాధరావుగారు కొన్ని హాస్య భూమికల దాల్చిరి. వీరి యాటతెరవుల జూడ దుష్టబుద్ధి, యుగంధరుడు, సుబ్బిశెట్టి పాత్రల నభియింపదగుదురని తోచుచున్నది.

ప్రహ్లాదలో వినుకొండ జోగారావుగారు లీలావతి వేషా న్ని వేశారు. మరునాటి సావిత్రిలో నీతడు సత్యవంతుడు గను; కుశలవలో సీతగను కన్పించెను. ఈతని రూపు నడత సంగీతము అభినయనైపుణ్యము చెప్పుకోవలసినదే. మూలై పున యుండినయెడల యీపాటికి వీరికొరకు నాటకసమాజాలు పోటీపడి సంచు లందించుచుండెడివారే. తనపాట్లు జరుగున పుడే కాక మిగిలిన పాత్రి ఒభినయించు సమయమునకూడ సందర్భోచితమైన మూకాభినయ మొనర్చుచూ రసానుభవ మగుపరచుచుందురు. లీలావతి పుత్రునకు సదుపదేశముల జేయ యత్నించుచూ భర్తను వారింపజూచుచూ తండ్రి కొడు

కులవైరము కొక విచిత్ర కారుణికదుర్యోగముగ భావించుచూ చివరకు ప్రహ్లాదుడు విషము తాగిన పట్టుల తాను మూర్ఛిల్లు సందర్భాన్ని చక్కగా పోషించినారు. వీరు ఆడిన సావిత్రిలో సత్యవంతుడు వేటకరగి వనమధ్యమున పులివాతనుండి సావిత్రిని దప్పించి యామెయొక్క కృతజ్ఞతా పరిణామముగ నామె వలపు లందికొని మొదట సంశయించి యావల తాను కూడ వలచనేర్చును. ఇందులో సత్యవంతుడు అప్పటికి ముగ్ధనాయకుండని చెప్పవచ్చును. వలపుజాడ లెరుంగడు. పితృసేవాపరుడై ధనుర్విద్యాదుల నభ్యసించుచూ క్షాత్త్రధర్మముల గరచుచూ జీమూతవాహనునివలె ‘ఏవంనింద్య మపీద మీప్సితఫల ప్రాప్త్యై భవేద్యావనం, భక్త్యాయాతియదీత్థమే వపితరౌ శుశ్రూషమాణస్య మే” అనుమాటల స్మరింపజేయుచు కాలము గడుపుచుండినవాడు. అడవిలోనుండగా తండ్రి నగరిని శత్రుదళములు ముట్టడించె నను వార్త తెలిసినది. ఇట్టిసందర్భములో పితృభక్తి, శత్రుసమ్మర్దనోత్సాహము, తా నడవులనుంటినను విచారము బుద్ధి నూగించుచుండ సావిత్రి ప్రణయప్రసంగముల నందించ నరుదెంచును. అదివరకున్న తలపులలో కామమర్మ మెరుంగని వస వలపుటుల్లముతో చీకాకుపడుచు మెల్లగ శృంగారప్రసంగము లందికొన నేర్చు సందర్భాన్ని జోగరావుగారు చక్కగ చూపించిరి. యముడుసీనులో ముచ్చటించవలసిన ప్రత్యేకసందర్భ మేమియు లేదు. సీతవేషంలో లక్ష్మణుడు విడచిపెట్టి వెడలు

బోవునపుడు రామునిపై యారని ప్రేమావిశ్వాసములంతర్వా హినిగ స్ఫురించుచుండ తాత్కాలిక వియోగశోకమును సర సముగ చూపించిరి.

ఒక్కలిలో నొక విచిత్రమైన కళింగవైశ్యకుటుంబ మున్నది. టంకాల సాంబయ్యగారు స్త్రీపురుషవేషాలు వేసే వారు. వీరి తమ్ములొకరు హార్మోనీవాయిస్తూ యింకొకరు తబలా మోదుతూ మరియొకరు ఇంద్రుడు మొదలైన వేషాలువేస్తూ యున్నారు. సాంబయ్యగారి కొడుకులిద్దరూ బాలకపాత్రల నభినయిస్తారు. వీరల వుచ్చారణ, సంగీతము, కులనియమముల నతిక్రమించి యసాధారణ విస్పష్టమాధుర్యములతో చెన్నారుతున్నది. అపశబ్దమెక్కడా రాదు. ఇందులో పెద్దవాడు, శశిభూషణరావు ప్రహ్లాదలో నూదవప్రహ్లాదుడుగను, తుళలవలో కుశుడుగను సావిత్రిలో సావిత్రిగను అభినయించెను.

చిన్నతనంలో దేవరకొండ వెంకటసుబ్బారావుగారివలె స్త్రీపురుషవేషాలు సమానసామర్థ్యముతో శశిభూషణునకొప్పుచున్నవి. ఇతని యొద్దికలు, పోకడలు, నడతలు, స్వతంత్రంగా, రసవంతంగా ముచ్చటగా వుంటాయి. అభినయమందు సహజప్రతిభ కన్పట్టును. కుశభూమికలో రామవీర్య సంజాతుని చాకచక్యము! వీర్యస్థైర్యములు, భ్రాతృవాత్సల్యము, సాంద్రహృదయము, మాతృభక్తి, మొదలైన గుణాలను నిర్దోషముగా చూపించాడు. సావిత్రిలో వలపుపట్టులందును యముని

అనుసరించునప్పుడునూ ఇతని ఆటబాగా అందగించింది. ముఖ్యంగా అలసి శిరోవేదనముచే జెమటలు గ్రమ్మి, మూర్ఛిల్లి యున్న సత్యవంతుని కుపచారము చేయుచు, భర్తృసేవా పరాయణత్వమున, నారదవాక్యముల గడవువచ్చెనను భయమును కూడ భావించలేక, తదాత్మ్యచిత్తయై, విసరుచు, తుడుచుచు కూర్చున్న సమయములో నొక ప్రక్కనుండి యముడావిర్భవించిన సందర్భాన శశిభూషణుని చూపులందును, అంగములందును, శంభుదాసుని వర్ణన నతిశయించురీతిగ యమరూపమగుపడెను. పతాను నాటకంలో నగరాజరావు మూర్తి యాంధ్ర రామరాజ పిశాచ మేగతిస్ఫురించెనో, అట్లే శశిభూషణుడు


"కని యెంగోషుల నీలమేఘు విలసత్కాలాంజనాకారు.........
జగజ్జన సంత్రాసకు నొక్కదివ్య బటుప్రాశప్రౌఢ హాస్తోద్ధతిన్"

అను పద్యార్థమును తనరూపులో క్రమోద్ధత భయానకానుభవముతో జూపించెను. ఒక్కమాటు వులికిపడక, సన్నిహిత విపత్తును క్రమాభినయములో నవబోధించి చూపుటలో సీతని ప్రతిభ యపూర్వంగా తోచింది. తగిన శిక్షతో ప్రస్తుతం చదువుచున్నరీతిగా తెలుగూ సంస్కృతము సంగీతము, ఇంకా కొన్నాళ్ళపాటు చెప్పుకొని, ప్రసిద్ధనటులను చూస్తూ, అభినయసాధన మొనర్చుచూ, జాగ్రత్తగా వ్యవహరిస్తే శశిభూషణరావు తెలుగు నాట్యరంగాన రాగలపెద్దచేతులలో చేరడాని కభ్యంతర మగుపడదు. వైశ్యులలో ఇట్టి ప్రజ్ఞ

సామాన్యంకాదు. ఏమోబాబూ! ఏయగాధసాగర గర్తాంత రాళమున నెట్టియుజ్వల మణిరాజముల దాచియుంచితివో! నీ జగత్సంతానముల యనంతవిభూతి నీవెరుగుదువుగాని మాకెరయుదరమా ?

ఇట్లెరుక పరచుకొను,
విధేయనాట్యసంజయుడు,
సూరిశాస్త్రి.





శ్రీ రామ నాట్య లేఖలు.

XI

చంద్రహాస - నటలోక సంచారము

దశరథ రామా!

బందరులో ముత్తరాజు సుబ్బారావుగారనే బ్రహ్మణ్యు లుండేవారు. ఇంగ్లీషులో యమ్. ఏ. ప్యాసుఅయి తెలుగులో కవిత్వంచెపుతూ, "శ్రీకృష్ణ తులాభారం" మొదలయిన మంచి యాటలు రచించి, చల్లనిచూపుతో నాటకసమాజా లన్నిటికి ప్రాపును ప్రోపును దానమై బందరు పాలెటిక్సు వీధుల జేరనీయక, నేర్పుమై మెలగుచుండెను. పేదరికంలో పెనుగులాడుతూ, వితరణశీలుడై విద్యార్థి కల్పవల్లియై, సద్గుణ వారాసియై, నిరాడంబర నిష్కపట కరుణాపరిపూర్ణ సచ్చరిత్రమున దినములు గడపి, 'సుకృతిర్గతాయుః' అనునట్లు మిసిమిలూరెడి లేతవయస్సులో రాఘవాశ్వమేధ రచనమునకు పారితోషిక మందికొనక నీచెంత జేరినసంగతి నీవెరుంగనిది కాదు!

సుబ్బారాయుడు నీ పాదసాన్నిధ్యమున నిత్యానంద మనుభవించుచుండ, భవబంధముల సడలింపనేరని కొందరు

మిత్రులు వారునడుపుచుండిన చిత్రకళాభివర్ధనినే వారిపేర ప్రవర్తింపజేసిరి. బయటి నటులను రావించి బందరులో నాడించి పారితోషికము లొసంగి, నాట్యకళా వైదుష్యమును విస్తరింపజేసి, సుబ్బరాయని కుటుంబమునకు కొంతయుపవత్తి నేర్పరచి యావల నటసభను గావించి, నాట్యకళ కమేయ సంస్కార మొనగూర్చిరి. ఈ యుద్యమమునకు ప్రాణపోషకులై, బందరు చవిటిలో సన్మిత్రలక్షణంబుల రుజువుపరచిన చిట్టా సాంబయ్యగారు, ఆంజనేయులుగారు, కష్టపడి ప్రతాపరుద్రీయము, ముద్రారాక్షసము, చంద్రహాస, హరిశ్చంద్ర, చిత్రనళీయము, రామరాజ్య వినాశనము, పాదుకా పట్టాభిషేకము మొదలైన మంచిఆటలు పెద్దనటు లభినయించగా జూచెడి యవకాశ మేర్పరచిరి. నాటకపరిషత్తు వీరిప్రోత్సాహ ప్రయాసమువలననే జనించినది.

ప్రతాపరుద్రీయములో యుగంధరుడు, పాదుకలో దశరథుడు, తల్లికోటలో పఠానువేషాలను నాగరాజరావు నిర్వహించిన తెరవు యిదివరకే ముచ్చటించియున్నాను. వీరు దుష్టబుద్ధి వేసినవాడు రొంపిగొని చూడబోజాలకుంటిని. చూచిన వారుదీనిని మిక్కిలిగా ప్రశంసించినారు.

చిత్రనళీయములో హరిప్రసాదరావుగారు నలుడైనారు. రాజవేషాల కీయన పెట్టినపేరు. ఆరూపు, ఆపొడుపు, ఆకులుకు, ఆచూపు, ఆతీరు, ఆడౌలు, ఆహొయలు, ఆవగలు, చెక్కుచెదరని బింకముతో జెన్నారియున్నవి. ఏనాటి ప్రసాదరావు! యేనాటి కృష్ణమాచార్యులు! కాల మభినవ కళాప్రసూన శోభలతో జిలుకారుచూ, యెప్పటికప్పుడు కొత్త

రుచుల జవిజూచుచున్నది. ప్రసాదరావు పెద్దవాడై నాడు. కాని నలచక్రవర్తి రూపుదాల్చి, నాట్యరంగాన అడుగిడగానే, 'ఆత లినవద్యమా దీక్షనానావిధ శ్రీసమాశ్లిష్ట భుజుడు', దమ యంతీ మనోహరుడు, బుట్టయ్యపేట గ్రీన్ రూములో గన్నార నవతరించినట్లు తోచుచుండెను. దాత్యసందర్భాన ప్రసాదరా వుకు మానసికాభినయ మొనర్చుచున్నాడు. ఈ సంద ర్భంలో చిరప్రతిష్ఠగల కోపల్లె హనుమంతరావుగారు దమ యంతివేషంకట్టి, నీవృద్ధదంపతు లిరువురు దేవియున్ దేవర వ్రాలెనుండి, నాట్యజగతి ప్రశస్త్య గౌరవ మందికొనిరి. ఈ నాటకములో 'పామునోటబుఱ్ఱ కాదు మాయునా' యను సందియము గనుగంట బెళలించు రూపవిపర్యయము మనకుపరచి బాహుక చరిత్రమున అపూర్వ రస నైపుణముతో—రంగమం బుల పూర్వపరిచితి కనికరిప్పవలె నప్పుడప్పుడు దెప్పరిల్లి తిలజూప—నాగరాజరావు చూడవలసిన నేర్పు గొప్పతో నభినయించిరి.

నేజూచిన నట సభవారి చంద్రహాసలో చంద్రకళా సంపూర్ణశోభన ప్రియంగివై చెడి కపటహాసముతో దుష్టబుద్ధిని మరుగుపరచి కుంభీనసస్వభావమును నేర్పుమై ప్రకటించుచు నట వృద్ధకేసరియనదగు నటలోకమాన్యుడు వెముకుమూడి శేషగిరిరావుగారు ప్రధానపాత్రమును చమత్కారముగ నిర్వ హించిరి. వీరిమాటలో దుష్టాలోచనలు చక్కని గోపన మొంది భ్రూభంగములవల్ల స్ఫురించుచు యెప్పటికప్పుడు బాలకసహ జమగు అమాయకపు నగవులో మరుగువడి సందర్భము కూల మగు రసవదభినయ విలాససంపద లగుపడుచుండెను. పెద్దలై

తరచుగ నాట్యరంగాన జింపలాడ నొప్పుకొనకున్నారు గాని నాట్యకళను నాట్యశాస్త్రమును సరసముగ గుర్తించి వాచికాంగికగానభినయ వైఖరులందు కొన్ని అభిమాన సిద్ధాంతముల నేర్పరచుకొని తమభావములకు ప్రతిరూపగని దర్శన మొసంగగల కొద్దిమంది తెలుగు నటులలో వీరెంచదగి యున్నారు. వీరొసంగిన గంభీర వ్యాఖ్యానము సర్వజనాహ్లాద సంధాయకమై, రసవంతమై, నిర్దుష్టమై సారసకోమలమై సిద్ధచాతుర్య మగుపరచుచుండెను ... ...

వస్తాడు వస్తాడు అంటూ చివరకు వచ్చారు. పదేళ్ల నుంచి [illegible]లో [illegible]లవరం వాళ్ళని చూచియెరుగని బందరు పౌరులెందరోకలరు. తెలుగు దేశపు మేటినాటక మేళాన్ని చూస్తూంటే గాయని యువ్విళ్లూరుచున్నారు. రంగపరికరాలు రెండు [illegible]లో జరిగవి. కాశీమేస్త్రీలు వేసిన [illegible]ముఖాన్ని [illegible] నూరె [illegible]లో [illegible] వచ్చి [illegible] [illegible] నాట్యరంగాన [illegible] నటవ [illegible] [illegible] [illegible] స్త్రీ [illegible] [illegible] నూపిస్తా[illegible] [illegible] అని [illegible] పొయిరెల్లను. జనము కిటకిటలాడి, తోసికొని, రద్దీనలాడి, కామూష్,

నోగముఖ్యులైనా, హెచ్చరికలతో కూతలిడి, యీలలువేసి, పోట్లాడి పెనుగులాడి, గింజుకొని, చించుకొని యుబికి, పొంగి, ఒకపెట్టున వృష్టివర్షాలపోటువలె పెల్లుబ్బి ఎల్లలోగట్లను దాటి సీమలను ముంచెత్తు అన్నట్లు [illegible] లోకి రుమికి సతుప్తి జేశను జేశాక గాంభీర్యమును కూడ సడన కట్టి నరుడుగొన్నారు. వర్తకకంపెనీలో [illegible] సడిసన్నా ఒకమూరెడు వెడల్పు నీటుపొందారు [illegible] లోనే రామనాథశాస్త్రి వర్ణవంతుని పాత్రను, సంజీవరావు సావిత్రిని, నాయుడుగారు యమునాప్రేటయముచు జూచినబసి వచ్చింది. బజారులో పట్టుపీలిక [illegible] దాటిన వాలి చేగొని [illegible] మూకాని బల్లెంబు పట్టుకొని పుల్లాకు [illegible] గా బొడిచినా[illegible], ముక్తైన కథ చెప్పి [illegible] నటులవలె, బోనులోని సింగములవలె, గొల్లభాగవతాల [illegible] వలె [illegible] నటకళ్ళు [illegible] [illegible] [illegible] నాట్యకళ [illegible] [illegible]

[illegible] రామనాథశాస్త్రి సత్యవంతునిగ [illegible] [illegible] ంచెడిని [illegible] [illegible] [illegible] శాస్త్రాభ్యాసము, [illegible] [illegible], [illegible] మున [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నది. పద్యంలో కంటె పట్టు రూపకపు పలుకులో, దగ్గరల బెదరింపు [illegible], [illegible] ముక్తాయింపులో, నీరస నాటక [illegible] [illegible] సమగ్రమై హాయిమనుచున్నది.

మైలవరంవారి తులాభారము చూచినాము. అందులో గోవిందరాజుల వెంకటరామయ్యగారు శ్రీకృష్ణవేషమును దాల్చి మనోహరంగా వేషగానాభినయ సౌష్ఠవ మొప్పార ప్రేక్షక నివహామానందించి యుప్పొంగ నభినయించినారు. ఇందులోనే సంజీవరావు సత్యభామయై అసూయాహంకార సమన్వితంబగు మోహాస్వరూపమును చక్కగ ముద్రించి చూపినారు.

విశాఖపట్నంలో విజయనగర వాస్తవ్యులగు ఆనాసపు రపు గోపాలరావుగారి వాణీవిలాస సభవారు కుశలవ నాటకమును ప్రదర్శింపజూచినాను. ఇందులో గోపాలరావు రాముడు, చెప్ప సూర్యనారాయణ లక్ష్మణుడు. తాతావారి బాలుడొకడు కుశుడు. గోపాలరావుగారు చూపునకు కొంచెమించుమించుగ బళ్ళారి రాఘవాచార్యులగారివలె నుందురు. దేహపాటవము, ముఖగాంభీర్యము, ధీరనాయక వేషముల కనుకూలముగ గన్పించును. పాడగలరుగాని, గుంటూరుబావిలో చేదలాగినట్లు, రైలింజను పయనమైనట్లు, వొకమాదిరిగా వుండును. కాని అభినయంలో కథాసందర్భాలను గ్రహించి ప్రకటనానుకూల ముఖముద్రలను వహించుటలో వీరినేర్పు మన్నింపదగినది. వీరి యభిమానపాత్రము హిరణ్యకశిపుడు. నేను చూచింది రాముడు. మొదటిపట్టున సీతపై బడిన యపవాదమును ఆకర్ణించి కర్తవ్య మాలోచించుచు, 'ఉత్పత్తిపరిపూతాయాః కిమస్యాః పావనాంతరైః' — 'స్నేహం దయాంచ సౌఖ్యంచయదివా జానకీమపి ఆరాధనాయలోకానాం ముంచతో నాస్తిమేవ్యథా' 'వియోగో ముగ్ధాక్ష్యాః సఖలురిపుఘా

కావధిరభూత్ కథంతూష్ణీంసహాస్య నిరవధిరిదానీంతు విరహః మున్నగు నుత్తర రామాయణభావము లన్నియు, సాగరసంకాశసహజ గాంభీర్యములో వెలువడురీతి నత్యంతసామర్థ్యముతో ప్రకటించిరి. కుశలవుల నెదుర్కొనునప్పుడు కూడ వీరినటన ప్రేమను, ఆశ్చర్యమును, ఔదాసీన్యమును గనుపరచుచు రసవంతముగనుండెను.

తంజావూరులో సి. శ్యామన్న కంపెనీవారు ద్రావిడములో 'జ్ఞానాంబాళ్' అను నాటకమాడ జూచితిని. అది వరకు నొకసారి యీ సమాజమువారే 'డంబాచారి' నాటకమభినయించగా చూచినాను. డంబాచారిలో శ్యామన్న పది పండ్రెండు హాస్యవేషములను ధరించును. జ్ఞానాంబాళ్‌లో నీతడు డాక్టరు, లాయరు, పోలీసు యిన్‌స్పెక్టరు, తలారి, గాంధివాలంటీరు, మున్నగు వేషాలలో నగుపడి జనుల రంజింపజేసెను. శ్యామన్న యేహాస్యవేషమును దాల్చినను, అత్యద్భుతమైన స్వభావవైచిత్ర్యముతో, పాత్రజాతీయత కీషద్భేదమైన లేకుండ రూపసాదృశ్య మొందగలడు. వాక్సాదృశ్యముకూడ మిక్కిలి సహజంగా చమత్కారంగా నుంటుంది. ఏ వేషం వేసినా ఆజాతిలో మన మెరుగున్న యెవరో నొక వ్యక్తి వలె దోచునే కాని, వీనిలో నేత్రమాత్రము శ్యామన్న అయ్యరు నిజస్వరూపము స్ఫురించదు. ఇంత అద్భుత నైపుణ్యముతో హాస్యపాత్రముల నారూపసాదృశ్య మొందగలిగియు, శ్యామన్న, నీతి ప్రబోధము, దేశాభిమానము, గాంధీ తత్త్వోపదేశము, జాతీయవిద్యాభిమానము, మున్నగు ప్రబోధముల జేయనెంచి, ప్రతిహాస్య భూమికలో నొక వుపన్యాస

మును జేర్చుకొని మితిమించి లెక్చరు కొట్టుచున్నాడు. హాస్య ప్రసంగాలవల్లా నాటకకథాసందర్భాలవల్లా ఆధునిక సమస్యలు ధర్మములు స్ఫురించవలెను గాని ధర్మప్రబోధన యొక పెద్ద పనిగా నాటకాదులందు వినిపించకూడదు. ఈ మాట శ్యామన్న నటనలోనే తేలినది. అతను స్వదేశీ వలంటీయరు గను డాక్టరుగను చూపిన జాతీయాభినయ సామర్థ్య మపారమైనను వానిలో ఆయుర్వేదము మీదను హిందూ మహమ్మదీయ సమ్మేళనము మీదను వొసంగిన యుపన్యాసాలు కథకు అతకకుండా- రక్తికట్టకుండా- జాగుచేయుచు, విసుగు గలిగిస్తూ నాటకముయొక్క కళా స్వరూపానికి కొంతలోటు తెచ్చినవి. "ఈ లెక్చర్లు వినడానికి డబ్బు కర్చుపెట్టుకుని తెల్లవార్లు మేలుకుండట మెందుకు? ఏబజారులోనో ఏచెట్టుక్రిందనో వినలేమా అనుకున్నారు చూచిన వాళ్ళందరూ. నాట్యకళ ప్రత్యేక రామణీయకము కలదై రమణీయసందర్భ ప్రతిపాదనమే ముఖ్య ధర్మముగా కలదనీన్నీ, సమకాలిక రాజకీయ సమస్యల నుద్బోధించుటకు నాటకము లంతగా నుపయోగపడవనిన్నీ, అట్లా వాడుటవల్ల కళాసౌందర్యము నాసిదప్పుననీ, నేననుకొనే సిద్ధాంతము లనుభవానికి వచ్చినవి.

ఇట్లు,

నటలోక వార్తా పరిచరణ కుతూహలుండగు,

నీపాద సేవకుడు,

పురాణం సూరిశాస్త్రి.



వ్యాసప్రసూనములు.

I

మృచ్ఛకటిక.

ఈ రూపకమును దొలుదొల్త గీర్వాణ ప్రాకృతంబుల రచించిన మహాకవి, శూద్రకుడను భూపాలుడు. ఈతడు కాళిదాసునకు పూర్వుడని కొందరు పండితోత్తము లభిప్రాయపడుచున్నారు. దరిద్రచారుదత్తమను పేరిట బాగు భాసకవి కృతి యొకదాని మాతృకగ గైకొని, పెంచి, సర్వజనాహ్లాద సంజనకంబుగ మార్చి, రచించినట్లగపడును. దీనిని గీర్వాణాలంకారికు లంతగ గొనియాడకున్నను, పాశ్చాత్యపండితు లపూర్వ కృతిభానిరాజితంబుగ నెంచుచున్నారు. హెచ్. హెచ్. విల్సను, మున్నగువారు దీని నాంగ్లభాషలోనికి గద్య పద్య సమన్వితంబుగ సంతరించి ప్రాచ్యరూపకములలో నెల్ల ప్రశస్తమగు దానిగ నెగ్గడించిరి. హిందీ, కర్ణాటకాది భారతీయదేశభాషలలో దీని యనువాదములు రచించి ప్రదర్శించుచున్నారు. తెనుగున తిరుపతి వేంకటేశ కవిపుంగవు లిద్దాని సరసముగ నైజరసస్ఫూర్తి నిండు వెలుగున రాజిల్లునట్లు రచించి యాంధ్రుల కృతజ్ఞతకు బాత్రులై యున్నారు.

—రూపక పాత్ర స్వభావము—

మృచ్ఛకటిక భారతీయ నాటకములన్నిటిలో బ్రదర్శ
నానుకూలమై సకల సామాజిక సంతోషదాయకంబై, నిరుప
మానమై, యపూర్వమై పాశ్చాత్యశృంగారాలంకార భూతంబులగు
నుత్కృష్టరూపక రత్నములతో నెన యగుచు పండితపామర
జనంబులచే సమానగౌరవంబున మన్నింప దగియున్నది. ఇతర
నాటకములలో నెద్దియో యొక ప్రధానరసము మొదటనుండి
తుదివరకు కథాభారమును దాల్చుచుండ, నచ్చటచ్చట నలం
కారలక్షణసంతృప్తికొరకు నవరసస్ఫురణ గిలికింపబడుచుండ
మృచ్ఛకటికలో నవరసములు సమానప్రపత్తి నొందియున్నవి.
భాసకృతులు కోమలసద్భావభరితములై లలితపదాలంకృత
ములై సాధురసముల లేతతళుకులతో, జందురునినావరించు పరి
వేషమం దగుపడెడి మొత్తంపు వెలుగు జిలుగులతో, జెన్నొం
దుచు, పాఠకులకెంతయు ప్రీతికరముగ వినబడుచుండును. కాళి
దాసునాటకములలో పనివడి మెరుగు వెట్టిన కావ్యశిల్ప మగుప
డును. భవభూతిలో గరుణాభయానకంబు లుదారభావవిస్పష్ట
తో పొంగలిపొర్లుచుండును. వేణీసంహార ప్రసన్న రాఘవా
దులం దుద్భటపదపటిష్ఠత భారతీయ మహావీరులదండిగుండెను
జాటుచున్నది. కాని వీనియన్నిటిలో నేదోయొక గాధ ప్రధా
నమై తక్కుంగల వృత్తాంతమును మ్రింగివైచును. ఈ సంద
ర్భమే మనదేశమందాడబడు నాటకము లన్నిటి నావేశించి
యున్నది. ధీరనాయకులగు కొని వారిని కష్టపరంపరలో దేల్చి
తూర్చి తుదకు ధీరత్వముచేవారు కంటకశతంబులదాటియున్నలై
నిజసత్వమును సమర్థించి, యాప్తికార్థమును సంపాదించిన

యుక్తంతములు భారతీయ నాటకకవు లభిమానించుచుందురు. కథాసరళిలోఁ గొన్ని భిన్నవ్యక్తు లగుపడినను వీరందరు ఆధికారిక వృత్త పరిణామమునకే తోడ్పడుచుందురు. కథాంశము నాయికానాయకుల సర్వస్వ మని చెప్పవచ్చును. అందు శాకుంతల ముత్తరరామచరిత్ర రత్నావళి హరిశ్చంద్ర ప్రహ్లాద సావిత్రీ నలాదినాటకములు కూర్పులో నెంత సమంజసముగ నున్నను ప్రదర్శనమున కొకింత విసుగొందించుచుండును.

—♦ఫలబాహుళ్యము♦—

మృచ్ఛకటికలో వసంతసేనా చారుదత్తుల ప్రణయ వృత్తాంతమే యాధికారిక కథాంశమగుచున్నను — జూదరియై, తప్పిదారుల ననుగూడుచు దీనదశం జిక్కిన సంవాహకుడు పశ్చాత్తాపమొంది బౌద్ధశ్రమణుడై ద్యూతక్రియానైజ మగు మనశ్చాంచల్యమును వదలి సుస్థిరమగు భక్తి విశ్వాసము లలవరచుకొని భూతదయాసిద్ధుఁ డగుటయు; సద్వంశ సంభూతుడై పండితాశీర్వచన పాత్రుడై పలువిద్దెల ప్రోడయై యల్లరిచిల్లరి సంగడీలతో దిరుగనేర్చిన శర్విలకుడు దాపత్కాలమున దనమిత్రుడగు నార్యకుని బంధవిముక్తుఁ గావించి గద్దియ నెక్కించి యుదార స్నేహస్వరూపమును బ్రకటింపఁ గల్గుటయు; గొల్లడై పుట్టిన ఆర్యకుడు రాజధానిలో విశ్వాసపాత్రులగు మిత్రుల సంపాదించి వారితోడ్పాటున రాచరిక మొంది, యిట్టి యచింతిత మహద్దశా ప్రాప్తి గల్గిన వెనుక కష్టకాలములో గేలూత నొసంగిన వారికిని మఱవకుండుటయు, — మొదలగు ఫలము లీనాటకములో నగపడును. ఫలసిద్ధి చారుదత్త వసంతసేనల దొకరిదే కాదు—సంవాహకుఁడు

బుద్ధుడైనాడు; శార్వలికుడు మదనిక పొందుగలచి, తన మిత్రుడగు ఆర్యకునకు రాచరిక మేర్పరచెను; ఆర్యకుడు రాజ్యాభిషిక్తుడాయెను. చారుదత్తునకు గల్గిన లాభము వసంతసేన కాదు. కథారంభము నుండి కథాంతము వరకు వసంతసేన వానిదే. శకారుని జీర్ణోద్యానమున వసంతసేన ప్రాణాపాయమునకు బాలైనను, ప్రథమ ప్రవేశమునుండి శకారునిచే దరుమబడినను, వసంతసేనా చారుదత్తులకు వియోగమెన్నడును కలుగలేదు. నిరపాయముగ నిరాటంకముగ వారి వలపు పొగరుల దీర్చుకొను నవకాశము చిక్కుటయే వీరి శృంగార కథాంశపు పరిణామము. వియోగము చారుదత్తునకున్నా, నాతని గృహలక్ష్మికిని గల్గెను. కథాఫలితముగ చారుదత్తుని గృహలక్ష్మి మరల నాతని చెంత చేరినది. శకారుడు పరమనీచుడై యబలామారకుడై శిక్షార్హుడయ్యెను, క్షమాఫలమొంది సంతసమున గంతులిడగల్గెను. ఈ పాత్రము లన్నియు తొలుదొల్త దోషభూయిష్ఠములై చెక్కబడినను భక్తివిశ్వాస సుహృల్లక్షణాది సద్గుణంబుల కునికులై కథాంతమున నిజస్వభావ ప్రకాశనమున సద్గతి నొందియున్నారు. నల్గురైదుగురు పాత్రలకు వేర్వేరు ఫలసిద్ధులమరుటకును, వీరి భిన్న వృత్తులు ప్రత్యేక కథాంశములు నాటకాంశమున జేరియుండుటయు నీనాటకపు [illegible] ముఖ్యవిశేషము.

—♦ కాల్పనిక వైచిత్ర్యము ♦—

ఇంతకన్నను గొప్పసంగతి యేమన వీరందరు నాయికానాయకులకు సంబంధించినవారు కారు. వీరి ప్రవృత్తులు ప్రయత్నములు ఆధికారిక కథాసందర్భమున జనించినవి కావు.

దానికి తోడ్పడుటకుగాని దాని నడ్డగించుటకుగాని సంకల్పింప బడినవి కావు. సంవాహకుడు, శార్వలికుడు, ఆర్యకుడు, చందనకుడు, సూతుడు, మొదలగువారెవరిగోలలో వారుండి తమ తమ కార్యముల నయముగ నిర్వహించుటలో నధికారికవృత్తాంతమునకును, పరిణామ కళ్యాణమునకును, తలవని తలంపుగ దోడ్పాటులైరి. చారుదత్తుని మహనీయ సద్గుణములం దాదరణయు, ప్రతినాయకుండగు శకారుని వెకిలిచందముల కేవగింపు తప్ప వేరొండు సామాన్యసంఘీకరణ సందర్భము లిందున గానుపింపవు. ఆధికారికవృత్తాంతమున కుపాంగముగ గాక, దానికి దోడ్పడు నుద్దేశ్యములతోగాక, స్వకీయమనస్సంకల్పముల నొనసాగింపజూచు తెరవుల నాచరించుచు నీప్సితార్థము ప్రబడయుచు నితరచారిత్రవిధానములలో కూడ, సదాచార పాత్రత్వములలో కూడ నుదారస్వభావముల ప్రకటించుకొనుచు నాటకపాత్రలు వేర్వేరు తెరవుల వర్తించి, కాకతాళీయముగ ప్రధానకథాసంతతిక సమాప్తికి సత్సంకల్పముగ దోడ్పడిరి. వసంతసేన బ్రతుకుటకు సంవాహకుని సన్న్యాసమాధారభూతయెను. చారుదత్తుడు మరణదండనము తప్పించుకొని, జీవించి, భాగ్యోపేతుడై, క్రమ్మర వెలుగొందుటకు, ఆర్యకుని రాజ్యాధికార సంప్రాప్తి హేతువాయెను. ఇందుకు శార్వలికుడాది గాగల సంగతికుల సుహృల్లక్షణములు సహాయభూతములాయెను. ఈ కారణములచే మృచ్ఛకటిక నాటక ప్రపంచము తొల్ల కల్పనచాతుర్యమందును, కథాపాటవమందును, నిరుపమానమైయున్నది.

—◆ ప్రదర్శనానుకూల్యత ◆—

శకారునివంటి విపరీతపాత్రము ఎందునను గానరాదు. వారి చెకిలితనము, పిరికితనము, మేకపోతుగాంభీర్యము, కత్తిఝళిపింపు, నీడల కులికిపాటు, నీచశృంగారము మున్నగు భగినీభగభాగ్యసంభూత వైభవసహజంబులగు మున్నయ దుర్నీతిప్రచారము లన్నియు నసామాన్యముగ, నసాధారణముగ, నవ్వుబొటుల కునికిపట్టులై, చదివినవారికి జనువనేరని తేతమనస్సులను ప్రక్కలుబ్బ నవ్వింపజేయును. దొంగలొస్తారు, జూదగులొస్తారు, ముండలముతాళ్ళలొస్తారు, కోర్టుసీను వస్తుంది, ఫురిదీయడం, వానకురియడం, మేడలమీదనుండి దూకడం, సంకెళ్లు తెంచుకోడం, కన్నాలు వేయడం, డప్పులబాదడం, పాడుగుళ్లు, పేదయిళ్లు, రాజభవనాలు, పాతకోటలు, నవ్యానేకసుమాలంకృతంబులగు విహారోద్యానములు, బండ్లు, పోలీసులు, రాజ్యాలు తల్లక్రిందులవడం, వున్నవారికి లేకుండపోవడం, లేనివారికి రావడం, మైత్రేయుడి ఆవలింపులు, అబ్బో! యివన్నీ యెంతచిత్రంగా, యెంతతమాషాగా, కొత్తగా షోకీగా ఒక్కచోట, ముత్యాలపేరు లల్లేరత్నాలు పొగిడినట్లు కూర్పబడ్డయి. రెప్పవాల్చుటకు, ఆవలించుటకు, కల్లీ సిగరెట్టులనైన నాస్వాదింప బయటకు పోవుటకు. శిల్పసంగి కల్పనచాతుర్యమీనాటకమున విలసిల్లి ప్రేక్షకులందరిని మంత్రనిబద్ధ భుజంగంబులవలె గట్టివైచెడి నేర్పు పెంపు లీనాటకమున నగపడుచుండును.

—◆ పాత్రస్వభావ వైపరీత్యము ◆—

ఇందలి ప్రధానపాత్రలందరిలో విరోధాభాస మగపడు

చుండును. 'దారిద్ర్యదోషో గుణరాశినాశీ' అని పెద్దలు చెప్పుచుండ దరిద్రితుడైన చారుదత్తుఁడు మంచితలపుల పుట్టయై మహోదార స్వభావసంపద వెల్లవేళల గోల్పడకుండ గీర్వాణరూపక నాయకులలో నిస్తులధీరుఁడై వాసి కెక్కుచున్నాడు. తనయింట దొంగలుపడి వసంతసేనయాభరణములు దొంగిలింప నీసంగతి తెలిసినచో యామె రత్నాల పేరును స్వీకరింపగను నూహతో జూదములో తాను బోగొట్టుకొంటి ననియు ప్రతిఫలముగ రత్నమాలికను గ్రహింపవలెననియుఁ బంపెను. శార్వలికుఁడు, చతుర్వేదపారంగతుఁడగు నప్రతిగ్రహీతునిపుత్రుఁడై యుజ్జలగోలిచి యోగాదివిద్యల నార్జించి "సహాసన్నితరుదన్తిచ విత్తహేతోః విశ్వాసయుస్తిపురుషం నతు విశ్వసంతి, తస్మాన్నరేణ కులశీలసమన్వితేన వేశ్యాః శ్మశానసుమనా ఇవ వర్జనీయాః" మున్నగు ధర్మముల నెఱింగియు రండకోసము దొంగతనమొనరించి దానితో తనయోగమహిమను, చౌర్యక్రియానైపుణ్యమును, వెల్లడించి మదనికాస్వాతంత్ర్యసంపాదనమునకు వలయు ధనమును దొంగిలింప సాహసించెను. అపైమీఁద మోహమింతటి యస్వాభావికకార్యనియంత్రునిగ జేయు సమర్థమైనను యిన్ని చిక్కులబడి మదనికను సంపాదించుకొనినను, మిత్రుని యాపద్వృత్తాంతమును వినినంతనే నవవధూసమాగమసౌఖ్యాలాపముల వర్జించి మిత్రావనదీక్షితుడై నెచ్చెలి జేరనరిగెను. చారుదత్తుని కూర్మిచెలికాడు, మైత్రేయుఁడు, సదుద్దేశములతో, నారని భక్తి ప్రేమలుండియు, తత్తరపాటున నవివేకియై, పెక్కుచిక్కుల దెచ్చి

పెట్టుచుండును. వసంతసేన నగలు చోరగ్రస్తమగుటకును, అధికరణుని వద్ద నిస్సంశయమగు సాక్ష్యమును చారుదత్తునకు ప్రతిపక్షముగ కూర్చుటకును, ఈతని యవివేకము అమాయకము, తొందర, ప్రేమాతిశయము కారణములైనవి. శకారుని విటుఁడు, దుస్సాంగత్య కలుషితుండయ్యును మంచి వివేకి. పెద్దచిన్నలను, యుక్తాయుక్తము లెఱింగి, సదుపదేశముల నొసంగెడివాఁడు. ఇట్టి విరోధాభాస స్వభావము లీనాటకమున గన్పట్టుచున్నవి.

—♦కథాంశము♦—

ఉజ్జైనీ పురంబున చారుదత్తుఁడను బ్రాహ్మణుడు దయా సత్యాది సద్గుణాలంకృతుఁడు, వణిగ్వ్యాపారమున నఖండైశ్వర్య మనుభవించినవాఁడు, అర్థిజనంబుల కీవల్లి, కాలవశంబున దొలకరి జల్లుచే నవ్వగిలిన యుద్యానమువలె పేదవాఁడై యిడుములఁ గుడుచుచుండెను. నాటకారంభమున నీతని దారిద్ర్యము, శీర్ణ గృహాదులు, పేదరికము నందంగు చెలికాఁడగు మైత్రేయునకు కూడ ఆనందప్పించుచు చూపబడెను.

ఆయూరిలో వారాంగనామణియట భూషణంబును, అత్యంత భాగ్యోపేతయు, సుకుమారాంగియునగు వసంతసేన కామోత్సవ సందర్భమున చారుదత్తుని మనోహరాకృతిని గాంచి వానిగుణంబుల నాకర్ణించి, బద్ధానురాగయై యుండెను. ఆయూరి రాజుయొక్క ఉంపుడుకత్తెతమ్ముఁడు, శకారుఁడను వాఁడు వసంతసేన పొందు నపేక్షించి [illegible]డై తిరుగుచుండెను. వసంతసేన వీనివెకిలి

వలపు నంగీకరింపలేదు. మైత్రేయుడు బలి నొసంగబోయెడి నిశాసమయమున వసంతసేన శకారునిచే దఱుమబడి చీకటిలో నిజదాసీజనంబులు గానరాకుండిన దత్తరపడుచు దరిగానక భయార్తయై శకారుని దుండగముల నసహ్యించుకొనుచు, తిప్పలు పడుచుండ, శకారుడు నిజస్వభావోచితంబుగ తెలివితక్కువగ నామెను చారుదత్తుని యిల్లు చూపించెను.

వసంతసేన విటశకార సంభాషణాంశముల విని యప్పుడే బలిప్రదానమునకై రదనిక వెంటరా, దలుపు తెరచుకొని మైత్రేయుడు వెలువడ చారుదత్తుని యింటిలోనికి దూరెను. ఈరంగమున కథాబీజము నెలకొల్పబడినది.

— విటుడు, శకారుడు —

విటుడు మృచ్ఛకటిక నాటకములోనెల్ల [illegible] బుద్ధిశాలి, [illegible] శాలి, సంచ[illegible]. [illegible] కలిసినక [illegible] గలిసినారా?' యని వసంతసేన కొప్పిడమునకు [illegible] పలికిన మాట [illegible]నిపట్లనే వర్తించుచున్నది. వసంతసేన చారుదత్తుని వరించినదని తెలిసినంతనే [illegible] దానికై [illegible] గౌరవము [illegible] గావదల[illegible]. శకారునితో [illegible] [illegible] సంసార [illegible] గుణములు [illegible] సంత సించు వివేకి [illegible] మెచ్చుకొనదగిన గుణమ్ములు, [illegible] గీ॥ మానవేంగిరోల, సముద్రజంతువులను నీకిచ్చి యొసగిన కొనుపగిది, రిక్తులను బ్రోవనతను దరిద్రుడయ్యె, గాని

యైశ్వర్యమదమునం గాదు చూచె" ఇతని ప్రపంచ జ్ఞాన మపారము. మర్యాదలు విటజనాసాధారణము.

శకార పాత్రస్వభావము సంపూర్ణముగ జూపబడినది. రాచరికము లేని రాచపోకడలు, సంపద లేని డంబము, ధైర్య మొదవని దుడుకుదనము, శీలనిగ్రహము లెరుంగని యధికారము, నిలుకడలేని యుత్సాహము, వలపు జాడలరయని మోహావర్తనము, నీతిలేని తంత్రము, పిరికితనము, క్రౌర్యము, నైచ్యము మున్నగు కాపురుష గుణంబు లన్నియు, రాజ నామకుల కుంక నోపినీ, దుర్గుణంబు లన్నియు రాశీభూతమై శకారుని యందవతరించి, హాస్యఖేలనా వైదుష్య సామ్రాజ్యమున జిందులిడినవి.

మూడవరంగమున వసంతసేనా చారుదత్తుల సమావేశ మమర్చబడినది. కామదేవాలయములో మొదటి చూపున మొలకెత్తి గుణశ్రవణముచే బల్లవించిన వసంతసేనా ప్రణయ ప్రసవంబు లీరంగమున విప్పారి రాగపూరితములై రాజిల్ల దొడగెను. సెలవుగైకొని స్వగృహంబున కేగుతరి వసంతసేన దారిలో విట తస్కరాదులవలన మోసముదలంచి తన నగలను చారుదత్తున కొప్పగించి మైత్రేయపురస్కృతయై చనెను.

రెండవయంకవు మొదటిరంగమున వసంతసేన చెలి కత్తెలతో వరగుణనికరంబు నుగ్గడింపుచుండ సంవాహకుడు శరణు శరణియ్యుని భయార్తుడై బ్రవేశించి తాను తొల్లి చారుదత్తునకు సంవాహకుడై యుపచరించినదియు గాలక్రమంబున దుస్సంగతిచే దురోదరానురక్తుడై చెడుదారుల ద్రిమ్మరి సర్వ

స్వమును గోల్పడి జూదరి సైదోడులచే తన్నులు తిని పరుమ
బడినయుదంతమును తెలుపుకొనెను. వసంతసేన యాతని
బాకీదీర్చి విడిపించి కృతార్థుని జేసెను. అంత నీతడు దుష్ప్రా
గత్యమును వదలి బౌద్ధాశ్రమము నవలంబించెను.

వసంతసేనవద్ద మదనిక యను దాసి యొకతెకలదు.
ఆకాలమున దాసీలను వెలకు గొనుచుండిరి. క్రయధనమును
వాపసుచేసినగాని దానికి మరల స్వతంత్రమేర్పడదు. శార్వ
లికుడను బ్రాహ్మణ యువకుడు మదనికను మోహించి ఆమె
సేవాబంధమును విడిపించి యామెతో స్వేచ్ఛోపభోగముల
ననుభవింపదలచి దాస్యవిమోచనమునకు వలయు ద్రవ్యమన్యథా
లేకుంట నెవరింటనైన ముచ్చిలి దాని సంపాదింపబూనెను.
ఆతడు రాత్రివేళ చారుదత్తుని యింట నజ్ఞానకృతంబుగ ప్రవే
శించెను. ఆయిల్లు చారుదత్తునిదని ఎరుగడు. ఆసమయ
మున చారుదత్తు డింటలేడు వసంతసేన విడిచివెళ్ళిన ఆభ
రణములు మైత్రేయుని చేతికి ఒప్పగించి తాను బయటకు
వెళ్ళెను. అందుచేత శకారుడు వెంబడించిన ప్రథమాంకకథ
సందర్భము మొదలు శార్వలికుడు కన్నము వేసిన కథవరకు
జరిగినవృత్తాంతమంతా ఒక రాత్రిలోనే కడచెనని తలచవ
చ్చును. లేనియెడల ఆనగలు మైత్రేయుని యొంటిమీద నుం
డవు. వసంతసేనను నిజావాసమునకు భద్రముగజేర్చి తిరిగి
వచ్చి వెంటనేగాని, యా మరునాటి యుదయమేగాని చారుద
త్తుడు న్యాసద్రవ్యముల నే పెట్టెలోనో, గోతిలోనో, వీభూది
బుట్టలోనో భద్రపరచియుండును. శార్వలికుడు యిటునటు
వెదకులాడుచుండ మైత్రేయుడు తనకొప్పగించిన నగలను జాగ్ర

త్తగా కాపాడవలెననుతలపు అదే ఆలోచనగ పురికొనగ దలంప నిద్రలో కలవరించుచు దొంగయే చారుదత్తుడనుకొని నగల నాతనికందించెను. వీటిని పుచ్చుకొని శార్వలికుడు మరునాటి యుదయమే, సాయంత్రమే మదనికను కలసి దాస్యవిమోచనశుల్కమును సంగ్రహించి తెచ్చితినని చూపించెను. ఆమె వెంటనే అవి తన యేలిక తొడవులుగ దెలిసికొని శార్వలికుడు వానిని చారుదత్తునింటనుండి దొంగిలించెనని చెప్పెను. ఇందు కాతడు మిక్కిలి చింతిల్లి యుత్తర కార్యోపాయముల నడిగెను. ఈనగలను వసంతసేనవద్దకు దీసికొనిపోయి చారుదత్తుడిమ్మన్నాడని చెప్పి యామె కర్పించమని మదనిక తెరువు జూపెను. చాటుననుండి వసంతసేన వీరి సంభాషణము వినుచుండెను. శార్వలికుడు ప్రియాదిష్టముగ చేసెను. సరసురాలగు వసంతసేన మదనికా శార్వలికులసత్ప్రవర్తనకు సంతసిల్లి వీరినిర్ధన ప్రణయానుబంధములకు కరుణించి చమత్కారముగా "ఈ నగలు నెవరిచేపంపెనో వానికే మదనికనిచ్చి గౌరవించెదనని చారుదత్తునితో చెప్పియున్నాను. గాన మదనికను నీవు గైకొనుము" మని సేవికనుక్తగావించి వారిరువురిని పంపివైచెను. వీరు పోవుచుండగా నార్యకుని బంధించి పాలకభూపాలుడు చెరనుంచెననువార్త శార్వలికునకు వినబడెను. వినినంతనే మదనికపొందు విడిచి మిత్రుడగు నార్యకుని రక్షింప బరుగిడెను.

దొంగతనము జరిగిననాటి రాత్రి, మర్నాడో చారుదత్తుడు మైత్రేయుడొనర్చిన తప్పు తెలిసికొని తనయింట వసంతసేననగలు పోయినందుకు చింతించి యీసంగతి

నామెకెరుకపరచకుండ జూదములో సగల నోడితిననియు, దానికి బదులీ రత్నాలహారమును గైకొనుమనియు, తన కంఠాభరణమును మైత్రేయుని కిచ్చి యా వేశ్యలలామను గదించెను.

కొండొకనాడు వసంతసేన చారుదత్తుని యింటివద్దకు వచ్చినపుడు రదనిక యొక మనోహరాకారుడగు బాలుని నాడించుచుండెను. ఆబాలుడు దాసి యొసంగిన మట్టిబండికి (మృచ్ఛకటము) సంతసింపక బంగరుబండి తెమ్మని పట్టుపట్టి యేడ్చుచుండెను. ఈబాలుని చారుదత్తతనూజునిగ నెరింగి వసంతసేన తన సువర్ణాభరణముల దీసి దాసి కిచ్చి యొక బంగరు బండి తెచ్చి పిల్లవాని కిచ్చి తనియింపుమని యాజ్ఞాపించెను. ఈ వృత్తాంతము నాటక సంవిధానములో నొక ముఖ్యాంశము కాకున్నను దీనినిబట్టియే యీప్రకరణాభిధేయ మేర్పడినది. చారుదత్తుని కెప్పుడో తాళ్ళుపిసికిన సంవాహకుని గారవించి ఋణబాధావిముక్తు గావించిన వసంతసేనకు చారుదత్తునిపైగల ప్రేమాభిమానములను ఈ సందర్భమతిశయంబుగ వర్ణింపనేరము. కాని సామాన్యముగ వేశ్యలు విటజనంబుల సర్వస్వమును పీల్చి పిప్పి చేయుచుందురు. విటులు మహాధనికులను ప్రతీతియున్నచో వారిని మెప్పించుకొరకు వేశ్యలు కొన్నివట్ల వారి దాసదాసీజనంబులను మన్నించి పారితోషిక మొసంగుచు వారి పిల్లలకు మోదక ఫలాదుల బంపు వాడుక కలదు. తాము వెచ్చించిన దానికి పదిమడుంగులు హెచ్చుగ స్వీకరించెడియాశతో నీపని చేయుచుందురు. కాని యీయెడ చారుదత్తుడు నిరుపేదయనియు

గ్రీష్మర భాగ్యశాలియగు నాళ లేదనియు వసంత సేన యెరుంగును. వేశ్య లితర కారణములచే నొక పేదయువకుని జేరదీసి వానితో జిత్తసంభవక్రీడల దేలుచు ద్రవ్యార్జనకు యే సుబ్బిశెట్టినో చేరబెట్టి కాలము గడుపు సందర్భములు తరుచుగ గోచరించును. కాని వసంతసేన యిట్టి మదనివార ణోపాయముగ చారుదత్తుని వరించలేదు. కులకాంతలను వెక్కిరించు చిత్తనైర్మల్యముతో సర్వసమర్పితబుద్ధితో నాతని వరించెను. ఇట్టి నిర్మలప్రణయానుబంధమును యీ పట్టు చాటుచున్నది. అందుచేతనే మృచ్ఛకటమును తొలగించి బంగరుబండి నొసంగిన కథాంశమును బట్టి నాటక నామ మేర్పరచబడ్డది.

ఇంతలో ఒకనాడు సాయంకాలము చారుదత్తుకు తన పాతబండిలో నెక్కి యచటికి బోవుచుండెను. ఆర్యకుడు శార్వలికాదిసన్మిత్ర సహాయమున బంధవిముక్తుడై తప్పించు కొని పరారగుచువచ్చి రాజభటులు వెంటదరుముగా తల దాచుకొనుటకు చారుదత్తుని బండిలో ప్రవేశించి శరణు వేడెను. చారుదత్తుడు బండిరెక్కలు మూసి లోన నాడు వారుండినట్లు చెప్పెను. చందనకుడు ఆబండి చారుదత్తుని దనియు, సందులో ఆడంగులున్నారనియూ, దానిని వెదుక గూడదయూ, తక్కడు రాజోద్యోగుల వారించి నిజ మెరింగియూ నార్యకుని యనువుల గాపాడెను. ఆర్యకుడీరీతిగ సురక్షితుడై పాలక భూజాని బారి తప్పించుకొని పోయెను. ఈ కష్టసమ యములో చందన చారుదత్తు లొనర్చిన మేలు మరువ లేదు.

శకారుడు తొల్లి శబురంపిన రీతిగ చారుదత్తు నెటు లయిన భంగపరచి వసంతసేన పొందు గెలువవలెనని యోచిం చుచుండెను. ఇట్లుండ దైవవశమున నొకనాటిరేయి వసంత సేన తనయిల్లు వెడలి భర్తృనివాసమున కేగవలసినదై వాన గురియుచున్నందున చారుదత్తుని బండిలో పోవలసి వచ్చెను. ఆసమయమున బండివాడీ బండిని గొంచెము దూర ముగ నిలుపుటయు, వసంతసేన వాకిట ప్రమాదవశమున శకారునిబండి వచ్చి నిలుచుటయు తటస్థించెను. చీకటిలోని మార్పు తెలిసికొనలేక వసంతసేన పొరపాటున దానిలో కెక్కినది. బండివాడు శకారుని జీర్ణోద్యానమునకు దోలు కొనిపోయెను. వీని పేరు సంస్థానకుడు. జీర్ణోద్యానము లో శకారుడు విటసమేతుడై బండికొరకు గాచియుండెను. దానిలో వసంతసేనను చూచి యామెను దొల్లి దయ్యముగ నెంచి యావల రక్కసిగ దలంచి తుదకు చిరవాంఛితయగు వేశ్యకామినిగ గుర్తించి వలపుచేష్టల నతిశయించి లాతివార లుండిన సిగ్గుపడునని విటసంస్థానకుల దొలగిపొమ్మని యాజ్ఞా పించి అప్పటికీ వసంతసేన యాతనిపొందు నేవగించి దవ్వన బరిభ్రమించుటచే విసిగి యామెగొంతు పిసికి పడవైచి కొయ్యం టిపిదాద యెండుటాకుల గప్పి నిజగృహంబున కేగెను. సంస్థానకుడు మరుగుపాటున నీయుదంతమెల్ల గాంచుచుండెను. వీనిచే మంత్రిబలగము వాటిల్లునని యెంచి శకారుడు తన రథసారథిని బంధించి తన మేడమీది గోపురాంగణమందుం చెను. ఉంచి వెంటనే నధికారకులయొద్ద చారుదత్తునిపై నగలకొరకు వసంతసేనను జీర్ణోద్యానమునకు మోసగించి తెచ్చి

మఱియించి నగలపహరించినట్లుగ నేరముమోపి చర్యజరిపెను. చారుదత్తుని రాజసభకు పిలిపించిరి. శకారుడు సాక్షిబల మునుగూర్చి నేరారోపణ స్థిరపరచెను. ఇంతలో మైత్రేయుడు చారుదత్తుడు రాజసభకేగెనను వృత్తాంతమాలకించి యాతనినన్వేషించుచు నచ్చటకు జేరెను. అంతకుముందు చారుదత్తుడు బంగరుబండికై వసంతసేన బాలకున కొసంగిన యాభరణములను మైత్రేయునకిచ్చి వసంతసేన కీయవలసినదిగ నేర్పరచెను. ఈనగలను చంకబెట్టుకుని వచ్చుదారిలో రాజసభజేరి యచ్చటి యన్యాయ విషాదసంధర్భమున కులికిపడి తత్తరపాటున నగలమూటను జారవిడిచెను. చారుదత్తుని నేరమునుగూర్చి సంశయించుచుండిన యధికారుల కిందువలనను నిక్కంపు రుజువేర్పడినది. చారుదత్తుడు డిఫెన్సు పెట్టుకొలేదు. అధికారులు మరణశిక్ష విధించి తలారుల కొప్పగించిరి. వారు చారుదత్తుని తప్పిదము చాటుచు వీథులవెంట నేగుతరి శకారమందిర గోపురాంతమునుండి సంస్థానకుడీ యన్యాయ సందర్భమును గాంచి నిక్కమెరుక పరచదలచి సంకెళ్ళల నడలించుకొని క్రిందికి యుఱికి తలారుల వెంబడించెను.

ఇంతలో దొల్లి వసంతసేన శరణమొసంగ దురోదర దుర్వ్యసంగమును వీడి బౌద్ధాశ్రమ మవలంబించి తిరుగుచుండిన సంవాహకుడు విధివశంబున జీర్ణోద్యానములో సంచరించుచు నెండాకు ముసుగులో, గురగురలాడుచుండిన జీవుని జాడగాంచి కదలించిజూచి వసంతసేనగ గుర్తించి ప్రత్యుపకార మొనర్చునవకాశ మొదవెనని సంతసించి యౌషధీవ్రయోగ

మున బ్రతికించి వెంటగొనివచ్చుచుండెను. వీరును, దారిలో చారుదత్తుని మరణశిక్ష సంగతి విని దండ స్థానమునకేగిరి. ఇంతలో శార్వలిక చందనకాది మిత్రులతోడ్పాటున నార్యకు డొక పెద్ద తిరుగుబాటు తెలరేపి పాలక భూపాలుని స్థానభ్రష్టుగావించి రాచవీటనెక్కెను. రాజ్యాధికారము గైవశమైనంతనే యార్యకుడు చారుదత్తుని దుస్థితి నెరింగి క్షమాపణనందేశ మంపెను. అందరూ కొరతకొయ్యచెంత మూగిరి. శకార చారుదత్తునిచావు జూడదలచి వేడుకతో వచ్చి సంబరపడుచున్న శకారునకుకూడ నచ్చటనేయుండెను. నిజము బయట పడ్డది. ఆర్యకనరపాలుడు చారుదత్తుని విపులైశ్వర్యసంపన్నునిగజేసెను. వసంతసేన దాదాపు పోయిన యసువుల మరల దెచ్చుకొని నిరాటంకముగ విపులైశ్వర్యవిరాజితుండగు సద్గుణానీకభూషితుండగు మనోహరునితో యథేచ్ఛాసంభోగ సుఖాలాపములదేలగలిగెను. శార్వలికుడు మదనికగూడి రాజోద్యోగ గౌరవమనుభవించుచు సుఖంపగల్గెను. చందనదాసాది భృత్యకటకంబెల్ల నెత్తువడియ 'నా బాలగోపాల మఖిలస్వధ్వజము నానందమున మున్గి యుండికయిల్లు' మృచ్ఛకటికా ప్రదర్శనపు తుదిరంగము ముగియుచున్నది.

—♦ మోతేవారి ప్రదర్శనములు ♦—

20-9-24 శనివారము రాత్రి ఏలూరులో శ్రీ సీతారామానుజేయ నాటకసమాజము వారీయాటను తొలుదొల్త ప్రదర్శించిరి. దీనిని బ్రదర్శింప జూడవలెనని యాంధ్రకోవిదులువిళ్ళూరుచుండ, నింతవరకు దీనిప్రాశస్త్యమెరింగి రంగస్థలంబున

జూపిన సామాజికులు కానరాకుండిరి. నాట్యకళపాలిటి కృష్ణరాయ లనందగు శ్రీ మోతే నారాయణరావుగా రీయపూర్వప్రాచీనరూపకము నభిమానించి ప్రదర్శింపజేసినందున కెంతయు మెచ్చుచున్నాము. శిష్ట లింగయ్యగారిని, శ్రీరాముల సత్యనందశాస్త్రిగారిని సామాజికులకు నిర్దుష్టమగు శిక్ష నొసంగి సర్వాంగసుందరమగు ప్రదర్శన మేర్పరచినందుకును, రంగపరికరాదుల గడుంగడు నేర్పుతో సమకూర్చినందుకు శ్రీ సీతారామాంజనేయ నాటకసమాజశిల్పకులను బహుభంగుల మెచ్చవలసియున్నది. ప్రదర్శనమందు శ్రీ కొచ్చర్లకోట రంగారావుగారు శకారపాత్రమును, లక్ష్మినారాయణగారు చారుదత్తభూమికను, ఆరణి సత్యనారాయణగారు వసంతసేనగను, పట్టాభి రామయ్యగారు మైత్రేయుడుగను; ఆంజనేయులుగారు విటుడుగను; నేర్పొప్ప నభినయించిరి. ముంజులూరి కృష్ణారావుగారు చందనకమ్యాతకారుల భూమికల దాల్చిరి. ఆచార్యులుగారు శార్విలకవేషమును దొడగిరి. తెనాలి రామవిలాస సభవారు కన్యాశుల్క ప్రదర్శన మెట్టి నిర్దుష్ట సర్వాంగసామగ్ర్యమున రసికోల్లాస ముప్పొంగ నిర్వహించిరో, అట్టి శిక్షాసౌష్టవమును, స్వాభావిక రామణీయకమును, పాత్రిపహాకార సౌకర్యమును కళానైపుణ్యమును, మృచ్ఛకటికా ప్రదర్శనమందీ మోతేనటు లారబోసిరి. రంగపరికరములు, దుస్తులు, సింహాళ నాట్యమందిరములందువలె చిత్రసామంజస్యమేపారఁగూర్చబడినవి: మరల జనేవరి 25 వ తేదీన గుంటూరు వంశీనాటకమాదజూచితిని. ఇందేనటులు తమ నిర్దిష్టపాత్రముల నెగతి నిర్వహించిరో వ్యాసక్రమంబున దెలియగలదు.

ఈ కథాసరళినిబట్టి చారుదత్తుడు, శకారుడు, మైత్రేయుడు, విటుడు, శార్వలికుడు, చందనకుడు, సంవాహకుడు, సంస్థానకుడు, రదనిక, మదనిక, వసంతసేన మున్నగు నాటక పాత్రముల స్వభావములు స్పష్టపడును. కథాక్రమములోని రసవత్సందర్భములు విశదమగును. ఈఆటలో బాల్గొను రకరకాలపరిష్కృతులు, చూడబడెడి వివిధరంగములు తేటపడును. ఇందే సందర్భమున నెవ్వరేరీతి నభినయించిరో వాగ్రూపమున జదువరియుల్లములలర జిత్రింపజాలము. మోతే వారి నటులు మిక్కిలి పాటుపడి యేవేషమునకు తగిన నటునాభాగమునకు నియమించి సాధనకాలములోనే విద్వద్విమర్శక సహాయముబడసి జాగరూకతతో నభినయించిరని చెప్పగలను. వీరి నటన గుంటూరు ప్రదర్శనములో పరిణతనట సిద్ధినొందినది. శకారుని పాత్ర చాలాపెద్దది. వాని స్వభావము విపరీతమైన వెకిలితనముతో లోకమందెక్కడను గావరాని దుర్గుణసాంకర్యవిదూషితమై యసామాన్య హాస్యఖేలనా వైచిత్ర్యమున నుండును. కాని యిట్టిదగుటచేతనే దాని నభినయించు రీతులను, నియమములను, సంభావింప దరముగాదు. రంగారావుగారు మహాద్భుతముగ నిర్వహించిరి. కాని వీరు దాల్చెడి వేషము లన్నిటిలో పాత్రస్వభావపరిజ్ఞానము, భావాభినయ సామర్థ్యము విశదమగుచున్నను, కొంత నిగ్రహ మింకను అలవడవలసి యున్నది. నిగ్రహమందే యౌచిత్య పరిగణనందే, సామాన్యజీవితావస్థల పేలవపు పట్టులకు కావ్యనాటకాది సత్కళాలక్షణంబగు సరససాధుత్వములు సిద్ధించుచున్నవి. కళల సౌందర్యమంతయూ నిగ్రహములో

కూడిన స్వభావప్రకటనమం దేర్పడుచున్నది. శకారసందర్భ ములో సరసనిగ్రహ మెట్లుండవలెనో నిర్ణయించజాలము. కాని ఆటంతా చూచిన వెనుక ఆంజనేయులుగారి నడక తీరవులందీ కళా సంసిద్ధి యనుభవించి నాము. ఆరణి సత్యనారాయణగారు కొన్నితావుల చిత్రసౌందర్య మేర్పడినపట్టులు చూపియుండిరి. ముఖ్యంగా చారుదత్తునితోడి ప్రథమ సమావేశమందును సంవాహకుని యుదంత మాకర్ణించునపుడును, శకారుడు తరుమ మున్నోద లుపరుగెత్తి వచ్చునపుడును సందర్భానుకూలముగ ముచ్చటగ నాడిరి. కాని వీరి వేషము వసంతసేనయొక్క నవలావణ్యవయో విలాసముల నందకుండెను. జూదరుల భాగము నాకు రుచించ లేదు. ఇందు కనకయ్యగారొక్కరే కొంత గురజపోకడలు చూపినారు. కాని తక్కుడుద్యూతకారులు స్వభావచమత్కా రముతో వర్తించలేదు. మొత్తముమీద మోతేవారు మృచ్ఛ కటికా ప్రదర్శనమందు వన్నెగనిరనియే చెప్పవచ్చును. తెలుగురంగాన సీక్రొత్త రూపకమును ప్రవేశపెట్టి రసికజనం ముల కృతజ్ఞతకు పాత్రులైనారు. గీర్వాణ నాటకములలో మిగుల బ్రదర్శనీయమై బయల్వరచు విజ్ఞులులేక గుందుచుం డిన మృచ్ఛకటికా ప్రకరణ మీనాడు సీతారామాంజనేయ సామాజికుల రసికోత్సాహముచే వీధుల నెక్కినది. రత్నా వళీ మాలతీ మాధవము మున్నగు ప్రశస్తగీర్వాణ నాటక ములు మరికొన్ని చక్కగ నాంధ్రీకరింపబడినవి కలవు. వాటినిగూడ సత్వరముగ గద్దెకెక్కించి యపూర్వ నాట్యసేవా ప్రసిద్ధులై మోతేవారు చెన్నార నీశ్వరు డనుగ్రహించుగాక !

వ్యాసప్రసూనములు.

II

రాధాకృష్ణ.

నర్మదాపురుకుత్సీయమును రచించినందుకు పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు తెలుగుదేశపు కాళిదాసనిపించుకొని నారు. రాధాకృష్ణ విరచనంబున నీకవిపుంగవునకు భాస సమానగౌరవ మేర్పడుచున్నది. ఈరూపక మొక భామా కలాపవిశేషముకాని నిక్కంపు నాటక మనజెల్లదు. నవీ నాంధ్రరూపకములన్నిటివలె నాంగ్లగీర్వాణరాంగిక కావ్య మర్యాదల ననుసరించి రచింపబడినదికాదు. బొంబయి టోపాల ముంగురు సొబగులతో, జిడ్డువన్నెల మోము తళుకులతో, పణ్య వనితల వలపుటక్కులతో గుఱకలాడు నటనాయకులచే నభి నయింపదగిన వినోదవిశేషముగాదు. తిరుపతికవుల పాండవకథలవలె కమ్మని పద్యములతో జదువ ముచ్చటిం చదు. మృచ్ఛకటికా ప్రతాపరుద్రీయములవలె నాటపట్టున డాబులీని రక్తికట్టించదు.

కాని నాట్యోచిత పాకవైఖరు లెఱింగిన పలుకుటల్లిక లందును — గాలిమూటలో చంద్రకాంతోపల శిల్పితరూప-

సౌభాగ్యమును గూర్చుటందును—మాటమాటకు బట్టియున్న భావపరాగ సౌరభసంపన్నత యందును—అన్నిటికన్న సభ్యతానేక సంపర్కభారమున వెన్నువిరిగిన భారతీయ జీవిత సమస్యలకు సిక్కంపులక్ష్యమేర్పరుచు టందును—రాధాకృష్ణ నాటక మాంధ్రనాటకకవుల యాశాంకురము లన్నిటికిని యాదర్శమై, పోషక సాధనమై, రూప నిరూపణ హేతువై వెలుగుచున్నది. ఇందలి పాత్రసంభాషణములు భారతీయుల ప్రస్తుతాధ్యాత్మిక పరితాపమును వుచ్ఛ్వసించు వేదవాక్యము లనవెల్లును.

పానుగంటివారి రాధాకృష్ణయందాధునికాంధ్ర నాట్యాదర్శములన్నియు జీవస్ఫూర్తి నొందినవి. పారేపల్లి భరత భక్తుని దృగ్హస్తవిన్యాస భంగీవిలాసములందివి రూపవికాస ప్రకాశ మొందినవి. రాధాకృష్ణుల ప్రేమాలాపముల యంతరార్థ మాంధ్రనాటక రంగమున దృశ్యమానమై, సామాజిక హృదయాంతరాళములజొచ్చి చల్లగ నెగ్రబాక హిమాలయ తుషారములవలె నాస్తికపాషాణముల దుమ్ముజేసి సాధక వ్యవసాయ మొనగూర్చి స్వారాజ్యఫల మాకాంక్షింప జేయుచున్నది.

ఆంగ్లవిద్యా సంపర్కమున భారతీయ సభ్యతకు వాటిల్లిన గొప్పయాపద శ్రీకృష్ణుని యధఃపతనము మరల గాలవశమున పరనాగరిక పద్ధతులందలి వ్యామోహ మంతరించి, జాతీయభావము లావిర్భవించి, విప్పొందినకొలది రాధామనోహరుని దివ్యతేజము మనకు జ్ఞానహేతువై పరమలక్ష్యమై యుపచరింప మొదలిడినది. భారతీయుల జాతీయతావిభ్రాం

శము, జాతీయతా వికాసము శ్రీకృష్ణుని శీల మనుభవించిన నైచ్యోన్నతుల ననుసరించి నడచినదని చెప్పవచ్చును. 19వ శతాబ్దారంభమునకై క్రైస్తవమతబోధకులు భరతఖండ మందలి దివ్యక్షేత్రములందు క్రైస్తవతత్త్వములను బోధించుచు పాశ్చాత్య హేతు వాదమును వెదజల్లుచు పౌరాణిక మహాపురుషుల జీవితోదంతములకు అసంభావ్యతను, అసత్యమును, నైతిక పాతిత్యమును ఆరోపించుచుండిరి. ఆంగ్ల ప్రభు సత్తములు మహమ్మదీయ సేనానుల దాడిదోపిడి దప్పించుకొని నిలచియుండిన గీర్వాణవిద్యాలయములను, మత ప్రతిష్ఠాపనములను దోసి పుచ్చి యాంగ్లవిద్యా ప్రచారమునర్పసాగిరి. వైదిక మతాచారములు దుర్దశజెంది కుందుచుండెను. ఇట్టియెడ వంగదేశమున రాజారామమోహనరాయలు, వెల్లువిరిగిముల్లోకముల ముంచుచు బ్రవహించి వచ్చెడి కాలతరంగ స్వరూపమును గుర్తించి నవీన హేతు వాదములో నిలువదగిన యుపనిషదర్థములనే వైదికమత సర్వస్వముగ నెంచి జ్ఞానప్రధానమగు బ్రహ్మమతము నేర్పరచెను. జ్ఞానయోగము, ధ్యానయోగము, నైతికపారిశుధ్యము యిందలి ముఖ్యాంశములు. దీనికి తోడు కొంత సంఘ సంస్కరణ ప్రణాళిక నేర్పరచి బ్రవర్తింపజేసెను. ఈశ్వరచంద్ర విద్యాసాగరుడు, కేశవచంద్రసేను, దేవేంద్రనాథ ఠాకూరు మున్నగు వారలీ బ్రహ్మమత సిద్ధాంతమును విస్తరించి వంగదేశమున విపులముగ వ్యాపింపజేసిరి. కాని వీరి వైదికమత సంరక్షణోద్దేశ్యము అంతకుముందు గంగాతీరములందు వర్తిల్లుచుండిన భక్తి తాత్పర్యములతో నేకీభవించలేదు. వైష్ణవభక్తి, శాక్తేయో

పాసనము వంగదేశీయుల చిరాభ్యస్థమత వ్యవహారముగ
నుండెను. మఱియు, బ్రహ్మమతము చాతుర్వర్ణ్య విభక్తతను
త్రుంచి, పెద్దగొప్పలను భేదము నంతరింపజేసి, తత్స్వార్థమున
విశిష్టాద్వైత పూజా విధానముల పునాదులను భంగపరచెను.
మరియొకచెంప సింధునదీతీరమందు దయానంద సరస్వతులు
ఆర్యమతమును నెలకొల్పదలచి వైదికకర్మకాండలను, ఆశ్రమ
చతుష్టయ మర్యాదలను లక్ష్యములుగగైకొని కులభేదములు
పాటింపక హిందువుల నాదరిని యజనపరులు గావింప
యత్నించెను. దక్షిణాదిన యింతటి మతోద్ధారకులు బయ
లుదేరలేదు. కొంత కాలము క్రైస్తవమత బోధలను ఆంగ్ల
విద్యాప్రభావమును యందికొని చదువనేర్చినవారలెల్ల తమ
తాతల పూర్వాచారములను మరచి కర్మవిహీనులై జ్ఞాన
దూరులై, ఉదయకాఫీలు, కచేరీ బజారులు తక్క వేరొండు
ధ్యానోపాసన నియమము మెఱుగకుండిరి. ఇంతలో మహాబ్లా
[illegible]గ్నలు ఆల్కాటు, అనిబిసెంటుల దివ్యజ్ఞానప్రబో
ధములు వ్యాపింపదొడగెను. భారతీయుల వేదశాస్త్రపురా
ణములందు గౌరవ మెల్లరకును చచ్చిపోయెను. తమ సాం
ప్రదాయమునందవిశ్వాసమేర్పడెను. సమస్తవిషయములందు
పాశ్చాత్యసాంఘిక మర్యాదలే, విజ్ఞానప్రదీపికలే మార్గదర్శక
ములుగ దోచుచుండెను. భారతీయ సభ్యతానిర్మూలన
మునకు కావలసిన పరిస్థితులన్నియు నేర్పడినవి, ఆశ్రమ
మర్యాదలంతరించినవి. కులక్షయమారంభించినది. సనా
తనధర్మములు నశించినవి: హిందూమతము కుంకుమ వేళ్ళ
తో పెల్లగిలి నేలగూలెడి నవీనవిద్యా ప్రభంజనవాతోత్పాత

మేర్పడినది. స్వధర్మముల నరచి నిరసించి యభీష్ట దేవతల
తిరస్కరించి భయావహంబగు పరధర్మముల బ్రజలందరు
స్వీకరింప మొదలిడిరి. అప్పుడు "తదాత్మానం సృజామ్య
హం" అను వాగ్దాన మనుసరించి వేదపురుషుల తపస్సిద్ధి
రామకృష్ణ పరమహంస రూపమున నవతరించినది. ఈయోగి
సత్తముని దివ్యోపదేశములను వెదజల్లుప్రచారక సాధనంబుగ
శ్రీవివేకానందు డుదయించి తోడ్పడెను. రామకృష్ణ పరమ
హంసచే నుపదేశింపబడి వివేకానందునిచే దిశాంతముల వ్యా
పింప జేయబడిన సూత్రార్థములే నవీన భారతజాతీయోద్యమ
మునకు పాదులై, బీజములై యుపచరించినవి. రామ
కృష్ణునిమతము, కులాచారములను, వర్ణవివక్షతను ఖండించు
లేదు. కాని బ్రహ్మసామాజికులు, ఆర్యసామాజికులు, దివ్య
జ్ఞానప్రబోధకులు, ప్రారంభించిన సంఘసంస్కరణ ప్రణాలికను
తిరస్కరించలేదు. రామకృష్ణ పరమహంస మ[illegible]
నొకడు. మంత్రివేత్త, యుగకర్త, మహాత్ము[illegible]
కాలవశమున నరుదెంచు భావపరంపరలను, ఆచా[illegible]ము
లను నవ్యవిద్యా విలాసములను, మార్గ్యన యత్నించకుండ
నదివరకు హిందూమత సంరక్షణార్థము జరుగుచుండిన వివిధ
ప్రయత్నముల యంతరార్థమును గమనించి వానినన్నిటి నేక
ముఖములను గూర్చి ముఖ్యాంశములను దేటపరచెను. "నీవే
మో నీవు తెలుసుకో—నీస్వజాతీయ సంప్రదాయములందును
ఆత్మీయపౌరుషమునందును గౌరవాదరములు గలిగి వర్తింపుము.
నీస్వధర్మాచరణమువలన నీవు తరింపగలవుగాని ఐహికా
ముష్మిక సంపత్తి బడయగలవుగాని పరధర్మమాశ్రయించి

యెన్నటికిని యెంమనను మిన్నగాజాలవు.—భార
తీయులకు లౌకికాధ్యాత్మిక విజయమొసగూర్చునది భారతీయ
సాంప్రదాయమే. అందలి భక్తివిశేషమే. దాని నాచరించు
టయే". ఇవియే రామకృష్ణ వివేకానందులు నాటిన జాతీయ
భావబీజములు. వివేకానందుని దిగ్విజయము వీరి భావము
లకు మరింత ప్రోద్బల మేర్పరచినది. స్వసాంప్రదాయ
విస్తరణముచే స్వదేవతారాధనముచే నైహికాముష్మిక ఫల
సిద్ధిగలుగునను ధర్మమును, మహామంత్రమును వీ రుపదేశిం
చిరి. భారతీయుల ఆచారవ్యవహారములు కాలస్వభావము
వంటి నడచుచున్నను, హిందూమతము ప్రాచీన యాజన పద్ధ
తులకును వర్ణవివక్షతకును కడుంగడు దూరమై పోవుచున్నను,
రామకృష్ణ వివేకానందుల యుపదేశప్రభావముచే నాత్మ
గౌరవము, స్వీయ సంప్రదాయములందు విశ్వాసము ఆత్మ
శక్తిచే విజయమొందెడి కార్యక్రమము యిరువదియవ శతా
బ్దపు భారతీయాదర్శములుగ నేర్పడినవి. ఇందుకుతోడు ఆంగ్ల
ప్రభువుల యుద్దేశ్యములందును, ఆంగ్లవిద్యల యుపయోగ
మందును నమ్మకము తప్పిపోయినది. మరల భారతరామా
యణాదులందు ప్రశంసింపబడిన మహాపురుషులు, భీష్మార్జున
కృష్ణకర్ణాదులు మనకు జీవితమర్యాదలను సూచించు లక్ష్యము
లైరి. స్వదేశవస్తువులనే యుపయోగింపవలెననెడి యభిమాన
మేర్పడినది. జాతీయమర్యాదల నాశ్రయించిన విద్యా
ప్రణాళికలే యాదరణీయము లైనవి. అజంతాచిత్రవైఖరులే
యనుసరణీయములైనవి. కలిజాడ్య భేషజంబుగ సంతా
దులచే నాదేశింపబడిన భక్తిప్రశంసలే తారక సాధనము